https://teluguislam.net



# اليوم الآخر (بلغة التلغو)

# మరణానంతర జీవితము

కూర్పు:

జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ

https://teluguislam.net


# اليوم الآخر (بلغة التلغو)

## في ضوء الكتاب والسنة الصحيحة

تأليف
ظفر الله خان ندوي

جمعية إحياء التراث الإسلامي
مركز الهداية لتوعية الجاليات- فرع الجهراء – الكويت

https://teluguislam.net



Book of : Life after death

Composition By :Zafarullah khan Nadvi

All Rights Reserved

First Edition :May, 2009

Price :

Copies :5000

Published by :

**Hidaya Guidance Center**
Poat Box No: 1513
Jahra 01017- Kuwait
**Tel:**24550481-24552655- 24553655
**Fax:**24558953- 24552611

Design&Typeset by :Zafarullah khan Nadvi

https://teluguislam.net



بسم الله الرحمن الرحيم

﴿ وَيَوْمَ نُسَيِّرُ ٱلْجِبَالَ وَتَرَى ٱلْأَرْضَ بَارِزَةً وَحَشَرْنَٰهُمْ فَلَمْ نُغَادِرْ مِنْهُمْ أَحَدًا ﴿٤٧﴾ ﴾ الكهف: ٤٧

''ఆ (ప్రళయం)రోజున మేము పర్వతాలను నడిపిస్తాము, మరియు భూమి చదునైన మైదానంగా మారిపోయినట్లు మీరు చూస్తారు. ఒక్కరు కూడా మిగిలి పోకుండా మానవులందరినీ మేము చుట్టు ముట్టి సమావేశపరుస్తాము.''

(18,సూరతుల్ కహఫ్: 47)

﴿ وَمَا مِن دَآبَّةٍ فِى ٱلْأَرْضِ وَلَا طَٰٓئِرٍ يَطِيرُ بِجَنَاحَيْهِ إِلَّآ أُمَمٌ أَمْثَالُكُم ۚ مَّا فَرَّطْنَا فِى ٱلْكِتَٰبِ مِن شَىْءٍ ۚ ثُمَّ إِلَىٰ رَبِّهِمْ يُحْشَرُونَ ﴿٣٨﴾ ﴾ الأنعام: ٣٨

''భూమిపై సంచరించే ఏ జంతువునైనా, గాలిలో రెక్కలతో ఎగిరే ఏ పక్షినైనా చూడండి. ఇవన్నీ మీవంటి జీవరాసులే. వాటి విధివ్రాత ఉన్న గ్రంథంలో మేము ఏ కొరతా చెయ్యలేదు. తరువాత ఇవన్నీ తమ ప్రభువు వద్ద ప్రోగుచెయ్యబడేవే.''

(6,సూరతుల్ అన్ఆమ్: 38)

https://teluguislam.net



విషయ సూచిక పేజి


**తొలి పలుకు** 22

**1) మొదటి అధ్యాయం** 25

**మరణానంతర జీవిత విశ్వాసము.** 25

1) మనిషికి జ్ఞానం ఎలా ప్రసాదించబడింది? 26

2) మరణానంతర జీవితాన్ని ఎందుకు తిరస్కరించారు? 30

3) జన్మించిన వారు మరణించక తప్పదు. మరణించిన వారు ప్రళయ దినాన జన్మించక తప్పదు. 32

**2) రెండవ అధ్యాయం** 37

**మనుషులకు మరణం ప్రాప్తమయ్యే లక్షణాలు.** 37

1) **విశ్వాసికి మరణం సమీపించినప్పుడు ప్రాప్తమయ్యే మంచి లక్షణాలు.** 37

1) కలిమయే షహాదత్. 37

2) నుదుటిపై చెమటలు. 37

3) శుక్రవారం మరణం. 38

4) షహీద్ కాబడిన ముస్లిం (అమరుడు). 38

5) అల్లాహ్ మార్గంలో (ఫీ సబీలిల్లాహ్) మృత్యువు పొందినవారు షహీద్. 39

6) పుణ్యకార్యాలు చేస్తుండగా మరణం సంభవిస్తే స్వర్గం ప్రాప్తమవుతుంది. 41

https://teluguislam.net



విషయ సూచిక పేజి


2) **అవిశ్వాసికి మరణం సమీపించినప్పుడు ప్రాప్తమయ్యే చెడ్డ లక్షణాలు.** **42**

1) ధర్మాన్ని తప్పుగా విశ్వసించిన ప్రజలు. 42

3) మరణం సమీపించినప్పుడు దైవదూతలు ప్రత్యక్షమవుతారు. 43

4) **మరణ వేదనలు (సకరాతుల్ మౌత్).** **47**

5) **ఆకాశాలపైకి ఆత్మ ప్రయాణం.** **49**

1) విశ్వాసిగా ఉన్న పుణ్యాత్ముడైన ముస్లిం ఆత్మకు లభించే గౌరవం. 49

2) అవిశ్వాసికి మరియు పాపాత్ముడైన ముస్లిం ఆత్మకు ధిక్కరణ లభిస్తుంది. 51

**3)** **మూడవ అధ్యాయం** 54

**సమాధిలో ఏం జరుగుతుంది?** **54**

1) సమాధిలో ప్రశ్నోత్తరాల తరువాత జరిగే సుఖదుఃఖాలు. 56

2) **సమాధి తీవ్రత.** **60**

1) సమాధి భయాందోళన. 61

2) సమాధి చీకటి. 62

3) నమ్మక ద్రోహం (గులూల్). 63

https://teluguislam.net


విషయ సూచిక పేజి

4) అబద్ధాలు పలికేవారు, వ్యభిచారులు, వడ్డీ తీసుకునే వారు, ఖుర్ఆన్ గ్రంథాన్ని నేర్చుకున్న అవిధేయులు. 63
5) సమాధిలో నలిగిపోయే యాతన. 69
**3) సమాధి యాతనలను మానవులు, జిన్నాతులు తప్ప ప్రతి ఒక్కరూ వినగలరు. 70**
1) మానవులు, జిన్నాతులు సమాధి సుఖదుఃఖాలు ఎందుకు వినలేరు? 71
**4) సమాధి యాతనలను ప్రవక్త ముహమ్మద్ ﷺ విన్నారు. 71**
**5) సమాధిలో శిక్షలకు గురికాబడే కొన్ని కారణాలు. 73**
1) మూత్రం అశుద్ధత వలన, చెప్పుడు సంభాషణ వలన శిక్షలు అనుభవిస్తారు. 73
2) అప్పు తీసుకొని తిరిగి చెల్లించని వారికి సమాధి శిక్ష. 75
3) ఇతరులు రోధించడం వలన మృత్యువు శిక్షింపబడుతాడు. 77
**6) సమాధి శిక్షనుండి కాపాడే పుణ్యాలు. 78**
1) షహీద్‌గా మరణించిన వ్యక్తి. 78
2) అల్లాహ్ మార్గంలో పోరాడేందుకై సిద్ధంగా ఉండి చనిపోయిన వ్యక్తి. 79

https://teluguislam.net


విషయ సూచిక పేజి


3) శుక్రవారం చనిపోయిన వ్యక్తి. 79

4) కడుపు బాధతో మరణించిన వ్యక్తి. 79

5) ప్రతి రాత్రి సూరతుల్ ముల్క్ పారాయణం చేసిన వ్యక్తి. 79

7) **సమాధి శిక్షనుండి రక్షణకై చేసే ప్రార్థనలు** 80

**4)** **నాల్గవ అధ్యాయం** 81

**ప్రళయం రోజు సర్వమానవుల సమీకరణ.** 81

1) సూర్ (శంఖం) పూరించబడుతుంది. 82

2) కొమ్ము రూపంలో శంఖం. 84

3) శంఖాన్ని పూరించేవాడు. 85

4) శంఖం పూరించబడే రోజు. 86

5) రెండు సార్లు శంఖాన్ని పూరిస్తారు. 86

6) మట్టినుండి పునర్జీవితం ప్రాప్తమవుతుంది. 89

7) ప్రతి వ్యక్తికి వెన్నపూస ఆధారంగా పునర్జన్మ ప్రాప్తమవుతుంది. 90

8) ప్రవక్తల శరీరాలను భూమి తినదు. 90

9) సమాధి నుండి మొట్టమొదట వెలికివచ్చేవారు. 91

10) ప్రళయం రోజు సర్వ మానవాళి సమీకరణ జరుగుతుంది. 92

11) కర్మలకు అణుగుణంగా తీర్పు చేయబడును. 94

https://teluguislam.net



విషయ సూచిక పేజి


12) ప్రళయ దినాన భూమి నుండి సర్వ మానవులు సమావేశమయ్యే స్థితి. 96

13) ప్రళయం రోజు మొట్ట మొదట దుస్తులు ధరించేవారు. 98

14) సర్వ మానవులు సమీకరించబడే భూమి. 99

15) భూమ్యాకాశాలు మార్చబడేటప్పుడు మానవులంతా సిరాత్ (పుల్సిరాత్)పై ఉంటారు. 99

16) ప్రళయ బీభత్సం. 100

17) ప్రళయం రోజున ప్రతి ఒక్కరు స్వార్థపరులుగా ఉంటారు. 101

18) ప్రళయం ఒక్కరోజు 50 వేల సంవత్సరాలకు సమానమైనది. 102

19) అల్లాహ్ యావత్తు భూమ్యాకాశాలను చుట్టి తన పిడికిలిలో ఇముడ్చుకుంటాడు. 104

20) సముద్రాలు పొంగిపోతాయి. ఆకాశాలు బ్రద్దలైపోతాయి. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు కాంతిని కోల్పోతాయి. 105

21) భూమండలమంతా దుమ్ముగా గాలిలో కలిసిపోతుంది. 107

22) పర్వతాలు తునకలుగా చేయబడుతాయి. 108

https://teluguislam.net



| | విషయ సూచిక | పేజి |
|---|---|---|
| **5)** | **ఐదవ అధ్యాయం** | 109 |
| | **ప్రజల విశ్వాసం మరియు కర్మల ప్రకారం తీర్పు ఇవ్వబడుతుంది.** | 109 |
| 1) | అవిశ్వాసులు (కాఫిర్లు మరియు బహుదైవారాధకులు). | 109 |
| 2) | ప్రళయం రోజు అవిశ్వాసులు మార్గభ్రష్టత్వానికి గురికాబడినందుకు పశ్చాత్తాపం చెందుతారు. | 111 |
| 3) | ప్రళయ దినాన అవిశ్వాసుల పుణ్యాలన్నీ వ్యర్థమైపోతాయి. | 112 |
| 4) | అవిశ్వాసులు నరకంలో పశ్చాత్తాపం చెందుతూ పరస్పరం మాట్లాడుకుంటారు. | 114 |
| 5) | **ప్రవక్త ఈసా عَلَيْهِ ٱلسَّلَامُ ను ఆరాధించేవారి గతి.** | 115 |
| 6) | డబ్బు మరియు ధనం పిచ్చిలో ఉండి, అహంకారానికి గురి కాబడినవారు నరకంలో పరస్పరం మాట్లాడుకుంటారు. | 116 |
| 2) | **పుణ్యకార్యాలకు దూరంగా ఉంటున్న విశ్వాసుల గతి.** | 118 |
| 1) | నమాజును స్థాపించనివారి గతి. | 119 |
| 2) | జకాతు చెల్లించని వారి గతి. | 120 |
| 3) | ఉపవాసాలను పాటించనివారి గతి. | 121 |
| 4) | ప్రళయ దినాన కొందరి దుర్గుణాల కారణంగా అల్లాహ్ వారివైపు చూడడు, పలుకరించడు. | 121 |

https://teluguislam.net



విషయ సూచిక పేజి

5) **ప్రళయ దినాన కొన్ని దుర్గుణాల కారణంగా ప్రత్యేకమైన శిక్షలు అనుభవిస్తారు.** 125

1) అహంకారుల గతి. 125

2) సిరిసంపదలకై పోటీపడేవారి స్థితి. 125

3) మోసం చేసేవారి గతి. 126

4) నమ్మక ద్రోహం (గులూల్). 126

5) భూమిని కాజేసేవారి గతి. 128

6) భికారీల మరియు ఫకీర్ల గతి. 129

7) అబద్ధపు స్వప్నాలు చెప్పుకొనే వారి గతి. 129

8) ఖిబ్లా (కాబతుల్లాహ్) దిక్కున ఉమ్మివేయువారి గతి. 130

9) ద్విముఖులుగా ప్రవర్తించే వారి గతి. 130

3) పుణ్యాత్ములైన విశ్వాసులు (మూమిన్‌లు). 131

1) కొన్ని ప్రత్యేకమైన పుణ్యాలు చేసినందుకు ప్రళయ దినాన అల్లాహ్ తన అర్ష్ నీడను ప్రసాదిస్తాడు. 132

2) తోటి సహోదరులకు సహాయం చేసే ఘనత. 133

3) ఋణగ్రస్తులకు గడువునిస్తే పుణ్యం. 134

4) న్యాయమూర్తులు. 134

https://teluguislam.net



విషయ సూచిక పేజి


5) షహీదులు (అమరులు). 135

6) కోపాన్ని దిగమింగేవారికి బహుమతి. 135

7) అజాన్ చెప్పేవారు. 136

8) వుజూ చేసేవారు. 137

9) ఇస్లాం ధర్మంలోనే ఉంటూ వృద్ధాప్యం పొందినవారు. 138

6) **ఆరవ అధ్యాయం** 139

**మహా సిఫారసు (షఫాఅత్).** 139

1) ప్రళయ దినాన సిఫారసు ఎనిమిది విధాలుగా ఉంటుంది. 140

2) న్యాయాన్ని స్థాపించబడును. 146

1) **సమానమైన న్యాయం జరుగును.** 147

2) తమ తమ కర్మలన్నిటినీ ప్రతి ఒక్కరు చూసుకుంటారు. 147

3) ఒకరి పాపాలు మరొకరు మొయ్యరు. 148

4) ఇతరులు చేసే పుణ్యాలకు లేక పాపాలకు భాగస్తులు కాగలరు. 149

5) పుణ్యాలు రెట్టింపు చేయబడుతాయి, కాని పాపాలు ఎంత చేస్తే అంతే ఉంటాయి. 151

6) పాపాలను పుణ్యాలుగా మార్చబడును. 154

7) అవిశ్వాసులకు మరియు వంచకులకు విరుద్ధంగా సాక్షులను నిలబెట్టడము జరుగును. 156

https://teluguislam.net



విషయ సూచిక పేజి


3) **మానవులు తమ జీవితాలకు విలువనివ్వకుండా గడిపినందుకు ప్రశ్నించబడుతారు.** 158

1) తిరస్కారులు మరియు బహుదైవారాధకులు ప్రశ్నించబడుతారు. 158

2) ప్రళయ దినాన మానవులందరూ నాలుగు ప్రశ్నలకు తప్పక సమాధానమివ్వాలి. 159

3) అనుభవించిన అనుగ్రహాల పట్ల ప్రశ్నించబడుతారు. 160

4) చేసిన వాగ్దానాల గురించి ప్రశ్నించబడుతారు. 163

5) కళ్ళు, చెవులు, మనస్సూ పట్ల విచారణ జరుగును. 163

**7)** **ఏడవ అధ్యాయం** 165

**ప్రళయ దినాన లెక్క తీసుకునే అనేక విధానాలు.** 165

1) అవిశ్వాసుల నుండి లెక్క తీసుకునే విధానం. 165

2) ప్రతి ఒక్కరికి లెక్కల పత్రాలు ఇవ్వబడుతాయి. 166

2) **విశ్వాసుల నుండి లెక్క తీసుకునే కొన్ని విధానాలు.** 167

1) మొట్టమొదట విధిగావించబడిన నమాజు విచారణ. 167

2) పేరు ప్రఖ్యాతులకై చేసే పుణ్యాలు. 169

3) మానవులు చేసిన పాపాలు చూపించబడుతాయి. 172

4) ప్రజలను అల్లాహ్ నిందిస్తాడు. 173

https://teluguislam.net



విషయ సూచిక పేజి


3) ప్రళయ దినాన కర్మలు బరువు వేసే త్రాసు స్థాపించబడుతుంది. 174

4) **ఎలాంటి కర్మలను త్రాసులో తూకం వేస్తారు?** 176

8) **ఎనిమిదవ అధ్యాయం** 180

**ప్రళయ దినాన చివరి గడియలు.** 180

1) ప్రజలు ఎవరినైతే పూజించారో లేక విధేయులుగా ఉన్నారో వారి వెంట పోతారు. 180

2) అవిశ్వాసులు నరకానికి పోతారు. 187

3) విశ్వాసులకు జ్యోతి లభిస్తుంది. 189

4) ప్రళయ దినాన ప్రతి ఒక్కరు తను చేసిన దౌర్జన్యాలకు పరిహారం చెల్లించాలి. 192

1) ప్రళయ దినాన పరిహారం ఎలా చెల్లిస్తారు. 193

2) రక్తపాతం ఘోరమైన పాపం. 195

3) ప్రళయ దినాన జంతువులు ప్రతీకారం తీర్చుకుంటాయి 196

4) విశ్వాసులు ఒకరికొకరు పరిహారము చెల్లించుకుంటారు. 197

9) **తొమ్మిదవ అధ్యాయం** 198

1) స్వర్గం మరియు నరకం. 198

2) **స్వర్గం మరియు నరకం శాశ్వతమైనవి.** 200

https://teluguislam.net



విషయ సూచిక పేజి


| | | |
|---|---|---|
| 1) | **నరకం.** | 201 |
| 3) | **నరక యాతనలు.** | 202 |
| 1) | నరక నిర్వాహకులు. | 204 |
| 2) | నరకం దాని తీవ్రత మరియు దాని లోతు. | 205 |
| 3 | అల్లాహ్ నరకాన్ని పూర్తిగా నింపేస్తాడు. | 206 |
| 4) | నరకం యొక్క భాగాలు. | 207 |
| 5) | నరకం యొక్క ఇంధనం. | 207 |
| 6) | నరకాగ్ని తీవ్రత. | 208 |
| 7) | అగ్ని మాట్లాడుతుంది మరియు చూడగలుగుతుంది. | 209 |
| 8) | భూలోకంలో నరకం యొక్క ప్రభావం. | 210 |
| 4) | **శాశ్వతంగా నరకంలోనే ఉండేవారు.** | 210 |
| 5) | **నరకములో శాశ్వతంగా ఉండేవారి పాపాలు.** | 213 |
| 1) | తిరస్కారము మరియు బహుదైవారాధన. | 213 |
| 2) | ధర్మాన్ని సక్రమంగా విశ్వసించనివారు. | 214 |
| 3) | మార్గభ్రష్టులను అనుసరించడం. | 214 |
| 4) | కపట విశ్వాసులు. | 215 |
| 5) | అహంకారం. | 215 |
| 6) | **ఘోరమైన పాపాల కారణంగా నరకానికి పోతారు.** | 216 |

https://teluguislam.net




| | విషయ సూచిక | పేజి |
|---|---|---|
| 1) | హిజ్రత్ చేయనివారు. | 216 |
| 2) | అన్యాయంగా తీర్పు ఇచ్చినందుకు నరకానికి పోతారు. | 217 |
| 3) | ప్రవక్త ముహమ్మద్ﷺపై అబద్ధాలను కల్పించినవారు. | 217 |
| 4) | అహంకారులు. | 218 |
| 5) | అన్యాయంగా హత్యలు చేసినవారు. | 218 |
| 6) | వడ్డీ తీసుకునేవారు. | 219 |
| 7) | అన్యాయంగా ధనాన్ని కాజేసేవారు. | 220 |
| 8) | చిత్రీకరించేవారు. | 221 |
| 9) | దుర్మార్గుల వైపు మొగ్గేవారు. | 221 |
| 10) | శరీరం కనపడే విధంగా దుస్తులు ధరించేవారు. | 222 |
| 11) | జంతువులను పీడించేవారు. | 222 |
| 12) | చిత్తశుద్ధి లేకుండ ధర్మజ్ఞానాన్ని గ్రహించేవారు. | 223 |
| 13) | బంగారం, వెండి పాత్రలలో తినేవారు. | 223 |
| 14) | నీడనిచ్చే రేగి చెట్టును నరికేవారు. | 224 |
| 15) | ఆత్మహత్య చేసుకొనేవారు. | 224 |
| 7) | కొందరు నరకానికి పోతారనే విషయాన్ని బ్రతికుండగానే పొందారు. | 224 |
| 8) | **నరకం అంతా మనుషులతో నింపబడుతుంది.** | 228 |

https://teluguislam.net



| | విషయ సూచిక | పేజి |
|---|---|---|
| 1) | అతి ఎక్కువగా నరకానికి స్త్రీలు పోతారు. | 230 |
| **9)** | **నరకం యొక్క తిండి, నీరు మరియు దుస్తులు.** | **231** |
| 1) | అగ్నిని తినేవారు. | 233 |
| 2) | నరక వాసుల దుస్తులు. | 233 |
| 3) | ప్రపంచ అనుగ్రహాలను ఒక్క క్షణంలో మరిచిపోతారు. | 234 |
| **10)** | **నరకంలో అనుభవించే అనేక యాతనలు.** | **235** |
| 1) | అవిశ్వాసులు నరకాగ్నిలో పొందే  అతి తక్కువ బాధ. | 236 |
| 2) | మనిషి నరకంలో కరిగిపోయే శిక్షలు పొందుతాడు. | 237 |
| 3) | ముఖాలను మాడ్చేసే శిక్షలు. | 237 |
| 4) | బోర్లగించి నరకానికి ఈడ్చుకొనిపోయి పడేస్తారు. | 238 |
| 5) | ముఖాలు నల్లబడిపోతాయి. | 238 |
| 6) | నలువైపుల నుండి అగ్ని చుట్టుకుంటుంది. | 239 |
| 7) | గుండెలను మాడ్చేసే అగ్ని. | 239 |
| 8) | కడుపులోని పేగులు వెలికివచ్చి అగ్నిలో  పడుతాయి. | 240 |
| 9) | నరకంలో సంకెళ్ళు మరియు గుదిబండలు వేసి శిక్షించబడుతారు. | 240 |
| 10) | పశ్చాత్తాపంతో, అవమానంతో మొరలు పెట్టుకుంటారు. | 241 |
| 11) | మనిషి నరకాగ్ని నుండి కాపాడుకునే విధానాలు. | 242 |

https://teluguislam.net


విషయ సూచిక పేజి


10 **పదవ అధ్యాయం** 247

1) **స్వర్గం ఒక అద్భుతమైన జీవితం** 247

2) **స్వర్గాన్ని పొందేవారి గుణాలు** 249

1) స్వర్గం పొందుటకై మనం చేసే ఆరాధనలన్నీ వెల కట్టలేవు. 252

3) **స్వర్గానికి పోవుటకై సిఫారసు.** 253

1) స్వర్గానికి పోవుటకై అల్లాహ్ యందు సిఫారసు. 253

4) **స్వర్గానికి పోయేవారు.** 255

1) విశ్వాసులు స్వర్గానికి పోతారు. 255

2) స్వర్గంలో విశ్వాసులైన స్త్రీలు. 256

3) అందరికంటే ముందు స్వర్గానికి పోయేవారు. 256

4) విచారణ లేకుండానే కొందరు స్వర్గానికి ప్రవేశిస్తారు. 257

5) విశ్వాసులుగా ఉన్న పాపాత్ములు నరకం నుండి వెలికితీసి స్వర్గానికి చేర్చబడుతారు. 259

6) అందరికంటే చివరిన స్వర్గానికి పోయే విశ్వాసులు. 261

5) **స్వర్గం శాశ్వతమైనది.** 265

6) కొందరు స్వర్గానికి పోతారనే సువార్తను బ్రతికుండగానే పొందారు. 266

1) వృక్షం క్రింద ప్రమాణం చేసినవారు. 268

https://teluguislam.net



| | విషయ సూచిక | పేజి |
|---|---|---|
| 2) | బదర్ యుద్ధ వీరులు | 268 |
| 3) | షహీద్ కాబడిన కుటుంబం | 269 |
| 4) | స్వర్గం నాయకులు | 269 |
| 5) | మహా అదృష్టవంతులు | 269 |
| 6) | సౌభాగ్యవంతులైన మహిళలు | 271 |
| 7) | **స్వర్గం యొక్క సౌందర్యం.** | 272 |
| 1) | స్వర్గం తలుపులు. | 272 |
| 2) | స్వర్గం అంతస్తులు. | 274 |
| 3) | చివరి స్వర్గవాసికి ప్రపంచంకంటే విశాలమైన స్వర్గం ప్రసాదించబడును. | 279 |
| 4) | స్వర్గంలో ఉన్న మన్ను. | 280 |
| 5) | స్వర్గం నదులు. | 280 |
| 6) | స్వర్గం చెలమలు. | 281 |
| 7) | స్వర్గంలో అందమైన మేడలు మరియు గుడారాలు. | 282 |
| 8) | స్వర్గంలో ఉదయం సాయంత్రం. | 284 |
| 9) | స్వర్గం సువాసన. | 284 |
| 10) | స్వర్గం వృక్షాలు పండ్లు ఫలహారాలు. | 285 |
| 11) | సిద్‌రతుల్ మున్తహ వద్ద ఉన్న రేగి చెట్టు. | 286 |

https://teluguislam.net



విషయ సూచిక పేజి

12) తూబా వృక్షం. 286

13) స్వర్గంలో అతి మృదువైన సువాసన. 286

14) స్వర్గంలో బంగారం వృక్షాలు. 287

**8) స్వర్గంలో అనుభవించే అనుగ్రహాలు 287**

1) స్వర్గం అనుగ్రహాలు ఇహలోక అనుగ్రహాల కంటే గొప్పవి. 288

2) స్వర్గవాసుల ఆహారం, పానీయం. 291

3) స్వర్గవాసులు తినే, త్రాగే పాత్రలు. 292

4) స్వర్గవాసులకు పుణ్యవతులైన భార్యలు. 294

5) స్వర్గ స్త్రీలకు పుణ్యభర్త మరియు గొప్ప సౌందర్యాన్ని అనుగ్రహించబడును. 294

6) పెద్ద కళ్ళుగల హూర్లు. 296

7) స్వర్గవాసులకు ప్రాప్తమయ్యే శక్తి . 297

8) స్వర్గవాసుల కొరకు సేవకులు. 298

9) స్వర్గవాసులకు అతి ఘనమైన అనుగ్రహం. 298

10) తస్బీహ్, తక్బీర్ స్వర్గం అనుగ్రహాలు. 300

https://teluguislam.net



**NOTE**: మహనీయుల పేర్ల తరువాత అరబీ భాషలో క్లుప్తమైన వివిధ వాక్యాలు ఇచ్చాము. అవి –

ﷺ “సల్లల్లాహు అలైహి వ సల్లం” అని చదవాలి.

عليه السلام “అలైహిస్ సలామ్” అని చదవాలి.

رضي الله عنه “రజియల్లాహు అన్హు” అని చదవాలి.

رحمة الله عليه “రహ్మతుల్లాహ్ అలైహి” అని చదవాలి.

https://teluguislam.net


بسم الله الرحمن الرحيم

# తొలి పలుకు

అల్లాహ్‌కు మాత్రమే సర్వ స్తోత్రములు చెందును. ఆయనే సర్వలోకాలకు ప్రభువు, ప్రతిఫల దినానికి అధిపతి, ఆయన ఎంతో పరిశుద్ధుడు సంరక్షకుడు. అల్లాహ్ శాంతి మరియు కరుణ కటాక్షాలు ప్రవక్త ముహమ్మద్ﷺపై, ఆయన కుటుంబీకులపై మరియు ఆయన అనుచరులపై, పుణ్యాత్ములైన సత్య మూర్తులపై కురియుగాక!.

మరణానంతర జీవితం మానవునికి అసలైన జీవితం. ఇహలోక జీవితంలో చేసుకున్న మంచిచెడులు మాత్రమే అతని వెంట వస్తాయి. మిగతా విషయాలన్ని ఇహలోక జీవితానికే పరిమితం. మానవుడు అసలైన విజయ లక్ష్యం సాధించాలంటే పరలోక విశ్వాసం, జ్ఞానం మరియు భయం, భక్తిని సాధించాలి. ఇహలోకంలో కూడా మనిషి శాంతి సుఖాలతో ఉండాలంటే మరియు సమాజం మానవ మర్యాదలతో ముందుకు నడవాలంటే పరలోక విశ్వాసమే పునాది. మరణానంతర జీవితం లేదంటే! మంచి, చెడులకు, సద్గుణాలకు, దుర్గుణాలకు, పాపాలకు, పుణ్యాలకు అర్థాలే ఉండవు. చావు బ్రతుకులకు, జంతువులకు, మానవులకు, స్వర్గానికి, నరకానికి కూడా అర్థమే లేదు.

మనిషి మరణించిన తరువాత తన విశ్వాసం ప్రకారం ప్రశ్నించబడుతాడు. ఒకవేళ అవిశ్వాసిగా ఉంటే, సర్వసృష్టికర్తను విశ్వసించకుండా నాస్తికుడిగా మారిపోయి తన ఇష్టానుసారంగా జీవించడమే మానవుని లక్ష్యం

https://teluguislam.net



అనుకుంటే అతను అవిశ్వాసి. ఇంకా కొంత మంది ప్రజలు దేవుడు ఉన్నాడనీ పరలోకం వాస్తవమేననీ, స్వర్గం, నరకం నిజమేననీ విశ్వసించినా వాటి వాస్తవాలను గ్రహించకుండా తమ ఇష్టానుసారంగా మూఢ విశ్వాసాలకు అనుగుణంగా ఆరాధించేవారు కూడా అవిశ్వాసులే.

దేవునిపై విశ్వాసం లేకపోతే, మరణానంతర జీవిత వాస్తవాలను విశ్వసించకపోతే, మరియు వాటిపై ధృఢమైన నమ్మకం లేకపోతే, ఇంకా తమ జీవితాలను పుణ్య జీవితాలుగా మార్చుకోకపోతే, అలాంటివారి ఇహపరాల జీవిత ఫలితాలు శూన్యమే. వారు ఎన్ని మానవతా కార్యసాధనలు చేసినా, చక్రవర్తులుగా ఉండి రాజ్యం మొత్తం దానం చేసినా, పరలోక లక్ష్యాన్ని సాధించలేరు. నరకాగ్ని నుండి రక్షించబడలేరు.

మానవునికి ప్రసాదించబడిన ఒక్కొక్క క్షణం మరియు ఒక్కొక్క అనుగ్రహం గురించి ప్రశ్నించడం జరుగుతుంది. వాటికి సమాధానం ఇవ్వనిదే మనిషి ఒక్క అడుగు ముందుకు వేయలేడు. అతను తాను చేసిన ప్రతి పనిని, ప్రతి మాటను, ప్రతి కుట్రను గురించి ప్రశ్నించబడుతాడు.

మరణానంతర జీవిత విశ్వాసం వలన మానవుడు పరలోక బాధల నుండి రక్షింపబడాలనీ, పరలోక జ్ఞానాన్ని అధ్యయనం చేసి దాన్ని విశ్వసిస్తాడు. ఇహలోక జీవితాన్ని ఉత్తమ రీతిలో గడుపుటకై సర్వ ప్రయత్నాలు చేస్తాడు. అలాగే మరణానంతర జీవిత విశ్వాసం వలన మానవుడు మృత్యువు పొందే వరకూ ఒక లక్ష్యాన్ని సాధించాలనీ శ్రమిస్తాడు. ఆ మహా లక్ష్యమే స్వర్గం.

మరణానంతర జీవితానికి సంబంధించిన ముఖ్యమైన అగోచర విషయాలను అంటే మనిషి మరణించిన తరువాత నుండి స్వర్గంలోనికి లేక నరకంలోనికి చేరుకునే వరకు ఎదురయ్యే విషయాలను ఖుర్ఆన్ మరియు

https://teluguislam.net



ప్రామాణిక హదీసుల వెలుగులో అల్లాహ్ ప్రసాదించిన జ్ఞానం మేరకు మీ ముందు పొందుపరిచే ప్రయత్నం చేసాము.

''అహ్వాలుల్ ఖియామహ్''అనే పేరున అబ్దుల్ మలిక్ అల్ కులైబ్ గారు, మరియు ''అల్ జన్నత్ వన్నార్'' పేరున ఉమర్ అల్ అష్ఖర్ గారు ఖుర్ఆన్ ఆయతులను మరియు ప్రామాణికమైన హదీసులను సేకరించి అరబీ భాషలో గ్రంథస్థం చేసారు. ఈ రెండు పుస్తకాలను అధ్యయనం చేసిన తరువాత మేము మీ కొరకు 'మరణానంతర జీవితము' పేరుతో ఈ పుస్తకాన్ని సంక్షిప్తంగా తెలుగు భాషలో కూర్పు చేసాము. మరి కొన్ని వివరాలను కూడా అనేక ప్రామాణికమైన హదీసు గ్రంథాల నుండి సేకరించి చాలా సులభంగా అర్థమయ్యే రీతిలో కూర్పు చేసాము.

జమ్ఇయతూ ఎహ్యాయా ఉత్తురాస్ అల్ ఇస్లామీ– మర్కజుల్ హిదాయా లితౌాయితిల్ జాలియాత్ (ఇస్లాం పరిచయ సమితి కువైట్) సంస్థ ఖుర్ఆన్ మరియు సహీహ్ హదీసుల వెలుగులో ఇస్లాం పరిచయ కార్యక్రమాన్ని చేపట్టింది. మన తెలుగు భాషలో కూడా ఈ సంస్థ ద్వారా అనేక పుస్తకాలు మరియు కరపత్రాలు ప్రచురించబడ్డాయి. వారి సేవలను అల్లాహ్ స్వీకరించుగాక.

అనేక మంది సోదరులు అనువాద దోషాలను సరిదిద్ది నాకు సహాయం చేసారు. అల్లాహ్ వారందరికీ మంచి ప్రతి ఫలాన్ని ప్రసాదించుగాక. మనందరినీ అల్లాహ్ ఇహపరాల కీడునుండి రక్షించి, తన కరుణ కటాక్షాలతో క్షమించి, స్వర్గాన్ని ప్రసాదించుగాక, ఆమీన్.

జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ

10/08/2008

https://teluguislam.net



# మొదటి అధ్యాయం

## మరణానంతర జీవిత విశ్వాసము

మరణించిన తరువాత మరో జీవితం ఉందా లేదా? ఉంటే! ఏ రూపంలో ఉంది? పునర్జీవితం ఎందుకు ఉంది? ఆ జీవితం ఎలా సాధ్యమవుతుంది? మానవ జనన మరణాల ఆంతర్యం ఏమిటి? మానవునికి పాపాల, పుణ్యాల కర్మల కొద్దీ మరణం ప్రాప్తమవుతుందా? అసలు పుణ్యాలు, పాపాలు అంటే ఏమిటి? వీటిని నిర్ధారించేదెవరు? స్వర్గం నరకం అంటే ఏమిటి? పాపాత్ములు నరకానికి పోతారు. పుణ్యాత్ములు స్వర్గానికి పోతారు అని వింటుంటాము. అలా ఎవరు తీర్మానిస్తారు? మరణానంతర జీవితం గురించి మనవద్ద ఇలాంటి అనేక ప్రశ్నలున్నాయి. వీటన్నిటికీ సమాధానం ఎలా తెలుసుకోవాలి? ఎవరిని అడగాలి? ఏ గ్రంథాలు ఏ పుస్తకాలు చదవాలి? మరోవైపు ఎలాంటి జ్ఞానం లేని అమాయకులు ఎటూ విశ్వసించకుండా మూఢ విశ్వాసాలకు గురికాబడ్డారు. ఇటు కొంత మంది వైజ్ఞానిక శాస్త్రవేత్తలు మరణానంతర జీవిత సత్యాన్ని తిరస్కరిస్తారు. వైజ్ఞానిక శాస్త్రాల ప్రకారం మరణించిన తరువాత మరో జీవితం లేదని వాదిస్తే! అది కూడా పూర్తిగా శాస్త్ర విరుద్ధమైనది.

ఎందుకంటే వైజ్ఞానిక శాస్త్రవేత్తలు మరణానంతర జీవితం లేదని చెప్పలేరు. విశాలమైన ఈ ప్రపంచానికి చెందిన ఎన్నెన్నో రహస్యాలలో విజ్ఞాన శాస్త్రము అనేది ఒక అతి చిన్న భాగానికే పరిమితమైనది. కాని ఈ మహత్తరమైన

https://teluguislam.net



సృష్టిలో ఎన్నో విభిన్న సృష్టితాలున్నాయి. మన జ్ఞానానికి అందని ఎన్నో మహాసృష్టితాలు మరియు అనేక అద్భుత విషయాలూ ఉన్నాయి. వాటిని గురించి ఇంతవరకు తెలుసుకోవడం, పరిశీలించడం జరుగుతున్నదే తప్ప మొత్తం ప్రపంచ వైజ్ఞానికులందరూ కలిసి ఒక చిన్న చీమను లేక ఈగను సయితం ఉనికిలోకి తీసుకురాలేక పోయారనేది నగ్న సత్యం.

అందుకనే అనేక మంది విజ్ఞులు, శాస్త్రవేత్తలు ఈ సృష్టిని తెలుసుకొనే కొద్దీ ఆ మహాసృష్టికర్తను గుర్తు చేసుకుంటారు. అతని ఔన్నత్యాన్ని కొనియాడుతారు. కాని అదే సమయంలో కొందరు విజ్ఞులు శాస్త్రవేత్తలు అహంకారానికి, గర్వానికి లోనై ఆ మహాసృష్టికర్తను సర్వాధిపతియైన ఆ పూజ్యనీయుడి ఉనికిని తిరస్కరిస్తున్నారు.

## 1-మనిషికి జ్ఞానం ఎలా ప్రసాదించబడింది?

ఆది మానవుడైన హజ్రత్ ఆదం عليه السلامను అల్లాహ్ సృష్టించి, స్వర్గాన్ని ప్రసాదించి, ఆయన పక్కటి ఎముకతో హజ్రతే ‘‘హవ్వా’’ عليها السلام అనే ఒక స్త్రీని పుట్టించి, వారిద్దరికి ఒక సుఖసంతోషమైన స్వర్గ జీవితాన్ని ప్రసాదించాడు. ఆ తరువాత వారిద్దరు చేసిన పొరపాటుకు ప్రతిఫలంగా భూజీవితం అనుభవించుటకు స్వర్గం నుండి బహిష్కరించాడు. ఈ యదార్థాన్ని ప్రపంచానికి చెందిన అనేక మతాలవారు ఆధారపూర్వకంగా ఆయా సమయాలలో ఆయా ప్రజలకు తెలుపడం జరిగింది, జరుగుతున్నది కూడా. ఈ నాటికీ ఆ గ్రంథాల ద్వారా కొన్ని విభేదాలతో ఆ యదార్థాన్ని తెలుపటం జరుగుతున్నది.

https://teluguislam.net



అదే విధంగా ప్రతి మతం కొన్ని విభేదాలతో మరణానంతర జీవితం గురించి, ప్రళయ దినం గురించి, పాప పుణ్యాల గురించి, పలు విధాలుగా వివరించింది. మొట్ట మొదట సృష్టిజ్ఞానం మనిషికి ఆ సృష్టికర్త తరుపు నుండి ప్రత్యేకంగా నేర్పడం జరిగింది. ఎందుకంటే ఖుర్ఆన్ గ్రంథాన్ని మనం అధ్యాయనం చేస్తే మనకు ఇలా తెలుస్తుంది:

﴿ وَعَلَّمَ ءَادَمَ ٱلْأَسْمَآءَ كُلَّهَا ثُمَّ عَرَضَهُمْ عَلَى ٱلْمَلَـٰٓئِكَةِ فَقَالَ أَنۢبِـُٔونِى بِأَسْمَآءِ هَـٰٓؤُلَآءِ إِن كُنتُمْ صَـٰدِقِينَ ﴿٣١﴾ قَالُوا۟ سُبْحَـٰنَكَ لَا عِلْمَ لَنَآ إِلَّا مَا عَلَّمْتَنَآ ۖ إِنَّكَ أَنتَ ٱلْعَلِيمُ ٱلْحَكِيمُ ﴿٣٢﴾ قَالَ يَـٰٓـَٔادَمُ أَنۢبِئْهُم بِأَسْمَآئِهِمْ ۖ فَلَمَّآ أَنۢبَأَهُم بِأَسْمَآئِهِمْ قَالَ أَلَمْ أَقُل لَّكُمْ إِنِّىٓ أَعْلَمُ غَيْبَ ٱلسَّمَـٰوَٰتِ وَٱلْأَرْضِ وَأَعْلَمُ مَا تُبْدُونَ وَمَا كُنتُمْ تَكْتُمُونَ ﴿٣٣﴾ ﴾ البقرة: ٣١ - ٣٣

“ఆ తరువాత అల్లాహ్ **ఆదం**ను సమస్త వస్తువుల పేర్లు నేర్పాడు. తరువాత వాటిని (అల్లాహ్)దూతల ముందు ప్రవేశపెట్టాడు. “మీ అభిప్రాయమే నిజమైతే వీటి పేర్లు కాస్త నాకు చెప్పండి?” అని అల్లాహ్ వారిని అడిగాడు. (వారు కడు వినమ్రులై ఇలా అన్నారు) “నీవే పరిశుద్ధుడవు! నీవు మాకు నేర్పినది తప్ప మరేమీ మాకు తెలియదు, నిశ్చయంగా సర్వం తెలిసిన వివేకవంతుడవు నీవే!” అప్పుడు అల్లాహ్ **ఆదం**తో “ఈ వస్తువుల పేర్లను నీవు వారికి తెలుపు” అని అన్నాడు. **ఆదం** వాటి పేర్లన్నీ తెలుపగానే, అల్లాహ్ ఇలా ప్రకటించాడు: “భూమ్యాకాశాలలో మీకు గోప్యంగావున్న సమస్త విషయాలు నాకు తెలుసనీ, మీరు ప్రకటించేవీ, మీరు దాచేవీ అన్నీ నాకు తెలుసనీ నేను మీకు (ముందే) చెప్పలేదా?”

(2,సూరతుల్ బఖరా: 31-33)

అందువలన మానవుడు తనంతటట తాను నేర్చుకున్నది ఏమి లేదు. అలాగే ఆది మానవుడైన హజ్రత్ ఆదం عليه السلام గారికి స్వయంగా అల్లాహ్‌నే జ్ఞానాన్ని ప్రసాదించినట్లుగా ధార్మిక గ్రంథాలు పలుచోట్ల నొక్కిచెప్పాయి. అదే విధంగా మానవ జాతిలో ఎప్పుడెప్పుడైతే అజ్ఞానం ఎక్కువైపోయిందో అప్పుడల్లా వారిలోనుంచే ఒక మనిషిని అల్లాహ్ ఎన్నుకొని అతనికి జ్ఞానాన్ని ప్రసాదించి, మొత్తం ప్రజలకు తెలియజేసే సౌకర్యం చేసాడు. అలా అల్లాహ్ ప్రసాదించిన గ్రంథాలు మన వద్ద ఉన్నాయి. ఏ మనుషులకైతే ఆ గ్రంథాలు ప్రసాదించబడ్డాయో వారిని ప్రవక్తలు లేక సందేశహరులనీ అంటారు. ఆ ప్రవక్తలు ఏ ఏ కాలాల్లో ఉన్నారో, ఆయా ప్రజలనూ వారి ప్రవక్తల పేర్లతో తెలుసుకోవచ్చు. మరియు ఆ ప్రవక్తల యొక్క కొన్ని సమాజాలు ఇప్పటికి ఉన్నాయి. ఉదాహరణకు యూదులు, క్రైస్తవులు మరియు ముస్లిములు.

ఆ ప్రవక్తలందరూ ఆయా కాలాలలో ఆ సమాజాలను, సామాజిక వ్యవస్థను సరిదిద్దుతూ సర్వాధిపతి అయిన అల్లాహ్‌ను గురించి అనేక ఆధారాలు చూపెట్టి, అనేక మహిమలు చూపెట్టి, ఇహలోక సృష్టి గురించి అనేక యదార్థాలను తెలిపారు. అంటే భూమ్యాకాశాల సృష్టిని, వాటి మధ్యలో ఉన్న అనేక విషయాల (కొండలు, ఎడారులు, అడవి ప్రాంతాలు, సముద్రాలు, పక్షులు, జంతువులు, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలను) గురించి తెలియజేసారు. అలాగే మృత్యువు గురించి, మరణానంతర జీవిత వాస్తవాల గురించి, ప్రళయం, స్వర్గం, నరకం, మరియు అనేక పరలోక వాస్తవాల గురించి కూడా స్పష్టంగా తెలియజేసారు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ ٱلَّذِى عَلَّمَ بِٱلْقَلَمِ ﴿٤﴾ عَلَّمَ ٱلْإِنسَٰنَ مَا لَمْ يَعْلَمْ ﴿٥﴾ ﴾ العلق: ٤ – ٥

https://teluguislam.net



“ఆయన (అల్లాహ్) కలం ద్వారా జ్ఞానం నేర్పాడు, మనిషి ఎరుగని జ్ఞానాన్ని అతనికి నేర్పాడు.” (96,సూరతుల్ అలఖ్: 4-5)

అలా ప్రవక్తల పరంపర మహా ప్రవక్త ముహమ్మద్ﷺతో పరిపూర్ణమయ్యింది. ఆయన ప్రళయం వరకు వచ్చే ప్రజలందరికీ అల్లాహ్ ప్రవక్తగా, సందేశ హరులుగా నియుక్తులయ్యారు. అలాగే సత్య గ్రంథాలు ప్రసాదించబడే పరంపర కూడా ఖుర్ఆన్ గ్రంథంతోనే సంపూర్ణం అయ్యింది. ఖుర్ఆన్ గ్రంథం చివరి సత్య గ్రంథంగా ప్రళయం వరకు వచ్చే సర్వమానవాళికై మార్గదర్శకంగా నిలిచి పోయింది. అలా అల్లాహ్ మానవులకు ఇహలోకానికి సంబంధించిన జ్ఞానాన్ని, పరలోకానికి సంబంధించిన జ్ఞానాన్ని కూడా ప్రసాదించాడు. ఇహలోకాన్ని ఒక పరిమిత సమయం కొరకు సృష్టించి, మానవులకు పరీక్షగా చేసాడు. పరలోక సుఖదుఃఖాలను గోప్యంగా ఉంచి మానవ దాస్యాన్ని కోరాడు. పరలోకంలో ఎలా విఫలమవ్వుతారనే విషయాన్ని తెలియజేసాడు. అలాగే పరలోక సాఫల్యం ఎలా పొందుతారనే విషయాన్ని కూడా తెలియజేసాడు. తరువాత మానవునికి ఏ దారి కావాలో ఆ దారి ఎన్నుకోమన్నాడు.

﴿إِنَّا خَلَقْنَا ٱلْإِنسَٰنَ مِن نُّطْفَةٍ أَمْشَاجٍ نَّبْتَلِيهِ فَجَعَلْنَٰهُ سَمِيعًۢا بَصِيرًا ۝٢ إِنَّا هَدَيْنَٰهُ ٱلسَّبِيلَ إِمَّا شَاكِرًا وَإِمَّا كَفُورًا ۝٣﴾ الإنسان: 2-3

“మేము మానవుణ్ణి పరీక్షించడానికి అతనిని ఒక మిశ్రమ వీర్యబిందువుతో సృష్టించాము. ఈ లక్ష్యం కోసం మేము అతనిని వినేవాడుగా, చూసేవా డుగా చేశాము. మేము అతనికి మార్గం చూపాము. ఇక అతను కృతజ్ఞతలు తెలిపేవాడైనా కావచ్చు. లేదా సత్యాన్ని తిరస్కరించే వాడైనా కావచ్చు.”

(76,సూరతుత్ దహ్ర్: 2-3)

https://teluguislam.net


## 2-మరణానంతర జీవితాన్ని ఎందుకు తిరస్కరించారు?

ప్రతి కాలంలోను మనుషులు మరణించిన తరువాత తిరిగి బ్రతికించ బడతారన్న విషయాన్నే వ్యతిరేకించి తిరస్కరించారు. ప్రవక్తలందరూ తమ తమ ప్రజల నుండి ఎదుర్కొన్న ప్రశ్నల్లో మరణానంతర జీవితంపట్ల ఎదురయిన ప్రశ్నే అత్యంత కీలకమైన ప్రశ్న. ఎందుకంటే అవిశ్వాసులు ప్రళయం సంభవించే విశ్వాసం గురించి ప్రవక్తలతో హేళనచేసి వాదించే వారు. ఆ విషయాన్ని అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ أَيَعِدُكُمْ أَنَّكُمْ إِذَا مِتُّمْ وَكُنتُمْ تُرَابًا وَعِظَٰمًا أَنَّكُم مُّخْرَجُونَ ﴿٣٥﴾ هَيْهَاتَ هَيْهَاتَ لِمَا تُوعَدُونَ ﴿٣٦﴾ إِنْ هِىَ إِلَّا حَيَاتُنَا ٱلدُّنْيَا نَمُوتُ وَنَحْيَا وَمَا نَحْنُ بِمَبْعُوثِينَ ﴿٣٧﴾ إِنْ هُوَ إِلَّا رَجُلٌ ٱفْتَرَىٰ عَلَى ٱللَّهِ كَذِبًا وَمَا نَحْنُ لَهُۥ بِمُؤْمِنِينَ ﴿٣٨﴾ ﴾ المؤمنون: 35 - 38

“మీరు చనిపోయి మట్టిగా మారిపోయిన తరువాత, ఎముకలు గూడుగా అయిపోయిన తరువాత, మీరు (సమాధుల నుండి) బయటకి తీయబడ తారటా! అసంభవం! మీకు చేయబడే ఈ వాగ్దానం (నెరవేరడం అనేది) అసంభవం. ఇహలోక జీవితం తప్ప మరొక (ప్రళయ) జీవితం లేనేలేదు. మనం ఇక్కడే జీవిస్తాము. ఇక్కడే మరణిస్తాము. మనం ఎంత మాత్రం తిరిగి (ప్రళయ దినాన) లేపబడము. ఈ వ్యక్తి అల్లాహ్ పేరుతో కేవలం అబద్ధాలు కల్పిస్తున్నాడు. మేము అతను చెప్పే దానిని (విషయాలను) ఎప్పటికీ విశ్వసించం.” (23,సూరతుల్ మూమినూన్:35-38)

మరోకచోట అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ أَوَلَمْ يَرَ ٱلْإِنسَٰنُ أَنَّا خَلَقْنَٰهُ مِن نُّطْفَةٍ فَإِذَا هُوَ خَصِيمٌ مُّبِينٌ ﴿٧٧﴾ وَضَرَبَ لَنَا مَثَلًا وَنَسِىَ خَلْقَهُۥ ۖ قَالَ مَن يُحْىِ ٱلْعِظَٰمَ وَهِىَ رَمِيمٌ ﴿٧٨﴾ قُلْ يُحْيِيهَا ٱلَّذِىٓ أَنشَأَهَآ أَوَّلَ مَرَّةٍ ۖ وَهُوَ بِكُلِّ خَلْقٍ عَلِيمٌ ﴿٧٩﴾ ٱلَّذِى جَعَلَ لَكُم مِّنَ ٱلشَّجَرِ ٱلْأَخْضَرِ نَارًا فَإِذَآ أَنتُم مِّنْهُ تُوقِدُونَ ﴿٨٠﴾

أَوَلَيْسَ ٱلَّذِى خَلَقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ بِقَٰدِرٍ عَلَىٰٓ أَن يَخْلُقَ مِثْلَهُمۚ بَلَىٰ وَهُوَ ٱلْخَلَّٰقُ ٱلْعَلِيمُ
﴿٨١﴾ إِنَّمَآ أَمْرُهُۥٓ إِذَآ أَرَادَ شَيْـًٔا أَن يَقُولَ لَهُۥ كُن فَيَكُونُ ﴿٨٢﴾ فَسُبْحَٰنَ ٱلَّذِى بِيَدِهِۦ
مَلَكُوتُ كُلِّ شَىْءٍ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٨٣﴾ يس 77-83

“మేము మానవుడిని వీర్య బిందువుతో పుట్టించిన విషయం అతను చూడటం లేదా? అయినా అతడు బహిరంగ ప్రత్యర్థిగా నిలపబడ్డాడు. ఇప్పుడు అతడు మాకు పోలికలు (అలా ఇలా అని) కల్పిస్తున్నాడు. తన పుట్టుకనే (వాస్తవాన్నే) మరిచిపోతున్నాడు. పైగా, మట్టిగా మారిపోయిన ఈ ఎముకలకు తిరిగి ఎవరు జీవం పోస్తారు? అని వాదిస్తున్నాడు. (ఓ ప్రవక్తా!) అతడికి ఇలా చెప్పు: “మొదట వాటిని సృష్టించిన వాడే మళ్ళీ వాటికి జీవం పోస్తాడు.” సృష్టికి సంబంధించిన ప్రతి విషయమూ ఆయనకు తెలుసు. మీకై ఆయనే పచ్చటి వృక్షాల నుండి అగ్నిని సృష్టించాడు. మీరు దానితో కుంపట్లు రాజేసుకుంటారు. ఆకాశాలనూ, భూమినీ సృష్టించగలిగినవాడు వీరిలాంటి వారిని (మానవుల్నీ మళ్ళీ) పుట్టించలేడా? ఎందుకు చేయలేడు, ఆయన మహానిపుణుడైన సృష్టికర్త అయినప్పుడు? ఆయన ఏదైనా చేయదలుచుకున్నప్పుడు, దాన్ని కేవలం **‘అయిపో’** అని మాత్రమే ఆజ్ఞాపిస్తాడు.అంతే, అది అయిపోతుంది. ప్రతి విషయానికి సంబంధించిన సర్వాధికారాలు తన చేతిలో ఇముడ్చుకున్న ఆయన ఎంతో పరిశుద్ధుడు. ఆయన సన్నిధికే మీరంతా మరలి పోవలసి ఉంది.”

(36,సూరతు యాసీన్: 77-83)

మరోకచోట అవిశ్వాసుల వాదనను అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿وَإِذَا رَأَوْا۟ ءَايَةً يَسْتَسْخِرُونَ ﴿١٤﴾ وَقَالُوٓا۟ إِنْ هَٰذَآ إِلَّا سِحْرٌ مُّبِينٌ ﴿١٥﴾ أَءِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَعِظَٰمًا أَءِنَّا
لَمَبْعُوثُونَ ﴿١٦﴾ أَوَءَابَآؤُنَا ٱلْأَوَّلُونَ ﴿١٧﴾ قُلْ نَعَمْ وَأَنتُمْ دَٰخِرُونَ ﴿١٨﴾﴾ الصافات: 14-18

https://teluguislam.net



“ఏదైనా సూచనను చూస్తే, వారు దానిని ఎగతాళి చేసి ఎగురగొడతారు, ఇలా అంటారు, “ఇది పూర్తిగా మాయాజాలమే! కాకపోతే, మేము చనిపోయి మట్టిగా మారి, అస్తిపంజరంగా మిగిలిపోయినప్పుడు, మళ్ళీ మమ్మల్ని బ్రతికించి లేపటం జరిగే పనేనా? పూర్వకాలం నాటి మా తాత, ముత్తాతలు సైతం లేపబడతారా”? (ప్రవక్తా) వారితో “అవును (లేపబడతారు) మీరు (అల్లాహ్ ముందు) నిస్సహాయులు” అని అను.

(37,సూరతుస్ సాఫ్ఫాత్: 14-18)

ఇలాంటి అనేక వాదోపవాదాలు సత్యమైన ప్రవక్తలతో పూర్వపు కాలం ప్రజలు చేసేవారు. ప్రస్తుత కాలంలో లేక భవిష్యత్తులో ఇస్లాం ధర్మాన్ని జనులు తిరస్కరించినట్లయితే ఆశ్చర్యపడాల్సిన విషయం ఏమికాదు. అసలు అల్లాహ్ అంటూ సర్వశక్తిమంతుడు లేడనీ అనేక మంది నాస్తికులు, ధర్మ విరోధులు అలాగే వాదిస్తూ, అలాంటివే సాకులు చెబుతూ అధర్మ జీవితాలు గడుపుతున్నారు.

## 3–జన్మించినవారు మరణించక తప్పదు. మరణించిన వారు ప్రళయ దినాన జన్మించక తప్పదు

మనలో అనేక మతాలవారు మరణానంతర జీవితం గురించి భిన్న విధాలుగా విశ్వసిస్తారు. అయినా మరణానంతర జీవితం గురించి వారికి స్పష్టమైన జ్ఞానం లేదు. ప్రళయం గురించి అంతగా ఆలోచించరు. మరియు దానికి ప్రాధాన్యత కూడా ఇవ్వరు. మరణానంతర జీవిత విశ్వాసం పట్ల ఉన్న విభేదాలలో పోకుండా నేరుగా ఉత్తమమైన, సత్యమైన, ఆధారపూర్వకమైన వాస్తవాలు తెలుసుకుందాం. ఇంకా చావుకు ముందు సంభవించే కొన్ని సత్యాల గురించి, సమాధి సుఖదుఃఖాల గురించి, లెక్కల

https://teluguislam.net



గడియ గురించి, ప్రళయ దినాన సంభవించే కొన్ని సత్యాల గురించి తీర్పు దినం గురించి, స్వర్గం, నరకం గురించి, పాపపుణ్యాల గురించి, శాశ్వతమైన జీవితం గురించి అల్లాహ్ ప్రసాదించిన చివరి గ్రంథం వెలుగులో తెలుసుకుందాం. అలాగే చిట్టచివరి ప్రవక్తగా మరియు సందేశహారులుగా నియుక్తులైన ముహమ్మద్ﷺ యొక్క ప్రవచనాల ద్వారా సత్యాలను చాలా సులభంగా గ్రహించవచ్చు. మరియు ఇహపరాల సాఫల్యం పొందవచ్చు. కనుక అల్లాహ్ మానవులను ఎలా సమీకరిస్తాడనే విషయాన్ని ఇలా తెలియజేసాడు:

﴿ أَيْنَ مَا تَكُونُوا۟ يَأْتِ بِكُمُ ٱللَّهُ جَمِيعًا ۚ إِنَّ ٱللَّهَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ﴿١٤٨﴾ ﴾ البقرة:148

“మీరు ఎక్కడున్నా సరే అల్లాహ్ మిమ్మల్నీ తీసుకొస్తాడు. అల్లాహ్ సర్వశక్తి మంతుడు.” (2,సూరతుల్ బఖరా: 148)

మరోకచోట అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَيَوْمَ نُسَيِّرُ ٱلْجِبَالَ وَتَرَى ٱلْأَرْضَ بَارِزَةً وَحَشَرْنَٰهُمْ فَلَمْ نُغَادِرْ مِنْهُمْ أَحَدًا ﴿٤٧﴾ ﴾ الكهف:47

“ఆ (ప్రళయం) రోజున మేము పర్వతాలను నడిపిస్తాము, మరియు భూమి చదునైన మైదానంగా మారిపోయినట్లు మీరు చూస్తారు. ఒక్కరు కూడా మిగిలిపోకుండా మానవులందరినీ మేము చుట్టుముట్టి సమావేశపరుస్తాము.” (18,సూరతుల్ కహఫ్: 47)

నిర్జీవంగా పడి ఉన్న భూమిలో పంటలను, వృక్షాలను వర్షాన్ని కురిపించి ఎలాగైతే అల్లాహ్ పునర్జీవితాన్ని ప్రసాదిస్తాడో, అలాగే ప్రళయం రోజు వర్షాన్ని కురిపించి మట్టి నుండి మనుషులకు జీవితాన్ని ప్రసాదిస్తాడు. అందువల్లనే అల్లాహ్ అనేక చోట్ల ఆ విషయాన్ని ఇలా తెలియజేసాడు:

﴿ وَهُوَ ٱلَّذِى يُرْسِلُ ٱلرِّيَٰحَ بُشْرًۢا بَيْنَ يَدَىْ رَحْمَتِهِۦ ۖ حَتَّىٰٓ إِذَآ أَقَلَّتْ سَحَابًا ثِقَالًا سُقْنَٰهُ لِبَلَدٍ مَّيِّتٍ فَأَنزَلْنَا بِهِ ٱلْمَآءَ فَأَخْرَجْنَا بِهِۦ مِن كُلِّ ٱلثَّمَرَٰتِ ۚ كَذَٰلِكَ نُخْرِجُ ٱلْمَوْتَىٰ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ﴿٥٧﴾ ﴾ الأعراف:57

https://teluguislam.net



“ఏ ప్రదేశం వైపుకైనా (వాయువులను పంపి) అక్కడ వర్షాన్ని కురిపించి (ఆ మృత భూమి నుండి) రకరకాల పండ్లను వెలికి తీసుకొస్తాడు చూడండీ! ఈ విధంగా మేము మృతులను నిర్జీవస్థితి నుండి ఉద్భవింపజేస్తాము. బహుశా మీరు దానిని చూసిఐనా గుణపాఠం నేర్చుకుంటారేమో అని.”

(7,సూరతుల్ ఆరాఫ్: 57)

పరలోక విశ్వాసం ఇహలోక జీవిత ప్రవర్తనాశైలిలో పూర్తిగా ఇమిడి ఉంది. ఎందుకంటే అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ ٱلَّذِى خَلَقَ ٱلْمَوْتَ وَٱلْحَيَوٰةَ لِيَبْلُوَكُمْ أَيُّكُمْ أَحْسَنُ عَمَلًا ۚ وَهُوَ ٱلْعَزِيزُ ٱلْغَفُورُ ﴿٢﴾ ﴾ الملك:2

“మీలో మంచి పనులు చేసేవారెవరో పరీక్షించి చూద్దామని ఆయన జీవన్మారణాలను సృష్టించాడు. ఆయన అత్యంత శక్తి సంపన్నుడు, అత్యధికంగా మన్నించేవాడూను.” (67,సూరతుల్ముల్క్: 2)

﴿ وَمَا مِن دَآبَّةٍ فِى ٱلْأَرْضِ وَلَا طَٰٓئِرٍ يَطِيرُ بِجَنَاحَيْهِ إِلَّآ أُمَمٌ أَمْثَالُكُم ۚ مَّا فَرَّطْنَا فِى ٱلْكِتَٰبِ مِن شَىْءٍ ۚ
ثُمَّ إِلَىٰ رَبِّهِمْ يُحْشَرُونَ ﴿٣٨﴾ ﴾ الأنعام: 38

“భూమిపై సంచరించే ఏ జంతువునైనా, గాలిలో రెక్కలతో ఎగిరే ఏ పక్షినైనా చూడండి. ఇవన్నీ మీవంటి జీవరాసులే. వాటి విధివ్రాత ఉన్న గ్రంథంలో మేము ఏ కొరతా చెయ్యలేదు. తరువాత ఇవన్నీ తమ ప్రభువు వద్ద ప్రోగుచెయ్యబడేవే.” (6,సూరతుల్ అన్ఆమ్: 38)

కనుక మనం మరణానంతర జీవితం ఉందనీ హృదయ పూర్వకంగా విశ్వసించాలి. ఇంకా అల్లాహ్ తెలియజేసిన పరలోక అగోచర విషయాలను కూడా నమ్మాలి. అప్పుడే మన ఇహపరాల జీవితాలు సుఖసంతోషాలతో ఉంటాయి. ఎందుకంటే అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

https://teluguislam.net



“సత్కార్యం అంటే మీరు మీ ముఖాలను తూర్పుకో పడమరకో త్రిప్పుకోవటం కాదు. సత్కార్యం అంటే మనిషి అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని, అల్లాహ్ దూతలను, అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను హృదయ పూర్వకంగా విశ్వసించటం.”(2,సూరతుల్ బఖరా:177)

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్رضي الله عنه ఉల్లేఖించారు: ప్రవక్త ముహమ్మద్ﷺ మాతో (ప్రజలతో) సమావేశమయిఉండగా, అకస్మాత్తుగా ఒక వ్యక్తి మా వద్దకు వచ్చాడు. అతని బట్టలు ఎంతో తెల్లగా, శిరోజాలు మరెంతో నల్లగా ఉన్నాయి. అతన్ని చూస్తే ప్రయాణం చేసి వచ్చినట్టుగా గాని, అతను మాకు పరిచయమున్న వ్యక్తిగా గాని తెలియడం లేదు.

అతను వచ్చి ప్రవక్త ముహమ్మద్ﷺకు దగ్గరగా కూర్చున్నాడు, అతను తన మోకాళ్ళను ప్రవక్తﷺ మోకాళ్ళకు ఆనించాడు. తన రెండు చేతులు ప్రవక్తﷺ తొడలపై పెట్టాడు. ఆ తరువాత అతను ముహమ్మద్ﷺ: “మాకు ఇస్లాం గురించి తెలుపండి?” అని అడిగాడు.

అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ: ఇస్లాం అంటే, “అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ﷺ అల్లాహ్ సందేశహరుడనీ, నీవు సాక్ష్యం పలకడం. నమాజు చేయడం, జకాత్ చెల్లించడం, రమజాన్ ఉపవాసాలు పాటించడం, ప్రయాణ స్థోమత కలిగిఉంటే హజ్ చేయడం” అని అన్నారు.

దానికతను; “మీరు చెప్పింది నిజం” అని అన్నాడు.

మాకు ఆశ్చర్యం కలిగింది. “అతనే ప్రశ్నితున్నాడు మరియు అతనే తిరిగి ధృవీకరిస్తున్నాడని”

ఆ తరువాత అతను: “నాకు విశ్వాసం (ఈమాన్) గురించి తెలుపండి?” అని అడిగాడు.

దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ: “విశ్వాసం అంటే నీవు అల్లాహ్‌ను, అల్లాహ్ దూతలను, అల్లాహ్ ప్రవక్తలను, (పరలోకంలో) అల్లాహ్ ముందు హాజరు

https://teluguislam.net



కావలసి ఉంటుందన్న విషయాన్ని (మరణించిన తరువాత మానవులు) తిరిగి బ్రతికించబడతారన్న విషయాన్ని నమ్మాలి.'' మరియు మేలైనా, కీడైనా అల్లాహ్ తరఫునే జరుగుతుందన్న విషయాన్ని విశ్వసించాలి'' అని సమాధానమిచ్చారు.

ఆ వ్యక్తి: ''మీరు చెప్పింది నిజం'' అని అన్నాడు.

తిరిగి ఆ వ్యక్తి:''ఇహ్సాన్'' అంటే ఏమిటో నాకు తెలుపండి అని అడిగాడు.

దానికి ముహమ్మద్ﷺ ఇహ్సాన్ అంటే: ''నీవు అల్లాహ్‌ను చూస్తున్నాట్లుగా (అత్యంత భయభక్తితో) ఆరాధించాలి. నీవు ఆయనను చూడకపోయిన ఆయనయితే నిన్ను చూస్తునే ఉన్నాడు.'' (అన్న యదార్థాన్ని గుర్తించుకుంటూ ఆరాధించాలి) అని అన్నారు.

ఆ తరువాత అతను: ''నాకు ప్రళయాన్ని గురించి తెలుపండి'' అని ప్రశ్నించాడు దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ: ''ప్రళయం గురించి ప్రశ్నించేవాడికన్నా సమాధానమిచ్చేవాడికి ఎక్కువేమీ తెలియదు'' అని బదులిచ్చారు.

తిరిగి అతను: ''దాని చిహ్నాలను గురించి తెలుపండి'' అని అడిగాడు.

అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ: ''అప్పుడు దాసి తన యజమానిని కంటుంది. కాళ్ళకు చెప్పులు లేనివారు, బట్టలు లేని అనాగరికులు, పశువుల కాపర్లు భవంతుల నిర్మాణంలో ఒండొకరిని మించి పోవటాన్ని గాంచితివో ప్రళయం సమీపముందనీ గుర్తించు'' అని తెలియజేసారు.

ఆ తరువాత ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు. నేను మాత్రం చాలా సేపు వరకు అక్కడే ఉన్నాను. తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ నాతో ఓ ఉమర్ ఈ ప్రశ్నలు అడిగిన వ్యక్తి ఎవరో నీకు తెలుసా? అని ప్రశ్నించారు. అల్లాహ్‌కు మరియు అల్లాహ్ ప్రవక్తకే బగా తెలుసు అని నేను అన్నాను. ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా సెలవిచ్చారు: ''అతను జిబ్రయీల్(దైవదూత) మీకు ధర్మబోధన చేయడానికి మీ వద్దకు వచ్చారు''. (ముస్లిం)

https://teluguislam.net


# రెండవ అధ్యాయం

## మానవులకు మరణం ప్రాప్తమయ్యే లక్షణాలు

## 1–విశ్వాసికి మరణం సమీపించినప్పుడు ప్రాప్తమయ్యే మంచి లక్షణాలు.

### 1– కలిమయే షహాదత్.

مَنْ كَانَ آخِرُ قَوْلِهِ لَا إِلَهَ إِلَّا اللَّهُ دَخَلَ الْجَنَّةَ [صحيح أبوداود 2673]

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ఏ వ్యక్తి చివరి వాక్యాలు 'లా ఇలాహ ఇల్లల్లాహ్' అని ఉంటాయో వారు స్వర్గానికి పోతారు." (సహీహ్ అబూదావూద్: 2673)

### 2–నుదుటిపై చెమటలు.

హజ్రత్ బురైదﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَوْتُ الْمُؤْمِنِ بِعَرَقِ الْجَبِينِ "విశ్వాసి అయిన వ్యక్తి మరణము అతని నుదుటిపై వచ్చే చెమటలు." (సహీహ్ ఇబ్నుమాజ:1188)

ఒక ముస్లింకి మరణ యాతన సంభవించినప్పుడు నుదుటిపై చెమటలు పట్టినందుకు అతనిని సత్య విశ్వాసిగా భావించవచ్చు.

https://teluguislam.net



## 3–శుక్రవారం మరణం.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَا مِنْ مُسْلِمٍ يَمُوتُ يَوْمَ الْجُمُعَةِ أَوْ لَيْلَةَ الْجُمُعَةِ إِلَّا وَقَاهُ اللَّهُ فِتْنَةَ الْقَبْرِ(ترمذي) "ఏ ముస్లిముకైతే శుక్రవారము రాత్రి లేక పగలు మరణం సంభవిస్తుందో వారిని అల్లాహ్ సమాధి శిక్షకు గురికానివ్వడు."

(తిర్మిజీ, అహ్మద్, సహీహుల్ జామే: 5773)

## 4– షహీద్ కాబడిన ముస్లిం (అమరుడు).

- **షహీద్‌గా మృత్యువు చెందిన వ్యక్తి, అల్లాహ్ దగ్గర ఆరు విధాలుగా బహుమానం పొందుతాడు.**

హజ్రత్ మిఖ్‌దామ్ బిన్ మాదీకరబ్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: షహీద్‌కు అల్లాహ్ వద్ద ఆరు విశిష్ఠతలు ఉన్నాయి.

1) మొదటి రక్తపు చుక్క కారిన వెంటనే క్షమించబడుతాడు.
2) స్వర్గంలో అతని నివాసాన్ని అతనికి చూపబడుతుంది. మరియు సమాధి శిక్ష నుండి కాపాడబడుతాడు.
3) అతి పెద్ద (ప్రళయ) భయాందోళనకు గురికాకుండా శాంతి ప్రాప్తమౌతుంది.
4) విశ్వాసం మాధుర్యాన్ని ఆస్వాదిస్తాడు.
5) పెద్ద కళ్ళుగల హూర్ (అప్సరస) తో వివాహం జరుగుతుంది.
6) (ప్రళయం రోజు) 70మంది చుట్టాలకు (స్వర్గానికై) సిఫారసు (అతని వైపున) అంగీకరించబడుతుంది.

(తిర్మిజీ, సహీహ్ ఇబ్నుమాజ: 2257)

https://teluguislam.net



హజ్రత్ సహల్ బిన్ హునైఫ్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: “సంకల్పశుద్ధితో షహీద్‌గా మరణించాలని కోరుకున్న వ్యక్తికి అల్లాహ్ షహీదుల ఉన్నత స్థానాన్ని ప్రసాదిస్తాడు. ఒక వేళ అతనికి తన పడకపైనే మృత్యువు జరిగిఉన్నా సరే.” (ముస్లిం)

## 5–అల్లాహ్ మార్గంలో (ఫీ సబీలిల్లాహ్) మృత్యువు పొందినవారు షహీద్.

﴿ وَلَا تَحۡسَبَنَّ ٱلَّذِينَ قُتِلُواْ فِي سَبِيلِ ٱللَّهِ أَمۡوَٰتَۢاۚ بَلۡ أَحۡيَآءٌ عِندَ رَبِّهِمۡ يُرۡزَقُونَ ١٦٩ فَرِحِينَ بِمَآ ءَاتَىٰهُمُ
ٱللَّهُ مِن فَضۡلِهِۦ وَيَسۡتَبۡشِرُونَ بِٱلَّذِينَ لَمۡ يَلۡحَقُواْ بِهِم مِّنۡ خَلۡفِهِمۡ أَلَّا خَوۡفٌ عَلَيۡهِمۡ وَلَا هُمۡ يَحۡزَنُونَ ١٧٠
يَسۡتَبۡشِرُونَ بِنِعۡمَةٖ مِّنَ ٱللَّهِ وَفَضۡلٖ وَأَنَّ ٱللَّهَ لَا يُضِيعُ أَجۡرَ ٱلۡمُؤۡمِنِينَ ١٧١ ﴾ آل عمران:169-171

“అల్లాహ్ మార్గంలో చంపబడ్డవారిని మృతులుగా భావించకండి. వాస్తవానికి వారు తమ ప్రభువు వద్ద (అల్లాహ్ దృష్టిలో) బ్రతికే ఉన్నారు, ఆహారం ప్రసాదించబడుతున్నది. అల్లాహ్ తన కృపతో ప్రసాదించిన దానిపట్ల వారు ఎంతో సంతోషంగా ఉన్నారు. తమ వెనుక (ప్రపంచంలో) ఉండిపోయి ఇంకా తమతో చేరని విశ్వాసులకు (పుణ్యాత్ములకు) కూడా ఏ విధమైన భయంకానీ, దుఃఖంకానీ కలిగే అవకాశం లేదని వారు నిశ్చింతగా ఉన్నారు. అల్లాహ్ బహుమానాలకు, ఆయన అనుగ్రహాలకు (సంతోషంతో) వారు పొంగిపోతున్నారు. నిశ్చయంగా విశ్వాసుల ప్రతిఫలాన్ని అల్లాహ్ వృధా చెయ్యడు.” (3,ఆలి ఇమ్రాన్: 169–171)

مَا تَعُدُّوْنَ الشَّهِيْدَ فِيْكُمْ ؟ " قَالُوا : يا رَسُوْلَ الله مَنْ قُتلَ فِيْ سَبِيْلِ الله فَهُوَ شَهِيْدٌ قـــالَ : " إِنَّ شُهَدَاءَ أُمَّتِيْ إذًا لَقَلِيْل:– قَالُوا فَمَنْ يا رَسُوْلَ الله قَالَ: مَنْ مَاتَ فِي سَبِيلِ اللَّه فَهُوَ شَهِيدٌ وَمَـــنْ مَاتَ فِي الطَّاعُونِ فَهُوَ شَهِيدٌ وَمَنْ مَاتَ فِي الْبَطْنِ فَهُوَ شَهِيدٌ وَمَنْ غَرِقَ فَهُوَ شَهِيدٌ. (مسلم)

హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ “మీలో షహీద్‌గా మృత్యువు చెందినారనే విషయాన్ని ఎలా తెలుసుకోగలరు” అని

https://teluguislam.net



ప్రశ్నించారు. అప్పుడు వారు 'ఎవరైతే అల్లాహ్ మార్గంలో చంపబడ్డారో వారే షహీద్' అని అనుచరులు అన్నారు. అలాగైతే నా జాతిలో షహీదుల సంఖ్య చాలా తక్కువే! అని ప్రవక్త ముహమ్మద్ﷺ అన్నారు. అయితే, ''వారెవరో కాస్త తెలుపండి'' అని ప్రజలు అడిగారు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ: ''అల్లాహ్ మార్గంలో చంపబడ్డవారు షహీద్, అల్లాహ్ మార్గంలో **(ఫీ సబీలిల్లాహ్)**మృత్యువు పొందినవారు షహీద్, అంటువ్యాధి **(మహమ్మారి)** వలన మృత్యువు పొందినవారు షహీద్, కడుపు బాధ వలన మృత్యువు పొందినవారు షహీద్, నీటిలో మునిగి మృత్యువు పొందినవారు షహీద్'' అని తెలియజేసారు. (ముస్లిం)

హ(జత్ జాబిర్ బిన్ ఉతైక్رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

(الشُّهَدَاءُ سَبْعَةٌ سِوَى الْقَتْلِ فِي سَبِيلِ اللَّهِ الْمَطْعُونُ شَهِيدٌ وَالْغَرِقُ شَهِيدٌ وَصَاحِبُ ذَاتِ الْجَنْبِ شَهِيدٌ وَالْمَبْطُونُ شَهِيدٌ وَالْحَرِقُ شَهِيدٌ وَالَّذِي يَمُوتُ تَحْتَ الْهَدْمِ شَهِيدٌ وَالْمَرْأَةُ تَمُوتُ بِجُمْعٍ شَهِيدٌ) صحيح الجامع

''అల్లాహ్ మార్గంలో చంపబడిన షహీద్ గాకుండా ఇంకా ఏడు రకాల షహీద్‌లు ఉన్నారు. ''మహమ్మారి కారణంగ చనిపోయినవారు షహీద్, నీళ్ళలో మునిగి చనిపోయినవారు షహీద్, నిమోనియా వ్యాధి వలన చనిపోయినవారు షహీద్, కడుపు బాధ వలన చనిపోయినవారు షహీద్, అగ్నిలోపడి కాలిపోయినవారు షహీద్, దేని క్రిందనైనా పడిపోయి నలిగి చనిపోయినవారు షహీద్, గర్భస్రావం జరిగి ఆ బాధలోనే చనిపోయిన స్త్రీ షహీద్.''[1] (సహీహ్ అల్ జామే: 3739)

[1] **నోట్: పైన చెప్పబడిన వివిధ మరణాలు అనుకోకుండా జరిగే సంఘటల కారణంగా మృత్యువు ప్రాప్తమైతే 'షహీద్' అనే పుణ్యమైన మృత్యువు అవుతుంది.**

https://teluguislam.net



హజ్రత్ సయీద్ బిన్ జైద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "తమ ధనానికి బదులు చంపబడ్డ వ్యక్తి షహీద్. తమ కుటుంబీకుల (రక్షణ)కై చంపబడ్డ వ్యక్తి షహీద్. తమ ధర్మాని (రక్షించుట)కై చనిపోయిన వ్యక్తి షహీద్. తన ప్రాణాన్ని (రక్షించుకొనుట)కై చంపబడ్డ వ్యక్తి షహీద్." (సహీహ్ అల్ జామే: 6445)

## 6–పుణ్యకార్యాలు చేస్తుండగా మరణం సంభవిస్తే స్వర్గం ప్రాప్తమవుతుంది.

హజ్రత్ హుజైఫాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

1) "ఎవరైనా సంకల్పశుద్ధితో لَا إِلَهَ إِلَّا اللَّهُ 'లా ఇలాహ ఇల్లల్లాహ్' అని చెప్పి మరణించినట్లయితే స్వర్గానికి పోతారు.

2) ఎవరైనా సంకల్పశుద్ధితో ఉపవాసం ఉన్న రోజు మరణించినట్లయితే స్వర్గానికి పోతారు.

3) ఎవరైనా సంకల్పశుద్ధితో దానము చేసినప్పుడు మరణించినట్లయితే స్వర్గానికి పోతారు." (సహీహ్ తర్గీబ్ వత్ తర్హీబ్: 985)

---

**ఒకవేళ కావాలనీ మరియు ఉద్దేశపూర్వకంగా తమ ప్రాణాలకు హాని కలిగించుకొనీ ఆత్మహత్యకు పాల్పడితే శాశ్వతమైన నరక శిక్ష తప్పదు. కనుక హదీసులో ఇలా ఉంది.**

**హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ఎవరైతే ఉరి వేసుకొని చనిపోతాడో అతను నరకంలో ఉరి వేసుకొనే శిక్షను అనుభవిస్తాడు. ఎవరైతే కత్తితో పొడుచుకొని చనిపోతాడో అతను నరకంలో కత్తితో పొడుచుకొనే శిక్షను అనుభవిస్తాడు." (బుఖారీ)**

https://teluguislam.net



# 2-అవిశ్వాసికి మరణం సమీపించినప్పుడు ప్రాప్తమయ్యే చెడ్డ లక్షణాలు.

## 1) ధర్మాన్ని తప్పుగా విశ్వసించిన ప్రజలు.

ధర్మాన్ని తప్పుగా విశ్వసించినవారు. అధర్మంగా ఆచరించి అల్లాహ్‌పై ఆశలు పెంచుకున్నవారు స్వర్గంలో ప్రవేశించరు. వారి కర్మలన్నీ వృధా అవుతాయి. తరువాత వారంతా నరకానికి ఆహుతి అవుతారు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ قُلْ هَلْ نُنَبِّئُكُم بِٱلْأَخْسَرِينَ أَعْمَٰلًا ﴿١٠٣﴾ ٱلَّذِينَ ضَلَّ سَعْيُهُمْ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَهُمْ يَحْسَبُونَ أَنَّهُمْ يُحْسِنُونَ
صُنْعًا ﴿١٠٤﴾ أُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ كَفَرُوا۟ بِـَٔايَٰتِ رَبِّهِمْ وَلِقَآئِهِۦ فَحَبِطَتْ أَعْمَٰلُهُمْ فَلَا نُقِيمُ لَهُمْ يَوْمَ ٱلْقِيَٰمَةِ وَزْنًا
﴿١٠٥﴾ ذَٰلِكَ جَزَآؤُهُمْ جَهَنَّمُ بِمَا كَفَرُوا۟ وَٱتَّخَذُوٓا۟ ءَايَٰتِى وَرُسُلِى هُزُوًا ﴿١٠٦﴾ ﴾ الكهف: 103-106

“ప్రవక్తా! వారితో ఇలా అను: “తాము చేసిన పనుల విషయంలో అందరికంటే ఎక్కువగా విఫలులయ్యేవారు ఎవరో, (నష్టపోయే వారెవరో) మీకు తెలుపమంటారా? వారెవరంటే, ప్రాపంచిక జీవితంలో వారి ప్రయత్నాలన్నీ ఋజుమార్గం నుండి వైదొలగి ఉంటాయి. అయినా వారు తాము చేసేదంతా సవ్యంగానే ఉందని భావిస్తారు. వారు తమ ప్రభువు వాక్యాలను నమ్మకుండా (ప్రళయదిన్నా న్ని) తిరస్కరించినవారు. ఆయన సాన్నిధ్యంలో హాజరుకావలసి ఉన్నదనే విషయాన్ని విశ్వసించనివారు. ఇందువల్ల వారి కర్మలన్నీ వృధా అయిపోయాయి. ప్రళయ దినాన మేము వాటికి ఏ మాత్రమూ విలువనీయము. వారి ప్రతిఫలం నరకం - వారు

https://teluguislam.net


అవిశ్వాసానికి పాల్పడినందుకు బదులుగా, వారు మా వాక్యాలనూ, మా ప్రవక్తలనూ ఎగతాళి చేసినదానికి ఫలితంగా.''

(18,సూరతుల్ కహఫ్: 103-106)

1) తమ పొరపాట్లకు అల్లాహ్ సమక్షంలో క్షమాపణ కోరుకోకుండా, పాపాలపై పాపాలు కూడబెట్టేవారికి మృత్యువు చాలా ఘోరంగా మరియు కఠినంగా ప్రాప్తమవుతుంది.

2) ఆరాధన స్థిరత్వాన్ని వదలెయ్యటం వలన లేక తమకు తోచిన విధంగా, తమ ఇష్టానికి అనుగుణంగా ధర్మాన్ని అనుసరించడం వలన సుఖమైన మృత్యువుకు దూరమవుతారు.

3) విశ్వాస బలహీనత (జూఫుల్ ఈమాన్) వలన మనిషి బాధాకరమైన మరణాన్ని పొందుతాడు.

# 3-మరణం సమీపించినప్పుడు దైవదూతలు ప్రత్యక్షమవుతారు

మరణం సమీపించినప్పుడు అవిశ్వాసులు, సత్యాన్ని తిరస్కరించినవారు, మరియు వంచకులు దైవదూతలను చూసి తీవ్ర భయాందోళనకు గురికాబడుతారు.

విశ్వాసులు మరియు పుణ్యాత్ములు అల్లాహ్ ఇష్టానుసారం తమ జీవితాలను గడిపినవారు సుఖ సంతోషాలతో మృత్యువు పొందుతారు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَلَوْ تَرَىٰٓ إِذِ ٱلظَّـٰلِمُونَ فِى غَمَرَٰتِ ٱلْمَوْتِ وَٱلْمَلَـٰٓئِكَةُ بَاسِطُوٓا۟ أَيْدِيهِمْ أَخْرِجُوٓا۟ أَنفُسَكُمُ ۖ ٱلْيَوْمَ تُجْزَوْنَ عَذَابَ ٱلْهُونِ بِمَا كُنتُمْ تَقُولُونَ عَلَى ٱللَّهِ غَيْرَ ٱلْحَقِّ وَكُنتُمْ عَنْ ءَايَـٰتِهِۦ تَسْتَكْبِرُونَ ﴿٩٣﴾ ﴾ الأنعام:93

https://teluguislam.net



“ఈ దుర్మార్గులు మరణవేదనతో సతమతమవుతూ ఉండగా అల్లాహ్ దూతలు తమ హస్తాలను చాచి “ఇటుతెండి! బయటకు తియ్యండి మీ ప్రాణాలను, అల్లాహ్ పట్ల అసత్యాలను పలికినందుకు, మరియు అల్లాహ్ ఆయతుల (వాక్యాల) పట్ల అహంకారాన్ని ప్రదర్శించినందుకు ఫలితంగా ఈ రోజు మీకు అవమానకరమైన శిక్ష విధించబడుతుంది. అని అంటూ ఉండగా నువ్వు చూడగలిగితే ఎంత బావుండేది.”

(6,సూరతుల్ అన్ఆమ్: 93)

**ప్రతి మానవుడు రెండు విధాలలో ఏదోఒక విధంగా మృత్యువు పొందుతాడు.**

**ఒకటి:** మనిషికి అల్లాహ్ పట్ల ఉన్న విశ్వాసమునకు అనుగుణంగా ఉంటుంది.

**రెండోది:** మనిషికి అల్లాహ్ పట్ల ఉన్న అవిశ్వాసమునకు అనుగుణంగా ఉంటుంది. ఖుర్ఆన్ మరియు సహీహ్ హదీసులలో వాటి వాస్తవాలు పలు రకాలుగా వివరించబడి ఉన్నాయి. అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ كَلَّآ إِذَا بَلَغَتِ ٱلتَّرَاقِيَ ﴿٢٦﴾ وَقِيلَ مَنْۜ رَاقٖ ﴿٢٧﴾ وَظَنَّ أَنَّهُ ٱلْفِرَاقُ ﴿٢٨﴾ وَٱلْتَفَّتِ ٱلسَّاقُ بِٱلسَّاقِ ﴿٢٩﴾ إِلَىٰ رَبِّكَ يَوْمَئِذٍ ٱلْمَسَاقُ ﴿٣٠﴾ ﴾ القيامة:26–30

“ఎంత మాత్రం కాదు, ప్రాణం గొంతులోకి వచ్చినప్పుడు, మంత్రించి ఊదేవారెవరైనా ఉన్నారా? అని అనబడినప్పుడు, ఇది ప్రపంచం నుండి వేరైపోయే సమయమనీ మనిషి తెలుసుకుంటాడు. ఒక కాలుతో మరొక కాలు కలిసిపోయినప్పుడు, అది నీ ప్రభువు వైపునకు తరలిపోయే రోజు అవుతుంది.” (75,అల్ ఖియామహ్: 26–30)

https://teluguislam.net



﴿إِنَّ ٱلَّذِينَ قَالُواْ رَبُّنَا ٱللَّهُ ثُمَّ ٱسۡتَقَٰمُواْ تَتَنَزَّلُ عَلَيۡهِمُ ٱلۡمَلَٰٓئِكَةُ أَلَّا تَخَافُواْ وَلَا تَحۡزَنُواْ وَأَبۡشِرُواْ بِٱلۡجَنَّةِ ٱلَّتِي كُنتُمۡ تُوعَدُونَ ٣٠ نَحۡنُ أَوۡلِيَآؤُكُمۡ فِي ٱلۡحَيَوٰةِ ٱلدُّنۡيَا وَفِي ٱلۡأٓخِرَةِۖ وَلَكُمۡ فِيهَا مَا تَشۡتَهِيٓ أَنفُسُكُمۡ وَلَكُمۡ فِيهَا مَا تَدَّعُونَ ٣١ نُزُلٗا مِّنۡ غَفُورٖ رَّحِيمٖ ٣٢﴾ السجدة: 30-32

“అల్లాహ్‌యే మా ప్రభువు అని పలికి ఆ మాట మీదనే స్థిరంగా నిలబడే వారిపై నిశ్చయంగా అల్లాహ్ దూతలు అవతరిస్తారు. వారు వారితో ఇలా అంటారు: ‘భయపడకండీ, బాధపడకండీ! మీకు వాగ్దానం చేయబడిన స్వర్గం అనే శుభవార్తను విని ఆనందించండి. మేము ఈ ప్రాపంచిక జీవితంలో కూడ మీకు సహచరులుగా ఉంటాము. పరలోకంలో కూడా ఉంటాము. అక్కడ మీరు కోరినదల్లా మీకు లభిస్తుంది. మీరు ఆశించే ప్రతి వస్తువూ మీదవుతుంది. ఇవీ మీకు లభించే ఆతిధ్యపు ఏర్పాట్లు. క్షమాశీలుడు, కరుణామయుడు అయిన అల్లాహ్ వైపు నుండి.’’

(41,హామీమ్ అస్సజ్దా: 30-32)

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘విశ్వాసుడైన దాసునికి ప్రపంచం నుండి అతని (జీవితం) తెగిపోయి పరలోకానికి పోయేటప్పుడు, అతని వద్దకు ఆకాశము నుండి అల్లాహ్ దూతలు దిగివస్తారు. వారి ముఖాలు తెల్లగా సూర్య కాంతిలా మెరుస్తూ ఉంటాయి. వారి వద్ద కఫన్ (మృతదేహానికి ధరింపజేసే) దుస్తులు మరియు సుగంధాలు ఉంటాయి. అతను చూడగలిగినంత దూరము వరకు అతని ముందు (అల్లాహ్ దూతలు) కూర్చుంటారు. తరువాత మలకుల్ మౌత్ (ప్రాణంతీసే దూత) వచ్చి అతని తల దగ్గర కూర్చుంటారు. అప్పుడు అతనితో:

'ఓ పరిశుద్ధమైన మనసా! (ఓ తృప్తి పొందిన మనసా) అల్లాహ్ నుండి క్షమాపణ పొందుటకై అతని ప్రేమ పొందుటకై పదా'...అని అంటారు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలిపారు: 'అప్పుడు మనిషి ప్రాణము కూజా (సురాయి) మూతి నుండి నీరు ఎంత తేలికగా బయటకు వస్తుందో! అంత తేలికగా అతని ప్రాణము తీసుకోబడును.

మరొక ఉల్లేఖనం ప్రకారము: "అతని ప్రాణము తీసేవరకు భూమ్యాకాశాల మధ్యలో ఉన్న అల్లాహ్ దూతలు, మరియు ఆకాశంలో ఉన్న అల్లాహ్ దూతలందరూ అతని కొరకు ప్రార్థనలు చేస్తారు. అతని కొరకై ఆకాశము యొక్క ద్వారాలు తెరవబడుతాయి. ఆకాశాలలో ప్రతి దూత మా ద్వారము గుండా ఆ ప్రాణము ఎక్కి రావాలనీ అల్లాహ్‌ను వేడుకుంటారు."

"అవిశ్వాసుడైన (అల్లాహ్‌ను నమ్మనివాడు) దాసునికి–మరొక ఉల్లేఖనం ప్రకారం: "పాపాత్ముడైన దాసునికి ప్రపంచం నుండి అతని (జీవితం) సంబంధం తెగిపోయి, పరలోకానికి పోయేటప్పుడు అతని వద్దకు ఆకాశము నుండి అల్లాహ్ దూతలు దిగివస్తారు. వారి ముఖాలు (కఠినంగా, భయంకరంగా) నల్లగా ఉంటాయి. వారి వద్ద కఫన్‌గా (మృత దేహానికి ధరింపజేసే దుస్తులు అగ్నితో చేసిన) పట్టా ఉంటుంది. అతను చూడగలిగినంత దూరము వరకు అతని ముందు (అల్లాహ్ దూతలు) కూర్చుంటారు. తరువాత మలకుల్ మౌత్ (ప్రాణంతీసే దూత) వచ్చి అతని తల దగ్గర కూర్చుంటారు. అప్పుడు అతనితో: "ఓ నీచమైన మనసా! అల్లాహ్ ద్వేషాన్ని ఆయన కోపాన్ని పొందుటకై నీవు పదా"...అని అంటారు.

https://teluguislam.net



తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలిపారు: **'అప్పుడు మనిషి ప్రాణాన్ని ఇనుప కమ్మీల (దంతె)తో తడిగాఉన్న చర్మం నుండి (వెంట్రుకలను గీకి తీసినట్లు) అతని అంగాలను, నరాలను తెంపుతూ ప్రాణాన్ని తీస్తారు.** భూమ్యాకాశాలలో ఉన్న అల్లాహ్ దూతలు, ఆకాశంలో ఉన్న దూతలు శపిస్తుంటారు. అతని కొరకై ఆకాశం యొక్క ద్వారాలు మూసి వేస్తారు. ఆకాశాలలో ఉన్న ప్రతి దూత తమ ద్వారము గుండా ఆ ఆత్మ ఎక్కి రాకూడదనీ అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఉంటారు.''

(అబూదావూద్, హాకిమ్, అహ్‌కాముల్ జనాయిజ్ లిల్ అల్‌బాని: 105)

﴿ إِنَّ ٱلَّذِينَ تَوَفَّىٰهُمُ ٱلْمَلَٰٓئِكَةُ ظَالِمِىٓ أَنفُسِهِمْ قَالُوا۟ فِيمَ كُنتُمْ ۖ قَالُوا۟ كُنَّا مُسْتَضْعَفِينَ فِى ٱلْأَرْضِ ۚ قَالُوٓا۟ أَلَمْ تَكُنْ أَرْضُ ٱللَّهِ وَٰسِعَةً فَتُهَاجِرُوا۟ فِيهَا ۚ فَأُو۟لَٰٓئِكَ مَأْوَىٰهُمْ جَهَنَّمُ ۖ وَسَآءَتْ مَصِيرًا ﴿٩٧﴾ ﴾ النساء:97

''తమ ఆత్మలకు అన్యాయం చేసుకుంటూ ఉండేవారి ప్రాణాలను తీసి అల్లాహ్ దూతలు వారిని **'ఇదేమిటి మీ స్థితి ఇలా ఉంది?'** అని అడుగుతారు. అప్పుడు వారు ఇలా సమాధానం ఇస్తారు: ''మేము దేశంలో బలహీనులలముగా నిస్సహాయులలముగా ఉండేవారము.'' (అప్పుడు) అల్లాహ్ దూతలు ''అల్లాహ్ భూమి విశాలంగా లేదా మీరు వలస పోవటానికి?'' (అని వారిని) అడుగుతారు. వారి నివాసం నరకం అది మహాచెడ్డ నివాసం.'' (4,సూరతున్ నిసా: 97)

## 4- మరణ వేదనలు (సకరాతుల్ మౌత్)

మనిషి మరణ స్థితిలో ఉన్నప్పుడు భరించే కష్టాలు, దుఃఖాలు ఆ సమయంలో ఉన్నవాడికంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పవచ్చు. ఆ కష్టాల గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَجَآءَتْ سَكْرَةُ ٱلْمَوْتِ بِٱلْحَقِّ ۖ ذَٰلِكَ مَا كُنتَ مِنْهُ تَحِيدُ ﴿١٩﴾ ﴾ ق: 19

“ఇదిగో చూడండి, మరణయాతన తన సత్యంతో వచ్చేసింది. నీవు తప్పించు కోవటానికి ప్రయత్నం చేసిన విషయం ఇదే.”

(50,సూరతుల్ ఖాఫ్: 19)

## ముహమ్మద్ﷺ మరణ వేదనలో ఉన్నప్పుడు బాధలను అనుభవించారు:

హ్రజత్ ఆయిషారజియల్లాహుఅన్హా కథనం; “ప్రవక్త ముహమ్మద్ﷺ తన వద్ద ఉన్న చన్నీళ్ళ గిన్నెలో చేతులను ముంచి ఆ తడి చేతులతో ముఖం మీద రుద్దుకునేవారు. మరియు لاَ إِلَهَ إِلاَّ اللَّـــهُ إِنَّ لِلْمَــوْتِ سَـــكَرَاتٍ ‘లా ఇలాహ ఇల్లల్లాహ్ ఇన్న లిల్ మౌతి సకరాత్’ (అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవ్వడు లేడు. మరణ వేదనలు చాలా కఠినమైనవి) అని అనుక్షణం చెప్పేవారు. తరువాత తమ చేతితో పైకెత్తి సైగా చేస్తూ ఇలా అన్నారు: (فِيْ الرَّفِيْقِ الأَعْلَـــى) ‘ఫిర్ రఫీఖిల్ ఆలా’ (గొప్పస్నేహితుని వద్దకు చేర్చు) ఆ తరువాత మరణించారు. చేయి క్రిందకు పడిపోయింది.” (బుఖారీ)

కాని అవిశ్వాసులు అలాంటి పదాలను చెప్పలేరు. ఎందుకంటే అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿وَلَوْ تَرَىٰٓ إِذِ ٱلظَّـٰلِمُونَ فِى غَمَرَٰتِ ٱلْمَوْتِ وَٱلْمَلَـٰٓئِكَةُ بَاسِطُوٓا۟ أَيْدِيهِمْ أَخْرِجُوٓا۟ أَنفُسَكُمُ ٱلْيَوْمَ تُجْزَوْنَ عَذَابَ ٱلْهُونِ بِمَا كُنتُمْ تَقُولُونَ عَلَى ٱللَّهِ غَيْرَ ٱلْحَقِّ وَكُنتُمْ عَنْ ءَايَـٰتِهِۦ تَسْتَكْبِرُونَ ﴿٩٣﴾﴾ الأنعام: 93

“ఈ దుర్మార్గులు మరణవేదనలో చిక్కుకుని ఉండగా అల్లాహ్ దూతలు తమ హస్తాలను చాచి “ఇటుతెండి! బయటకు తియ్యండి మీ ప్రాణాలను, అల్లాహ్ పట్ల అసత్యాలను పలికినందుకు, మరియు అల్లాహ్ ఆయతుల (వాక్యాల) పట్ల అహంకారాన్ని ప్రదర్శించినందుకు ఫలితంగా ఈ రోజు మీకు అవమానకరమైన శిక్ష విధించబడుతుంది. అని అంటూ ఉండగా నువ్వు చూడగలిగితే ఎంత బావుండేది.” (6,సూరతుల్ అన్ఆమ్: 93)

హ|జత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: الشَّهِيدُ لَا يَجِدُ مَسَّ الْقَتْلِ إِلَّا كَمَا يَجِدُ أَحَدُكُمُ الْقَرْصَةَ يُقْرَصُهَا "వీరమరణం పొందేవారు తనను హతమార్చే సమయంలో చీమ కుట్టినంత బాధ మాత్రమే అనుభవిస్తాడు." (తిర్మిజీ, నసాయి, హదీస్ హసన్)

# 5- ఆకాశాలపైకి ఆత్మ ప్రయాణం

## 1-విశ్వాసిగా ఉన్న పుణ్యాత్ముని ముస్లిం ఆత్మకు లభించే గౌరవం.

అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ إِذَا جَآءَ أَحَدَكُمُ ٱلۡمَوۡتُ تَوَفَّتۡهُ رُسُلُنَا وَهُمۡ لَا يُفَرِّطُونَ ﴿٦١﴾ ﴾ الأنعام:61

"ఆయన పంపిన అల్లాహ్ దూతలు అతని ప్రాణం తీసుకుంటారు. తమ కర్తవ్య నిర్వహణలో వారు ఏ మాత్రం అజాగ్రత్త చూపరు."

(6,సూరత అన్అామ్: 61)

﴿ كَلَّآ إِنَّ كِتَٰبَ ٱلۡأَبۡرَارِ لَفِي عِلِّيِّينَ ﴿١٨﴾ وَمَآ أَدۡرَىٰكَ مَا عِلِّيُّونَ ﴿١٩﴾ كِتَٰبٞ مَّرۡقُومٞ ﴿٢٠﴾ ﴾ المطففين: 18-20

"ఎంత మాత్రం కాదు, నిస్సందేహంగా సజ్జనుల కర్మల పత్రం ఉన్నతస్థాయి వ్యక్తులకు సంబంధించిన గ్రంథంలో ఉంటుంది. ఉన్నత స్థాయి వ్యక్తులకు సంబంధించిన గ్రంథం అంటే ఏమిటో నీకు తెలుసా? అదొక వ్రాయబడి ఉన్న గ్రంథం, అల్లాహ్‌కు సన్నిహితులైన దూతలు దాన్ని కాపలా కాస్తూ ఉంటారు." (83,అల్ ముతఫ్ఫిఫీన్: 18-20)

హ|జత్ బరా బిన్ ఆజిబ్ ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: "పుణ్యాత్ముని ప్రాణము తీసేవరకు భూమ్యాకాశాల మధ్యలో ఉన్న అల్లాహ్ దూతలు మరియు ఆకాశంలో ఉన్న అల్లాహ్ దూతలందరూ

అతని కొరకు ప్రార్థనలు చేస్తారు. అతని కొరకై ఆకాశాల ద్వారాలన్నీ తెరుస్తారు. ఆకాశాలలో ఉన్న ప్రతి దూత తమ ద్వారము గుండా ఆ శుభాత్మ రావాలనీ అల్లాహ్‌ను ప్రార్థనలు చేస్తారు.''

అల్లాహ్ దూతలు: ''ఆ ఆత్మను తమ చేతిలో తీసుకున్న తరువాత రెప్పపాటుకై కూడా ఆలస్యం చెయ్యకుండా **దాన్ని సుగంధ వస్త్రంలో చుట్టుకొని తీసుకెళ్ళతారు. ప్రపంచ సుగంధాలన్నిటిలోకి ఆ సుగంధ పరిమళం ఎంతో మధురమైనదిగా ఉంటుంది.''**

తరువాత ఆ ఆత్మను తీసుకొని (ఆకాశాల)పైకి పోతారు. అప్పుడు ఆ దారిలో కలిసే ప్రతి అల్లాహ్ దూత ''ఈ శుభకరమైన ఆత్మ'' ఎవరిదనీ ప్రశ్నిస్తారు?

వారు **'ఇతను ఫలానా వ్యక్తి'** అని, అతని ప్రపంచపేర్లన్నిటిలో కంటే అతి మంచి పేరును పేర్కుంటారు.

అలా ప్రపంచపు (మొదటి) ఆకాశమునకు చేరుకుంటారు. అక్కడున్న వారితో ఆకాశపు ద్వారాలు తెరవమంటారు.

వారు (అల్లాహ్ దూతలు) ఆ శుభాత్మను స్వాగతిస్తూ (ఆకాశ ద్వారాలను) తెరుస్తారు.

అలా శుభాత్మను ఏడు ఆకాశాలకు తీసుకువెళ్ళి చివరకు అల్లాహ్ సన్నిధిలో ప్రవేశపెడతారు. అప్పుడు అల్లాహ్ 'అతని పేరు **ఇల్లియ్యీన్** (సత్కర్మల చిట్టా) లో వ్రాయండి' అని అంటాడు.

ఇల్లియ్యీన్ అంటే ఏమిటో నీకు తెలుసా? ''అది ఒక లిఖిత గ్రంథం. దాన్ని సన్నిహితులైన అల్లాహ్ దూతలు కాపాడుతున్నారు.''

https://teluguislam.net



తరువాత వారు ఇల్లియ్యీన్‌లో అతని పేరు రాస్తారు. ఆ ఆత్మను తిరిగి భూలోకానికి పంపండనీ(అల్లాహ్) ఆదేశిస్తాడు. ఎందుకంటే అల్లాహ్ సూక్తి ఇలా ఉంది: ''నేనతడ్ని అక్కడి (భూమి)నుండే పుట్టించాను తిరిగి అక్కడికే పంపుతాను. మరోసారి అక్కడి నుండే బ్రతికించి (ప్రళయం రోజు) వెలికితీస్తాను.''

ఆ విధంగా అతని ఆత్మను భోలోకానికి (సమాధిలోకి) చేర్చుతారు. తరువాత ఆ ఆత్మను అతని శరీరంలోకి ప్రవేశపెడుతారు. మృతునికి ఖననం చేసి తిరిగి వెళ్ళిపోయేవారి (బంధువుల) పాదరక్షల సవ్వడి అతను వింటాడు. (అహ్మద్, అహ్కాముల్ జనాయిజ్, లిల్ అల్బానీ)

## 2-అవిశ్వాసికి మరియు పాపాత్ముడైన ముస్లిం ఆత్మకు ధిక్కరణ లభిస్తుంది.

﴿ حُنَفَآءَ لِلَّهِ غَيۡرَ مُشۡرِكِينَ بِهِۦۚ وَمَن يُشۡرِكۡ بِٱللَّهِ فَكَأَنَّمَا خَرَّ مِنَ ٱلسَّمَآءِ فَتَخۡطَفُهُ ٱلطَّيۡرُ أَوۡ تَهۡوِي بِهِ ٱلرِّيحُ فِي مَكَانٖ سَحِيقٖ ٣١ ﴾ الحج:31

''ఏకాగ్రతతో అల్లాహ్‌ను (మాత్రమే) ఆరాధించండి. ఆయనకు ఎవరినీ భాగస్వాములుగా చేయకండి. ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా చేసేవాడు ఆకాశం నుండి క్రింద(భూమిలో) పడిపోయినట్లే. అతనిని ఇక పక్షులైనా తన్నుకుపోతాయి లేదా గాలి అతనిని ముక్కలు ముక్కలయ్యే (దూరమ్మైన) ప్రదేశానికైనా విసరివేస్తుంది.'' (22,సూరతుల్ హజ్: 31)

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:....''అవిశ్వాసుడైన (అల్లాహ్‌ను నమ్మనివాడు) దాసునికి- మరొక ఉల్లేఖనం ప్రకారం: పాపాత్ముడైన దాసునికి ప్రపంచం నుండి అతని

https://teluguislam.net



(జీవితం) తెగిపోయి, పరలోకానికి పోయేటప్పుడు అతని వద్దకు ఆకాశము నుండి అల్లాహ్ దూతలు దిగివస్తారు. వారి ముఖాలు (కఠినంగా, భయం కరంగా) నల్లగా ఉంటాయి. వారి వద్ద కఫన్ (మృత దేహానికి ధరింపజేసే) దుస్తులుగా (అగ్నితో చేసిన) పట్టా ఉంటుంది. అతను చూడగలిగినంత దూరము వరకు అతని ముందు (అల్లాహ్ దూతలు) కూర్చుంటారు.

తరువాత **మలకుల్ మౌత్** (ప్రాణంతీసే దూత) వచ్చి అతని తల దగ్గర కూర్చుంటారు. అప్పుడు అతనితో: **"ఓ నీచమ్మైన మనసా! అల్లాహ్ ద్వేషాన్ని ఆయన కోపాన్ని పొందుటకై నీవు పదా"** అని అంటారు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలిపారు: "అప్పుడు మనిషి ప్రాణాన్ని ఇనుపకమ్మీల (దంతె)తో తడిగాఉన్న చర్మంనుండి (వెంట్రుకలను గీకి తీసినట్లు) అతని అంగాలను, నరాలను తెంపుతూ ప్రాణాన్ని తీస్తారు."

అలా అతని ఆత్మను తమ చేతిలోకి తీసుకున్న రెప్పపాటుకే అతన్ని (ఖననం చేసే) పట్టాలో చుట్టేస్తారు. ఈ భూమండల మంతటిలో గల కుళ్ళిపోయిన దేహం నుండి అతి ఘోరమ్మైన దుర్వాసన అతనిలో వస్తుంటుంది.

తరువాత ఆ అత్మను పైకి తీసుకొని పోతారు. పోయే (దారిలో) అల్లాహ్ దూతలు కలుసుకున్న ప్రతిచోట ఈ దురాత్మ ఎవరిదీ? అని ప్రశ్నిస్తారు.

అప్పుడు అతని పేర్లలో అతి చెడ్డ పేర్లను పేర్కొంటూ ఫలాన, ఫలాన (సంతానానికి) చెందినవాడు అని అంటారు.

తరువాత అతని కొరకై 'ఆకాశం యొక్క ద్వారాలు తెరవమనీ కోరుతారు' కాని వారి కొరకు 'తెరవబడవు' అని (ఖుర్ఆన్ సూక్తిని ప్రవక్తﷺ) ఇలా పఠించారు:

https://teluguislam.net



﴿ إِنَّ ٱلَّذِينَ كَذَّبُواْ بِـَٔايَٰتِنَا وَٱسۡتَكۡبَرُواْ عَنۡهَا لَا تُفَتَّحُ لَهُمۡ أَبۡوَٰبُ ٱلسَّمَآءِ وَلَا يَدۡخُلُونَ ٱلۡجَنَّةَ حَتَّىٰ يَلِجَ ٱلۡجَمَلُ فِي سَمِّ ٱلۡخِيَاطِۚ وَكَذَٰلِكَ نَجۡزِي ٱلۡمُجۡرِمِينَ ٤٠ ﴾ الأعراف:40

‘‘నమ్మండి! మా ఆయతులను (వాక్యాలను) తిరస్కరించిన వారి కొరకూ, వాటిపట్ల తలబిరుసుతనం ప్రదర్శించిన వారి కొరకూ ఆకాశ ద్వారాలు (ఎన్నటికీ) తెరవబడవు. సూది బెజ్జం గుండా ఒంటె దూరడం ఎంత అసంభవమో వారు స్వర్గంలో పోవటం కూడా అంతే అసంభవం.’’

(7,సూరతుల్ ఆరాఫ్: 40)

తరువాత అల్లాహ్: ‘‘అతని పేరును భూమి అట్టడుగు భాగంలోఉన్న **సిజ్జీన్‌లో** నమోదు చెయ్యండి.’’ అని అంటాడు.

తరువాత ఆ (ఖబీస్)ఆత్మను విసరేయబడును. అప్పుడు ఆ ఆత్మ అతని (సమాధిలో ఉన్న) దేహంలో చేరుకుంటుంది.

(అబూదావూద్, హాకిమ్, ఇబ్ను ఖుజైమా, సహీహ్ జామే: 1676)

https://teluguislam.net


# మూడవ అధ్యాయం

## సమాధిలో ఏం జరుగుతుంది?

ముస్లిం అనబడే ప్రతి వ్యక్తి సమాధి సుఖ దుఃఖాలను నిజమేనని నమ్మాలి. ఇది పరలోక అగోచర జ్ఞానానికి సంబంధించిన ఒక విశ్వసనీయ అంశం. అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రవచించిన సహీహ్ హదీసుల మేరకు సమాధి వాస్తవాలను హెచ్చు తగ్గులు చెయ్యకుండా విశ్వసించడమే మన ధర్మం. **'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్'** తీర్పు ప్రకారం సమాధిలో జరిగే సంఘటనలను యదాతథంగా విశ్వసించాలి. సమాధి సుఖ దుఃఖాలు బుద్ధి జ్ఞానానికి అందనివి. మృత్యువు చెందక ముందు వాటిని అనుభవించలేము లేక అక్కడ జరిగే సంఘటనలను నేరుగా కూడా చూడలేము. అందుకనే దాన్ని **'ఆలమే బర్జఖ్'** అంటారు.

సమాధి సుఖ దుఃఖాలను ఖుర్ఆన్ మరియు సహీహ్ హదీసుల వెలుగులో మాత్రమే గ్రహించి నమ్మాలి. అదే విధంగా నిరాధారమైన హదీసులను లేక అనేక కట్టు కథలుగా ప్రచురించబడి ఉన్న విషయాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే కొందరు స్వార్థపరులు మరియు మూర్ఖులు పుణ్యాత్ముల పేరున కట్టు కథలను ప్రచురిస్తారు. అలాగే పాపాత్ముల కథలను కూడా ప్రచురిస్తారు. **తరువాత పుణ్యాత్ముల కథలను మహిమలుగా, కరామత్‌లుగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు.** దాని వలన అమాయక ప్రజలు, బలహీన

విశ్వాసులు మోసపోతున్నారు. మరియు తమ ఇహపర సౌఖ్యాలు కోల్పోతున్నారు.

అవిశ్వాసులకు మరణం సంభవించినప్పుడు అల్లాహ్ దూతలు వారితో ఎలా వ్యవహరిస్తారనే విషయాన్ని అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿وَلَوْ تَرَىٰٓ إِذْ يَتَوَفَّى ٱلَّذِينَ كَفَرُوا۟ ۙ ٱلْمَلَـٰٓئِكَةُ يَضْرِبُونَ وُجُوهَهُمْ وَأَدْبَـٰرَهُمْ وَذُوقُوا۟ عَذَابَ ٱلْحَرِيقِ ﴿٥٠﴾ ذَٰلِكَ بِمَا قَدَّمَتْ أَيْدِيكُمْ وَأَنَّ ٱللَّهَ لَيْسَ بِظَلَّـٰمٍ لِّلْعَبِيدِ ﴿٥١﴾﴾ الأنفال:50–51

“అల్లాహ్ దూతలు అవిశ్వాసుల ప్రాణాలను తీస్తున్నప్పటి స్థితిని నీవు గనక చూస్తే ఎంత బాగుంటుంది. వారప్పుడు (అవిశ్వాసుల) ముఖాలపై, పిరుదులపై కొడుతూ ఇలా అంటారు: **“ఇక దహన యాతన అనుభవించండి. ఇది స్వయంగా మీరు ముందుగా చేజేతులా సేకరించి పెట్టిన దానికి ప్రతిఫలం.** అంతేకాని అల్లాహ్ తన దాసులకు అన్యాయం చేసేవాడు మాత్రం కాడు.” (8,సూరతు అన్ఫాల్: 50–51)

సమాధిలో ఖననం చేసిన తరువాత వారికి అక్కడ కూడా శిక్షలు తప్పవు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ٱلنَّارُ يُعْرَضُونَ عَلَيْهَا غُدُوًّا وَعَشِيًّا ۖ وَيَوْمَ تَقُومُ ٱلسَّاعَةُ أَدْخِلُوٓا۟ ءَالَ فِرْعَوْنَ أَشَدَّ ٱلْعَذَابِ ﴿٤٦﴾﴾ المومنون:46

“ఫిరౌన్ అనుచరులే ఒక భయంకరమైన శిక్షలో చిక్కుకున్నారు. వారు ఉదయం సాయంత్రం నరకాగ్ని ముందు ఉంచబడుతూ ఉంటారు. ఇంకా ప్రళయ గడియ వచ్చినప్పుడు, “ఫిరౌన్ ప్రజలను తీవ్రమైన (నరక) శిక్షలోకి ప్రవేశింపజెయ్యండి” అని ఆజ్ఞాపించ బడుతుంది.”

(40,సూరతుల్ మూమిన్: 46)

హ|జ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "మీలో ఎవరైనా చనిపోయినప్పుడు అతనికి (సమాధిలో) ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉండవలసిన శాశ్వత స్థానం చూపబడుతుంది. ఒక వేళ అతను స్వర్గవాసి అయినట్లయితే అతనికి స్వర్గాన్ని (స్వర్గ నివాసాన్ని) చూపుతారు. ఒక వేళ అతను నరకవాసి అయినట్లయితే అతనికి నరకాన్ని (నరక నివాసాన్ని) చూపుతారు. తరువాత "ఇదే నీ అసలు స్థానం. నీవు ప్రళయ దినాన లేపబడిన తరువాత ఈ స్థానానికే చేరుకోవలసి ఉంటుందనీ" అతనికి చెప్పబడుతుంది. (బుఖారీ, ముస్లిం).

హ|జ్రత్ ఆయిషాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "సమాధి శిక్షలు వాస్తవమైనవి." (బుఖారీ)

## 1-సమాధిలో ప్రశ్నోత్తరాల తరువాత జరిగే సుఖదుఃఖాలు.

మున్కర్, నకీర్ అనే ఇద్దరు అల్లాహ్ దూతలు సమాధిలో శవాలతో ప్రశ్నించుటకై నియుక్తులై ఉన్నారు. వారిద్దరూ చాలా కఠినంగా నల్లగా నీలపు రంగులో ఉంటారు. వారి గురించి సహీహ్ హదీసులలో పలుచోట్ల ప్రవక్త ముహమ్మద్ﷺ తెలియజేసారు.

హ|జ్రత్ బరా బిన్ ఆజిబ్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "నిశ్చయంగా ప్రజలు సమాధిలో ఖననం చేసిన తరువాత పరీక్షించబడుతారు. విశ్వాసిని సమాధిలో ఖననంచేసి ప్రజలు తిరిగి వెళ్ళగానే అతని వద్దకు ఇద్దరు కఠినమైన దైవదూతలు వస్తారు. వారిలో ఒకరి పేరు **మున్కర్** మరొకరి పేరు **నకీర్**.

వారిద్దరు విశ్వాసిని ఇలా ప్రశ్నిస్తారు: **‘నీ ప్రభువు ఎవరు? నీ ధర్మం ఏది? నీ ప్రవక్త ఎవరు?’’** అప్పుడు ఆ విశ్వాసి ఇదే ఆఖరి పరీక్షగా ఎదుర్కుంటాడు.

అందుకనే అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ يُثَبِّتُ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُوا۟ بِٱلْقَوْلِ ٱلثَّابِتِ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَفِى ٱلْـَٔاخِرَةِ ﴾ ابراهيم:27

‘‘అల్లాహ్ విశ్వాసులను ఒక బలమైన వాక్కు ఆధారంగా ఇహలోకంలోను, పరలోకంలోను, స్థిరమైన నిలకడను ప్రసాదిస్తాడు.’’(14,ఇబ్రాహీమ్: 27)

అప్పుడు అతను: **‘‘నా ప్రభువు అల్లాహ్, నా ధర్మం ఇస్లాం, నా ప్రవక్త ముహమ్మద్ﷺ’’** అని జవాబిస్తాడు.

తరువాత ఆకాశం నుండి ఇలా ఒక శబ్దం వస్తుంది: **‘‘నా దాసుడు నిజాన్ని చెప్పాడు. అతనికై స్వర్గం పడకను సిద్ధం చేయండి. అతనికి స్వర్గం దుస్తులు తొడగించండి. అతని కొరకు స్వర్గం వైపున్న తలుపును తెరవండి.....’’**

అవిశ్వాసిని దగ్గర ఆ దైవదూతలిద్దరూ చాలా కఠినంగా ఉంటారు. అతనితో కఠినంగానే ప్రవర్తిస్తారు. అతని వద్ద కూర్చొని:

‘‘నీ ప్రభవు ఎవరు?’’ అని ప్రశ్నిస్తారు.

అతను: ‘‘అయ్యయ్యో నాకు తెలీదే!’’ అని  అంటాడు.

తరువాత: ‘‘నీ ధర్మం ఏది?’’ అని ప్రశ్నిస్తారు.

అతను: ‘‘అయ్యయ్యో నాకు తెలీదే!’’ అని అంటాడు.

తరువాత: ‘‘ఈ వ్యక్తి మీ కొరకు ప్రవక్తగా పంపబడ్డాడే ఇతని గురించి నీ అభిప్రాయమేమిటి?’’ అని అడుగుతారు.

అప్పుడు అతను: ప్రవక్తﷺ పేరు చెప్పలేడు.

తరువాత వారిద్దరే: ‘‘ఇతను ప్రవక్త ముహమ్మద్ﷺ’’ అని తెలుపుతారు.

https://teluguislam.net


అప్పుడతను: "అయ్యయ్యో నాకు తెలీదే! ప్రజలు అలా చెప్పుకున్నట్టుగా నేను విన్నాను" అని అంటాడు.

తరువాత ఆకాశం నుండి ఒక శబ్దం వస్తుంది. **అతను అబద్ధానికి పాల్పడ్డాడు. అతనికై నరకం నుండి పడకను సిద్ధ పర్చండి. అతని కొరకు నరకం వైపున్న తలుపును తెరవండి. తరువాత అక్కడ నుండి భగభగ మండే వేడి గాలులు వీస్తాయి. ఆపై అతని సమాధిని చాలా ఇరుకుగా చేయబడును.** (దానివలన సమాధిలో అతని శరీరము ఇరుప్రక్కల ఉన్న రొమ్ము ఎముకలు (ఒకటి మధ్య ఒకటి) కలిసిపోతాయి).

(అబూదావూద్, హాకిమ్, కితాబుల్ జనాయిజ్ లిల్ అల్బానీ: 200-201)

మరొక ఉల్లేఖనం ప్రకారం: విశ్వాసి సమాధి చేయబడిన తరువాత అతని పుణ్యాలు సమాధిలో అతని ముందు అందమైన ఆకారంలో అందమైన దుస్తులు ధరించి, మంచి సువాసనతో (ఒక వ్యక్తిలా మారి) వస్తాడు.

అతను ఇలా అంటాడు: "నేను నీకు సంతోషించే శుభవార్తను ఇస్తున్నాను, అల్లాహ్ నీతో ఇష్టపడుతున్నాడనే శుభవార్తను తెలుపుతున్నాను. మరియు నీ కోసం స్వర్గం దాని అనుగ్రహాల నివాసం ఉంది. ఈ రోజు గురించే నీకు వాగ్దానం చేయబడినది."

తరువాత (మృత్యువు) అతనితో **"అల్లాహ్ నీకు కూడా శుభాల సువార్తను ప్రసాదించుగాక. నీవు ఎవరు? నీ ముఖము చాలా మంచి ముఖము, నీవు మంచినే తెస్తావు"** అని అంటాడు.

అప్పుడు ఆ వ్యక్తి: **"నేను నీ పుణ్యకార్యాలు"** అని సమాధానమిస్తాడు.

అల్లాహ్ సాక్షిగా! "నేను నిన్ను గుర్తు పట్టలేదు. ఎందుకంటే నేను అల్లాహ్ విధేయత పాటించడం అంటే (ఆలస్యం చెయ్యకుండ) చాలా తొందర

https://teluguislam.net


పడేవాణ్ణి. అల్లాహ్ అవిధేయతకు చాలా దూరంగా ఉండేవాణ్ణి. అల్లాహ్ నీకు మంచి ప్రతిఫలాన్ని ప్రసాదించుగాక.'' అని అంటాడు.

తరువాత (ఆ సమాధిలో) అతనికై స్వర్గం తలుపును తెరుస్తారు. అలాగే నరకం తలుపునూ తెరుస్తారు. తరువాత ఇలా అంటారు:

**''నీవు అల్లాహ్ అవిధేయతకు పాల్పడి ఉంటే ఇక్కడే నీ నివాసం ఉండేది. కాని దానికి బదులు అల్లాహ్ నీకు స్వర్గాన్ని ప్రసాదించాడు''** అని అంటాడు.

ఎప్పుడైతే అతను స్వర్గంలో ఉన్న అనుగ్రహాలను చూసుకుంటాడో అప్పుడు: ''ఓ అల్లాహ్ ప్రళయాన్ని తొందరగా నెరవేర్చు నేను నా కుటుంబీకుల వద్దకు, నా అనుగ్రహాల వద్దకు చేరుకోవాలి'' అని అంటాడు.

తరువాత అతనికి ''నీవు ఇక్కడే ఉండు'' అని చెప్పబడుతుంది.

అవిశ్వాసి (పాపాత్ముడు) సమాధి చేయబడిన తరువాత అతని పాపాలు సమాధిలో అతని ముందు:

**''చాలా వికృతమైన ఆకారంలో రోతవైన దుస్తులు ధరించి, దుర్వాసనతో (ఒక వ్యక్తిలా మారి) వస్తాడు.** అతను ఇలా అంటాడు:

''నేను నీకు దుఃఖించే శుభవార్త ఇస్తున్నాను. అల్లాహ్ నీకు చెడు శుభవార్త తెలుపుతున్నాడు. ఈ రోజు గురించే నీకు వాగ్దానం చేయబడినది.''

తరువాత (మృత్యువు) అతనితో: **''అల్లాహ్ నీకు చెడు సువార్తను ప్రసాదించుగాక. ఇంతకీ నీవు ఎవరు? నీ ముఖము చాలా చెడ్డ ముఖము. నీవు చెడే తెస్తావు''** అని అంటాడు.

అప్పుడు ఆ వ్యక్తి నేను: **''నీ చెడ్డ కార్యాలు''** అని సమాధానమిస్తాడు. అల్లాహ్ సాక్షిగా! ''నేను నిన్ను గుర్తు పట్టలేదు. ఎందుకంటే నేను అల్లాహ్ విధేయతను పాటించడంలో చాలా ఆలస్యం చేసేవాణ్ణి. అల్లాహ్ అవిధేయత

పాటించాలంటే చాలా తొందరపడేవాణ్ణి, అల్లాహ్ నీకు చెడ్డ ప్రతిఫలాన్ని ప్రసాదించుగాక'' అని అంటాడు.

తరువాత (ఆ సమాధిలో) ఉన్నవాడిపై అంధునిగా, చెవిటివాడిగా, మూగవాడిగా ఉన్న (దూత)ను నియమింటం జరుగుతుంది. అతని చేతిలో ఇనుప గద ఉంటుంది. ఆ గదతో ఒక సారి కొండపై కొట్టినట్లయితే, అది మట్టిగా మారిపోతుంది. దానితో (ఆ మృత్యువును) అతన్ని కొట్టడము జరుగుతుంది. ఆ దెబ్బతో అతను మట్టిగా మారిపోతాడు.

తరువాత అతను (మనిషి) ఏ రూపంలో ఉన్నాడో అదే రూపాన్ని తిరిగి ఇవ్వబడుతుంది. మరోసారి అతన్ని కొట్టడం జరుగుతుంది. దానివలన అతను (భయంకరమైన) కేకలు పెట్టుతాడు. ఆ కేకలను మనుషులు, జిన్నాతులు తప్ప ప్రతి ఒక్క(జీవి) వింటుంది.

తరువాత అతని కొరకు నరకం తలుపును తెరుస్తారు. (ఆ సమాధిలో) అతని కొరకు అగ్ని పడకను పరుస్తారు. (దాన్ని చూసి) ''ఓ నా ప్రభూ! ప్రళయం నెరవేర్చకూ'' అని అంటాడు.

(అబూదావూద్, కితాబుల్ జనాయిజ్ లిల్ అల్బానీ, పేజి నెంబరు:201-202)

## 2-సమాధి తీవ్రత.

హజ్రత్ అస్మా బిన్తే అబూ బకర్ﷺ కథనం; ''సమాధిలో మనిషి శిక్షింప బడుతాడనే విషయాన్ని ప్రవక్త ముహమ్మద్ﷺ తెలిపినప్పుడు ప్రజలందరూ (సమాధి తీవ్రత పట్ల విని భయపడి) కేకలు పెట్టారు.'' (బుఖారీ)

హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నిశ్చయంగా విశ్వాసి ఉండే సమాధి పచ్చని తోటలా

https://teluguislam.net


ఉంటుంది. అతని కొరకై ఆ సమాధిని డెబ్బై మూరలు విశాలంగా చేయబడుతుంది. మరియు అతని కొరకు ఆ సమాధిలో కాంతి పున్నమి చంద్రునిలా ప్రకాశిస్తూ ఉంటుంది.''

తరువాత ఈ ఆయతు ఎవరి గురించి అవతరించిందో మీకు తెలుసా? అని ఇలా పఠించారు: ''నా జ్ఞాపికకు (హితోపదేశం) విముఖుడైన వానికి ప్రపంచంలో జీవితం ఇరుకవుతుంది. ప్రళయ దినాన మేము అతనిని అంధుడుగా లేపుతాము.'' (20,సూరతు తాహా: 124)

ఆ తరువాత **''ప్రపంచంలో జీవితం ఇరుకవుతుంది''** అంటే మీకు తెలుసా! అని అనుచరులను ప్రశ్నించారు?

దానికి వారు: ''అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసునని'' సమాధానమిచ్చారు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: అవిశ్వాసికి సమాధి యొక్క శిక్ష (ఏలా ఉంటుందంటే) ''నా ప్రాణం ఎవరిచేతిలో ఉందో, అతని సాక్షిగా! ''అతడిపై తొబ్బై తొమ్మిది తిన్నీన్‌లను నియమించడం జరుగుతుంది. తిన్నీన్ అంటే; ఏమిటో మీకు తెలుసా? డెబ్బై సర్పములను ఒక తిన్నీన్ అంటారు. ప్రతి సర్పమునకు ఏడు తలలు ఉంటాయి. అవి అతడిని ప్రళయం వరకూ కాటేస్తుంటాయి మరియు గాయపరుస్తుంటాయి.''

(సహీహ్ అత్తర్‌గీబ్ వ త్తర్‌హీబ్: 3552)

## 1-సమాధి భయాందోళన.

ప్రవక్త ముహమ్మద్ﷺ అనుచరులు సమాధి యాతనలను తలుచుకొని ఏడ్చేవారు. హజ్రత్ హానీؓ ఆయన ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ؓ బంటు ఇలా ఉల్లేఖించారు:

https://teluguislam.net



كان عثمان بن عفان إذا وقف على قبر يبكي حتى يبل لحيته فقيل له تذكر الجنة والنار ولا تبكي وتبكي من هذا قال إن رسول الله صلى الله عليه وسلم قال إِنَّ الْقَبْرَ أَوَّلُ مَنْزِلٍ مِنْ مَنَازِلِ الْآخِرَةِ فَإِنْ نَجَا مِنْهُ فَمَا بَعْدَهُ أَيْسَرُ مِنْهُ وَإِنْ لَمْ يَنْجُ مِنْهُ فَمَا بَعْدَهُ أَشَدُّ مِنْهُ وَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهم عَلَيْهِ وَسَلَّمَ مَا رَأَيْتُ مَنْظَرًا قَطُّ إِلَّا الْقَبْرُ أَفْظَعُ مِنْهُ(ابن ماجه)

''ఉస్మాన్ﷺ ఏదైనా సమాధి దగ్గర నిలబడినప్పుడు ఏడ్చేవారు. ఏడ్చి ఏడ్చి ఆయన గడ్డము తడిచిపోయేది. అది చూసి ఆయనను కొందరు ఇలా ప్రశ్నించారు: ''మీ ముందు నరకాగ్ని గురించి ప్రస్తావించినప్పుడు ఏడవరు. కాని సమాధి ప్రస్తావన రాగానే ఏడ్చేస్తారు ఎందుకనీ?''

అప్పుడు హజ్రత్ ఉస్మాన్ﷺ ఇలా అన్నారు. ప్రవక్త ముహమ్మద్ﷺ దాని గురించి ప్రవచించినట్లు నేను ఇలా విన్నాను:

''నిశ్చయంగా సమాధి ప్రళయానికి చెందిన మొదటి మజిలీ. దాన్నుండి రక్షించబడితే దాని తరువాత వచ్చే దశలన్నీ మరింత సులభంగా ఉంటాయి. దాన్నుండి రక్షణ పొందకపోతే దాని తరువాత వచ్చే పరిస్థితులన్నీ మరింత ఎక్కువ కఠినంగా ఉంటాయి.''

తరువాత ఇలా చెప్పారు – ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రవచించారు: ''సమాధి భయంకర పరిస్థితికంటే మరే భయంకర స్థితిని నేను చూడలేదు.''

(సహీహ్ ఇబ్నుమాజ: 3442)

## 2-సమాధి చీకటి.

హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

إِنَّ هَذِهِ الْقُبُورَ مَمْلُوءَةٌ ظُلْمَةً عَلَى أَهْلِهَا وَإِنَّ اللَّهَ عَزَّ وَجَلَّ يُنَوِّرُهَا لَهُمْ بِصَلَاتِي عَلَيْهِمْ (مسلم)

“నిశ్చయంగా ఈ సమాధులు వాటిలో ఉన్నవారి కోసం చీకటితో నిండిపోయి ఉంటాయి. నేను వారికోసం (జనాజా) నమాజు (ప్రార్థన) చేసినందుకు అల్లాహ్ వారి సమాధులలో కాంతిని ప్రసాదిస్తాడు.” (ముస్లిం)

## 3–నమ్మక ద్రోహం (గులూల్).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: “కర్కరా అనే వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ ﷺ (ప్రయాణ సామాగ్రిని ఎత్తిపెట్టేపని) సేవచేస్తూ ఉండేవాడు. అతను ఒక రోజున మరణించాడు. ప్రవక్త ముహమ్మద్ ﷺ అతను **“నరకాగ్నిలో ఉన్నాడనీ”** అన్నారు. (ఇంతగా సేవచేసేవాడు ఎందుకు నరకానికి పోయాడనే విషయం తెలుసుకొనుటకు) కొందరు అతని (సామాగ్రిని)పరిశీలించారు. అప్పుడు అతని వద్ద **దొంగిలించిన ఒక అబాయా** (పెద్దజుబ్బా) చిక్కింది.”(బుఖారీ)

## 4–అబద్ధాలు పలికేవారు, వ్యభిచారులు, వడ్డీ తీసుకునేవారు, ఖుర్ఆన్ గ్రంథాన్ని నేర్చుకున్న అవిధేయులు.

హజ్రత్ సమురా బిన్ జున్దుబ్ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు:.....

“రాత్రి కలలో నా వద్దకు ఇద్దరు అల్లాహ్ దూతలు వచ్చారు. వారిద్దరూ నన్ను లేపి నిలబెట్టి పదండి” అన్నారు.

నేను వారిద్దరి వెంట బయలుదేరాను. మేము ఒక వ్యక్తి దగ్గరకు చేరుకున్నాము. “అక్కడ ఆ వ్యక్తి పడుకొని ఉన్నాడు. మరొక వ్యక్తి అతని తల వద్ద తన చేతిలో ఒక రాయి ఎత్తుకొని నిలబడ్డాడు. **అతను ఆ రాతిబండతో అతని తలమీద విసరి కొట్టాడు. దాంతో ఆ వ్యక్తి తల పగిలి**

నలిగిపోయింది. (విసరినందుకు) ఆ రాతి బండ దొర్లుకుంటూ పోయి (దూరంగా) పడుతుంది. (కొట్టిన) వ్యక్తి ఆ రాతిబండ వెంటబడి పోయి తిరిగి తీసుకువచ్చే వరకే ఇతని తల మళ్ళీ యథాతథంగా మారిపోతుంది. ఆ వ్యక్తి మళ్ళీ అతని వద్దకు తిరిగి వచ్చి ఆ రాతిబండతో ముందు కొట్టినట్లే మళ్ళీ కొడ్తాడు.''

అప్పుడు నేను(ప్రవక్త) ''సుబ్హానల్లాహ్! అని వారిద్దరితో వీరిద్దరెవరూ? ఇదేమి (వ్యవహారం)?'' అని ప్రశ్నించాను.

అప్పుడు అల్లాహ్ దూతలిద్దరూ: ''ముందుకు నడవండనీ'' నాతో అన్నారు.

మేము ముందుకు నడిచాము. అక్కడ (చూస్తే) ''ఒక వ్యక్తి వెల్లకిలా పడుకొని ఉన్నాడు. మరొక వ్యక్తి తన చేతిలో ఒక ఇనుప కొక్కెం పట్టుకొని అతని వద్ద నిలబడి ఉన్నాడు. అతను ఆ కొక్క్యాన్ని ఆ వ్యక్తి ముఖంలో ఒకవైపున (దవడలో) గుచ్చినట్లయితే అతని చెంప, ముక్కు, ఒక కన్ను చీరిపోయేలా ముచ్చలిగుంత దాకా చీల్చుతాడు. అలాగే మరోవైపు భాగాన్ని కూడా అతను మొదటి సారి చీల్చినట్టు చీల్చేస్తాడు. అంతవరకు ఇటువైపున్న (ముఖం) తిరిగి యథాతథంగా ముందునట్టుగా మారిపోయి ఉంటుంది. ఆ వ్యక్తి మళ్ళీ అతని ముఖాన్ని అంతకు ముందు చీరినట్లు చీరేస్తాడు.''

అప్పుడు నేను(ప్రవక్త): ''సుబ్హానల్లాహ్! వారిద్దరినీ వీరిద్దరెవరూ? ఇదేమి (వ్యవహారం)?'' అని ప్రశ్నించాను.

అప్పుడు అల్లాహ్ దూతలిద్దరూ: ''ముందుకు నడవండనీ'' నాతో అన్నారు.

https://teluguislam.net



తరువాత మేమంతా ముందుకు నడిచాము. "ఒక (అగ్నిగుండంలా ఉండే) పెద్ద పొయ్యి దగ్గరకు చేరుకున్నాము. అక్కడ మాకు రకరకాల అరుపులు, పెడబొబ్బలు విన్పించాయి. మేము గొయ్యిలోకి తొంగి చూసాము. దానిలో కొందరు స్త్రీలు, పురుషులు నగ్నంగా కన్పించారు. వారి కాళ్ళ క్రింద నుంచి ఒక అగ్ని జ్వాల పైకి వస్తుంటుంది. ఆ అగ్నిజ్వాల పైకి వచ్చినప్పుడల్లా వారు ఏడ్పులు, పెడబొబ్బలు పెట్టేవారు."

అప్పుడు నేను(ప్రవక్త):"వీరెవరూ, ఇదేమి(వ్యవహారం)?" అని వారిద్దరితో ప్రశ్నించాను.

అప్పుడు అల్లాహ్ దూతలిద్దరూ: "ముందుకు నడవండనీ" నాతో అన్నారు.

ఆ తరువాత మేమంతా ముందుకు నడిచాము, అక్కడ ఒక నది ఎర్రగా రక్తంలా ఉంది. ఆ నదిలో: "ఒక వ్యక్తి ఈదుతున్నాడు. ఆ నది ఒడ్డున మరొక వ్యక్తి నిలబడి ఉన్నాడు. అతని ముందర రాళ్ళకుప్ప పడిఉంది. ఈదుతున్న వ్యక్తి ఈదుకుంటూ ఒడ్డున నిలబడిన వ్యక్తి దగ్గరకి వచ్చి నోరు తెరుస్తాడు. ఒడ్డున ఉన్న వ్యక్తి అతని నోట్లోకి ఒక రాయి విసురుతాడు. అతను ఈదుకుంటూ తిరిగి వెళ్ళిపోతాడు. (కాస్సేపటికి) మళ్ళీ తిరిగి వచ్చి నోరు తెరుస్తాడు. ఆ ఒడ్డున ఉన్న వ్యక్తి అతని నోట్లోకి రాయి విసరగానే తిరిగి వెళ్ళిపోతాడు."

నేను (ప్రవక్తﷺ ఈ విచిత్రం చూసి): "వీరెవరూ, ఇదేమి (వ్యవహారం)?" అని వారిద్దరితో ప్రశ్నించాను.

అప్పుడు అల్లాహ్ దూతలిద్దరూ: "ముందుకు నడవండనీ" నాతో అన్నారు.

https://teluguislam.net



తరువాత మేము ముందుకు నడిచి అత్యంత భయంకరాకారుడైన ఒక కురూపి దగ్గరకు చేరుకున్నాము. అంతటి భయంకర కురూపిని మీరెప్పుడు చూసి ఉండరు. "అతని ముందు ఒక అగ్ని గుండం ఉంది. అతనా అగ్నినీ ప్రజ్వలింపజేస్తూ దాని చుట్టూ తిరుగుతున్నాడు."

నేను (ప్రవక్త) "ఇతనెవరు?, ఇదేమి (వ్యవహారం)?" అని వారిద్దరితో ప్రశ్నించాను.

అప్పుడు అల్లాహ్ దూతలిద్దరూ: "ముందుకు నడవండనీ" నాతో అన్నారు.

ఒక పచ్చటి తోటలోకి ప్రవేశించాము అందులో: "మహా వృక్షం ఉంది. ఆ వృక్షం క్రింద ఒక పెద్ద మనిషి మరియు పిల్లలు ఉన్నారు. ఇంకా ఒక వ్యక్తి ఆ చెట్టుకు దగ్గర (కూర్చొని) తన ముందు కుంపట్లు రగిలిస్తున్నాడు. పచ్చటి వృక్షాలు దట్టంగా ఉన్నాయి."

"వారెవరూ? ఇదేమి (వ్యవహారం)?" అని నేను వారిని ప్రశ్నించాను.

ఆ అల్లాహ్ దూతలిద్దరూ: "ముందుకు నడవండనీ" నాతో అన్నారు.

(మేము ముందుకు నడిచి ఒక తోటలోకి ప్రవేశించాము. అందులో: పచ్చటి వృక్షాలు దట్టంగా ఉన్నాయి. వాటికి రకరకాల పూలు పూసి ఉన్నాయి. ఆ తోట మధ్యలో ఒక పొడవైన మనిషి ఉన్నాడు. అతను ఆకాశమంతా పొడవుగా ఉన్నాడు. ఎంత ప్రయత్నించినా అతని తలను చూడలేక పోయాను. అతని చుట్టూ ఎంతోమంది పిల్లలు ఉన్నారు. అంతమందిని నేనెన్నడూ చూడలేదు).

నేను వారిద్దరితో: "ఇదేమిటి? వారంతా ఎవరూ?" అని ప్రశ్నించాను.

ఆ అల్లాహ్ దూతలిద్దరూ: "ముందుకు నడవండనీ" నాతో అన్నారు.

https://teluguislam.net


అక్కడ్నుండి మేము ముందుకు నడిచి మరొక తోటలోకి చేరుకున్నాము. ''అది ఎంతో అందమైన తోట. అంతటి అందమైన తోటను నేనెప్పుడూ చూడలేదు.''

వారిద్దరు నాతో: **''పైకి వెళ్ళండీ''** అన్నారు.

మేమూ తోటలో పైకి ఎక్కిపోయాము. చివరికి ఒక పట్టణం దగ్గరికి చేరుకున్నాము. అది: ''వెండి, బంగారం ఇటుకలతో నిర్మించబడిన పట్టణం. మేమూ పట్టణ ముఖద్వారం దగ్గరకు వెళ్ళి తలుపు తెరవండనీ అడిగాము. తలుపు తెరవబడింది. మేము లోపలికి ప్రవేశించాము. అక్కడ మాకు కొందరు విచిత్రమైన మనుషులు కన్పించారు. వారి దేహాలు సగం వీలైనంత మహా అందంగా, సగం పరమ అందవికారంగా ఉన్నాయి.''

నాతో పాటు వచ్చిన అల్లాహ్ దూతలు అక్కడి జనంతో: ''ఆ నదిలోకి వెళ్ళండి'' అని అన్నారు.

మాకు సమీపంలో ఒక నది ప్రవహిస్తూ ఉంది. ''దాని నీరు స్వచ్ఛమైన పాలవలే తెల్లగా ఉంది. ఆ వ్యక్తులు వెళ్ళి నదిలోకి దిగారు. కాస్సేపటికి వారు నది నుండి బయటపడి మా దగ్గరకు తిరిగి వచ్చారు. చూస్తే వారి శరీరాల అందవిహీనత పోయి వారు పూర్తిగా పరమ సౌందర్యవంతులుగా మారిపోయారు.''

అప్పుడు నాతో వచ్చిన అల్లాహ్ దూతలు: **''ఇది శాశ్వత స్వర్గోద్యాన వనం. ఇదే మీ నిలయం''** అని చెప్పారు.

నేను అటువైపు తల పైకెత్తి చూస్తే ''మేఘ మాలికలా మెరిసిపోతున్న ఒక శ్వేత భవనం కన్పించింది.''

https://teluguislam.net



ఆ అల్లాహ్ దూతలిద్దరూ: ‘‘ఇది మీ భవనం’’ అన్నారు.

నేను వారితో: ‘‘అల్లాహ్ మీకు శుభం చేకూర్చుగాక! నాకు ఆ భవనంలోకి ప్రవేశించడానికి అనుమతి ఇవ్వండి’’ అని అన్నాను.

దానికి వారు: ‘‘ఇప్పుడే కాదు (ఇంకా దాని సమయం రాలేదు). మొత్తానికి మీరు అందులోకి తప్పకుండా ప్రవేశిస్తారు’’ అని అన్నారు.

‘‘సరే, నేనీ రాత్రి చిత్ర విచిత్ర విశేషాలను చూసాను. ఇక వాటిని గురించి వివరించండి’’ అని అడిగాను.

తరువాత వారు నాతో (ఆ విచిత్రాల గురించి) ఇలా చెప్పుకొచ్చారు:

మొట్ట మొదట మీరు తల పగలగొట్టుతున్న వ్యక్తిని చూసారు. అతను: ‘‘ఖురాన్ విద్యను నేర్చుకున్నాడు గాని, దాన్ని ఆచరణలో పెట్టలేదు. ఫర్జ్ (విధిగా ఉన్న) నమాజు పట్ల అశ్రద్ధ వహించేవాడు.’’

ఆ తరువాత మీరు చూసిన రెండవ వ్యక్తి, అంటే ముచ్చలిగుంత దాక చెంప, ముక్కు, కళ్ళు చీల్చబడుతున్నవాడు:

‘‘ఉదయాన్నే ఇంటి నుంచి బయలుదేరి, లేనిపోని పుకార్లు లేవనెత్తి (అబద్ధాలను) లోకమంతా వ్యాపింప జేస్తుండేవాడు.’’

ఆ తరువాత మీరు కుంపటిలో కాలిపోతున్న నగ్న స్త్రీ పురుషుల్ని చూసారు. వీరు: ‘‘వ్యభిచారానికి పాల్పడినవారు.’’

(నెత్తుటి) నదిలో ఈదుతూ రాళ్ళు తింటున్నవాడు ‘‘వడ్డీ తిన్నవాడు.’’

అగ్నిని రాజేస్తూ దాని చుట్టు తిరుగుతూ మీకు కన్పించిన భయంకర కరూపి ‘‘నరక పాలకుడైన మాలిక్. ’’

https://teluguislam.net



మీరు ఒక తోటలో ఎంతో పొడవైన వ్యక్తిని చూసారు. "ఆయన హ|జత్ ఇబ్రాహీంﷺ. ఆయన చుట్టూ గుమిగూడి ఉన్న పిల్లలు, ప్రకృతి (ఇస్లాం) ధర్మంపై చనిపోయినవారు...." అని అన్నారు.

హదీసు ఉల్లేఖకుని కథనం ప్రాకారం; కొందరు ప్రవక్త అనుచరులు "బహుదైవారాధకుల పిల్లలు ఎక్కడుంటారనీ" ప్రశ్నించగా? దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ "బహుదైవారాధకుల పిల్లలు కూడా అక్కడే ఉంటారనీ" అన్నారు.

పోతే అర్ధ దేహం అందంగా, అర్ధ దేహం అంద వికారంగా ఉన్నవారు– వీరు "కొన్ని సత్కర్మలు ఆచరించారు. వాటితోపాటు కొన్ని దుష్కర్మలకు పాల్పడి వాటిని కలుషితం చేసారు. అయితే అల్లాహ్ వారిని క్షమించి వేశాడు." అని ఆ అల్లాహ్ దూతలిద్దరూ అన్నారు. (బుఖారీ)

## 5–సమాధిలో నలిగిపోయే యాతన.

హ|జత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: إِنَّ لِلْقَبْرِ ضَغْطَةً وَلَوْ كَانَ أَحَدٌ نَاجِيًا مِنْهَا نَجَا مِنْهَا سَعْدُ بْنُ مُعَاذٍ (صحيح الجامع)

"నిశ్చయంగా సమాధికి ఒక నలుగుడు ఉంది! మీలో ఎవరైనా సమాధి నలుగుడు నుండి రక్షించబడేవారుంటే! సఅద్ బిన్ ముఆజ్ (తప్పక) రక్షించబడేవారు." కాని అలాంటి వారినే సమాధి ఒక సారి నలిపి వదిలింది). (సహీహుల్ జామే: 5306)

అంతే కాదు, చిన్న పిల్లలు కూడా సమాధిలో నలిగిపోతారు. కనుక హ|జత్ అనస్ బిన్ మాలిక్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

https://teluguislam.net



“ఎవరైనా సమాధి (నలుగుడు) ఊపు నుండి రక్షించబడేవారుంటే ఈ పసి పిల్లవాడు ఆ ఊపు నుండి రక్షించబడేవాడు.” (సహీహుల్ జామే: 5307)

హ్రజత్ అబూ హురైరా(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఒకసారి పసివాని జనాజ నమాజు చేసారు. తరువాత ఇలా ప్రార్థన చేసారు. “ఓ అల్లాహ్! ఇతన్ని సమాధి శిక్ష నుండి, సమాధి కష్టాల నుండి రక్షించు.”

(ముఅత్తా ఇమామ్ మాలిక్, ఫతావా ఇబ్ను తైమియా: 4/257-277)

## 3-సమాధి యాతనలను మానవులు జిన్నాతులు తప్ప ప్రతి ఒక్కరూ వినగలరు.

హ్రజత్ అనస్ బిన్ మాలిక్(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా ప్రవచించారు: “మనిషి (మృతదేహం)ని సమాధి చేసి, బంధు మిత్రులు తిరిగి వెళ్ళిపోతారు. అతనింకా వారి చెప్పుల సవ్వడి వింటు ఉండగానే అతని వద్దకు ఇద్దరు అల్లాహ్ దూతలు వస్తారు. వారు అతడ్ని లేపి కూర్చోబెట్టి ప్రవక్త ముహమ్మద్(ﷺ)ను గురించి ఇలా ప్రశ్నిస్తారు: “ఈ వ్యక్తి గురించి నీ అభిప్రాయం ఏమిటి?” అతను (మృత్యువు) విశ్వాసిఅయి ఉంటే “ఆయన అల్లాహ్ దాసుడు ఆయన ప్రవక్త” అనీ సాక్ష్యమిస్తాడు. అప్పుడు వారు అతనితో ఇలా అంటారు: ‘ఇదిగో చూడు ఇది నీ (శాశ్వత) నివాసం కావలసిన నరకం, దీనికి బదులు అల్లాహ్ నీకు స్వర్గాన్ని నివాసంగా ప్రసాదించాడు’ అని తెలుపుతారు. అలా అతనికి రెండు స్థానాలను చూపుతారు. ఇక అవిశ్వాసికి లేక వంచకునికి (కాఫిర్ లేక మునాఫిక్) అతని రెండు చెవుల మధ్య ఇనుప గదతో కొడతారు. దాని వలన అతను

https://teluguislam.net



(భయంకరమైన) కేకలు పెడతాడు. ఆ కేకలను మనుషులు జిన్నాతులు తప్ప ప్రతిజీవి వింటుంది.'' (బుఖారీ)

## 1–మానవులు జిన్నాతులు సమాధి సుఖదుఃఖాలు ఎందుకు వినలేరు?

సమాధి శిక్షను రహస్యంగా ఉంచడంలో మనుషులకై అల్లాహ్ కారుణ్యం దాగి ఉన్నది. ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నిశ్చయంగా ఈ ఉమ్మత్(ప్రజలు) తమ సమాధులలో శిక్షలకు గురికాబడుతున్నారు. మీరు ఖననం చేసే అంత్యక్రియలను నిలిపివేస్తారనే భయం నాకు లేకపోతే, సమాధిలో జరిగే కష్టాలను నేను ఎలా వింటున్నానో మీరు కూడా అలా వినాలనీ అల్లాహ్‌ను వేడుకునేవాణ్ణి.'' (ముస్లిం)

అగోచర విషయాలను ఎవరు నమ్ముతున్నారనేది మరియు ఎవరు నమ్మడం లేదనే విషయాన్ని స్పష్టంగా తెలుసుకోవచ్చు. అలాగే పరలోక శిక్షలను ఇహలోక జీవితంలో గ్రహించే శక్తిని అల్లాహ్ ప్రసాదించలేదు. మరియు పరలోక విషయాలను ఇహలోక విషయాలకు సమానం చేయలేము. ఎందుకంటే ఇహలోకం చాలా స్వల్పమైనది, పరలోకం అంతం కానిది.

## 4–సమాధి యాతనలను ప్రవక్త ముహమ్మద్ﷺ విన్నారు.

హజ్రత్ అబూ అయ్యూబ్ అల్ అన్సారీ(రజియల్లాహు అన్హు) కథనం:

خَرَجَ النَّبِيُّ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ وَقَدْ وَجَبَتِ الشَّمْسُ فَسَمِعَ صَوْتًا فَقَالَ يَهُودُ تُعَذَّبُ فِي قُبُورِهَا.

ప్రవక్త ముహమ్మద్ﷺ (ఒక రోజు) సూర్యాస్తమయం తరువాత అలా (సమాధుల వద్ద నుండి) వెళ్ళగా ఒక (భయంకరమైన) ధ్వని విన్నారు.

https://teluguislam.net



తరువాత ఇలా తెలియజేసారు: ‘‘ఇతను యూదుడు, తన సమాధి శిక్షను అనుభవిస్తున్నాడు.’’ (బుఖారీ, ముస్లిం)

హ్రజత్ ఇబ్ను అబ్బాస్ﷺ కథనం; (ఒక రోజు) ప్రవక్త ముహమ్మద్ﷺ రెండు సమాధుల వద్ద నుండి బయలుదేరారు. అప్పుడు ఇలా తెలిపారు.

مَرَّ بِقَبْرَيْنِ يُعَذَّبَانِ فَقَالَ إِنَّهُمَا لَيُعَذَّبَانِ وَمَا يُعَذَّبَانِ فِي كَبِيرٍ أَمَّا أَحَدُهُمَا فَكَانَ لَا يَسْتَتِرُ مِنَ الْبَوْلِ وَأَمَّا الْآخَرُ فَكَانَ يَمْشِي بِالنَّمِيمَةِ ثُمَّ أَخَذَ جَرِيدَةً رَطْبَةً فَشَقَّهَا بِنِصْفَيْنِ ثُمَّ غَرَزَ فِي كُلِّ قَبْرٍ وَاحِدَةً فَقَالُوا يَا رَسُولَ اللَّهِ لِمَ صَنَعْتَ هَذَا فَقَالَ لَعَلَّهُ أَنْ يُخَفَّفَ عَنْهُمَا مَا لَمْ يَيْبَسَا (بخاري ومسلم)

‘‘వీరిద్దరూ సమాధులలో శిక్షలు అనుభవిస్తున్నారు. వారు అనుభవించే శిక్షలు ఎంతో పెద్ద తప్పు చేయడంవల్ల కాదు. వారిలో ఒకడేమో మూత్రం తుంపరులు (చుక్కలు) వంటిపై పడకుండా జాగ్రత్త వహించేవాడు కాడు. మరొకడేమో చాడీలు చెప్పుకుంటూ తిరిగేవాడు’ అని తెలిపారు. తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఓ పచ్చటి చెట్టుకొమ్మను తెంపి దాన్ని రెండుగా చీల్చి ఆ రెండు సమాధులపై వాటిని పాతారు. కొంత మంది ప్రవక్త ముహమ్మద్ﷺ చేసిన ఆ విధానాన్ని చూసి ‘ఓ ప్రవక్త ముహమ్మద్ﷺ! ఇదేమిటీ మీరు ఇలా పాతారు?’ అని ప్రశ్నించారు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ **‘‘ఈ (పచ్చటి) కొమ్మలు ఎండిపోనంతవరకూ వారికి సమాధి శిక్ష తగ్గవచ్చుననీ నేను భావిస్తున్నాను’’** అని సమాధానమిచ్చారు.[2]

(బుఖారీ, ముస్లిం)

---

[2] **నోట్:** కొన్ని సార్లు అగోచర విషయాల జ్ఞానం ప్రవక్తలకు మహిమలుగా అల్లాహ్ ప్రసాదిస్తాడు. అలాగే ప్రవక్త ముహమ్మద్ﷺకు కూడా సమాధిలో జరిగే కొన్ని యాతలను అల్లాహ్ తెలిపాడు.

# 5–సమాధిలో శిక్షలకు కొన్ని కారణాలు

## 1–మూత్రం అశుద్ధత వలన, చెప్పుడు సంభాషణ వలన శిక్షలు అనుభవిస్తారు.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్رضي الله عنه కథనం; (ఒక రోజు) ప్రవక్త ముహమ్మద్ﷺ రెండు సమాధుల వద్ద నుండి బయలుదేరారు. అప్పుడు ఇలా తెలిపారు. 'వీరిద్దరూ సమాధులలో శిక్షలు అనుభవిస్తున్నారు. వారు అనుభవించే శిక్షలు ఎంతో పెద్ద తప్పు చేయడం వల్లకాదు. వారిలో ఒకడేమో మూత్రం తుంపరులు (చుక్కలు) వంటిపై పడకుండా జాగ్రత్త వహించేవాడు కాడు. మరొకడేమో చాడీలు చెప్పుకుంటూ తిరిగేవాడు'' అని తెలిపారు.

(బుఖారీ,ముస్లిం)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మీరు మూత్రాన్ని శుభ్రం చేసుకోండి. ఎందుకంటే ఎక్కువగా మూత్రం అశుద్ధతవలనే సమాధి శిక్షకు గురికాబడేది.''

(హాకిమ్ దారుల్ ఖుత్ని, సహీహుల్ జామే: 3002)

عَنْ عَائِشَةَ رَضِي اللَّه عَنْهَا أَنَّ يَهُودِيَّةً دَخَلَتْ عَلَيْهَا فَذَكَرَتْ عَذَابَ الْقَبْرِ فَقَالَتْ لَهَا أَعَاذَكِ اللَّهُ مِنْ عَذَابِ الْقَبْرِ فَسَأَلَتْ عَائِشَةُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ عَنْ عَذَابِ الْقَبْرِ فَقَالَ نَعَمْ عَذَابُ الْقَبْرِ حَقٌّ قَالَتْ عَائِشَةُ رَضِي اللَّه عَنْهَا فَمَا رَأَيْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ بَعْدُ صَلَّى صَلَاةً إِلَّا تَعَوَّذَ مِنْ عَذَابِ الْقَبْرِ. (البخاري)

హజ్రత్ ఆయిషాرضي الله عنها ఇలా తెలియజేసారు. ఒకరోజు యూద జాతికి చెందిన ఒక స్త్రీ మా వద్దకు వచ్చి సమాధి శిక్ష గురించి తెలిపింది, తరువాత ''నీకు సమాధి శిక్ష నుండి అల్లాహ్ రక్షించుగాక'' అని చెప్పింది.

ఆ తరువాత హజ్రత్ ఆయిషా(رضي الله عنها): సమాధి శిక్ష(వాస్తవం) గురించి ప్రవక్తﷺను ప్రశ్నించారు. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ: 'అవును సమాధి శిక్ష వాస్తవమే'ననీ ధృవీకరించారు. ఆ రోజు నుంచి ప్రవక్తﷺ ప్రతి నమాజు తరువాత **''రబ్బీ అఇజ్నీ మిన్ ఆజాబిల్ ఖబ్రీ''** ఓ నా ప్రభూ! సమాధి శిక్షనుండి నన్ను కాపాడు) అని వేడుకునేవారు. (బుఖారీ)

అబ్దుర్ రహ్మాన్ బిన్ హసనా(رضي الله عنه) ఉల్లేఖనం ప్రకారం-ప్రవక్త ముహమ్మద్ﷺ ఒక రోజు మా వద్దకు రావాలనీ బయలుదేరారు. ఆయన చేతిలో డాలువంటి ఒక వస్తువు ఉండింది. దాన్ని క్రింద పెట్టారు. ఆ తరువాత ఆయన కూర్చొని దానివైపు(అడ్డుగా ఉంచి) మూత్రం చేసారు. వారిలో కొందరు(అవిశ్వాసులు) ''ఆయన్ని చూడండీ స్త్రీలులాగ కూర్చొని మూత్రం చేస్తున్నారు.'' అన్నారు.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఆ మాటను విన్న తరువాత ఇలా ప్రవచించారు: ''నీవు నాశనంలో పడుతావు! ఒక యూదునికి కమ్ముకున్న శిక్ష గురించి నీకు తెలియదా? **యూదులకు మూత్రం (చుక్కలు శరీరంపై పడిన) కారణంగా కత్తెర్లతో ఆ(మూత్రం అంటిన) చోటును (ధర్మ ఆచారంగా) కోసి తీసేవారు.** అతను దాన్ని(ఆ ఆచారాన్ని) నిషేధించాడు. అందువలన అతను సమాధి యాతనకు గురికాబడ్డాడు.''

(నసయీ, అహ్మద్, సహీహ్ ఇబ్నుమాజా: 346)

హజ్రత్ ఆయిషా(رضي الله عنها) ఇలా తెలియజేసారు. ఒక రోజు; మదీన పట్టణానికి చెందిన ఇద్దరు యూద జాతి వృద్ధురాలు మా ఇంటికి వచ్చారు.
వారిద్దరు: ''నిశ్చయంగా సమాధులలో ఉన్నవారు శిక్షింపబడుతున్నారు.'' అని తెలియజేసారు.

నేను (హజ్రత్ ఆయిషారజియల్లాహుఅన్హా): వారి (మాటను) ధృవీకరించలేదు. వారిని ధృవీకరించాలంటే నా మనసు అంగీకరించలేదు. ఆ తరువాత వారిద్దరు వెళ్ళిపోయారు.

తరువాత ప్రవక్త ముహమ్మద్సల్లల్లాహుఅలైహివసల్లం (నా వద్దకు ) వచ్చారు. అప్పుడు నేను వారితో ఇలా విన్నవించాను. ఓ అల్లాహ్ ప్రవక్త: నా వద్దకు మదీన పట్టణానికి చెందిన ఇద్దరు యూద జాతి వృద్ధురాలు వచ్చారు. వారి ఆలోచన ప్రకారం: ‘‘సమాధులలో ఉన్నవారు శిక్షింపబడతారటా!? దానికి జవాబుగా ప్రవక్త ముహమ్మద్సల్లల్లాహుఅలైహివసల్లం: ‘‘వారు చెప్పింది నిజమేననీ ధృవీకరించారు.’’

**నిశ్చయంగా (సమాధులలో ఉన్న)వారు శిక్షింపబడుతారు. ఆ శిక్షలను జంతువులు కూడా వింటాయి** అని అన్నారు.

ఆ రోజు నుంచి ముహమ్మద్సల్లల్లాహుఅలైహివసల్లం ప్రతి నమాజు తరువాత **‘ఓ నా ప్రభూ! సమాధి శిక్షనుండి నన్ను కాపాడు’** అని వేడుకునేవారు. (ముస్లిం)

## 2-అప్పు తీసుకొని తిరిగి చెల్లించని వారికి సమాధి శిక్ష.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్రజియల్లాహుఅన్హు కథనం; ఒక వ్యక్తి చనిపోగా మేము అతనికి స్నానం చేయించి, సుగంధాలు రాసి, కఫన్ దుస్తులు చుట్టాము. తరువాత ప్రవక్తసల్లల్లాహుఅలైహివసల్లం వద్దకు తీసుకుపోయి జనాజా నమాజు చదవించండని విన్నవించాము. అప్పుడు; ఆయన కొన్ని అడుగులు ముందుకు నడిచి,

‘‘ఏద్దైనా అతను ఋణ భారము చెల్లించవలసి ఉన్నదా?’’ అని ప్రశ్నించారు.

https://teluguislam.net



‘‘అవును అతను రెండు దీనార్లు ఋణం చెల్లించవలసి ఉన్నది’’ అని మేము సమాధానమిచ్చాము.

ఆయన (ఆ విషయాన్ని విన్న ప్రవక్తﷺ అతని కొరకు నమాజు చేయించకుండానే) తిరిగి వెళ్ళిపోయారు.

(దాన్ని గమనించిన) అబూ ఖతాదాؓ: ‘‘ఆ రెండు దీనార్లను తాను చెల్లిస్తాననీ’’ హామీ తీసుకున్నారు.

ఆ తరువాత మేము తిరిగి ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు వచ్చాము. ఓ ప్రవక్త ముహమ్మద్ﷺ ‘‘అతని అప్పు తీర్చే బాధ్యత నాదీ’’ అని హామి ఇచ్చాను.

అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా అన్నారు: **‘‘ఋణాన్ని ప్రసాదించిన వ్యక్తి తన హఖ్ఖును పొందాడు, అలాగే మృతుడు కూడా అప్పు (బాధ) నుండి బయటపడ్డాడు కదా?’’.** అని అడగ్గా నిజమేననీ మేమంతా సమాధానమిచ్చాము.

ఆ తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఆ మృతుని ప్రార్థన (జనాజా నమాజు) చేసారు.

ఒక రోజు ఆగి: ‘‘ఆ రెండు దీనార్లు చెల్లించారా లేదా?’’ అని అడిగారు.

అప్పుడు మేము, ప్రవక్తాﷺ! అతను ‘‘నిన్ననే కదా మరణించింది!’’ అని అన్నాము.

తరువాత మరసటిరోజు కూడా ఆ రెండు దీనార్ల విషయాన్ని ప్రవక్తాﷺ! తిరిగి విచారించారు.

https://teluguislam.net



తరువాత నేను ఆ ఋణాన్ని తీర్చేసానని చెప్పగా, ప్రవక్త ముహమ్మద్ﷺ "అతని చర్మము (సమాధిలో అగ్ని వేడి నుండి) ఇప్పుడు చల్లారి పోయిందనీ" తెలియజేసారు. (అహ్మద్, సహీహ్ అల్ జామె: 2753)

హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "విశ్వాసి ఆత్మ అతను చేసిన అప్పును తీర్చేవరకు (ఆకాశానికి భూమికి మధ్య) ఊగిసలాడుతూ ఉంటుంది." (సుఖాన్ని పొందదు) (తిర్మిజీ, సహీహ్ ఇబ్నుమాజ: 1957)

## 3–ఇతరులు రోధించడం వలన మృత్యువు శిక్షింపబడుతాడు.

హజ్రత్ ఇబ్ను ఉమర్ రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: الْمَيِّتُ يُعَذَّبُ فِيْ قَبْرِهِ بِمَا نِيْحَ عَلَيْهِ "మృతుడు తన సమాధిలో శిక్షకు గురికాబడుతాడు. అతనికోసం (బంధువులు) రోదించడం వలన."

(బుఖారీ, ముస్లిం)

బంధువుల్లో ఎవరైనా మరణిస్తే ప్రళయాన్ని సృష్టించేలా గొడవచేయటం, పెడబొబ్బలు పెట్టటం, బట్టలు చించుకోవటం, రొమ్ముపై బాదుకోవటం, జడలు విప్పి తాండవమాడటం నిషిద్ధం. బంధువులు చనిపోయినప్పుడు ఏడుపు రావటం సహజం. కాని– బిగ్గరగా – ఏడవటం మాత్రం ధర్మ సమ్మతం కాదు. శోకంతో కళ్లగుండా కన్నీరు రావటం కూడా సహజమే.

ప్రవక్త ముహమ్మద్ﷺ కుమారుడు హజ్రత్ ఇబ్రహీం రజియల్లాహు అన్హు చనిపోయిన సందర్భంగా ఆయన కళ్లల్లో నుంచి కన్నీరు ప్రవహించసాగింది. ప్రవక్త ముహమ్మద్ﷺ 'తమరు కూడా ఏడుస్తున్నారా?' అని హజ్రత్ అబ్దుర్ రహ్మాన్‌బిన్ ఔఫ్ రజియల్లాహు అన్హు ఆశ్చర్యం వెలిబుచ్చగా, **"ఇది అసహనంతో కూడిన**

https://teluguislam.net



ఏడుపు కాదు సుమా! అనురాగంతో, వాత్సల్యంతో ఉబికివస్తున్న కన్నీళ్లు మాత్రమే'' అని సమాధానమిచ్చారు. (బుఖారీ)

## 6-సమాధి శిక్ష నుండి కాపాడే పుణ్యాలు

### 1-షహీద్‌గా మరణించిన వ్యక్తి.

హజ్రత్ మిఖ్‌దామ్ బిన్ మాదీకరబ్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: షహీద్‌కు అల్లాహ్ వద్ద ఆరు అంతస్తులు ఉన్నాయి.

1, మొదటి రక్తపు చుక్క కారిన వెంటనే క్షమించబడుతాడు.

2, స్వర్గంలో అతని నివాసాన్ని చూపబడుతుంది. మరియు సమాధి శిక్ష నుండి కాపాడబడును.

3, అతి పెద్ద (ప్రళయ) భయాందోళనకు గురికాకుండా శాంతి ప్రాప్తమౌతుంది.

4, విశ్వాస మాధుర్యాన్ని ఆస్వాదిస్తాడు.

5, పెద్ద కళ్ళుగల హూర్‌ను ఇచ్చి వివాహం చేస్తారు.

6, (ప్రళయం రోజు) 70 మంది అతని చుట్టాలకు (స్వర్గానికై) సిఫారసు అంగీకరించబడుతుంది. (తిర్మిజీ, సహీహ్ ఇబ్నుమాజ: 2257)

హజ్రత్ రాషిద్ బిన్ సఅద్ؓ కథనం; ఒక వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ﷺతో ఇలా ప్రశ్నించాడు: ''షహీద్ మినహా మిగతా విశ్వాసులందరూ సమాధిలో యాతనకు ఎందుకు గురికాబడతారు?'' దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ: ''ఖడ్గాల ఛాయలో అనుభవించిన యాతనే అతనికి చాలు'' అని సెలవిచ్చారు. (నసాయి, సహీహుల్ జామే: 4483)

https://teluguislam.net


## 2– అల్లాహ్ మార్గంలో పోరాడేందుకై సిద్ధంగా ఉండి చనిపోయిన వ్యక్తి.

హజ్రత్ ఫుజాల బిన్ ఉబైద్(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "చనిపోయే ప్రతి మనిషి స్థితి తన చివరి ఆచరణ ప్రకారం ఉంటుంది. కాని అన్ని వేళలా అల్లాహ్ మార్గంలో పోరాడెందుకై సిద్ధంగా ఉన్న వ్యక్తికి తప్ప. ఎందుకంటే అతను చేసిన ఆ పుణ్యకార్యం ప్రళయం వరకూ పెరుగుతూనే ఉంటుంది. మరియు సమాధి యాతనకు కూడా గురికాడు." (తిర్మిజీ, సహీహ్ అల్ జామే: 4562)

## 3– శుక్రవారం చనిపోయిన వ్యక్తి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ఏ ముస్లిముకైతే శుక్రవారము రాత్రి లేక పగలు మరణం సంభవిస్తుందో వారిని అల్లాహ్ సమాధి శిక్షకు గురికానివ్వడు."

(తిర్మిజీ, అహ్మద్, సహీహుల్ జామే: 5773)

## 4–కడుపు బాధతో మరణించిన వ్యక్తి.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ఎవరైతే కడుపు బాధకు గురికాబడి మరణిస్తారో, వారు సమాధి శిక్షకు గురికారు."

(తిర్మిజీ, నసాయి, అహ్కాముల్ జనాయిజ్: పే,38)

## 5–ప్రతి రాత్రి సూరతుల్ ముల్క్ పారాయణం చేసిన వ్యక్తి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: 'తబారకల్లజీ బియదిహిల్ ముల్క్.......' ప్రతి రాత్రి చదివిన కారణంగా అల్లాహ్ వారిని సమాధి శిక్షనుండి కాపాడుతాడు."

(హాకిమ్, సహీహ్ తర్గీబ్ వత్ తర్హీబ్: 1589)

https://teluguislam.net


## 7- సమాధి శిక్ష నుండి రక్షణకై చేసే ప్రార్థనలు

اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ، وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَسِيْحِ الدَّجَّالِ، وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ، وَأَعُوذُ بِكَ مِنَ الْمَأْثَمِ وَالْمَغْرَمِ. (بخاري،مسلم)

''అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ అజాబిల్ ఖబ్రీ, వ అవూజు బిక మిన్ ఫిత్‌నతిల్ మసీహిద్దజ్జాలి, వ అవూజు బిక మిన్ ఫిత్‌నతిల్ మహ్‌యా వల్ మమాతి, వ అవూజు బిక మినల్ మాసమి వల్ మగ్‌రమి.'' (బుఖారీ, ముస్లిం)

اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْعَجْزِ وَالْكَسَلِ وَالْجُبْنِ وَالْهَرَمِ وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ وَأَعُوذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ . (بخاري،مسلم)

అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినల్ అజ్‌జి, వల్ కస్‌లీ, వల్ జుబ్నీ, వల్ హరమి, వ అవూజు బిక మిన్ ఫిత్‌నతిల్ మహ్‌యా వల్ మమాతి, వ అవూజు బిక మిన్ అజాబిల్ ఖబ్రీ.

(బుఖారీ, ముస్లిం)

**(ఓ అల్లాహ్ నేను సమాధి శిక్షనుండి నీ శరణు కోరుతున్నాను. మరియు మసీహుద్ దజ్జాల్ ఉపద్రవం నుండి నీ శరణు కోరుతున్నాను. మరియు జీవన్మరణాల పరీక్షలనుండి నీ శరణు కోరుతున్నాను. పాపముల నుండి, మరియు అప్పుల బారి నుండి నీ శరణు కోరుతున్నాను).**

# నాల్గవ అధ్యాయం

## ప్రళయం రోజున సర్వమానవుల సమీకరణ

ఖుర్ఆన్ గ్రంథంలో మొత్తం డెబ్భై చోట్ల ప్రళయ గడియ ప్రస్తావన వచ్చింది, ప్రళయ దినం గురించి ఖుర్ఆన్ గ్రంథంలో అనేక పేర్లతో పేర్కొనబడినది. ప్రళయం పేర్లను కనీసం 22 వరకు ఖుర్ఆన్ గ్రంథం ద్వారానే మీరు తెలుసుకోవచ్చు.

1–అస్సాఅ. (గడియ) 2–యౌముల్ ఖియామహ్ (ప్రళయ దినం) 3–యౌముల్ ఆఖిర్ (అంతిమ దినం) 4–యౌముల్ బఅస్ (లేపబడే దినం) 5–యౌముద్ దీన్ (ప్రతిఫలం పొందే రోజు) 6–అల్ ఖారిఅ (కలకలం రేపే రోజు) 7–యౌముల్ ఫస్ల్ (తీర్పు దినం ) 8–యౌముల్ ఖురూజ్ (బయటకు తీయబడే రోజు) 9–అస్ సాఖ్ఖా (భయంకరమైన ధ్వని) 10–అత్తామ్మతుల్ కుబ్రా (పెద్ద అల్లకల్లోలం చెలరేగే రోజు) 11–యౌముల్ హస్రా (పశ్చాత్తాపం చెందేరోజు) 12–అల్ గాషియ (ముంచుకు వచ్చే ముప్పు) 13–యౌముల్ ఖులూద్ (శాశ్వతమైన రోజు) 14–యౌముల్ హిసాబ్ (లెక్క తీసుకొనే రోజు) 15–అల్ వాఖియా (సంభవించే రోజు) 16–యౌముల్ వయీద్(వాగ్దానం చేయబడిన రోజు) 17–యౌముల్ ఆజిఫా (మిక్కిలి వేగంగా వచ్చేరోజు) 18–యౌముల్ జమ్అ (సమీకరణ జరిగే రోజు) 19–అల్ హాఖ్ఖా (అనివార్యమైన సంఘటన) 20–యౌముత్ తలాఖ్ (కలుసుకొనే రోజు)

21–యౌముత్ తనాద్ (ఒకరినొకరు పిలుచుకొనే రోజు)

22–యౌముత్ తగాబున్ (జయాపజయాల రోజు).

https://teluguislam.net



## 1–సూర్ (శంఖం) పూరించబడుతుంది.

మనం నివసించే ఈ భూలోకం ఒక రోజు అంతమైపోతుంది. అప్పటి వరకు ఈ లోక కార్యకలాపాలు సృష్టికర్త అనుకున్నట్టుగా సాగుతూ వస్తాయి. ఈ భూలోకంలో యుగయుగాలుగా అనేక జీవరాసులు జన్మిస్తున్నాయి మరియు అంతం కూడా అవుతున్నాయి. కాని ఒక రోజు ఈ కార్యాలన్నీ ఆగిపోయి ఈ భూమండలం, దానిలో ఉన్నవన్నీ (సూర్యుడు చంద్రుడు, నక్షత్రాలు భూమ్యా కాశాలు, పర్వతాలు సమస్త వస్తువులు) అంతం చేయబడుతాయి. అల్లాహ్ మాత్రమే సజీవంగా ఉంటాడు. ఆయనకు ఎన్నటికి అంతం లేదు. కనుక అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా తెలియజేసాడు:

﴿ كُلُّ مَنْ عَلَيْهَا فَانٍ ﴾ "ప్రతి వస్తువు అంతమైపోతుంది."

(55,సూరతుర్ రహ్మాన్: 26)

﴿ وَلَا تَدْعُ مَعَ ٱللَّهِ إِلَٰهًا ءَاخَرَ ۘ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ۚ كُلُّ شَىْءٍ هَالِكٌ إِلَّا وَجْهَهُۥ ۚ لَهُ ٱلْحُكْمُ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٨٨﴾ ﴾ القصص:88

"అల్లాహ్‌తో పాటు ఏ ఇతర దేవుణ్ణీ వేడుకోకు. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడెవడూ లేడు. ఒక్క ఆయన ఉనికి తప్ప ప్రతిదీ నశించేదే. విశ్వసామ్రాజ్యాధికారం ఆయనదే; ఆయన వైపునకే మీరంతా మరలింప బడతారు." (28,సూరతుల్ ఖసస్: 88)

దీనినే అంతిమ దినం లేక ప్రళయ దినం అంటారు. అంతిమ దినం నెరవేరినప్పుడు 'ఇస్రాఫీల్' అనే అల్లాహ్ దూత శంఖాన్ని ఊదుతాడు. దాని వలన భూమ్యాకాశాల వ్యవస్థ చిన్నాభిన్నమైపోయి అంతమైపోతుంది. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ﴿ وَنُفِخَ فِى ٱلصُّورِ فَصَعِقَ مَن فِى ٱلسَّمَٰوَٰتِ وَمَن فِى ٱلْأَرْضِ

https://teluguislam.net


“ఆ రోజు శంఖం పూరించబడుతుంది. ఆకాశాలలో, భూమిలో ఉన్నవారు అందరూ చచ్చిపడిపోతారు.” (39,సూరతుజ్ జుమర్: 68)

ఆ సమయం ఎంతో భయంకరమైనది. అతను తమ బంధుమిత్రులను మరిచిపోతాడు. ఆ రోజు వారికి ఎలాంటి వాగ్దానాలు చేయలేడు. ఆ సమయం గురించి అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా తెలియజేసాడు:

﴿ مَا يَنظُرُونَ إِلَّا صَيْحَةً وَاحِدَةً تَأْخُذُهُمْ وَهُمْ يَخِصِّمُونَ ﴿٤٩﴾ فَلَا يَسْتَطِيعُونَ تَوْصِيَةً وَلَا إِلَىٰ أَهْلِهِمْ يَرْجِعُونَ ﴿٥٠﴾ وَنُفِخَ فِي الصُّورِ فَإِذَا هُم مِّنَ الْأَجْدَاثِ إِلَىٰ رَبِّهِمْ يَنسِلُونَ ﴿٥١﴾ ﴾

“వారు దేనికొరకు నిరీక్షిస్తున్నారో అది కేవలం ఒక ప్రేలుడు మాత్రమే. అది వారిని అకస్మాత్తుగా పట్టుకుంటుంది; అప్పుడు వారు (తమ ప్రాపంచిక వ్యవహారాల) వివాదాల్లోపడి ఉంటారు.- ఆ సమయంలో వారు మరణశాసనం సయితమూ వ్రాయలేరు. తమ ఇళ్లకు తిరిగి పోనూలేరు.”

(36,సూరతు యాసీన్: 49-51)

హ్రజత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమ్ర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: “శంఖం (ప్రళయం రోజు) పూరించబడుతుంది. దాని (శబ్దాన్ని) వినే ప్రతి వ్యక్తి తలను పైకీక్రిందకు కదిలిస్తూ వింటారు.” ఆయన ఇంకా ఇలా తెలిపారు: “ఒక వ్యక్తి ఒంటెకోసం నీరు త్రాపుటక్కై తొట్టిని పూతచేస్తూ ఉంటాడు. అతను అందరికంటే ముందు ఆ (శంఖం) శబ్దాన్ని వింటాడు.” (ముస్లిం)

ప్రళయం ఎంత తొందరగా ప్రజలను చుట్టుముడ్తుందనే విషయాన్ని గురించి ప్రవక్త ముహమ్మద్ﷺ అనేక ఉదాహరణాల ద్వారా తెలియజేసారు. వాటి గురించి బుఖారీ మరియు ముస్లిం హదీసులలో ఇలా ఉన్నాయి.

وَلَتَقُومَنَّ السَّاعَةُ وَقَدْ نَشَرَ الرَّجُلَان ثَوْبَهُمَا بَيْنَهُمَا فَلَا يَتَبَايَعَانه وَلَا يَطْوِيَانه وَلَتَقُومَنَّ السَّاعَةُ وَقَد انْصَرَفَ الرَّجُلُ بِلَبَنِ لِقْحَته فَلَا يَطْعَمُهُ وَلَتَقُومَنَّ السَّاعَةُ وَهُوَ يَلِيطُ حَوْضَهُ فَلَا يَسْقِي فِيهِ وَلَتَقُومَنَّ السَّاعَةُ وَقَدْ رَفَعَ أَحَدُكُمْ أُكْلَتَهُ إِلَى فِيهِ فَلَا يَطْعَمُهَا(بخاري ، مسلم).

“ప్రళయం సమీపించినప్పుడు ఇద్దరు వ్యక్తులు అమ్మటకై పరచిన బట్టలు అమ్ముకోలేరు, అటు వాటిని మడతలు చేసిపెట్టే (సమయం) కూడా లభించదు. ప్రళయం సమీపించినప్పుడు ఒక వ్యక్తి తన ఒంటె పాలును పిండిన తరువాత అక్కడ నుండి తిరిగి దాన్ని త్రాగే సమయం లభ్యం కాదు. ప్రళయం సమీపించినప్పుడు ఒక వ్యక్తి తన ఒంటెకై నీరు త్రాపే తొట్టిని పూతను చేస్తుంటాడు కాని (ఆ తొట్టి) నుండి దానికి నీళ్ళు త్రాపించే సమయం లభ్యం కాదు. ప్రళయం సమీపించినప్పుడు ఒక వ్యక్తి తన అన్నం ముద్దను తినుటకై పైకెత్తిన దానిని నోటిలో పెట్టి తినే సమయం కూడా లభ్యం కాదు,” (బుఖారీ, ముస్లిం)

## 2-కొమ్ము రూపంలో శంఖం.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఆస్ؓ కథనం ప్రాకారం;

جَاءَ أَعْرَابِيٌّ إِلَى النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ مَا الصُّورُ قَالَ قَرْنٌ يُنْفَخُ فِيهِ (ترمذي:2586)

ఓ పల్లెవాసి ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు వచ్చి “సూర్ (శంఖం) ఎలా ఉంటుందనీ?” ప్రశ్నించాడు. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ “సూర్ అంటే అది ఒక “కొమ్ము” దానితో ఊదబడుతుంది” అని తెలియజేసారు.

(అబూదావూద్, సహీహ్ తిర్మిజీ: 2586)

https://teluguislam.net



## 3-శంఖాన్ని పూరించేవాడు.

అనేక హదీసు గ్రంథాల నిజమైన ఆధారం ప్రకారం - ఇస్రాఫీల్عليه السلام అనే అల్లాహ్ దూత ఆ శంఖాన్ని ఊదుతారనీ తెలుస్తుంది.

అలాగే హజ్రత్ హాఫిజ్ ఇబ్ను హజర్ అల్ అస్ఖలానీ (رحمة الله عليه) ఇలా తెలియజేసారు: "సూర్ ను పూరించబోయేవారు ఇస్రాఫీల్عليه السلام అని ధర్మజ్ఞానులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు."(బైహఖి, ఇబ్ను మర్దవైహ్)

హజ్రత్ అబూ హురైరాرضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ఏ రోజునుంచైతే సూర్ ఊదుటకై అతను నియమించబడి ఉన్నాడో! ఆ రోజు నుండి తన కంటి రెప్పను కదలించకుండా తన కళ్ళతో అల్లాహ్ సింహాసనం వైపే చూస్తున్నాడు. రెప్పపాటుకైనా అల్లాహ్ ఆజ్ఞకు ఆలస్యం కాకూడదనీ భయపడుతూ చూస్తున్నాడు. అతని కళ్ళు రెండు నక్షత్రాలుగా, ముత్యాలుగా మెరుస్తుంటాయి."

(హాకిమ్, సిల్సిలతుస్ సహీహా: 1078)

హజ్రత్ అబూ సయీద్ అల్ ఖుద్రీرضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "నీవు ఎలా నన్ను సంతోషంతో ఉండమంటావు. శంఖాన్ని ఊదేవాడు తన నోటిలో పెట్టుకొని, తన నుదుటిని వంచి, తన చెవులను తెరుచుకొని ఉన్నాడు. మరియు శంఖాన్ని ఊదుటకై అల్లాహ్ ఆజ్ఞకోసం నిరీక్షిస్తున్నాడు" అని అన్నారు. అప్పుడు విశ్వాసులు: "ఓ ప్రవక్తా! ఆ సమయంలో మేము ఎలాంటి (దుఆ) పదాలతో వేడుకోవాలి" అని ప్రశ్నించారు. దానికి ప్రవక్తﷺ **حَسْبُنَا اللَّهُ وَنِعْمَ الْوَكِيلُ تَوَكَّلْنَا عَلَى اللَّهِ رَبِّنَا**

"హస్బునల్లాహు వనీమల్ వకీల్, తవక్కల్నా అలల్లాహి రబ్బినా" చదవండనీ సమాధానమిచ్చారు. (హాకిమ్ సహీహ్ తిర్మిజీ: 2585)

## 4–శంఖం పూరించబడే రోజు.

హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: خَيْرُ يَوْمٍ طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ يَوْمُ الْجُمُعَةِ فِيهِ خُلِقَ آدَمُ وَفِيهِ أُدْخِلَ الْجَنَّةَ وَفِيهِ أُخْرِجَ مِنْهَا وَلَا تَقُومُ السَّاعَةُ إِلَّا فِي يَوْمِ الْجُمُعَةِ (مسلم)

"సూర్యుడు ఉదయించిన రోజులలో అన్నిటికంటే ఉత్తమమైన రోజు శుక్రవారము. అదే రోజు హజ్రత్ ఆదం అలైహిస్సలాం సృష్టించబడ్డారు. ఆ రోజే ఆయన స్వర్గానికి పంపబడ్డారు. ఆ రోజునే ఆయన స్వర్గం నుండి బహిష్కరించబడ్డారు, ప్రళయం కూడా శుక్రవారం రోజునే సంభవిస్తుంది."

(ముస్లిం)

హజ్రత్ ఉవైస్ బిన్ ఉవైస్ రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: "రోజులలో అన్నిటికంటే మంచి రోజు శుక్రవారం. ఆ రోజే హజ్రత్ ఆదం అలైహిస్సలాం సృష్టించబడ్డారు. ఆ రోజునే ఆయన మృతి చెందినారు. ఆ రోజే (శంఖం) కూడా పూరించబడును. ఆ రోజే భయంకరమైన ధ్వని గర్జిస్తుంది. కనుక మీరు ప్రతి (శుక్రవారం) దరూద్ దుఆ మరింత ఎక్కువ చదవండి. మీరు చదివే దరూద్ దుఆలను (అల్లాహ్ దూతలు) నా వద్దకు చేర్చుతారు." (సహీహ్ అబూదావూద్: 925)

## 5–రెండు సార్లు శంఖాన్ని పూరిస్తారు.

అల్లాహ్ దూత హజ్రత్ ఇస్రాఫీల్ అలైహిస్సలాం రెండు సార్లు శంఖాన్ని పూరిస్తారు. మొదటిసారి పూరించినప్పుడు ప్రజలందరూ చనిపోతారు. రెండవసారి

https://teluguislam.net



పూరించినప్పుడు ప్రజలందరూ బ్రతికించబడుతారు. కనుక అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: ﴿وَنُفِخَ فِي ٱلصُّورِ فَصَعِقَ مَن فِي ٱلسَّمَٰوَٰتِ وَمَن فِي ٱلۡأَرۡضِ إِلَّا مَن شَآءَ ٱللَّهُۖ ثُمَّ نُفِخَ فِيهِ أُخۡرَىٰ فَإِذَا هُمۡ قِيَامٞ يَنظُرُونَ ٦٨﴾ الزمر:68

“ఆ రోజు శంఖం పూరించబడుతుంది. ఆకాశాలలో, భూమిలో ఉన్నవారు అందరూ చచ్చిపడిపోతారు అల్లాహ్ సజీవంగా ఉంచదలుచుకున్నవారు తప్ప. తరువాత రెండోసారి శంఖం పూరించబడుతుంది. అప్పుడు ఒక్కసారిగా అందరూ లేచి చూడటం ప్రారంభిస్తారు.”

(39,సూరతుజ్ జుమర్: 68)

ఆ సమయం ఎంతో భయంకరమైనది. ప్రళయ దినాన రెండు సార్లు శంఖాన్ని ఊదడం జరుగుతుంది. ఆ సమయం గురించి అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా తెలియజేసాడు:

﴿مَا يَنظُرُونَ إِلَّا صَيۡحَةٗ وَٰحِدَةٗ تَأۡخُذُهُمۡ وَهُمۡ يَخِصِّمُونَ ٤٩ فَلَا يَسۡتَطِيعُونَ تَوۡصِيَةٗ وَلَآ إِلَىٰٓ أَهۡلِهِمۡ يَرۡجِعُونَ ٥٠ وَنُفِخَ فِي ٱلصُّورِ فَإِذَا هُم مِّنَ ٱلۡأَجۡدَاثِ إِلَىٰ رَبِّهِمۡ يَنسِلُونَ ٥١﴾ يس:49-51

“వారు దేనికొరకు నిరీక్షిస్తున్నారో అది కేవలం ఒక ప్రేలుడు మాత్రమే. అది వారిని అకస్మాత్తుగా పట్టుకుంటుంది; అప్పుడు వారు (తమ ప్రాపంచిక వ్యవహారాల) వివాదాల్లోపడి ఉంటారు.- ఆ సమయంలో వారు మరణశాసనం సయితమూ వ్రాయలేరు. తమ ఇళ్లకు తిరిగి పోనూలేరు. ఆ తరువాత ఒక శంఖం ఊదబడుతుంది. అప్పుడు వారు హఠాత్తుగా తమ ప్రభువు ముందు హాజరయ్యేందుకు తమ సమాధుల నుండి బయటికి వస్తారు.” (36,సూరతు యాసీన్: 49-51)

https://teluguislam.net



హజ్రత్ అబూ హురైరా(رضي الله عنه) కథనం; “రెండు శంఖారావాల మధ్య విరామం నలభై ఉంటుందనీ ప్రవక్త ముహమ్మద్ﷺ అన్నారనీ తెలియజేసారు. నలభై రోజులా? అని కొందరు హజ్రత్ అబూ హురైరా(رضي الله عنه) ను అడిగారు. ఆయన నాకు తెలీదనీ సమాధానమిచ్చారు. నలభై నెలలా? అని మరలా అడిగాడు. 'నేను చెప్పలేను' అని హజ్రత్ అబూ హురైరా(رضي الله عنه) అన్నారు. వారు మళ్ళీ 'నలభై సంవత్సరాలా? అని అడిగారు. 'నేనది కూడా చెప్పలేను' అని హజ్రత్ అబూ హురైరా(رضي الله عنه) గారు చెప్పారు. (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమ్ర్(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: “శంఖం (ప్రళయం రోజు) పూరించబడుతుంది. దాని (శబ్దాన్ని) వినే ప్రతి వ్యక్తి తలను పైకీ క్రిందకు కదిలిస్తూ వింటారు. ఆయన (ప్రవక్త ﷺ) ఇంకా ఇలా తెలిపారు: “ఒక వ్యక్తి ఒంటె కోసం నీరు త్రాపబడే తొట్టిని పూతచేస్తుండగా అందరికంటే ముందు ఆ (శంఖం) శబ్దాన్ని వింటాడు. తరువాత అతను కేకలు పెట్టి చనిపోతాడు. అలాగే ప్రజలందరు కూడా కేకలు పెట్టి చనిపోతారు. ఆ తరువాత అల్లాహ్ ఆకాశం నుండి వర్షం కురిపిస్తాడు. దాని కారణంగా మనుషులంతా పచ్చిక మొలచినట్లు పునర్జీవులై లేస్తారు. తరువాత మరోసారి దానిని(శంఖాన్ని) పూరిస్తాడు. అప్పుడు (చనిపోయిన) వారందరు బ్రతికి నిలబడి చూస్తుంటారు.”[3]

(ముస్లిం)

[3] **హజ్రత్ ఇబ్ను హజర్ (رحمة الله عليه) ఇలా వ్యాఖ్యానించారు: “రెండు సార్లు మాత్రమే శంఖం పూరించబడుతుంది. మొదటి సారి ఊదడం వలన ప్రజలందరూ చనిపోతారు. మరి కొందరు స్పృహ కోల్పోతారు. రెండవసారి పూరించిన తరువాత చనిపోయిన వారందరూ బ్రతికించబడుతారు. మరియు స్పృహ కోల్పోయినవారు స్పృహలోకి వచ్చేస్తారు. (ఫత్హుల్ బారీ: 6/446)**

https://teluguislam.net


## 6–మట్టి నుండి పునర్జీవితం ప్రాప్తమవుతుంది.

నిర్జీవంగా పడి ఉన్న భూమిలో పంటలను, వృక్షాలను వర్షాన్ని కురిపించి ఎలాగైతే అల్లాహ్ పునర్జీవితాన్ని ప్రసాదిస్తాడో, అలాగే ప్రళయం రోజు వర్షాన్ని కురిపించి మట్టినుండి మనుషులను జీవితాన్ని ప్రసాదిస్తాడు. అందువల్లనే అల్లాహ్ అనేక చోట్ల ఆ విషయాన్ని ఇలా తెలియజేసాడు:

﴿ سُقْنَٰهُ لِبَلَدٍ مَّيِّتٍ فَأَنزَلْنَا بِهِ ٱلْمَآءَ فَأَخْرَجْنَا بِهِۦ مِن كُلِّ ٱلثَّمَرَٰتِ ۚ كَذَٰلِكَ نُخْرِجُ ٱلْمَوْتَىٰ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ﴿٥٧﴾ ﴾ الأعراف: 57

“ఏ ప్రదేశం వైపుకైనా (వాయువులను పంపి) అక్కడ వర్షాన్ని కురిపించి (ఆ మృత భూమినుండి) రకరకాల పండ్లను వెలికి తీసుకొస్తాడు. చూడండీ! ఈ విధంగా మేము మృతులను నిర్జీవస్థితి నుండి ఉద్భవింపజేస్తాము. బహుశా మీరు దానిని చూసైనా గుణపాఠం నేర్చుకుంటారేమో అని.” (7,సూరతుల్ ఆరాఫ్: 57)

﴿ وَٱللَّهُ ٱلَّذِىٓ أَرْسَلَ ٱلرِّيَٰحَ فَتُثِيرُ سَحَابًا فَسُقْنَٰهُ إِلَىٰ بَلَدٍ مَّيِّتٍ فَأَحْيَيْنَا بِهِ ٱلْأَرْضَ بَعْدَ مَوْتِهَا ۚ كَذَٰلِكَ ٱلنُّشُورُ ﴿٩﴾ الفاطر:9

“వాయువులను పంపేవాడు అల్లాహ్‌యే. తరువాత అవి మేఘాన్ని లేపుతాయి, ఆ తరువాత మేము దానిని ఒక బంజరు భూమి వైపునకు తీసుకుపోతాము. చచ్చిపడి ఉన్న ఆ నేలనే బ్రతికిస్తాము. మరణించిన మానవులు (ప్రళయ దినాన) బ్రతికిలేవటం కూడా ఇలాగే జరుగుతుంది.”

(35,సూరతుల్ ఫాతిర్: 9)

https://teluguislam.net



## 7–ప్రతి వ్యక్తికి వెన్నుపూస ఆధారంగా పునర్జన్మ ప్రాప్తమవుతుంది.

హ[జత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు:

مَا بَيْنَ النَّفْخَتَيْنِ أَرْبَعُونَ ثُمَّ يُنْزِلُ اللَّهُ مِنَ السَّمَاءِ مَاءً فَيَنْبُتُونَ كَمَا يَنْبُتُ الْبَقْلُ لَيْسَ مِنَ الْإِنْسَانِ شَيْءٌ إِلَّا يَبْلَى إِلَّا عَظْمًا وَاحِدًا وَهُوَ عَجْبُ الذَّنَبِ وَمِنْهُ يُرَكَّبُ الْخَلْقُ يَوْمَ الْقِيَامَةِ (بخاري ومسلم)

''రెండు శంఖారావాల మధ్య విరామం నలభై ఉంటుంది. తరువాత ఆకాశం నుండి వర్షం కురుస్తుంది, ఆకుకూరలు మొలచినట్లు మానవులంతా (భూమి నుండి) మొలుస్తారు. మానవుని ప్రతి అంగము నశించుపోవును. ఒక ఎముక తప్ప; అది వెన్నుపూస. ప్రళయం రోజు దానిపై ప్రజలకు (మాంసాన్ని, చర్మాన్ని) తొడిగించబడుతుంది.'' (బుఖారీ, ముస్లిం)

హ [జత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు:

إِنَّ فِي الْإِنْسَانِ عَظْمًا لَا تَأْكُلُهُ الْأَرْضُ أَبَدًا فِيهِ يُرَكَّبُ يَوْمَ الْقِيَامَةِ قَالُوا أَيُّ عَظْمٍ هُوَ يَا رَسُولَ اللَّهِ قَالَ عَجْبُ الذَّنَبِ (مسلم)

''నిశ్చయంగా మానవునికి ఒక ఎముక ఉంది. భూమి ఆ ఎముకను ఎన్నటికీ తినదు. ప్రళయ దినాన ఆ ఎముకలో (మాంసాన్ని, చర్మాన్ని) తొడిగించి (మానవునికి) బ్రతికిస్తారు. 'ప్రవక్తా! అది ఏ ఎముకా?' అని కొందరు ప్రశ్నించారు? ఆయన(స): ''అది వెన్నుపూస'' అని సమాధానమిచ్చారు (ముస్లిం)

## 8–ప్రవక్తల శరీరాలను భూమి తినదు.

హ[జత్ అవుస్‌బిన్ అవుస్(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు: إِنَّ اللهَ حَرَّمَ عَلَى الْأَرْضِ أَنْ تَأْكُلَ أَجْسَادَ الْأَنْبِيَاءِ. (النسائي)

https://teluguislam.net



“ప్రవక్తల శరీరాలను (సమాధి చేసిన తరువాత) భూమి తినటాన్ని అల్లాహ్ నిషేధించాడు.” (సహీహ్ నసాయిూ: 1374)

## 9-సమాధి నుండి మొట్టమొదట వెలికివచ్చేవారు.

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: “ప్రళయం రోజున హజ్రత్ ఆదం عليه السلام సంతానానికి చెందిన వారందరికీ నేనే నాయకుడిని. అందరికంటే ముందు సమాధి నుండి నేనే బయటకు వస్తాను. అందరికంటే ముందు నేనే సిఫారసు చేస్తాను. అందరికంటే ముందు నా సిఫారిసే స్వీకరించబడుతుంది.” (ముస్లిం)

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం ప్రాకారం;

قَالَ اسْتَبَّ رَجُلَانِ رَجُلٌ مِنَ الْمُسْلِمِينَ وَرَجُلٌ مِنَ الْيَهُودِ قَالَ الْمُسْلِمُ وَالَّذِي اصْطَفَى مُحَمَّدًا عَلَى الْعَالَمِينَ فَقَالَ الْيَهُودِيُّ وَالَّذِي اصْطَفَى مُوسَى عَلَى الْعَالَمِينَ فَرَفَعَ الْمُسْلِمُ يَدَهُ عِنْدَ ذَلِكَ فَلَطَمَ وَجْهَ الْيَهُودِيِّ فَذَهَبَ الْيَهُودِيُّ إِلَى النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَأَخْبَرَهُ بِمَا كَانَ مِنْ أَمْرِهِ وَأَمْرِ الْمُسْلِمِ فَدَعَا النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ الْمُسْلِمَ فَسَأَلَهُ عَنْ ذَلِكَ فَأَخْبَرَهُ فَقَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ لَا تُخَيِّرُونِي عَلَى مُوسَى فَإِنَّ النَّاسَ يَصْعَقُونَ يَوْمَ الْقِيَامَةِ فَأَصْعَقُ مَعَهُمْ فَأَكُونُ أَوَّلَ مَنْ يُفِيقُ فَإِذَا مُوسَى بَاطِشٌ جَانِبَ الْعَرْشِ فَلَا أَدْرِي أَكَانَ فِيمَنْ صَعِقَ فَأَفَاقَ قَبْلِي أَوْ كَانَ مِمَّنِ اسْتَثْنَى اللَّهُ (بخاري ومسلم)

“ఒక సారి ఒక యూదుడు మరియు ముస్లిమునకు మధ్య సంభాషణ జరిగింది. అప్పుడు ముస్లిం ఇలా అన్నాడు:

“ప్రవక్త ముహమ్మద్ ﷺ ప్రపంచంలో (ప్రవక్తలందరిలో) అందరి కంటే గొప్పవారుగా ఎన్నుకోబడ్డారు.”

దానికి ఆ యూదుడు: “కాదు; ప్రవక్త మూసా عليه السلام అందరికంటే గొప్పవారుగా ఎన్నుకోబడ్డారు” అని వాదించాడు.

అక్కడ ఉన్న ఆ ముస్లిం యూదునికి “చాచి చెంపదెబ్బ” వేసాడు.

తరువాత ఆ వ్యక్తి: ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకువచ్చి, వారిద్దరిలో జరిగిన సంఘటనను గురించి వివరించాడు.

అప్పుడు ప్రవక్తﷺ ఇలా ప్రవచించారు: ''ప్రవక్త మూసాعليه السلامపై నాకు పోటి పెట్టకండి ఎందుకంటే ప్రజలందరు మరణించిన తరువాత అందరికంటే ముందు నేనే లేపబడుతాను. అప్పటికే ప్రవక్త మూసాعليه السلام (అల్లాహ్) సింహాసనం వద్ద నిలబడి ఉంటారు. వారు చనిపోయి తిరిగి లేపబడ్డారా, లేక చావుకు గురికానివారిలో ఉన్నారా! అనే విషయం నాకు తెలీదు.''

(బుఖారీ, ముస్లిం)

## 10-ప్రళయం రోజు సర్వ మానవాళి సమీకరణ జరుగుతుంది.

అల్లాహ్ సర్వ జీవులను తిరిగి లేపుతాడు. ప్రజలు ఎక్కడ ఏ స్థితిలో మరణించినా వారందరినీ తప్పక బ్రతికిస్తాడు. అంటే అగ్నిలో కాలి చనిపోయినా, మట్టిలో కృషించిపోయినా, భూకంపములో కూరుకుని కనిపించకపోయినా, ఉరి తీసినా, తుపాకులతో కాల్చి చంపినా, నీళ్ళలో మునిగిపోయి చనిపోయినా, చేపలు జంతువులు ఆహారంగా మింగేసినా వారందరినీ బ్రతికిస్తాడు. ఎందుకంటే సృష్టించబడిన ప్రతి జీవికి మరణం తప్పదు. అలాగే మరణించిన ప్రతి జీవిని తిరిగి లేపక తప్పదు అలాగే మరణించిన ప్రతి జీవికి పునర్జన్మ తప్పదు. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ﴿ أَيْنَ مَا تَكُونُوا۟ يَأْتِ بِكُمُ ٱللَّهُ جَمِيعًا ۚ إِنَّ ٱللَّهَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ﴿١٤٨﴾ ﴾ ''మీరు ఎక్కడున్నా సరే అల్లాహ్ మిమ్మల్నీ తీసుకొస్తాడు. అల్లాహ్ సర్వశక్తి మంతుడు.'' (2,సూరతుల్ బఖరా: 148)

మరోకచోట అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ﴿ وَحَشَرْنَاهُمْ فَلَمْ نُغَادِرْ مِنْهُمْ أَحَدًا ﴿٤٧﴾ ﴾ ''ఒక్కరు కూడా మిగిలి పోకుండా మానవులందరినీ మేము చుట్టు ముట్టి సమావేశపరుస్తాము.'' (18, సూరతుల్ కహఫ్: 47)

﴿ أَإِنَّا لَمَبْعُوثُونَ ﴿٤٧﴾ أَوَآبَاؤُنَا الْأَوَّلُونَ ﴿٤٨﴾ قُلْ إِنَّ الْأَوَّلِينَ وَالْآخِرِينَ ﴿٤٩﴾ لَمَجْمُوعُونَ إِلَىٰ مِيقَاتِ يَوْمٍ مَّعْلُومٍ ﴿٥٠﴾ ﴾ الواقعة:47-50

''మరలా మమ్మల్ని బ్రతికించి లేపటం జరిగే పనేనా? పూర్వం గతించిన మా తాత ముత్తాతలు కూడా లేపబడతారా? (అని అవిశ్వాసులు ప్రశ్నించగా వారికి అల్లాహ్ ఇలా తెలియజేసాడు) ప్రవక్తా! వారితో ఇలా అను, నిశ్చయంగా గతించినవారు, తరువాత (చనిపోయి) వారు, అందరూ ఒక రోజున తప్పకుండా సమావేశ పరచబడతారు.''

(56,సూరతుల్ వాఖిఅహ్: 47-50)

మరోకచోట అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ الْآخِرَةِ ۚ ذَٰلِكَ يَوْمٌ مَّجْمُوعٌ لَّهُ النَّاسُ وَذَٰلِكَ يَوْمٌ مَّشْهُودٌ ﴾ • هود:103

''ఆ రోజు సర్వ మానవులు సమావేశమయ్యే రోజు. ఆ రోజు జరిగేదంతా అందరి కళ్ళ ముందే జరుగుతుంది.'' (11,సూరతు హూద్:103)

﴿ وَمَا مِن دَابَّةٍ فِي الْأَرْضِ وَلَا طَائِرٍ يَطِيرُ بِجَنَاحَيْهِ إِلَّا أُمَمٌ أَمْثَالُكُم ۚ مَّا فَرَّطْنَا فِي الْكِتَابِ مِن شَيْءٍ ۚ ثُمَّ إِلَىٰ رَبِّهِمْ يُحْشَرُونَ ﴿٣٨﴾ ﴾ الأنعام:38

''భూమిపై సంచరించే ఏ జంతువునైనా, గాలిలో రెక్కలతో ఎగిరే ఏ పక్షినైనా చూడండి. ఇవన్నీ మీవంటి జీవరాసులే. వాటి విధివ్రాత ఉన్న గ్రంథంలో మేము ఏ కొరతా చెయ్యలేదు. తరువాత ఇవన్నీ తమ ప్రభువు వద్ద ప్రోగుచెయ్యబడేవే.'' (6,సూరతుల్ అన్ఆమ్: 38)

జంతువుల సమీకరణ గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَإِذَا ٱلْوُحُوشُ حُشِرَتْ ۝٥ ﴾ "అడవి జంతువులు (ప్రళయం రోజు) ఒక చోటకు సమీకరించబడినప్పుడు." (81,సూరతుల్ తక్వీర్: 5)

సర్వ సృష్టిని ప్రళయం రోజు అల్లాహ్ పునర్జీవితాన్ని ప్రసాదించి సమీకరిస్తాడు. జంతువులకు, పక్షులకు, ప్రతి ఒక్కరికీ పునర్జీవితాన్ని ప్రసాదించి వారి మధ్యలో న్యాయాన్ని స్థాపిస్తాడు. తరువాత వాటిని మట్టిగా చేస్తాడు. అందుకనే అవిశ్వాసుడు ప్రళయం రోజు కష్టాలకు భయపడి అల్లాహ్ ముందు ఇలా అంటాడు: ﴿ وَيَقُولُ ٱلْكَافِرُ يَـٰلَيْتَنِى كُنتُ تُرَٰبًۢا ۝٤٠ ﴾ "సత్యతిరస్కారి "అయ్యో! నేను మట్టినై ఉంటే ఎంత బాగుండేది" అని గగ్గోలు పెడతాడు." (78,సూరతున్ నబా: 40)

## 11–కర్మలకు అనుగుణంగా తీర్పు చేయబడును.

ప్రళయం రోజు ప్రజలు చేసిన కర్మలకు అనుగుణంగా అల్లాహ్ తీర్పుచేసి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. ఎందుకంటే అల్లాహ్ మానవుల కొరకై మొత్తం అనుగ్రహాలను సృష్టించి ప్రసాదించాడు. అజ్ఞానంలో ఉన్న ప్రజల కొరకు తన గ్రంథాలను మరియు ప్రవక్తలను అవతరింపజేసి వారిని జ్ఞానవంతులుగా తీర్చి దిద్దాడు. ప్రపంచంలో సన్మార్గం, దుర్మార్గం గురించి వివరంగా తెలియజేసాడు. సన్మార్గం పొందినవారికి ఆరాధనా విధానాలు తెలిపి వాటి పరిణామాలను కూడా వివరంగా బోధించాడు.

అల్లాహ్ అనుగ్రహంతో సన్మార్గం పొందినవారు, అవసరమైనప్పుడు అల్లాహ్ మార్గంలో తమ ధనాన్ని, ప్రాణాన్ని త్యాగం చేయుటకై వెనుకాడలేదు. అల్లాహ్ పేరు ప్రతిష్ఠలకై అనుక్షణం శ్రమించేవారు. అలాంటి వారందరూ అల్లాహ్ యొక్క విధేయతను పాటిస్తూ నిజమైన లక్ష్యాన్ని సాధించారు.

https://teluguislam.net



కాని కొంత మంది ప్రజలు అల్లాహ్ ప్రసాదించిన గ్రంథాలను విశ్వసించకుండా ప్రవక్తలకు అవిధేయులుగా ఉంటూ జీవించారు. వారు తమ మనోవాంఛలకు అనుగుణంగా అనుసరించారు. దాని కారణంగా వారందరూ గర్వానికిలోనై విర్రవీగుతూ పేరు ప్రతిష్ఠల కోసం అనేక విధాలుగా శ్రమించారు. ఇహలోక ఆశల వెనుకబడి ప్రళయాన్ని విశ్వసించకుండా మార్గభ్రష్టులై పోయారు. కనుక ఆ వర్గాల (విధేయుల మరియు అవిధేయుల) మధ్య న్యాయాన్ని స్థాపించి తీర్పు చేసి, వారి వారి కర్మలకు ప్రతిఫలం ప్రసాదించుటకై తీర్పు దినాన్ని అల్లాహ్ నెలకొల్పాడు. దీనినే ప్రళయ దినం అంటారు.

అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ﴿ إِنَّ لِلْمُتَّقِينَ عِندَ رَبِّهِمْ جَنَّٰتِ ٱلنَّعِيمِ ﴿٣٤﴾ أَفَنَجْعَلُ ٱلْمُسْلِمِينَ كَٱلْمُجْرِمِينَ ﴿٣٥﴾ مَا لَكُمْ كَيْفَ تَحْكُمُونَ ﴿٣٦﴾ أَمْ لَكُمْ كِتَٰبٌ فِيهِ تَدْرُسُونَ ﴿٣٧﴾ إِنَّ لَكُمْ فِيهِ لَمَا تَخَيَّرُونَ ﴿٣٨﴾ ﴾

"నిశ్చయంగా అల్లాహ్ భక్తి పరాయణుల కొరకు వారి ప్రభువు వద్ద భోగభాగ్యాలతో నిండిన స్వర్గవనాలున్నాయి. (ఏమిటీ) మేము విధేయుల స్థితిని అపరాధుల స్థితి మాదిరిగా చేస్తామా? ఏమైనది మీకు? ఇలాంటి నిర్ణయాలు చేస్తారు. లేదా మీ దగ్గర గ్రంథం ఏదైనా ఉందా దానిలో 'మీరు కోరుకున్నవన్నీ అక్కడ మీకు తప్పకుండా లభిస్తున్నాయనీ' ఏమైనా చదువుతున్నారా?" (68,సూరతుల్ ఖలమ్: 34-38)

﴿ وَمَا خَلَقْنَا ٱلسَّمَآءَ وَٱلْأَرْضَ وَمَا بَيْنَهُمَا بَٰطِلًا ۚ ذَٰلِكَ ظَنُّ ٱلَّذِينَ كَفَرُوا۟ ۚ فَوَيْلٌ لِّلَّذِينَ كَفَرُوا۟ مِنَ ٱلنَّارِ ﴿٢٧﴾ أَمْ نَجْعَلُ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ كَٱلْمُفْسِدِينَ فِى ٱلْأَرْضِ أَمْ نَجْعَلُ ٱلْمُتَّقِينَ كَٱلْفُجَّارِ ﴿٢٨﴾ ﴾ ص: 27-28

"మేము ఆకాశాన్నీ, ఈ భూమినీ వాటి మధ్య ఉన్న ఈ ప్రపంచాన్నీ వృథాగా సృష్టించలేదు. ఇది అవిశ్వాసుల భ్రమ మాత్రమే. అటువంటి అవిశ్వాసులకు నరకాగ్ని ద్వారా వినాశం తప్పదు. విశ్వసించి సత్కార్యాలు

చేసేవారినీ, ధరణిపై కల్లోలాన్ని రేకెత్తించేవారినీ మేము సమానంగా చేసెయ్యాలా? భయభక్తులు కలవారిని మేము పాపాత్ములు మాదిరిగా చేయాలా?'' (38,సూరతు సాద్: 27-28)

## 12-ప్రళయ దినాన భూమి నుండి సర్వ మానవులు సమావేశమయ్యే స్థితి.

ప్రళయం రోజు మానవులందరు నగ్న పాదాలతో, నగ్న శరీరాలతో, ఖత్నా (సున్నతి) చేయబడని స్థితిలో లేపబడుతారు.

కనుక హ్రజత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అబ్బాస్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: إِنَّكُمْ مَحْشُورُونَ حُفَاةً عُرَاةً غُرْلًا ثُمَّ قَرَأَ

﴿كَمَا بَدَأْنَآ أَوَّلَ خَلْقٍ نُّعِيدُهُۥ ۚ وَعْدًا عَلَيْنَآ ۚ إِنَّا كُنَّا فَٰعِلِينَ ١٠٤﴾ الأنبياء: 104

''మానవులు నగ్న పాదాలతో, నగ్న శరీరాలతో ఖత్నా చేయబడని స్థితిలో లేపబడుతారు.'' తరువాత ఖుర్ఆన్ సూక్తిని ఇలా చదివినారు:

''ఆ రోజున మేము ఆకాశాన్ని చిట్టా కాగితాలను చుట్టే విధంగా చుట్టి పడేస్తాము. మేము మొదట్లో సృష్టిని చేసినట్లే మళ్ళీ దానిని చేస్తాము. ఇది మాపై బాధ్యతగా ఉన్న ఒక వాగ్దానం. మేము ఈ పనిని ఎలాగైనా చేయవలసే ఉన్నది.'' (21,సూరతుల్ అంబియా: 104) (బుఖారీ, ముస్లిం)

హ్రజత్ ఆయిషాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: يُحْشَرُ النَّاسُ يَوْمَ الْقِيَامَةِ حُفَاةً عُرَاةً غُرْلًا قُلْتُ يَا رَسُولَ اللَّهِ النِّسَاءُ وَالرِّجَالُ جَمِيعًا يَنْظُرُ بَعْضُهُمْ إِلَى بَعْضٍ قَالَ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَا عَائِشَةُ الْأَمْرُ أَشَدُّ مِنْ أَنْ يَنْظُرَ بَعْضُهُمْ إِلَى بَعْضٍ.

''ప్రళయం రోజు మానవులు నగ్న పాదాలతో, నగ్న శరీరాలతో ఖత్నా చేయబడని స్థితిలో లేపబడుతారు.'' నేనీమాట వినిన తరువాత 'ఓ అల్లాహ్ ప్రవక్తా! (ఆ స్థితిలో) స్త్రీలు పురుషులు ఒకర్నొకరు

https://teluguislam.net



చూసుకుంటారా?' అని అడిగాను. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ "ఆ సమయంలో వారంతా తీవ్రమైన ఆపదకు లోనయి ఉంటారు. వారికి ఒకరి వైపు మరొకరు చూసుకునే ఆలోచనే ఉండదు." (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అబ్బాస్رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "మొట్ట మొదట హజ్రత్ ఇబ్రాహింعليه السلام గారికి దుస్తులు ధరింపజేయటం జరుగుతుంది." (బుఖారీ)

హజ్రత్ జాబిర్رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ( يُبْعَثُ كُلُّ عَبْدٍ عَلَى مَا مَاتَ عَلَيْهِ ) "చనిపోయే స్థితిని బట్టి ప్రతి వ్యక్తి ప్రళయ దినాన లేపబడుతాడు."[4] (ముస్లిం)

---

[4] హజ్రత్ ఇమామ్ బైహఖి (رحمة الله عليه) ఈ హదీసుకు మూడు విధాలుగా సారాంశం వివరించారు:

1–సమాధుల నుండి బయటకు లేపబడినప్పుడు వారు ధరించి ఉన్న దుస్తులు అంతమైపోతాయి. తరువాత వారందరూ లెక్కతీసుకోబడే మైదానానికి నగ్న స్థితిలోనే వస్తారు. విచారణ తరువాత స్వర్గవాసులకు స్వర్గం దుస్తులు తొడగించబడుతాయి.

2–మొదట ప్రవక్తలకు, తరువాత సత్యమూర్తులకు (సిద్దీఖీన్). ఆ తరువాత ప్రజల పుణ్యాల స్థానాన్ని బట్టి దుస్తులు తొడగించబడుతాయి. వారు చనిపోయినప్పుడు ఏ రకమైన దుస్తులు ధరించి ఉన్నారో అలాంటివే తొడిగి ఉంటారు. వారందరు స్వర్గంలోనికి పోయిన తరువాత స్వర్గంలో ఉన్న దుస్తులు ధరిస్తారు.

3–ఇక్కడ దుస్తులు అంటే వారి కర్మలు అని అర్థం. ప్రజలు చనిపోయేటప్పుడు చేసిన పుణ్యకార్యాలు లేక దుష్కార్యాలను బట్టి ప్రళయ దినాన లేపబడతారు. కనుక అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: ﴿ وَلِبَاسُ ٱلتَّقْوَىٰ ذَٰلِكَ خَيْرٌ ذَٰلِكَ مِنْ ءَايَٰتِ ٱللَّهِ لَعَلَّهُمْ يَذَّكَّرُونَ ﴾ "భయభక్తులు అనే దుస్తులే మంచి దుస్తులు ఇది అల్లాహ్

https://teluguislam.net


హజ్రత్ సయీద్ బిన్ ఖుద్రీ(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు: إِنَّ الْمَيِّتَ يُبْعَثُ فِي ثِيَابِهِ الَّتِي يَمُوتُ فِيهَا "మృతుడు చనిపోయిన దుస్తులలో ప్రళయ దినాన లేపబడుతాడు."

(సహీహ్ అబూదావూద్: 2671)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అబ్బాస్(రజి) కథనం; ఒక వ్యక్తి ప్రవక్త ముహమ్మద్(స) తో కలిసి హజ్ చేస్తుండగా ఆ వ్యక్తిని ఒంటె తన కాళ్ళ క్రింద త్రొక్కి చంపేసింది. అతను ముహ్రిం (హజ్ దీక్ష బూనియున్న వ్యక్తి) స్థితిలో ఉన్నాడు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ఆదేశించారు: "నీళ్ళలో రేగు ఆకులు వేసి అతన్ని స్నానం చేయించండి. అవే దుస్తులలో ఖననం చేయండి. సుగంధాలు పూయకండి. అతని తలను కప్పకండి. ఎందుకంటే అతను ప్రళయ దినాన తన సమాధి నుండి **'తల్బియా'** పలుకుతూ లేస్తాడు." (బుఖారీ, ముస్లిం)

ఎవరైతే **"లా ఇలాహ ఇల్లల్లాహ్"** అనే స్థితిలో చావుకు గురికాబడతారో, వారు కూడా ప్రళయం రోజు సమాధి నుండి అవే పదాలను పలుకుతూ లేస్తారు.

## 13–ప్రళయం రోజు మొట్ట మొదట దుస్తులు ధరించేవారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అబ్బాస్(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు: وَإِنَّ أَوَّلَ الْخَلَائِقِ يُكْسَى يَوْمَ الْقِيَامَةِ إِبْرَاهِيمُ. (البخاري)

"మొట్ట మొదట హజ్రత్ ఇబ్రాహీం(అ) గారికి దుస్తులు ధరింపజేయటం జరుగుతుంది."(బుఖారీ)

---

**సూచనల్లో నుండి ఒక సూచన. బహుశా దీనిద్వారా (ప్రజలంతా) గుణపాఠం నేర్చుకుంటారేమో." (7,సూరతుల్ ఆరాఫ్:26)**

https://teluguislam.net


## 14–సర్వ మానవులు సమీకరించబడే భూమి.

ప్రజలందరూ ప్రళయం రోజు సమీకరించబడే భూమి ఈ ప్రపంచభూమి కాక మరొక భూమి ఉంటుంది. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ يَوْمَ تُبَدَّلُ ٱلْأَرْضُ غَيْرَ ٱلْأَرْضِ وَٱلسَّمَٰوَٰتُ ۖ وَبَرَزُوا۟ لِلَّهِ ٱلْوَٰحِدِ ٱلْقَهَّارِ ﴿٤٨﴾ ﴾ ابراهيم:48

"భూమ్యాకాశాల రూపాలను పూర్తిగా మార్చటం జరిగే రోజును గురించి నీవు వారిని భయపెట్టు. అద్వితీయుడూ, రౌద్రుడూ అయిన అల్లాహ్ ముందు అందరూ హాజరవుతారు." (14,సూరతు ఇబ్రాహీమ్:48)

ఈ ఆయతుపై హజ్రత్ ఇబ్ను అబ్బాస్ﷺ ఇలా వ్యాఖ్యానించారు: "ఈ భూమిని హెచ్చు తగ్గులు చేసి, దానిని గుట్టలు కొండలు లేకుండా, గుహలు చెట్లు లేకుండా (చదునుగా) చేస్తాడు. తరువాత చర్మాన్ని సాగదీసి పొడువుగా చేసినట్లు ఈ భూమిని సాగదీసి పోడువుగా (వెడల్పుగా) చేయటం జరుగును." (ఫత్హుల్ బారీ: 11/376)

హజ్రత్ సహల్ బిన్ సఅద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్తుండగా నేను ఇలా విన్నాను:

يُحْشَرُ النَّاسُ يَوْمَ الْقِيَامَةِ عَلَى أَرْضٍ بَيْضَاءَ عَفْرَاءَ كَقُرْصَةِ نَقِيٍّ– لَيْسَ فِيهَا مَعْلَمٌ لِأَحَدٍ.

"ప్రజలు ప్రళయం రోజున సమీకరించబడుతారు, ఆ భూమి రొట్టెపిండిలా తెల్లగా ఉంటుంది. అక్కడ ఎవ్వరికి ఎలాంటి గుర్తు(జండా) ఉండదు."

(బుఖారీ,ముస్లిం)

## 15–భూమ్యాకాశాలు మార్చబడేటప్పుడు మానవులంతా సిరాత్ (పుల్సిరాత్)పై ఉంటారు.

మానవులంతా సిరాత్ అనే వంతెనపై ఉంటారు. ఆ వంతెన నుండే ప్రజలంతా స్వర్గానికి పోతారు. హజ్రత్ ఆయిషాﷺ గారు ప్రవక్త

https://teluguislam.net


ముహమ్మద్ﷺ ను ఈ ఆయతులో "భూమ్యాకాశాలను పూర్తిగా మార్చటం జరుగుతుంది" అని చెప్పబడింది కదా! ఆ రోజు ప్రజలందరు ఎక్కడ ఉంటారు? అని ప్రశ్నించారు. దానికి ప్రవక్తﷺ **"సిరాత్"** అనే దారిపై ఉంటారని సమాధానం ఇచ్చారు. (ముస్లిం)

## 16-ప్రళయ బీభత్సం.

ప్రళయం అనేది ఒక భయంకరమైన విషయం. అది చాలా కఠినమైన రోజు. అలాంటి స్థితిని ఏనాడు మనిషి అనుభవించి ఉండడు. ఆ రోజు సర్వాధిపతి అయిన అల్లాహ్ సమక్షంలో హాజరు కావలసి ఉన్నది. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ أَلَا يَظُنُّ أُوْلَٰٓئِكَ أَنَّهُم مَّبۡعُوثُونَ ٤ لِيَوۡمٍ عَظِيمٖ ٥ يَوۡمَ يَقُومُ ٱلنَّاسُ لِرَبِّ ٱلۡعَٰلَمِينَ ٦ ﴾

"ఒక మహాదినంనాడు వారు బ్రతికించి తీసుకురాబడనున్నారని వారికి తెలియదా? ఆ రోజున ప్రజలందరూ సకల లోకాల ప్రభువు సమక్షంలో నిలబడతారు."(83,సూరతుల్ ముతఫ్ఫిఫీన్:4-6)

ఆ రోజు ప్రజలందరు బిత్తరపోయి భయాందోళనకు గురికాబడి ఉంటారు. ఆ భయం ఎలా ఉంటుందన్న విషయాన్ని అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُواْ رَبَّكُمۡۚ إِنَّ زَلۡزَلَةَ ٱلسَّاعَةِ شَيۡءٌ عَظِيمٞ ١ يَوۡمَ تَرَوۡنَهَا تَذۡهَلُ كُلُّ مُرۡضِعَةٍ عَمَّآ أَرۡضَعَتۡ وَتَضَعُ كُلُّ ذَاتِ حَمۡلٍ حَمۡلَهَا وَتَرَى ٱلنَّاسَ سُكَٰرَىٰ وَمَا هُم بِسُكَٰرَىٰ وَلَٰكِنَّ عَذَابَ ٱللَّهِ شَدِيدٞ ٢ ﴾ الحج: 1 - 2

"మానవులారా! మీ ప్రభువు ఆగ్రహం నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. నిస్సందేహంగా ప్రళయ భూకంపం చాలా తీవ్రమైన (భయంకరమైన) విషయం. ఆ రోజు ప్రజల పరిస్థితి చూస్తే......పాలు పట్టే

ప్రతి స్త్రీ తన చంటిబిడ్డను సయితం మరిచిపోతుంది. ప్రతి గర్భిణి యొక్క గర్భం పడిపోతుంది. ప్రజలు మీకు మత్తులో ఉన్నట్లు కనిపిస్తారు. వాస్తవానికి వారు మత్తులో ఉండరు. కాని అల్లాహ్ యొక్క శిక్ష చాలా తీవ్రంగా ఉంటుంది.'' (22,సూరతుల్ హజ్: 1-2)

## 17-ప్రళయం రోజున ప్రతి ఒక్కరు స్వార్థపరులుగా ఉంటారు.

﴿ فَإِذَا جَآءَتِ ٱلصَّآخَّةُ ﴿٣٣﴾ يَوْمَ يَفِرُّ ٱلْمَرْءُ مِنْ أَخِيهِ ﴿٣٤﴾ وَأُمِّهِۦ وَأَبِيهِ ﴿٣٥﴾ وَصَٰحِبَتِهِۦ وَبَنِيهِ ﴿٣٦﴾ لِكُلِّ ٱمْرِئٍ مِّنْهُمْ يَوْمَئِذٍ شَأْنٌ يُغْنِيهِ ﴿٣٧﴾ ﴾ عبس:33-37

''చివరకు చెవులను చెవిటిగా చేసే ధ్వని ఉధ్భృతమైనప్పుడు. ఆ రోజున మనిషి తన సోదరునికీ, తన తల్లికీ, తన తండ్రికీ, తన భార్యకూ, తన సంతానానికీ దూరంగా పరుగెత్తుతాడు. ఆ రోజున ప్రతి ఒక్కరికీ తన గురించి తప్ప ఇతరుల గురించి పట్టించుకోలేని ఆపత్సమయం వస్తుంది.'' (80,సూరతు అబస:33-37)

﴿ وَٱتَّقُوا۟ يَوْمًا لَّا تَجْزِى نَفْسٌ عَن نَّفْسٍ شَيْـًٔا وَلَا يُقْبَلُ مِنْهَا شَفَٰعَةٌ وَلَا يُؤْخَذُ مِنْهَا عَدْلٌ وَلَا هُمْ يُنصَرُونَ ﴿٤٨﴾ ﴾ البقرة:48

''ఎవరూ ఎవరికీ ఏమాత్రం తోడ్పడలేని, ఎవరి సిఫారసూ అంగీకరించబడని, పరిహారం తీసుకుని ఎవరినీ విడుదల చెయ్యని, అపరాధులకు సహాయం ఎక్కడ నుండీ లభించని ఆ దినానికి మీరు భయపడండి.'' (2,సూరతుల్ బఖరా:48)

﴿ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُوا۟ رَبَّكُمْ وَٱخْشَوْا۟ يَوْمًا لَّا يَجْزِى وَالِدٌ عَن وَلَدِهِۦ وَلَا مَوْلُودٌ هُوَ جَازٍ عَن وَالِدِهِۦ شَيْـًٔا ۚ إِنَّ وَعْدَ ٱللَّهِ حَقٌّ ﴿٣٣﴾ ﴾ لقمان:33

https://teluguislam.net



“మానవులారా! మీ ప్రభువు ఆగ్రహం నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. ఏ తండ్రీ తన కుమారునికి బదులుగా ముందుకురాని, ఏ కుమారుడూ తన తండ్రికి బదులుగా నిలబడని ఆ రోజుకు భయపడండి, నిస్సందేహంగా అల్లాహ్ వాగ్దానం సత్యం.” (31,సూరతు లుఖ్మాన్: 33)

## 18-ప్రళయం ఒక్కరోజు 50 వేల సంవత్సరాలకు సమానమైనది.

ప్రజలందరు ప్రళయ దినాన సమీకరించినప్పుడు అవిశ్వాసుల కొరకు మరియు దుర్మార్గుల కొరకు ప్రళయం **ఒక్కరోజు 1000 వెయి సంవత్సరాల నుండి 50,000 వేల సంవత్సరాల వరకు పెద్దదిగా ఉంటుంది.** ఆ భయంకరమైన రోజును చూసి వారు భూలోకంలో సుఖ సంతోషాలతో జీవించిన 100 వంద సంవత్సరాలు లేక దానికంటే ఎక్కువగా గడిపిన రోజులను పూర్తిగా మర్చి పోతారు. అల్లాహ్ శిక్ష నుండి తప్పించుకొనే దారిలేక విలవిల్లాడిపోతూ ఉంటారు. వారికి ప్రళయం యొక్క ప్రతి నిమిషం అతి కఠినమై ఉంటుంది. అల్లాహ్ ఈ విధంగా తెలియజేసాడు:

﴿ فَإِذَا نُقِرَ فِي ٱلنَّاقُورِ ۝٨ فَذَٰلِكَ يَوْمَئِذٍ يَوْمٌ عَسِيرٌ ۝٩ عَلَى ٱلْكَٰفِرِينَ غَيْرُ يَسِيرٍ ۝١٠ ﴾ مدثر:8-10

“ఎప్పుడైతే శంఖాన్ని పూరించబడుతుందో! ఆ రోజు చాలా కఠినంగా ఉంటుంది. సత్య తిరస్కారులకు అది తేలికగా ఉండదు.”

(74,సూరతుల్ ముద్దసిర్: 8-10)

﴿ كَأَنَّهُمْ يَوْمَ يَرَوْنَهَا لَمْ يَلْبَثُوٓا۟ إِلَّا عَشِيَّةً أَوْ ضُحَىٰهَا ۝٤٦ ﴾ “వారు దానిని (ప్రళయాన్ని ప్రత్యక్షంగా) చూసినప్పుడు (ప్రపంచంలోగాని లేక మరణావస్థలో గాని) కేవలం ఒక దినంలో ఉదయంగాని సాయంత్రంగాని ఉన్నామని వీరికి అనిపిస్తుంది.” (79,సూరతున్ నాజిఆత్:46)

https://teluguislam.net



﴿ قَٰلَ كَمۡ لَبِثۡتُمۡ فِي ٱلۡأَرۡضِ عَدَدَ سِنِينَ ١١٢ قَالُواْ لَبِثۡنَا يَوۡمًا أَوۡ بَعۡضَ يَوۡمٖ فَسۡـَٔلِ ٱلۡعَآدِّينَ ١١٣ ﴾

“అల్లాహ్ వారిని ఇలా అడుగుతాడు, ‘చెప్పండి’ “భూలోకంలో ఎన్ని సంవత్సరాలు ఉన్నారు” వారు అంటారు; ఒక రోజో లేక ఒక రోజులో కొంత భాగమో అక్కడ ఉన్నాము. లెక్క పెట్టేవారిని అడగండి.”

(23,సూరతుల్ మూమినూన్: 112-113)

﴿ يُدَبِّرُ ٱلۡأَمۡرَ مِنَ ٱلسَّمَآءِ إِلَى ٱلۡأَرۡضِ ثُمَّ يَعۡرُجُ إِلَيۡهِ فِي يَوۡمٖ كَانَ مِقۡدَارُهُۥٓ أَلۡفَ سَنَةٖ مِّمَّا تَعُدُّونَ ٥ ﴾

“నింగి నుండి నేల వరకు (సమస్త విశ్వవ్యవహారాలకు సంబంధించిన) నిర్ణయాలు ఆయనే తీసుకుంటున్నాడు. తరువాత ఒకే రోజులో ఆయన (సన్నిధికి) చేరుతాయి. ఆ రోజు పరిమాణం మీ అంచనా ప్రకారం వేయి సంవత్సరాలు.” (32,సూరతుస్ సజ్దా: 5)

﴿ تَعۡرُجُ ٱلۡمَلَٰٓئِكَةُ وَٱلرُّوحُ إِلَيۡهِ فِي يَوۡمٖ كَانَ مِقۡدَارُهُۥ خَمۡسِينَ أَلۡفَ سَنَةٖ ٤ ﴾ المعارج:4

“యాభై వేల సంవత్సరాల పరిమాణం గల ఒక రోజున అల్లాహ్ దూతలు మరియు పరిశుద్ధాత్మ (జిబ్రయీల్ దూత) ఆయన దివ్య సన్నిధికి అధిరోహిస్తారు.” (70,సూరతుల్ మఆరిజ్: 4)

విశ్వాసులందరూ ఎంతో సంతోషంగా ఉంటారు. తమ కర్మల పత్రాలను తీసుకొని అటూఇటూ తిరుగుతూ, అందరికి చూపిస్తూ సంబరపడు తుంటారు. ప్రళయ దినం విశ్వాసుల కొరకు మరియు పుణ్యాత్ముల కొరకు అతి స్వల్పమైన సమయంగా గడిచిపోతుంది. ఆ రోజు వారికి ప్రళయ దినమంతా భూలోకానికి సమానమైన కొద్ది సమయం మాత్రమే అన్పిస్తుంది.

హజ్రత్ అబూహురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: “విశ్వాసుల కొరకు ప్రళయ దినం (అతి స్వల్పంగా) జుహర్

https://teluguislam.net


సమయం నుండి అసర్ సమయం వరకు మాత్రమే (ఉండినట్లు) అన్పిస్తుంది.'' (హాకిమ్, అస్ సహీహా: 2456)

## 19-అల్లాహ్ యావత్తు భూమ్యాకాశాలను చుట్టి తన పిడికిలిలో ఇముడ్చుకుంటాడు.

భూమ్యాకాశాలను తన పిడికిలిలో ఇముడ్చుకొనే విధానం గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَمَا قَدَرُوا۟ ٱللَّهَ حَقَّ قَدْرِهِۦ وَٱلْأَرْضُ جَمِيعًا قَبْضَتُهُۥ يَوْمَ ٱلْقِيَٰمَةِ وَٱلسَّمَٰوَٰتُ مَطْوِيَّٰتٌۢ بِيَمِينِهِۦ ۚ سُبْحَٰنَهُۥ وَتَعَٰلَىٰ عَمَّا يُشْرِكُونَ ﴿٦٧﴾ ﴾ الزمر: 67

''వారసలు అల్లాహ్‌ను ఏ విధంగా గౌరవించాలో ఆ విధంగా గౌరవించ లేదు. (ఆయన శక్తి సామర్థ్యాలు ఎలాంటి వంటే) ప్రళయం నాడు యావత్తు భూమండలం ఆయన పిడికిలిలో ఉంటుంది. ఆకాశాలు ఆయన కుడిచేతిలో చుట్టబడి ఉంటాయి. వారు చేస్తున్న షిర్కు(బహుదైవారాధన)కు ఆయన అతీతుడు, పరిశుద్ధుడు.''(39,సూరతుజ్ జుమర్:67)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ﷺ కథనం; ఒక సారి ప్రవక్త ముహమ్మద్ﷺ మసీదులో వేదికపై నిలబడి ప్రసంగిస్తూ ఈ సూక్తిని పఠించిన తరువాత ఇలా ప్రవచించారు:

يَأْخُذُ اللهُ سَمَاوَاتِهِ وَأَرْضِيهِ بِيَدَيْهِ فَيَقُوْلُ أَنَا اللهُ وَيَقْبِضُ بَيْنَ أَصَابِعِهِ وَيَبْسُطُهَا أَنَا الرَّحْمَنُ أَنَا الْمَلِكُ

''అల్లాహ్ (ప్రళయ దినాన) భూమ్యాకాశాలను తన చేతులలో పట్టుకుంటాడు. తరువాత **'నేనే అల్లాహ్‌ను'** అని అంటాడు. మరియు (భూమ్యా కాశాలను) తన పిడికిలిలో ఇముడ్చుకుంటాడు మరియు దాన్ని తెరుస్తాడు, **నేనే రహ్మాన్, నేనే చక్రవర్తిని''** అని అంటాడు.....

(ముస్లిం, నసయీ)

హ॥జత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

يَقْبِضُ اللَّهُ الْأَرْضَ وَيَطْوِي السَّمَوَاتِ بِيَمِينِهِ ثُمَّ يَقُولُ أَنَا الْمَلِكُ أَيْنَ مُلُوكُ الْأَرْضِ (بخاري ومسلم)

“ప్రళయం నాడు యావత్తు భూమండలాన్ని అల్లాహ్ తనపిడికిలిలో ఇముడ్చుకుంటాడు. ఆకాశాలను తన కుడిచేతిలో చుట్టుకుంటాడు. తరువాత అల్లాహ్ ఇలా అంటాడు: ‘నేనే చక్రవర్తిని, ప్రపంచ చక్రవర్తులు ఏమయ్యారు?’’ (బుఖారీ, ముస్లిం)

హ॥జత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

" يَطْوِي اللهُ السَّمَاوَاتِ يَوْمَ الْقِيَامَةِ ثُمَّ يَأْخُذُهُنَّ بِيَدِهِ الْيُمْنَى ثُمَّ يَقُولُ : أَنَا الْمَلِكُ أَيْنَ الْجَبَّارُوْنَ ؟ أَيْنَ الْمُتَكَبِّرُوْنَ ؟ ثُمَّ يَطْوِي الْأَرَضِيْنَ بِشِمَالِهِ – وفي رواية أبوداود: يَأْخُذُهُنَّ بِيَدِهِ الْأُخْرَى – ثُمَّ يَقُوْلُ : أَنَا الْمَلِكُ أَيْنَ الْجَبَّارُوْنَ أَيْنَ الْمُتَكَبِّرُوْنَ ؟ " (مسلم)

“ప్రళయం రోజు అల్లాహ్ ఆకాశాలను (చిట్టా కాగితాలుగా) చుట్టేస్తాడు. తరువాత వాటిని తన కుడి చేతిలో పట్టుకొని ఇలా అంటాడు: “నేనే చక్రవర్తినీ, దౌర్జన్య పరులు ఏమయ్యారు? అహంకారులు ఏమయ్యారు?’’ తరువాత భూమండలాన్ని తన ఎడమ చేతితో చుట్టేసుకుంటాడు.(ముస్లిం)

మరొక ఉల్లేఖనం ప్రకారం: “మరొక చేతితో చుట్టేసుకుంటాండు’’

తరువాత ఇలా అంటాడు:“నేనే చక్రవర్తినీ, దౌర్జన్య పరులు ఏమయ్యారు? అహంకారులు ఏమయ్యారు?’’ అని అంటాడు. (అబూ దావూద్)

## 20–సముద్రాలు పొంగిపోతాయి. ఆకాశాలు బ్రద్దలైపోతాయి. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు కాంతిని కోల్పోతాయి.

ఎలాగైతే అల్లాహ్ ఈ భూమ్యాకాశాలను, పర్వతాలను సముద్రాలను నక్షత్రాలను సృష్టించిన విషయాన్ని ఖుర్ఆన్ గ్రంథంలో తెలియజేసాడో అలాగే వాటిని తునకలుతునకలుగా చేసి ప్రళయ స్థాపన జరుగుతుందన్న విషయాన్ని కూడా తెలియజేసాడు:

https://teluguislam.net



‘‘ఏమి ఈ సత్య తిరస్కారులకు తెలియదా? (వారు చూడలేదా) వాస్తవానికి భూమ్యాకాశాలు (ఒకే ఒక్క భౌతికంగా) కలుసుకొని ఉండేవనీ; అయితే మేమే పగులగొట్టి వేరు చేసామని[5] మరియు మేము ప్రతి ప్రాణిని నీటి నుండి పుట్టించాము. అయినా వారు విశ్వసించారా? మరియు భూమి వారితో పాటు కదలకుండా ఉండాలని మేము దానిలో స్థిరమైన పర్వతాలను (మేకులవలే) నాటాము. మరియు వారు మార్గదర్శకత్వం పొందాలని మేము దానిలో విశాలమైన మార్గాలను కూడా ఏర్పాటు చేసాము. మరియు మేము ఆకాశాన్ని సురక్షితమైన కప్పుగా చేసాము. అయినా వారు అందులోని సూచన (ఆయత్)ల నుండి విముఖులవుతున్నారు. మరియు రేయింబవళ్ళను మరియు సూర్యచంద్రులను సృష్టించిన వాడు ఆయనే. అవి తమతమ కక్ష్యలలో తేలియాడుతూ (తిరుగుతూ) ఉన్నాయి.

(21, సూరతుల్ అంబియా:30-33)

---

[5] Big Bang Theory. పేరున ఈ కాలపు సైంటిస్టులందరి అభిప్రాయం ఏమిటంటే: Modren Astrophysicists ఈ విశ్వంమంతా ఒకే ఒక మూల ద్రవ్యం హైడ్రోజన్ పరమాణువు నుండి సృష్టించబడింది. తరువాత ఆ హైడ్రోజన్ పరమాణువులు గురుత్వాకర్షణ శక్తి వల్ల కలుపబడి అనేక పదార్థాల సముదాయం ఏర్పడి, తరువాత అది పగలగొట్టబడటం వల్ల GalaXies, Nebulae and Solar systems, అంటే నక్షత్ర సముదాయం ఏర్పడింది. ఇదంతా జరగటానికి ఎంతోశక్తి (Energy) కావాలి. కాబట్టి, ఇదంతా చేసే శక్తిగలవాడు,సర్వసృష్టికి ఆధారభూతుడైన అల్లాహ్ మాత్రామే అని ఈ సూక్తుల ద్వారా స్పష్టమయ్యింది.

(దివ్య ఖుర్అన్ సందేశం: పేజి నెంబరు:717)

https://teluguislam.net


ప్రళయం సంభవించినప్పుడు ఈ విశ్వవ్యవస్థ ఎలా చెదిరిపోతుందనే విషయాన్ని అల్లాహ్ అనేక చోట్ల తెలియజేసాడు:

﴿ إِذَا ٱلسَّمَآءُ ٱنفَطَرَتۡ ١ وَإِذَا ٱلۡكَوَاكِبُ ٱنتَثَرَتۡ ٢ وَإِذَا ٱلۡبِحَارُ فُجِّرَتۡ ٣ وَإِذَا ٱلۡقُبُورُ بُعۡثِرَتۡ
٤ عَلِمَتۡ نَفۡسٞ مَّا قَدَّمَتۡ وَأَخَّرَتۡ ٥ ﴾ الإنفطار: 1-5

“ఆకాశాలు బ్రద్దలైనప్పుడు, నక్షత్రాలు చెదరి కాంతిని కోల్పోయినప్పుడు, సముద్రాలు చీలి పొంగి పొర్లినప్పుడు, సమాధులు (పగిలి) తెరుచు కున్నప్పుడు, అప్పుడు ప్రతి మనిషికీ తాను ముందూ వెనుకా చేసుకున్న దంతా ఏమిటో తెలిసిపోతుంది.” (82,సూరతుల్ ఇన్ఫితార్: 1-5)

﴿ يَسۡـَٔلُ أَيَّانَ يَوۡمُ ٱلۡقِيَٰمَةِ ٦ فَإِذَا بَرِقَ ٱلۡبَصَرُ ٧ وَخَسَفَ ٱلۡقَمَرُ ٨ وَجُمِعَ ٱلشَّمۡسُ وَٱلۡقَمَرُ ٩ يَقُولُ ٱلۡإِنسَٰنُ
يَوۡمَئِذٍ أَيۡنَ ٱلۡمَفَرُّ ١٠ ﴾ القيامة: 6-10

“ఆ ప్రళయ దినం అసలు ఎప్పుడు వస్తుంది అని ప్రశ్నిస్తున్నారు? ఆ తరువాత(ఆ రోజు) కనుగుడ్లు తేలవేయటం జరిగినప్పుడు, చంద్రుడు కాంతి హీనుడైపోయినప్పుడు, సూర్య చంద్రులు కలిపివేయబడినప్పుడు, ఈ మానవుడే (ప్రళయ బీభత్సాన్ని చూసి) “ఎక్కడకు పారిపోవాలి?” అని అంటాడు. (75,సూరతుల్ ఖియామహ్: 6-10)

## 21-భూమండలమంతా దుమ్ముగా గాలిలో కలిసిపోతుంది.

﴿ فَإِذَا نُفِخَ فِي ٱلصُّورِ نَفۡخَةٞ وَٰحِدَةٞ ١٣ وَحُمِلَتِ ٱلۡأَرۡضُ وَٱلۡجِبَالُ فَدُكَّتَا دَكَّةٗ وَٰحِدَةٗ ١٤ فَيَوۡمَئِذٖ وَقَعَتِ
ٱلۡوَاقِعَةُ ١٥ ﴾ الحاقة: 13-15

“తరువాత (ప్రళయం రోజున) శంఖం ఒక సారి ఊదబడుతుంది. భూమినీ, పర్వతాలనూ లేపి ఒకే దెబ్బతో తుత్తునియలుగా చేయటం జరుగుతుంది. ఆ రోజు జరగవలసిన సంఘటన జరుగుతుంది.”

(69,అల్ హాఖ్ఖహ్:13-15)

https://teluguislam.net



﴿ كَلَّآ إِذَا دُكَّتِ ٱلْأَرْضُ دَكًّا دَكًّا ﴿٢١﴾ ﴾ “ఎంత మాత్రం కాదు! భూమిని ఎడాపెడా దంచి తుత్తునియలుగా చేయటం జరిగినప్పుడు మీ ప్రభువు అవతరిస్తాడు” (89,సూరతుల్ ఫజర్: 21).

## 22–పర్వతాలు తునకలుగా చేయబడుతాయి.

﴿ وَيَسْـَٔلُونَكَ عَنِ ٱلْجِبَالِ فَقُلْ يَنسِفُهَا رَبِّى نَسْفًا ﴿١٠٥﴾ فَيَذَرُهَا قَاعًا صَفْصَفًا ﴿١٠٦﴾ لَّا تَرَىٰ فِيهَا عِوَجًا وَلَآ أَمْتًا ﴿١٠٧﴾ ﴾ طه: 105–107

“వారు నిన్ను, ఇంతకూ, ఆ రోజున పర్వతాలు ఏమవుతాయి” అని అడుగుతున్నారు. వారికి ఇలా చెప్పు, నా ప్రభువు వాటిని ధూళిగా చేసి ఎగురవేస్తాడు. భూమిని చదునైన ప్రదేశంగా చేస్తాడు. అందులో మీరు వంకరలు గాని మిట్టపల్లాలు గాని చూడరు.”(20,సూరతు తాహా: 105–107)

﴿ وَيَوْمَ نُسَيِّرُ ٱلْجِبَالَ وَتَرَى ٱلْأَرْضَ بَارِزَةً وَحَشَرْنَٰهُمْ فَلَمْ نُغَادِرْ مِنْهُمْ أَحَدًا ﴿٤٧﴾ ﴾ الكهف: 47

“ఆ (ప్రళయం) రోజున మేము పర్వతాలను నడిపిస్తాము, మరియు భూమి చదునైన మైదానంగా మారిపోయినట్లు మీరు చూస్తారు. ఒక్కరు కూడా మిగిలిపోకుండా మానవులందరినీ మేము చుట్టుముట్టి సమావేశపరుస్తాము.” (18,సూరతుల్ కహఫ్: 47)

హజ్రత్ ఉమర్ కథనం; ప్రవక్త ముహమ్మద్ ఇలా ప్రవచించారు: “ఎవరయితే ప్రళయ దినాన్ని చూడదలుచుకున్నారో వారు (ఖుర్ఆన్ నుండి ఈ సూరాలను) చదవండి: إذا الشمس كورت ఇజాష్ షమ్సు కువ్విరత్, إذاالسماء انفطرت ఇజస్ సమావున్ ఫతరత్, మరియు إذا السماء انشقت ఇజాస్ సమావున్ షక్ఖత్” (సహీహ్ తిర్మిజీ: 2653)

# అయిదవ అధ్యాయం

## ప్రజల విశ్వాసం మరియు కర్మల ప్రకారం తీర్పు ఇవ్వబడుతుంది

### ప్రళయం రోజు ప్రజలందరూ మూడు విధాలుగా సమీకరించబడుతారు.

1– అవిశ్వాసులు (కాఫిర్లు).

2– పాపాలు చేసిన విశ్వాసులు (ముస్లిములు).

3– పుణ్యాత్ములైన విశ్వాసులు (మూమిన్‌లు).

### 1– అవిశ్వాసులు (కాఫిర్లు మరియు బహుదైవారాధకులు).

ప్రళయ దినాన అవిశ్వాసులకు బాధలు, కష్టాలు, సిగ్గుచేటు, అవమానాలు నలువైపుల నుండి కమ్ముకుంటాయి. అప్పుడు వారందరూ పశ్చాతాపం చెందుతారు. అల్లాహ్ శిక్షనుండి బయటపడే మార్గాలను అన్వేషిస్తుంటారు. కాని అక్కడ అల్లాహ్ శిక్ష నుండి బయటపడే ఒక్క మార్గం కూడా కన్పించదు. వారి కష్టాలు, శిక్షలు, బాధలు రవ్వంత కూడా తగ్గించబడవు. అక్కడ పడే శిక్షల గురించి ముందుగానే అల్లాహ్ ఖుర్‌ఆన్ గ్రంథంలో మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ అనేక విధాలుగా తెలియజేసారు. కనుక అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో అవిశ్వాసుల పరిస్థితి గురించి ఇలా తెలియజేసాడు:

https://teluguislam.net



﴿ يَوْمَ يَخْرُجُونَ مِنَ ٱلْأَجْدَاثِ سِرَاعًا كَأَنَّهُمْ إِلَىٰ نُصُبٍ يُوفِضُونَ ﴿٤٣﴾ خَـٰشِعَةً أَبْصَـٰرُهُمْ تَرْهَقُهُمْ ذِلَّةٌ ۚ ذَٰلِكَ ٱلْيَوْمُ ٱلَّذِى كَانُوا۟ يُوعَدُونَ ﴿٤٤﴾ ﴾ المعارج 43-44

"అప్పుడు వారు తమ సమాధుల నుండి బయటకు వచ్చి (తమ దేవతల) మందిరాల వైపునకు పరుగెత్తుతున్నట్లు పరుగెత్తుతూ ఉంటారు. వారి చూపులు క్రిందికి వ్రాలి ఉంటాయి. అవమానం వారిని కమ్ముకుంటూ ఉంటుంది. ఈ దినం గురించే వారికి వాగ్దానం చేయబడుతోంది." (70,సూరతుల్ మఆరిజ్:43-44)

﴿ وَلَا تَحْسَبَنَّ ٱللَّهَ غَـٰفِلًا عَمَّا يَعْمَلُ ٱلظَّـٰلِمُونَ ۚ إِنَّمَا يُؤَخِّرُهُمْ لِيَوْمٍ تَشْخَصُ فِيهِ ٱلْأَبْصَـٰرُ ﴿٤٢﴾ مُهْطِعِينَ مُقْنِعِى رُءُوسِهِمْ لَا يَرْتَدُّ إِلَيْهِمْ طَرْفُهُمْ ۖ وَأَفْـِٔدَتُهُمْ هَوَآءٌ ﴿٤٣﴾ ﴾ ابراهيم: 42-43

"ఈ దుర్మార్గులు చేస్తున్న కార్యాలను అల్లాహ్ పట్టించుకోవటం లేదనీ నీవు భావించకు. కాకపోతే అల్లాహ్ వారికి ఒక నిర్ణీత సమయం వరకు గడువునిచ్చాడు. ఆ రోజు విచ్చుకున్న నేత్రాలు విచ్చుకున్నట్లే ఉంటాయి. వారు తమ తలను పైకెత్తి పరుగులు పెడుతుంటారు. తమ వైపు కూడా వారి కనురెప్పలు వాలవు, వారి హృదయాలు (భయంతో) దడదడలాడి పోతుంటాయి." (14,సూరుతు ఇబ్రాహీమ్: 42-43)

ప్రళయం రోజు అల్లాహ్ ముందు మానవుల పరిస్థితి గురించి ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ప్రళయం రోజు సూర్యుడు మానవులకు చేరువుగా చేయబడుతాడు. ఆ సూర్యుడు మాపై ఒక మైలు వ్యత్యాసంలో మాత్రమే ఉంటాడు." (ముస్లిం)

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: يَعْرَقُ النَّاسُ يَوْمَ الْقِيَامَةِ حَتَّى يَذْهَبَ عَرَقُهُمْ فِي الْأَرْضِ سَبْعِينَ ذِرَاعًا وَيُلْجِمُهُمْ حَتَّى يَبْلُغَ آذَانَهُمْ. "ప్రళయ దినాన మానవుల శరీరాల నుండి చెమట

https://teluguislam.net



విపరీతంగా కారుతూ ఉంటుంది. ఆ చెమటలు నేలమీదపడి డెబ్భై గజాల దాకా ప్రవహిస్తూ ఉంటుంది. ఆ చెమటలు వారి నోళ్ళ నుండి చెవుల వరకు చేరుతుంది.'' (బుఖారీ, ముస్లిం)

## 2-ప్రళయం రోజు అవిశ్వాసులు మార్గభ్రష్టత్వానికి గురికాబడినందుకు పశ్చాత్తాపం చెందుతారు.

ప్రళయ కష్టాలను చూసి అవమానాలు భరించలేక కళ్ళారా నిజాలను గ్రహించి ఇలా పశ్చాత్తాపం చెందుతారు:

﴿ ٱلۡمُلۡكُ يَوۡمَئِذٍ ٱلۡحَقُّ لِلرَّحۡمَٰنِۚ وَكَانَ يَوۡمًا عَلَى ٱلۡكَٰفِرِينَ عَسِيرًا ٢٦ وَيَوۡمَ يَعَضُّ ٱلظَّالِمُ عَلَىٰ يَدَيۡهِ يَقُولُ يَٰلَيۡتَنِي ٱتَّخَذۡتُ مَعَ ٱلرَّسُولِ سَبِيلًا ٢٧ يَٰوَيۡلَتَىٰ لَيۡتَنِي لَمۡ أَتَّخِذۡ فُلَانًا خَلِيلًا ٢٨ لَّقَدۡ أَضَلَّنِي عَنِ ٱلذِّكۡرِ بَعۡدَ إِذۡ جَآءَنِيۗ وَكَانَ ٱلشَّيۡطَٰنُ لِلۡإِنسَٰنِ خَذُولًا ٢٩ ﴾ الفرقان: 26-29

''ఆ రోజున నిజమైన రాజ్యాధికారం కేవలం కరుణామయుని చేతులలో ఉంటుంది. అది అవిశ్వాసులకు ఎంతో కఠినమైన రోజు. ఆ రోజు ప్రతి దుర్మార్గుడు తన చేతులను కొరుక్కుంటూ ఇలా అంటాడు, ''అయ్యో! నేను అల్లాహ్ ప్రవక్తకు తోడుగా ఉంటే ఎంత బాగుండేది! అయ్యో! నా దౌర్భాగ్యం! నేను ఫలానా వ్యక్తితో స్నేహం చేయకుండా ఉంటే ఎంత బాగుండేది! అతడి మాయలోపడి నా వద్దకు వచ్చిన హితబోధను స్వీకరించ లేదు. షైతాన్ మానవుని విషయంలో నమ్మక ద్రోహి అని తేలిపోయింది.''

(25,సూరతుల్ ఫుర్ఖాన్: 26-29)

అవిశ్వాసుల పశ్చాత్తాపం ప్రళయం రోజు ఎలాంటి సుఖాన్ని చేకూర్చదు. వారు ప్రపంచంలో ఏమైనా పుణ్యాలు చేసిఉంటే అవికూడా వృధా చేయబ డుతాయి. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَمَن يَكۡفُرۡ بِٱلۡإِيمَٰنِ فَقَدۡ حَبِطَ عَمَلُهُۥ وَهُوَ فِي ٱلۡأٓخِرَةِ مِنَ ٱلۡخَٰسِرِينَ ٥ ﴾ المائدة:5

https://teluguislam.net



“ఎవరైతే విశ్వసించకుండా (సత్య ధర్మాన్ని) తిరస్కరిస్తాడో, అతను తన జీవితంలో సాధించినదంతా వ్యర్థం అవుతుంది. చివరికి పరలోకంలో అతను ఘోరంగా నష్టపోతాడు.” (5,సూరతుల్ మాయిదా: 5)

## 3–ప్రళయ దినాన అవిశ్వాసుల పుణ్యాలన్నీ వ్యర్థమైపోతాయి.

### అవిశ్వాసుల కర్మలు రెండు విధాలుగా ఉంటాయి.

1– అవిశ్వాసుల ఒక వర్గం. గర్వానికి లోనై భూమిలో విర్రవీగుతు పాపాలు చేసేవారు. వారు చేసే కార్యాలు కూడా చాలా ఘోరమైనవి, చెడ్డవైనవి. అలాంటి వారికి ఇహపరాలలో ఎలాంటి సౌఖ్యాలు ఉండవు. మరియు వారు సత్య ధర్మానికి ఎలా దూరమైపోతారంటే అల్లాహ్ ఒక ఉపమానంతో ఇలా తెలియజేసాడు:

﴿أَوْ كَظُلُمَٰتٍ فِى بَحْرٍ لُّجِّىٍّ يَغْشَىٰهُ مَوْجٌ مِّن فَوْقِهِۦ مَوْجٌ مِّن فَوْقِهِۦ سَحَابٌ ظُلُمَٰتٌۢ بَعْضُهَا فَوْقَ بَعْضٍ إِذَآ أَخْرَجَ يَدَهُۥ لَمْ يَكَدْ يَرَىٰهَا ۗ وَمَن لَّمْ يَجْعَلِ ٱللَّهُ لَهُۥ نُورًا فَمَا لَهُۥ مِن نُّورٍ ﴿٤٠﴾﴾ النور:40

“లేదా (వారి కర్మలకు)ఒక లోతైన సముద్రంలోని చీకటిని ఉపమానంగా చెప్పవచ్చు. దానిపై ఒక అల వ్యాపించి ఉన్నది. దానిపై మరొక అల. దానిపై (నింగిలో) మేఘం. చీకటిపై చీకటి. మనిషి తన చేతిని బయటకుసాచితే, దానిని కూడా చూడలేడు. ఎవరికైతే అల్లాహ్ తన (ధర్మజ్ఞాన) కాంతిని ప్రసాదించడో అతనికి మరే కాంతి లేదు.” (24,సూరతున్ నూర్:40)

2– అవిశ్వాసుల మరొక వర్గం. మంచి కార్యాలు చేసి ఉంటారు. అంటే దాన ధర్మాలు, ఇతరుల పట్ల జాలీ ప్రేమ, తల్లిదండ్రుల సేవలు, పేదలను ఆదుకోవడం వంటి ఎన్నో పుణ్యకార్యాలకు ముందు ముందు ఉండేవారు. మోసాలకు అన్యాయాలకు ఎంతో దూరంగా ఉండేవారు. ఇంకా ఎన్నో సమాజ సేవలు చేసేవారు. అయినా అల్లాహ్‌ను విశ్వసించకుండా

తిరస్కరించారు. అలాంటి వారి కర్మలన్నీ ప్రళయ దినాన వృధా చేయబడుతాయి. వారు ఎంతగానో శ్రమించి, కష్టపడి చేసిన కార్యాలు కూడా విలువ లేకుండా వ్యర్థమైపోతాయి. దాని గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿قُلْ هَلْ نُنَبِّئُكُم بِٱلْأَخْسَرِينَ أَعْمَٰلًا ١٠٣ ٱلَّذِينَ ضَلَّ سَعْيُهُمْ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَهُمْ يَحْسَبُونَ أَنَّهُمْ يُحْسِنُونَ
صُنْعًا ١٠٤ أُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ كَفَرُوا۟ بِـَٔايَٰتِ رَبِّهِمْ وَلِقَآئِهِۦ فَحَبِطَتْ أَعْمَٰلُهُمْ فَلَا نُقِيمُ لَهُمْ يَوْمَ ٱلْقِيَٰمَةِ وَزْنًا
١٠٥ ذَٰلِكَ جَزَآؤُهُمْ جَهَنَّمُ بِمَا كَفَرُوا۟ وَٱتَّخَذُوٓا۟ ءَايَٰتِى وَرُسُلِى هُزُوًا ١٠٦﴾ الكهف: 103-106

‘‘ప్రవక్తా! వారితో ఇలా అను: ‘‘తాము చేసిన పనుల విషయంలో అందరికంటే ఎక్కువగా విఫలులయ్యేవారు ఎవరో, (నష్టపోయే వారెవరో) మీకు తెలుపమంటారా? వారెవరంటే, ప్రాపంచిక జీవితంలో వారి ప్రయత్నాలన్నీ ఋజుమార్గం నుండి పైదొలగి ఉంటాయి. అయినా వారు తాము చేసేదంతా సవ్యంగానే ఉందని భావిస్తారు. వారు తమ ప్రభువు వాక్యాలను నమ్మకుండా (ప్రళయ దిన్నా న్ని) తిరస్కరించినవారు. ఆయన సాన్నిధ్యంలో హాజరుకావలసి ఉన్నదనే విషయాన్ని విశ్వసించనివారు. ఇందువల్ల వారి కర్మలన్నీ వృధా అయిపోయాయి. ప్రళయ దినాన మేము వాటికి ఏ మాత్రమూ విలువనీయము. వారి ప్రతిఫలం నరకం– వారు అవిశ్వాసానికి పాల్పడినందుకు బదులుగా, వారు మా వాక్యాలనూ, మా ప్రవక్తలనూ ఎగతాళి చేసినదానికి ఫలితంగా.’’

(18,సూరతుల్ కహాఫ్: 103–106)

ఇస్లాం ధర్మంకాక మరే ధర్మంగాని ఆ ధర్మాల ప్రకారం చేసిన పుణ్యకార్యాలు గానీ ప్రళయ దినాన అల్లాహ్ ఆమోదించడు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَمَن يَبۡتَغِ غَيۡرَ ٱلۡإِسۡلَٰمِ دِينٗا فَلَن يُقۡبَلَ مِنۡهُ وَهُوَ فِي ٱلۡأٓخِرَةِ مِنَ ٱلۡخَٰسِرِينَ ٨٥ ﴾آل عمران:85

“ఎవరైనా ఇస్లామ్ ధర్మాన్ని వదిలీ (ఇతర విధానాలకు విధేయత పాటించి) మరొక (ధర్మ) మార్గాన్ని అవలంభించదలిస్తే, ఆ మార్గం (విధేయత) ఎంత మాత్రం ఆమోదించబడదు. అతడు పరలోకంలో(ఘోరంగా)నష్టపోతాడు.”

(3,సూరతు ఆలి ఇమ్రాన్: 85)

## 4-అవిశ్వాసులు నరకంలో పశ్చాత్తాపం చెందుతూ పరస్పరం మాట్లాడుకుంటారు.

నరకంలో తిరస్కారుల మరియు బహుదైవారాధకుల సంభాషణ గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَبُرِّزَتِ ٱلۡجَحِيمُ لِلۡغَاوِينَ ٩١ وَقِيلَ لَهُمۡ أَيۡنَ مَا كُنتُمۡ تَعۡبُدُونَ ٩٢ مِن دُونِ ٱللَّهِ هَلۡ يَنصُرُونَكُمۡ أَوۡ يَنتَصِرُونَ ٩٣ فَكُبۡكِبُواْ فِيهَا هُمۡ وَٱلۡغَاوُۥنَ ٩٤ وَجُنُودُ إِبۡلِيسَ أَجۡمَعُونَ ٩٥ ﴾ الشعراء: 91-95

“నరకం మార్గం తప్పినవారి ముందు తెరవబడుతుంది. తరువాత వారితో ఇలా అడగటం జరుగుతుంది. “అల్లాహ్‌ను (కాదనీ) వదలిపెట్టి, మీరు ఆరాధించేవారు (ఆ మిథ్యాదైవాలు) ఇప్పుడెక్కడున్నారు. వారు మీకేమైనా సహాయం చేస్తున్నారా? లేదా తమను తాము రక్షించుకోగలరా?” తరువాత ఆ దేవుళ్ళూ, మార్గం తప్పిన ఈ మానవులూ ఇబ్లీస్ సైన్యమూ, అందరూ దానిలోకి ఒకరిమీద ఒకరు పడేటట్లుగా త్రోయబడుతారు.”

(26,సూరతుష్ షుఅరా:91-95)

https://teluguislam.net



## 5–ప్రవక్త ఈసాعَلَيْهِ السَّلَامُ ను ఆరాధించేవారి గతి.[6]

అల్లాహ్ వారి పట్ల ఇలా తెలియజేసాడు:

﴿ وَإِذْ قَالَ ٱللَّهُ يَـٰعِيسَى ٱبْنَ مَرْيَمَ ءَأَنتَ قُلْتَ لِلنَّاسِ ٱتَّخِذُونِى وَأُمِّىَ إِلَـٰهَيْنِ مِن دُونِ ٱللَّهِ ۖ قَالَ سُبْحَـٰنَكَ مَا يَكُونُ لِىٓ أَنْ أَقُولَ مَا لَيْسَ لِى بِحَقٍّ ۚ إِن كُنتُ قُلْتُهُۥ فَقَدْ عَلِمْتَهُۥ ۚ تَعْلَمُ مَا فِى نَفْسِى وَلَآ أَعْلَمُ مَا فِى نَفْسِكَ ۚ إِنَّكَ أَنتَ عَلَّـٰمُ ٱلْغُيُوبِ ﴿١١٦﴾ مَا قُلْتُ لَهُمْ إِلَّا مَآ أَمَرْتَنِى بِهِۦٓ أَنِ ٱعْبُدُوا۟ ٱللَّهَ رَبِّى وَرَبَّكُمْ ۚ وَكُنتُ عَلَيْهِمْ شَهِيدًا مَّا دُمْتُ فِيهِمْ ۖ فَلَمَّا تَوَفَّيْتَنِى كُنتَ أَنتَ ٱلرَّقِيبَ عَلَيْهِمْ ۚ وَأَنتَ عَلَىٰ كُلِّ شَىْءٍ شَهِيدٌ ﴿١١٧﴾ ﴾ المائدة:116-117

''ఆ తరువాత అల్లాహ్ (ప్రళయం రోజు ఈసాను నిలబెట్టి) ఓ మర్యం కుమారుడవైన ఈసా! నీవు **మనుజ జాతితో,** అల్లాహ్‌ను కాదనీ, నన్నూ, నా తల్లిని దేవుళ్ళుగా చేసుకోమని బోధించావా? అని అడిగినపుడు, అతను ఇలా మనవి చేసుకుంటాడు: ''(ఓ అల్లాహ్) నీవు అత్యంత పవిత్రుడవు! ఏ మాటను అనే హక్కు నాకు లేదో ఆ మాటను అనటం నాకు యుక్తమైన పనికాదు. ఒక వేళ నేను ఆ విధంగా అని ఉంటే, అది నీకు తప్పకుండా

---

[6] **ఏసును ఆరాధించే వారి గతి గురించి కేవలం ఖుర్ఆన్‌లోనే కాదు, దైవ గ్రంథం బైబుల్లో కూడా ఇలా హెచ్చరించబడింది. ''ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశంపడుగాని పరలోకముందున్న నా(దేవుడు) తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి–, ప్రభువా ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యాలను వెళ్ళగొట్ట లేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడు ఎరుగను అక్రమము చేయువారలారా! నాయొద్ద నుండి పొండనీ వారితో చెప్పుదను.'' (మత్తయి 7: 21–22)**

తెలిసిఉండేది. నా మనస్సులో ఏముందో నీకు తెలుసు. నీ మనస్సులో ఏముందో నాకు తెలీదు. నీవు గుప్తంగా ఉన్న యదార్థాలన్నీ తెలిసిన మహాజ్ఞానివి. నీవు ఆదేశించిన దానిని(విషయాలే) తప్ప దేనిని నేను వారికి చెప్పలేదు. (అది ఏమనగా) "అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండీ ఆయన నాకు ప్రభువే, మీకూ ప్రభువే" నేను వారి మధ్య ఉన్నంత కాలం వరకే నేను వారిని కనిపెట్టి ఉన్నాను. నీవు నన్ను తిరిగి పిలుచుకున్న తరువాత నీవే వారిని కనిపెట్టి ఉంటున్నావు." (5,సూరతుల్ మాయిదా: 116-117)

## 6-డబ్బు మరియు ధనం పిచ్చిలో ఉండి, అహంకారానికి గురికాబడినవారు నరకంలో పరస్పరం మాట్లాడుకుంటారు.

ఎంతో మంది డబ్బును చూసి గర్వానికి గురికాబడుతారు. లేక డబ్బును కూడబెట్టుటకై నిషిద్ధమైన మార్గాలను ఎన్నుకుంటారు. అల్లాహ్ మార్గాన్ని పూర్తిగా తిరస్కరిస్తారు. అల్లాహ్‌కు భయపడుతూ ధర్మపరంగా వ్యవహరించే కొంత మంది డబ్బు మరియు ధనం ఎక్కువ పెరిగిన తరువాత అహంకారానికి గురికాబడి అల్లాహ్‌ను మరిచిపోతారు. ధర్మానికి వ్యతిరేకంగా జీవితాన్ని గడపడమే మహాభాగ్యంగా భావించేవారు కూడా ఉన్నారు. కనుక అల్లాహ్ వారిపట్ల ఇలా సెలవిచ్చాడు:

﴿ وَإِذۡ يَتَحَآجُّونَ فِي ٱلنَّارِ فَيَقُولُ ٱلضُّعَفَٰٓؤُاْ لِلَّذِينَ ٱسۡتَكۡبَرُوٓاْ إِنَّا كُنَّا لَكُمۡ تَبَعٗا
فَهَلۡ أَنتُم مُّغۡنُونَ عَنَّا نَصِيبٗا مِّنَ ٱلنَّارِ ٤٧ قَالَ ٱلَّذِينَ ٱسۡتَكۡبَرُوٓاْ إِنَّا كُلّٞ فِيهَآ
إِنَّ ٱللَّهَ قَدۡ حَكَمَ بَيۡنَ ٱلۡعِبَادِ ٤٨ وَقَالَ ٱلَّذِينَ فِي ٱلنَّارِ لِخَزَنَةِ جَهَنَّمَ ٱدۡعُواْ رَبَّكُمۡ
يُخَفِّفۡ عَنَّا يَوۡمٗا مِّنَ ٱلۡعَذَابِ ٤٩ ﴾ المؤمن:47-49

“ఆ తరువాత వారు నరకంలో పరస్పరం వాదించుకుంటారు. (ప్రపంచంలో) బలహీనులుగా ఉన్నవారు, పెద్ద మనుషులు (ధనవంతులు లేక అహంకారులు)గా చెల్లుబడి అయిన వారితో ఇలా అంటారు: “మేము మిమ్మల్ని అనుసరిస్తూ ఉండేవారము. ఇప్పుడు మీరు ఇక్కడ నరకాగ్ని బాధ నుండి కొంతవరకైనా మమ్మల్ని కాపాడతారా?”(దానికి) ఆ పెద్ద మనుషులు ఇలా జవాబు ఇస్తారు, “ఇక్కడ మనమందరం ఒకే స్థితిలో (చిక్కుకొని) ఉన్నాము. దాసుల మధ్య అల్లాహ్ (అంతిమ) తీర్పు చేసేశాడు.” తరువాత అగ్నిలో పడి ఉన్నవారు. నరక భటులతో “మా శిక్షను కనీసం ఒక్క రోజుకైనా తగ్గించమనీ మీరు మీ ప్రభువును ప్రార్థించండి” అని అర్థిస్తారు.

(40,సూరతుల్ మూమిన్: 47-49)

﴿ وَقَالَ ٱلَّذِينَ كَفَرُوا۟ لَن نُّؤْمِنَ بِهَـٰذَا ٱلْقُرْءَانِ وَلَا بِٱلَّذِى بَيْنَ يَدَيْهِ ۗ وَلَوْ تَرَىٰٓ إِذِ ٱلظَّـٰلِمُونَ مَوْقُوفُونَ عِندَ رَبِّهِمْ يَرْجِعُ بَعْضُهُمْ إِلَىٰ بَعْضٍ ٱلْقَوْلَ يَقُولُ ٱلَّذِينَ ٱسْتُضْعِفُوا۟ لِلَّذِينَ ٱسْتَكْبَرُوا۟ لَوْلَآ أَنتُمْ لَكُنَّا مُؤْمِنِينَ ﴿٣١﴾ قَالَ ٱلَّذِينَ ٱسْتَكْبَرُوا۟ لِلَّذِينَ ٱسْتُضْعِفُوٓا۟ أَنَحْنُ صَدَدْنَـٰكُمْ عَنِ ٱلْهُدَىٰ بَعْدَ إِذْ جَآءَكُم ۖ بَلْ كُنتُم مُّجْرِمِينَ ﴿٣٢﴾ ﴾ النبا: 31-32

“ఈ అవిశ్వాసులు ఇలా అంటున్నారు, మేము ఈ ఖుర్ఆన్ను ఎన్నటికీ విశ్వసించము. దీనికి పూర్వం అవతరించిన మరే గ్రంథాన్నీ మేము ఎన్నటికీ విశ్వసించము.” ఈ దుర్మార్గులు తమ ప్రభువు సన్నిధిలో నిలబడినప్పుడు వారి పరిస్థితి నీవు చూస్తే బాగుంటుంది! అప్పుడు వీరు ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకుంటూ ఉంటారు. ప్రపంచంలో అణిచివేయ బడినవారు, పెద్దలమనుకున్న వారితో “మీరు లేకపోయినట్లయితే మేము విశ్వాసులమై ఉండేవారము” అని అంటారు. ఆ పెద్దలమనుకున్న వారు, అణిచివేయబడిన వారికి ఇలా జవాబు ఇస్తారు, ‘మీ వద్దకు వచ్చిన

సన్మార్గాన్ని అవలంబించకుండా మిమ్మల్ని మేము నిరోధించామా? లేదు. (అసలు) మీరు స్వయంకృతాపరాధులు.'' (34,సూరతుస్ సబా: 31-32)

﴿ وَقَالُوا۟ رَبَّنَآ إِنَّآ أَطَعْنَا سَادَتَنَا وَكُبَرَآءَنَا فَأَضَلُّونَا ٱلسَّبِيلَا۠ ﴿٦٧﴾ رَبَّنَآ ءَاتِهِمْ ضِعْفَيْنِ مِنَ ٱلْعَذَابِ وَٱلْعَنْهُمْ لَعْنًا كَبِيرًا ﴿٦٨﴾ ﴾ الأحزاب: 67-68

''ఓ ప్రభూ! మేము మా నాయకులకూ, మా పెద్దలకూ విధేయత చూపాము. వారు మమ్మల్ని అపమార్గం పట్టించారు. ఓ ప్రభూ! వారికి రెట్టింపు శిక్ష విధించు. వారిని తీవ్రంగా శపించు'' అని మొరపెట్టు కుంటారు. (33,సూరతుల్ అహ్జాబ్:67-68)

## 2- ఆరాధనలకు దూరంగా ఉన్న ముస్లిముల గతి.

ముస్లిం సమాజంలో కొందరు విశ్వాసులైన ముస్లిం సోదరులు ఇస్లామీయ ఆరాధనలు పాటించకుండా తమ ఇష్టానుసారం జీవితాలను గడుపు తున్నారు. వారు అనేక తప్పులు, మహాపాపాలు చేస్తూ విచ్చలవిడిగా జీవితాలను గడుపుతున్నారు. ఆపై మనసు సాక్ష్యమే మహా పుణ్యంగా భావిస్తున్నారు. అల్లాహ్ కొరకు పాటించవలసిన దాస్యాన్ని పాటించకుండానే అల్లాహ్‌పై క్షమాపణ ఆశలు పెంచుకొని జీవితాలను గడిపేస్తున్నారు. అలాంటి ముస్లిముల పట్ల అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ ఆదేశాలు ఈ విధంగా ఉన్నాయి.

### 1-నమాజును స్థాపించని వారి గతి.

అల్లాహ్ ఈ విధంగా తెలియజేసాడు:

﴿ فِي جَنَّٰتٍ يَتَسَآءَلُونَ ﴿٤٠﴾ عَنِ ٱلْمُجْرِمِينَ ﴿٤١﴾ مَا سَلَكَكُمْ فِي سَقَرَ ﴿٤٢﴾ قَالُوا۟ لَمْ نَكُ مِنَ ٱلْمُصَلِّينَ ﴿٤٣﴾

https://teluguislam.net



وَلَمْ نَكُ نُطْعِمُ ٱلْمِسْكِينَ ﴿٤٤﴾ وَكُنَّا نَخُوضُ مَعَ ٱلْخَآئِضِينَ ﴿٤٥﴾ وَكُنَّا نُكَذِّبُ بِيَوْمِ ٱلدِّينِ ﴿٤٦﴾ حَتَّىٰٓ أَتَىٰنَا ٱلْيَقِينُ ﴿٤٧﴾ المدثر: 40-47

"(స్వర్గవాసులు) వారు పాపాత్ముల్ని (నరకంలోని) చూసి "మిమ్మల్ని ఏ విషయం నరకంలోకి తీసుకు వెళ్లింది?"అని అడుగుతారు. దానికి వారు (పాపాత్ములు) ఇలా సమాధాన మిస్తారు. 'మేము నమాజు చేసేవారిలోని వారంకాము, నిరుపేదలకు అన్నం పెట్టేవాళ్లం కాము, సత్యానికి వ్యతిరేకంగా మాటలు కల్పించేవారితో కలిసి మేము కూడా మాటలను కల్పించేవారము మరియు తీర్పుదినం అసత్యమైనదనీ అబద్ధమనీ చెప్పేవారము. చివరకు ఆ అనివార్య విషయం మాకు ఎదురయింది."(74,సూరతుల్ ముద్దస్సిర్: 40-47)

﴿ فَخَلَفَ مِنۢ بَعْدِهِمْ خَلْفٌ أَضَاعُوا۟ ٱلصَّلَوٰةَ وَٱتَّبَعُوا۟ ٱلشَّهَوَٰتِ ۖ فَسَوْفَ يَلْقَوْنَ غَيًّا ﴿٥٩﴾ ﴾

"వారి తరువాత కొందరు అయోగ్యులు వారి స్థానంలో వచ్చారు. వారు నమాజును త్యజించారు. మనో వాంఛలను అనుసరించారు. కనుక వారు త్వరలోనే 'గైయ్' (అనే నరకం)లో పడవేయబడుతారు."

(19, సూరతుల్ మర్యం: 59)

ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా తెలియజేసారు:

إِنَّ أَوَّلَ مَا يُحَاسَبُ بِهِ الْعَبْدُ يَوْمَ الْقِيَامَةِ مِنْ عَمَلِهِ صَلَاتُهُ فَإِنْ صَلُحَتْ فَقَدْ أَفْلَحَ وَأَنْجَحَ وَإِنْ فَسَدَتْ فَقَدْ خَابَ وَخَسِرَ.(ترمذي)

"ప్రళయ దినాన దాసునితో మొట్టమొదట ప్రశ్నించబడే ఆరాధన నమాజు. ఆ నమాజును సరిగ్గా పాటించినట్లయితే సాఫల్యం పొందుతాడు. అదేగనక సరిగ్గా లేదంటే అతను నష్టపోతాడు, విఫలుడౌతాడు."

(తిర్మిజీ,నసాయి,సహీహ్ అల్ జామే: 2020)

https://teluguislam.net



## 2-జకాతు చెల్లించని వారి గతి.

﴿ وَلَا يَحْسَبَنَّ ٱلَّذِينَ يَبْخَلُونَ بِمَآ ءَاتَىٰهُمُ ٱللَّهُ مِن فَضْلِهِۦ هُوَ خَيْرًا لَّهُم ۖ بَلْ هُوَ شَرٌّ لَّهُمْ ۖ سَيُطَوَّقُونَ مَا بَخِلُوا۟ بِهِۦ يَوْمَ ٱلْقِيَـٰمَةِ ۗ وَلِلَّهِ مِيرَٰثُ ٱلسَّمَـٰوَٰتِ وَٱلْأَرْضِ ۗ وَٱللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿١٨٠﴾ ﴾ آل عمران:180

‘‘అల్లాహ్ తన అనుగ్రహాన్ని (విరివిగా) ప్రసాదించినప్పటికీ (జకాత్ చెల్లించ కుండా) పిసినారితనం చూపించేవారు, ఈ పిసినారితనం తమకు మేలైనదని భావించరాదు. కాదు, ఇది వారి కొరకు ఎంతో హానికరమయి నది. వారు తమ లోభత్వంతో కూడబెడుతూ ఉన్నదే ప్రళయం నాడు వారి పాలిట కంఠపాశం అవుతుంది. భూమ్యాకాశాల వారసత్వం అల్లాహ్‌కే చెందుతుంది. మీరు ఏదైతే చేస్తారో అది అల్లాహ్‌కు తెలుసు.’’

(3,ఆలి ఇమ్రాన్: 180)

హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: ‘‘అల్లాహ్ ఎవరికైతే ఐశ్వర్యం ప్రసాదించాడో ఆ వ్యక్తి తన ధనంలో నుండి జకాత్ చెల్లించకపోతే ఆ ధనం ప్రళయ దినాన విషసర్ప రూపం ధరిస్తుంది. దాని పడగపై రెండు నల్లటి చుక్కలుంటాయి. ఆ సర్పం అతని కంఠాన్ని భారమైన హారంలా చుట్టుకుంటుంది. ‘నేను నీ ధనాన్ని నీవు కూడబెట్టిన నిధిని’ అంటూ ఆ సర్పం అతని దవడల్ని గట్టిగా పట్టుకుంటుంది.’’ (బుఖారీ)

## 3-ఉపవాసాలను పాటించనివారి గతి.

హజ్రత్ అబూ ఉమామ అల్ బాహిలి రజియల్లాహు అన్హు కథనం ;ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్తుండగా నేను విన్నాను. ‘‘నేను నిద్రలో ఉండగా ఇద్దరు వ్యక్తులు (అల్లాహ్ దూతలు) వచ్చి నా భుజాలను పట్టుకొని లేపి ఎంతో కష్టంగా ఎక్కే

https://teluguislam.net


కొండ వద్దకు తీసుకొచ్చారు. వారిద్దరు నన్ను ఆ కొండపై ఎక్కమన్నారు. నేను దానిపై ఎక్కలేననీ చెప్పాను. మీరు సులభంగా ఎక్కేటట్టు మేము (సహాయం) చేస్తామనీ వారిద్దరూ అన్నారు. ఆ తరువాత నేను కొండపైకి చేరుకున్నాను. అక్కడ బాధాకరమ్మైన కేకలు విన్నాను. అప్పుడు నేను ఈ కేకలు ఏమిటి? అని అడిగాను. ఇవి నరకవాసుల (బాధించబడుతున్న) కేకలనీ వారిద్దరు సమాధాన మిచ్చారు. ఆ తరువాత వారిద్దరు నన్ను (ఇంకా ముందుకు) తీసుకుపోయారు. **అక్కడ చూస్తే కొంత మంది ప్రజలు కాళ్ళ ఆధారంగా వ్రేళాడుతున్నారు, వారి దవడలు చీలిపోయి రక్తం కారుతున్నది.** (అది చూసి) నేను 'ఎవరు వీరు?' అని అడిగాను. ''వారు ఉపవాసాలను పాటించే వారు కాదు'' అని ( ఆ ఇద్దరు దూతలు) తెలియజేసారు. (ఇబ్నుఖుజైమా, ఇబ్ను హిబ్బాన్, అస్ సహీహ: 3951)

## 4–ప్రళయ దినాన కొందరి దుర్గుణాల కారణంగా అల్లాహ్ వారివైపు చూడడు, పలుకరించడు.

﴿ إِنَّ ٱلَّذِينَ يَكۡتُمُونَ مَآ أَنزَلَ ٱللَّهُ مِنَ ٱلۡكِتَـٰبِ وَيَشۡتَرُونَ بِهِۦ ثَمَنًا قَلِيلًا أُوْلَـٰٓئِكَ مَا يَأۡكُلُونَ فِي بُطُونِهِمۡ إِلَّا ٱلنَّارَ وَلَا يُكَلِّمُهُمُ ٱللَّهُ يَوۡمَ ٱلۡقِيَـٰمَةِ وَلَا يُزَكِّيهِمۡ وَلَهُمۡ عَذَابٌ أَلِيمٌ ١٧٤ ﴾ البقرة: 174

''నిశ్చయముగా ఎవరయితే అల్లాహ్ తన గ్రంథంలో అవతరింపజేసిన ఆజ్ఞలను దాచుచు, వాటిని అతిస్వల్ప ధరకు బదులు అమ్మేస్తున్నారో, వారు తమ పొట్టలను అగ్నితో నింపుకుంటున్నారు. ప్రళయ దినాన అల్లాహ్ వారిని ఏమాత్రం పలుకరించడు, పవిత్రులుగా చేయడు. వారికి కఠినమ్మైన శిక్ష కలదు.'' (2,సూరతుల్ బఖరా: 174)

https://teluguislam.net



﴿ إِنَّ ٱلَّذِينَ يَشۡتَرُونَ بِعَهۡدِ ٱللَّهِ وَأَيۡمَٰنِهِمۡ ثَمَنٗا قَلِيلًا أُوْلَٰٓئِكَ لَا خَلَٰقَ لَهُمۡ فِي ٱلۡأٓخِرَةِ وَلَا يُكَلِّمُهُمُ ٱللَّهُ وَلَا يَنظُرُ إِلَيۡهِمۡ يَوۡمَ ٱلۡقِيَٰمَةِ وَلَا يُزَكِّيهِمۡ وَلَهُمۡ عَذَابٌ أَلِيمٞ ٧٧ ﴾ آل عمران:77

"ఎవరైతే అల్లాహ్ కోసం చేసిన ప్రమాణాలను అతిస్వల్ప మూల్యానికి అమ్ముకుంటున్నారో అలాంటి వారికి పరలోకంలో ఎలాంటి భాగము లేదు. ప్రళయ దినాన అల్లాహ్ వారిని పలుకరించడు. వారివైపు చూడడు, వారిని పరిశుద్ధులుగానూ చేయడు. పైగా వారికి అత్యంత బాధాకరమైన శిక్ష పడుతుంది." (3,ఆలి ఇమ్రాన్:77)

హజ్రత్ అబూజర్ గిఫారి(రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

قَالَ ثَلَاثَةٌ لَا يُكَلِّمُهُمُ اللَّهُ يَوْمَ الْقِيَامَةِ وَلَا يَنْظُرُ إِلَيْهِمْ وَلَا يُزَكِّيهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ قَالَ فَقَرَأَهَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ ثَلَاثَ مِرَارًا قَالَ أَبُو ذَرٍّ خَابُوا وَخَسِرُوا مَنْ هُمْ يَا رَسُولَ اللَّهِ قَالَ الْمُسْبِلُ وَالْمَنَّانُ وَالْمُنَفِّقُ سِلْعَتَهُ بِالْحَلِفِ الْكَاذِبِ . (مسلم)

"ప్రళయం రోజు మూడు రకాల వ్యక్తులను అల్లాహ్ పలుకరించడు. వారివైపు చూడనైనా చూడడు. వారిని పరిశుద్ధులుగా చేయడు. వారికి బాధాకరమైన శిక్ష కూడా పడుతుంది. ఆ తరువాత హజ్రత్ అబూజర్ గిఫారి(రజియల్లాహు అన్హు) 'వారు నష్టానికి, అవమానానికి గురికాబడుగాక' ప్రవక్తా! వారెవరూ? అని అడిగారు. కాని ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) అదే విషయాన్ని మూడు సార్లు చెప్పారు. ఆ తరువాత ఇలా తెలియజేసారు: "వస్త్రాన్ని చీలమండల క్రిందికి జారవేసేవాడినీ, అసత్య ప్రమాణాలతో వ్యాపారం చేసేవాడినీ. సహాయంచేసి తరువాత ఎత్తి చూపేవాడినీ." (ముస్లిం)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్(రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

مَنْ حَلَفَ عَلَى يَمِينٍ وَهُوَ فِيهَا فَاجِرٌ لِيَقْتَطِعَ بِهَا مَالَ امْرِئٍ مُسْلِمٍ لَقِيَ اللَّهَ وَهُوَ عَلَيْهِ غَضْبَانُ.

https://teluguislam.net



“ఒక ముస్లిం నుండి ధనం అక్రమంగా కాజేయాలనీ ఎవరైతే అసత్య ప్రమాణాలు చేస్తారో, అలాంటి వారు ప్రళయ దినాన అల్లాహ్ కోపంలో ఉండగా కలుస్తారు.” (బుఖారీ, ముస్లిం)

హ్జ్రత్ అబూ హురైరా(రజి) కథనం: ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు:

ثَلَاثَةٌ لَا يُكَلِّمُهُمُ اللَّهُ يَوْمَ الْقِيَامَةِ رَجُلٌ مَنَعَ ابْنَ السَّبِيلِ فَضْلَ مَاءٍ عِنْدَهُ وَرَجُلٌ حَلَفَ عَلَى سِلْعَةٍ بَعْدَ الْعَصْرِ يَعْنِي كَاذِبًا وَرَجُلٌ بَايَعَ إِمَامًا فَإِنْ أَعْطَاهُ وَفَى لَهُ وَإِنْ لَمْ يُعْطِهِ لَمْ يَفِ لَهُ. (أبوداود)

“ప్రళయం రోజు మూడు రకాల వ్యక్తులను అల్లాహ్ పలుకరించడు. వారివైపు చూడనైనా చూడడు. వారిని పరిశుద్ధులుగా చేయడు. వారికి బాధాకరమైన శిక్ష కూడా పడుతుంది. “తనవద్ద ఉన్న నీళ్ళను బాటసారికి ఇవ్వకుండా నిరోధించే వ్యక్తికి. అస్ర్ (సాయం) సమయంలో అసత్య ప్రమాణాలతో వ్యాపారం చేసే వ్యక్తికి. నాయకునికి మద్దతు ఇచ్చిన తరువాత, ఆ నాయకుడు అతనికి ప్రసాదిస్తే విధేయుడిగా ఉంటూ, ఒక వేళ నిరాకరిస్తే అవిధేయతను చూపే వ్యక్తికి” అని అన్నారు.

(సహీహ్ అబూ దావూద్: 3474)

హ్జ్రత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు:

ثَلَاثَةٌ لَا يُكَلِّمُهُمُ اللَّهُ يَوْمَ الْقِيَامَةِ وَلَا يُزَكِّيهِمْ وَلَا يَنْظُرُ إِلَيْهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ شَيْخٌ زَانٍ وَمَلِكٌ كَذَّابٌ وَعَائِلٌ مُسْتَكْبِرٌ. (مسلم)

“ప్రళయం రోజు మూడు రకాల వ్యక్తులతో అల్లాహ్ పలుకరించడు. వారివైపు చూడనైనా చూడడు. వారిని పరిశుద్ధులుగా చేయడు. వారికి భాధకరమైన శిక్ష కూడా పడుతుంది. “వయసు మీరిన వ్యభిచారికుడు.

https://teluguislam.net



అబద్ధాలు పలికే రాజు. అహంకారంతో కూడుకున్న ఆగత్యపరుడు'' అని అన్నారు. (ముస్లిం)

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

ثَلَاثٌ لَا يَدْخُلُونَ الْجَنَّةَ وَلَا يَنْظُرُ اللَّهُ إِلَيْهِمْ يَوْمَ الْقِيَامَةِ الْعَاقُّ وَالِدَيْهِ وَالْمَرْأَةُ الْمُتَرَجِّلَةُ الْمُتَشَبِّهَةُ بِالرِّجَالِ وَالدَّيُّوثُ. (أحمد)

మూడు రకాల వ్యక్తులు స్వర్గంలోనికి ప్రవేశంచలేరు. మరియు ప్రళయ దినాన వారివైపు అల్లాహ్ చూడనైనా చూడడు. ''తల్లిదండ్రుల పట్ల అవిధేయతను పాటించువారిని, స్త్రీలు తమ రూపాంతరమును పురుషుల రూపంలో మార్చుకునేవారిని, దయ్యూస్‌ని''[7]

(అహ్మద్, నసాయియా, సహీహ్ అల్ జామే: 3063)

హ్రజత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: إِنَّ الَّذِي يَأْتِي امْرَأَتَهُ فِي دُبُرِهَا لَا يَنْظُرُ اللَّــهُ إِلَيْــهِ. ''సతీమణి మల విసర్జనా స్థానంగుండా సంభోగింస్తే (ప్రళయ దినాన) అల్లాహ్ వారి వైపు చూడనైనా చూడడు.''(మిష్కాత్, నసాయియా, అహ్మద్ 7670)

---

[7] **దయ్యూస్ అంటే:** స్త్రీల **(లజ్జ)** ను అదుపులో పెట్టుకోలేని అసమర్థుడు, లేక స్త్రీ తన లజ్జను వదలీ సంపాదించి పెడితే తినే వ్యక్తిని 'దయ్యూస్' (భడవా) అని అంటారు.

https://teluguislam.net



# 5– కొన్ని దుర్గుణాల కారణంగా ప్రళయ దినాన ప్రత్యేకమ్మైన శిక్షలు అనుభవిస్తారు.

## 1–అహంకారుల గతి.

హజ్రత్ అమ్ర్‌బిన్ షుఐబ్ﷺ కథనం ప్రాకారం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

يُحْشَرُ الْمُتَكَبِّرُوْنَ يَوْمَ الْقِيَامَةِ أَمْثَالَ الذَّر فِيْ صُوَرَ الرِّجَالِ يَغْشَاهُمُ الذُّلُّ مِنْ كُلِّ مَكَانٍ فَيُساقُوْنَ إلِى سِجْنٍ فِيْ جَهَنَّمَ يُسَمّى بُوْلَسْ تَعْلُوْهُمْ نَارُالأَنْيَارِ يُسْقَوْنَ مِنْ عُصَارَةِ اَهْلِ النَّارِ طِيْنَةِ الْخَبَالِ.(ترمذي)

“ప్రళయం రోజు అహంకారులు చిన్న చిన్న చీమలుగా పురుషుల రూపంలో ఉంటారు. నలువైపుల నుండి అవమానం వారిని చుట్టుకొని ఉంటుంది. వారిని నరకంలో ఉన్న ఒక జైలుకు తోలుకుపోవడం జరుగుతుంది. దానిని **బూలస్** అంటారు. **ప్రతివిధమ్మైన అగ్ని దానిలో భగభగా మండుతుంటుంది.** అక్కడ నరకవాసులకు చీము మరియు నెత్తురు త్రాపించబడుతుంది.”

(తిర్మిజీ: 2492, సహీహుల్ జామే: 8040)

## 2– సిరిసంపదలకై పోటిపడేవారి స్థితి.

హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

الأَكْثَرُوْنَ هُمُ الأَسْفلُوْنَ يَوْمَ الْقِيامَةِ. إلاَّ مَنْ قالَ بِالْمَالِ هَكَذَا وَهَكَذَا وَكَسَبَهُ مِنْ طَيِّبٍ.

“ధనాన్ని పోటీపడి కూడబెట్టేవారి స్థితి ప్రళయ దినాన అందరికంటే అతి అధ్వాన్నంగా ఉంటుంది. తమ ధనంలో అటూ ఇటూ(అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెట్టినవారు తప్ప. మరియు వారి సంపాదన కూడా పరిశుభ్రమ్మై (హలాల్) ఉంటే తప్ప.” (సహీహ్ ఇబ్నుమాజ:3332)

https://teluguislam.net


## 3-మోసం చేసేవారి గతి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

لِكُلِّ غَادِرٍ لِوَاءٌ يَوْمَ الْقِيَامَةِ يُرْفَعُ لَهُ بِقَدْرِ غَدْرِهِ أَلَا وَلَا غَادِرَ أَعْظَمُ غَدْرًا مِنْ أَمِيرِ عَامَّةٍ. (مسلم)

“ప్రతి మోసగాడికి ప్రళయం రోజున ఒక జెండా ఉంటుంది. అతను చేసిన మోసానికి తగ్గట్టుగా (ఆ జెండా) అంత ఎత్తుకు ఉంటుంది. మోసగించటంలో అతి ఘోరమ్మైన మోసం నాయకుడు (మహామంత్రి ప్రజలకు) చేసే మోసం.” (ముస్లిం)

## 4- నమ్మక ద్రోహం (గులూల్).

యుద్ధంలో విజయాన్ని పొందిన తరువాత శత్రువుల నుండి ప్రాప్తమయ్యే ధనాన్ని ‘గనీమహ్’ అంటారు. యుద్ధంలో పాల్గొన్న వారందరికీ గనీమహ్ అనే ధనంలో సమానమ్మైన హక్కు ఉంది. దాన్నుండి ఎవరైనా దొంగలించి నట్లయితే దానిని అరబీలో **‘గులూల్’** అంటారు. ఆ దొంగతనానికి పాల్పడినవారు ప్రళయం రోజు కఠినమ్మైన శిక్షను అనుభవిస్తారు. ఖుర్‌ఆన్ గ్రంథంలో అల్లాహ్ దాని గురించి ఇలా హెచ్చరించాడు:

﴿ وَمَا كَانَ لِنَبِيٍّ أَنْ يَغُلَّ ۚ وَمَنْ يَغْلُلْ يَأْتِ بِمَا غَلَّ يَوْمَ الْقِيَامَةِ ۚ ثُمَّ تُوَفَّىٰ كُلُّ نَفْسٍ مَا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١٦١﴾ ﴾ آل عمران: 161

“ఏ ప్రవక్త కూడా నమ్మక ద్రోహానికి పాల్పడడు. నమ్మకద్రోహం చేసినవాడు ప్రళయ దినాన తన నమ్మక ద్రోహంతో పాటు హాజరవుతాడు. అప్పుడు ప్రతి ప్రాణికి తన సంపాదనకు పూర్తి ప్రతిఫలం లభిస్తుంది. ఎవరికీ ఏ మాత్రం అన్యాయం జరగదు.” (3,ఆలి ఇమ్రాన్: 161)

https://teluguislam.net



హజ్రత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక రోజు మా మధ్య నిలబడి ఓ ప్రసంగం చేసారు. నమ్మక ద్రోహం గురించి ఎంతో ప్రముఖంగా చర్చించారు: ‘‘ప్రళయం రోజున మీలో కొందరు నా వద్దకు వస్తారు. వారు తమ భుజాలపై ఒంటెను మోసుకొస్తారు. అది గట్టిగా రోదిస్తూ ఉంటుంది.’’

ఓ ప్రవక్తా! ‘‘(ఈకష్టం) దీన్నుండి మమ్మల్ని రక్షించండి’’ అని వేడుకుంటారు.

అప్పుడు ప్రవక్త: ‘‘నేనెలాంటి సహాయం మీకు చేయలేను. ముందుగానే (ప్రపంచంలో) ఈ విషయం గురించి తెలియజేసాను’’ అని అంటారు.

ప్రళయం రోజున మీలో కొందరు నా వద్దకు వస్తారు. ‘‘వారు తమ భుజాలపై గుర్రాన్ని మోసుకొస్తారు. అది సకిలిస్తూ ఉంటుంది.’’

ఓ ప్రవక్తా! ‘‘(ఈ కష్టం) దీన్నుండి మమ్మల్ని రక్షించండనీ’’ వేడుకుంటారు.

అప్పుడు ప్రవక్త: ‘‘నేనెలాంటి సహాయం మీకు చేయలేను. ముందుగానే (ప్రపంచంలో) ఈ విషయం గురించి తెలియజేసాను’’ అని అంటారు.

ప్రళయం రోజున మీలో కొందరు నా వద్దకు వస్తారు. ‘‘వారు తమ భుజాలపై మేకను మోసుకొస్తారు. అది గట్టిగా అరుస్తూ ఉంటుంది.’’

‘‘ఓ ప్రవక్తా! ‘‘(ఈ కష్టం) దీన్నుండి మమ్మల్ని రక్షించండనీ’’ వేడుకుంటారు.

అప్పుడు ప్రవక్త: ‘‘నేనెలాంటి సహాయం మీకు చేయలేను. ముందుగానే (ప్రపంచంలో) ఈ విషయం గురించి తెలియజేసాను’’ అని అంటారు.

ప్రళయం రోజున మీలో కొందరు నా వద్దకు వస్తారు. ‘‘వారు తమ భుజాలపై ఒక ప్రాణిని మోసుకొస్తారు. అది కూడా గట్టిగా అరుస్తూ ఉంటుంది.’’

ఓ ప్రవక్తా! “(ఈ కష్టం) దీన్నుండి మమ్మల్ని రక్షించండనీ’ వేడుకుంటారు. అప్పుడు ప్రవక్త: ‘‘నేనెలాంటి సహాయం మీకు చేయలేను. ముందుగానే (ప్రపంచంలో) ఈ విషయం గురించి తెలియజేసాను’’ అని అంటారు.

ప్రళయం రోజున మీలో కొందరు నా వద్దకు వస్తారు. ‘‘వారు తమ భుజాలపై గుడ్డ పేలికలు ప్రేలాడుతూ ఉండగా వస్తారు.’’

ఓ ప్రవక్తా! ‘‘(ఈ కష్టం) దీన్నుండి మమ్మల్ని రక్షించండనీ’’ వేడుకుంటారు. అప్పుడు ప్రవక్త: ‘‘నేనెలాంటి సహాయం మీకు చేయలేను. ముందుగానే (ప్రపంచంలో) ఈ విషయం గురించి తెలియజేసాను’’ అని అంటారు.

ప్రళయం రోజున మీలో కొందరు నా వద్దకు వస్తారు. ‘‘వారు తమ భుజాలపై వెండి, బంగారాన్ని మోసుకొని వస్తారు.’’

ఓ ప్రవక్తా! ‘‘(ఈ కష్టం) దీన్నుండి మమ్మల్ని రక్షించండనీ’’ వేడుకుంటారు. అప్పుడు ప్రవక్త: ‘‘నేనెలాంటి సహాయం మీకు చేయలేను. ముందుగానే (ప్రపంచంలో) ఈ విషయం గురించి తెలియజేసాను’’ అని అంటారు.

(బుఖారీ, ముస్లిం)

## 5–భూమిని కాజేసేవారి గతి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَنْ أَخذَ شَيْئًا مِنَ الْأَرْضِ بِغَيْرِ حَقِّهِ خُسِفَ بِهِ يَوْمَ الْقِيَامَةِ إِلَى سَبْعِ أَرَضِينَ ‘‘ఎవరైనా దౌర్జన్యంగా రవ్వంత నేలను కాజేసినా ప్రళయ దినాన అతను ఏడు భూముల లోతుకు కూరుకుపోతాడు.’’ (బుఖారీ)

హజ్రత్ సయీద్ బిన్ జైద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘ఎవరైనా దౌర్జన్యంగా రవ్వంత నేల కాజేసినా వారి కంఠంలో ఏడు భూముల కంఠ బంధాన్ని వెయ్యడం జరుగుతుంది.’’ (బుఖారీ,ముస్లిం)

## 6–భికారీల మరియు ఫకీర్ల గతి.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَنْ سَأَلَ النَّاسَ وَلَهُ مَا يُغْنِيهِ جَاءَ يَوْمَ الْقِيَامَةِ وَمَسْأَلَتُهُ فِي وَجْهِهِ خُمُـــوشٌ أَوْ خُدُوشٌ أَوْ كُدُوحٌ قِيلَ يَا رَسُولَ اللَّهِ وَمَا يُغْنِيهِ قَالَ خَمْسُونَ دِرْهَمًا أَوْ قِيمَتُهَا مِنَ الذَّهَبِ.

"బిక్షం ముష్టేత్తుకునేవాడు డబ్బుగలవాడైతే ప్రళయ దినాన ఆ వ్యక్తి ముఖమును గిల్లినట్లు, చర్మాన్ని తీసినట్లు, రక్తం కారుతూ ఉన్నట్లు వస్తాడు." మరొక ఉలేఖనం ప్రకారం: "ఏ మేరకు ఒక వ్యక్తి వద్ద ధనం ఉంటే భిక్షం అడుక్కోకూడదు?" అని ప్రవక్తﷺను ప్రశ్నించగా, దానికి ముహమ్మద్ ﷺ: **యాభై దిర్హములు, లేక దాని విలువ చేసే బంగారం** గనక ఉంటే ధనికుడిగా తెలియజేసారు."(అబూదావూద్, తిర్మిజీ, అస్సహీహ: 499)

హ్రజత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَسْأَلَةُ الْغَنِيِّ شَيْنٌ فِي وَجْهِهِ يَوْمَ الْقِيَامَةِ .

"డబ్బుగలవాడు బిక్షం అడిగితే ప్రళయ దినాన అతని ముఖం చెడ్డగా లేక అసహ్యంగా ఉంటుంది." (సహీహ్ అల్ జామే: 5747)

## 7– అబద్ధపు స్వప్నాలు చెప్పుకొనే వారి గతి.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

مَنْ تَحَلَّمَ بِحِلْمٍ لَمْ يَرَهُ كُلِّفَ أَنْ يَعْقِدَ بَيْنَ شَعِيرَتَيْنِ وَلَنْ يَّفْعَلَ وَمَنْ اسْتَمَعَ إِلَى حَدِيْثِ قَوْمٍ وَهُمْ لَهُ كَارِهُوْنَ أَوْ يَفِرُّوْنَ مِنْهُ صُبَّ فِيْ أُذُنِهِ الآنَكُ يَوْمَ الْقِيَامَةِ (البخاري)

"ఎవరైతే స్వప్నంలో కనని విషయాలను కనినట్లుగా చెప్పుకుంటారో (ప్రళయం రోజు) వారిని రెండు గోధుమల విత్తనాలు ఇచ్చి ముడి వేయుటకు ఆదేశించబడును. కాని అలా వారు ఎన్నడు చేయలేరు.

https://teluguislam.net


మరియు ఎవరైతే పరస్పరం మాట్లాడుకునేటప్పుడు వారి మాటలను ఇతరులు వినటాన్ని అయిష్టంగా భావించినప్పటికి (ఇతరులు) విన్నట్లయితే ప్రళయ దినాన వినేవారి చెవులలో సీసం కరిగించి పోయటం జరుగుతుంది.'' (బుఖారీ)

## 8–ఖిబ్లా (కాబతుల్లాహ్)దిక్కున ఉమ్మివేయువారి గతి.

హ|జత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: تُبْعَثُ النَّخَامَةُ فِيْ الْقِبْلَةِ يَوْمَ الْقِيَامَةِ وَ هِيَ فِيْ وَجهِ صَاحِبِهَا.

''ఎవరైతే ఖిబ్లా దిక్కున ఉమ్మివేస్తారో ప్రళయ దినాన వారి రెండు కన్నుల మధ్య (ముఖముపై) ఉమ్మివేయడం జరుగుతుంది.''

(అబూదావూద్, సహీహ్ అల్ జామే: 2910)

## 9–ద్విముఖులుగా ప్రవర్తించే వారి గతి.

హ|జత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

تَجِدُوْنَ شَرَّ النَّاسِ يَوْمَ الْقِيَامَةِ عِنْدَ اللهِ ذَا الْوَجْهَيْنِ الَّذِيْ يَأْتِيْ هؤُلَاءِ بِوَجْهٍ وَ يَأْتِي هَؤُلَاءِ بِوَجْهٍ.

''ప్రళయ దినాన అందరికంటే దుష్టాతి దుష్టులుగా కనపడేవారు ద్విముఖులే. వారు ఒకరికి ఒక ముఖంతో మరొకరికి ఇంకొక ముఖంతోనూ దర్శనమిస్తారు.'' (బుఖారీ,ముస్లిం)

హ|జత్ అమ్మార్ బిన్ యాసిర్ؓ కథనం ;ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరైతే ఇహలోకంలో ద్విముఖులుగా ప్రవర్తిస్తారో (ద్వంద్వ స్వభావంతో మాట్లాడేవారు) ప్రళయ దినాన వారికి రెండు అగ్ని నాలికలు ఉంటాయి.'' (సహీహ్ అల్ జామే: 6496)

https://teluguislam.net


## 3- పుణ్యాత్ములైన విశ్వాసులు (మూమినీన్‌లు)

అల్లాహ్‌ను ఆయన ప్రవక్త ముహమ్మద్ﷺను విశ్వసించినవారు, వారి ఆజ్ఞలకు విధేయులై నడుచుకున్నవారు, చిత్తశుద్ధితో భయభక్తులను పాటించి పాపాలకు దూరంగా ఉంటూ జీవితాలను గడిపినవారంతా పుణ్యాత్ములు. వారే నిజమైన విశ్వాసులు. ప్రళయ దినాన అలాంటి వారికి ఎలాంటి భయం కాని ఆందోళన కాని ఉండదు. అక్కడ వారు శాంతిని, నిలకడను పొందుతారు. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ فَوَقَىٰهُمُ ٱللَّهُ شَرَّ ذَٰلِكَ ٱلْيَوْمِ وَلَقَّىٰهُمْ نَضْرَةً وَسُرُورًا ۝١١ وَجَزَىٰهُم بِمَا صَبَرُوا۟ جَنَّةً وَحَرِيرًا ۝١٢ مُّتَّكِـِٔينَ فِيهَا عَلَى ٱلْأَرَآئِكِ ۖ لَا يَرَوْنَ فِيهَا شَمْسًا وَلَا زَمْهَرِيرًا ۝١٣ ﴾ الدهر: 11-13

“అల్లాహ్ వారిని ఆ నాటి కీడు నుండి రక్షిస్తాడు. వారికి తాజాదనాన్నీ, ఆనందాన్నీ ప్రసాదిస్తాడు. వారి సహనానికి ప్రతిఫలంగా వారికి స్వర్గాన్నీ, పట్టు వస్త్రాలనూ ప్రసాదిస్తాడు. వారు అక్కడ(గౌరవమైన) పీఠాలపై దిండ్లకు ఆనుకొని కూర్చుంటారు. అక్కడ వారిని ఎండవేడీ బాధించదు మరియు చలీ తీవ్రతా వేధించదు.” (76,సూరతుత్ దహర్: 11-13)

﴿ وَسِيقَ ٱلَّذِينَ ٱتَّقَوْا۟ رَبَّهُمْ إِلَى ٱلْجَنَّةِ زُمَرًا ۖ حَتَّىٰٓ إِذَا جَآءُوهَا وَفُتِحَتْ أَبْوَٰبُهَا وَقَالَ لَهُمْ خَزَنَتُهَا سَلَـٰمٌ عَلَيْكُمْ طِبْتُمْ فَٱدْخُلُوهَا خَـٰلِدِينَ ۝٧٣ ﴾ الزمر: 73

“మరియు ఎవరైతే తమ ప్రభువు పట్ల భయభీతి కలిగి ఉన్నారో! వారిని బృందాలు బృందాలుగా స్వర్గం వైపునకు తీసుకుపోవటం జరుగుతుంది. చివరకు వారు అక్కడకు చేరినప్పుడు, దాని తలుపులు (ముందుగానే) తెరవబడి ఉంటాయి. దాని నిర్వహణాధి కారులు వారితో ఇలా అంటారు:

https://teluguislam.net


‘‘మీకు శాంతి, సౌభాగ్యాలు కలుగుగాక! ప్రవేశించండి ఇందులోకి, శాశ్వతంగా ఉండండి.’’ (39,సూరతుజ్ జుమర్:73)

హ్జ్రత్ షద్దాద్ బిన్ ఔస్ కథనం; ప్రవక్త ముహమ్మద్ ప్రకటించారు: అల్లాహ్ ఇలా తెలియజేసాడు. ‘‘నా గౌరవము, నా పౌరుషము సాక్షిగా! నేను నాదాసునికి రెండు శాంతులకు లేదా రెండు భయాలకు గురిచేయను నేను అతనికి భూజీవితంలో శాంతిని ప్రసాదించినట్లయితే పరలోకంలో భయాం దోళనకు గురిచేస్తాను. ఒకవేళ నేనతనికి భూజీవితంలో భయానికి గురిచేసి నట్లయితే పరలోకంలో శాంతి భద్రతలను ప్రసాదిస్తాను.’’

(అస్ సహీహ: 742)

## 1–కొన్ని ప్రత్యేకమైన పుణ్యాలు చేసినందుకు ప్రళయ దినాన అల్లాహ్ తన అర్ష్ నీడను ప్రసాదిస్తాడు.

హ్జ్రత్ అబూ హురైరా కథనం; ప్రవక్త ముహమ్మద్ ఇలా ప్రవచించారు: ‘‘ఏ రోజు అల్లాహ్ నీడ తప్ప వేరే నీడ లభ్యం కాదో ఆ రోజు అల్లాహ్ ఏడు రకాల మనుషులకు తన అర్ష్ నీడలో ఆశ్రయమిస్తాడు;

1) న్యాయశీలుడైన పాలకునికి.
2) తన జీవితాన్ని అల్లాహ్ ఆరాధన మరియు విధేయతలో గడిపిన యువకునికి.
3) మసీదులోనే తన మనసును లగ్నం చేసుకున్న వ్యక్తికి. అతను మసీదు నుండి వెలుపలికి రాగానే మళ్ళీ మసీదులోకి ఎప్పుడు తిరిగి పోతానా అని నిరీక్షిస్తూ ఉంటాడు.

https://teluguislam.net



4) అల్లాహ్ ప్రేమ కొరకు మాత్రమే స్నేహబంధాలను కోరుకునే ఇద్దరు వ్యక్తులు. అలాగే వారిద్దరూ అల్లాహ్ ప్రేమ కొరకు మాత్రమే విడిపోతారు.

5) ఉన్నత వంశీయురాలైన స్త్రీ చెడుపనికి ఆహ్వానిస్తే కేవలం అతను అల్లాహ్‌కు భయపడుతూ ఆ ఆహ్వానాన్ని తిరస్కరించిన వ్యక్తికి.

6) రహస్యంగా దాన ధర్మాలు చేసిన వ్యక్తికి. అతను కుడి చేత్తో చేసిన దానం ఎడమ చేయికి తెలియదు.

7) ఏకాంతంలో అల్లాహ్‌ను ధ్యానిస్తూ ఉండగా అతని కళ్ళురా కన్నీరు కార్చే వ్యక్తికి.'' అని తెలిపారు. (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అబూ యుస్ర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

مَنْ أَنْظَرَ مُعْسِرًا أَوْ وَضَعَ عَنْهُ أَظَلَّهُ اللَّهُ فِي ظِلِّه (مسلم)

''ఎవరైతే ఋణ గ్రస్తుడికి వీలైనంత వ్యవధినిస్తాడో, లేదా అతన్నుండి రావలసిన ఋణాన్ని క్షమించి వదిలేస్తాడో (ప్రళయ దినాన) అతనికి అల్లాహ్ తన (అర్ష్) నీడలో ఆశ్రయమిస్తాడు.'' (ముస్లిం)

## 2- తోటి సహోదరులకు సహాయం చేసే ఘనత.

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

مَنْ نَفَّسَ عَنْ مُؤْمِنٍ كُرْبَةً مِنْ كُرَبِ الدُّنْيَا نَفَّسَ اللَّهُ عَنْهُ كُرْبَةً مِنْ كُرَبِ يَوْمِ الْقِيَامَةِ وَمَنْ يَسَّرَ عَلَى مُعْسِرٍ يَسَّرَ اللَّهُ عَلَيْهِ فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَمَنْ سَتَرَ مُسْلِمًا سَتَرَهُ اللَّهُ فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَاللَّهُ فِي عَوْنِ الْعَبْدِ مَا كَانَ الْعَبْدُ فِي عَوْنِ أَخِيهِ. (بخاري ومسلم)

''ఎవరైతే ఒక విశ్వాసి (మూమిన్) కష్టాలలో నుండి ఒక కష్టాన్ని అయితే దూరం చేస్తే ప్రళయ దినాన అల్లాహ్ అతని కష్టాలను దూరం చేస్తాడు.

https://teluguislam.net



ఎవరైతే ఒకరి ఋణభారాన్ని సులభతరం చేస్తాడో అల్లాహ్ అతనితో ఇహపర లోకాలలో సులభతరంగా మసులుకుంటాడు. ఎవరైతే ఒక ముస్లిం చేసిన తప్పును కప్పిపుచ్చుతాడో, అల్లాహ్ వారి తప్పులను ఇహపర లోకాలలో కప్పివేస్తాడు. ఎప్పుటి వరకైతే దాసుడు తన తోటి సహోదరుని సహాయంలో ఉంటాడో, అప్పటి వరకు అల్లాహ్ దాసుని సహాయంలోనే ఉంటాడు.’’ (బుఖారీ, ముస్లిం)

## 3-ఋణగ్రస్తులకు గడువునిస్తే పుణ్యం.

హజ్రత్ అబూ హురైరా (رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ‘‘ఒక వ్యక్తి అవసరమున్న వారికి అప్పులు ఇచ్చేవాడు. అతను; తన అప్పులను వసూలు చేసే వ్యక్తికి ఇలా ఆదేశించేవాడు: ‘‘నీవు నిరుపేదల వద్ద అప్పును అడుగుటకై పోతే వారిని (క్షమించి) వదలిపెట్టు. దానివలన అల్లాహ్ మనల్ని (క్షమించి) వదలిపెట్టవచ్చు’’ అని చేప్పేవాడు. దాని తరువాత ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా తెలిపారు: ‘ఎట్టకేలకు అతను అల్లాహ్‌ను కలుసుకున్నాడు, అల్లాహ్ అతనిని క్షమించాడు.’’

(బుఖారీ, ముస్లిం)

## 4-న్యాయమూర్తులు.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ (رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ‘‘న్యాయాన్ని స్థాపించేవారు అల్లాహ్ దగ్గర కాంతితో మెరుస్తున్న సింహాసనాలపై ఉంటారు.’’ (ముస్లిం)

https://teluguislam.net


## 5-షహీదులు (అమరులు).

హ[జత్ మిగ్దామ్ బిన్ మాదీకరబ్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘షహీద్‌కు అల్లాహ్ వద్ద ఆరు ప్రతిష్ఠలు ఉన్నాయి.

1) మొదటి రక్తపు చుక్క కారిన వెంటనే క్షమించబడుతాడు.
2) స్వర్గంలో అతని నివాసాన్ని అతనికి చూపబడుతుంది. మరియు సమాధి శిక్ష నుండి కాపాడబడుతాడు.
3) అతి పెద్ద (ప్రళయ) భయాందోళనకు గురికాకుండా శాంతి ప్రాప్తమౌతుంది.
4) విశ్వాస మాధుర్యాన్ని ఆస్వాదిస్తాడు.
5) పెద్ద కళ్ళుగల హూర్ (అప్సరస) తో వివాహం జరుగుతుంది.
6) (ప్రళయం రోజు) 70మంది చుట్టాలకు (స్వర్గానికై) సిఫారసు (అతని వైపున) అంగీకరించబడుతుంది.’’

(తిర్మిజీ, సహీహ్ ఇబ్నుమాజ: 2257)

## 6-కోపాన్ని దిగమింగేవారికి బహుమతి.

﴿ ٱلَّذِينَ يُنفِقُونَ فِي ٱلسَّرَّآءِ وَٱلضَّرَّآءِ وَٱلۡكَٰظِمِينَ ٱلۡغَيۡظَ وَٱلۡعَافِينَ عَنِ ٱلنَّاسِۗ وَٱللَّهُ يُحِبُّ ٱلۡمُحۡسِنِينَ ١٣٤ ﴾ آل عمران:134

‘‘వారు కలిమిలో, లేమిలో ఏ స్థితిలో ఉన్నా తమ సంపదను ఖర్చు చేసేవారు. కోపాన్ని దిగమ్రింగేవారు. ఇతరుల తప్పులను క్షమించేవారు. ఇలాంటి సజ్జనులంటే అల్లాహ్‌కు ఎంతో ఇష్టం.’’

(3,సూరతు ఆలి ఇమ్రాన్: 134)

హ॥జత్ ముఆజ్ బిన్ జబల్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَنْ كَظَمَ غَيْظًا وَهُوَ يَقْدِرُ عَلَى أَنْ يُنَفِّذَهُ دَعَاهُ اللَّهُ عَلَى رُءُوسِ الْخَلَائِقِ يَوْمَ الْقِيَامَةِ حَتَّى يُخَيِّرَهُ فِي أَيِّ الْحُورِ شَاءَ
"ఎవరికైతే కోపం వస్తుందో దాన్ని చూపించే శక్తి ఉన్నప్పటికి తమ కోపాన్ని దిగమింగేస్తే, ప్రళయ దినాన అల్లాహ్ వారిని పిలిచి అందరి సమక్షంలో: "నీకు ఇష్టమైన స్వర్గ కన్యను ఎన్నుకోమని" అంటాడు.

(సహీహుల్ జామే: 6394)

## 7–అజాన్ చెప్పేవారు.

హ॥జత్ ముఆవియా బిన్ అబూ సుఫ్యాన్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్తుండగా నేను ఇలా విన్నాను: الْمُؤَذِّنُونَ أَطْوَلُ النَّاسِ أَعْنَاقًا يَوْمَ الْقِيَامَةِ. "అజాన్ చెప్పేవారి మెడ ప్రళయ దినాన అందరికంటే ఎత్తుకు ఉంటుంది." (ముస్లిం)

హ॥జత్ అబూ సయీద్ ఖుద్రీﷺ ఒక వ్యక్తిని చూసి నీకు మేకలు అంటే మరియు అడవి ప్రాంతాలంటే ఎంతో ఇష్టమున్నట్టుగా ఉంది. నీవు ఒక వేళ మేకలు మేపతుండగా లేక అడవి ప్రాంతాలలో ఉండగా (నమాజు సమయం వస్తే) అజాన్ బిగ్గరగా చెప్పు. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్తుండగా నేను ఇలా విన్నాను:

لاَ يَسْمَعُ مَدَى صَوْتِ الْمُؤَذِّنِ جِنٌّ وَلاَ إِنْسٌ وَلاَ شَيْءٌ إِلاَّ شَهِدَ لَهُ يَوْمَ الْقِيَامَةِ.(بخاري ومسلم)

"అజాన్ చెప్పేవారి కేకలను మనుషులు మరియు జిన్నులు మరే విషయాలైతే వింటాయో వారందరూ ప్రళయ దినాన అతనికై సాక్ష్యం ఇస్తారు." ( బుఖారీ ముస్లిం)

## 8–వుజూ చేసేవారు.

హజ్రత్ అబూ హుర్రైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ......إِنَّ أُمَّتِي يُدْعَوْنَ يَوْمَ الْقِيَامَةِ غُرًّا مُحَجَّلِينَ مِنْ آثَارِ الْوُضُوءِ
"నా ఉమ్మత్ ప్రజలు వుజూ చేసిన కారణంగా, వారి కాళ్ళు చేతులు ప్రకాశిస్తున్న స్థితిలో ప్రళయ దినం హాజరు పరచబడుతారు." అని అన్నారు......(బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అబూ దర్దాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "అందరికంటే ముందు నాకే ప్రళయ దినాన సజ్దా చేయుటకై అనుమతి ఇవ్వబడుతుంది. అందరికంటే ముందు నాకే తలను పైకెత్తే అనుమతి ఇవ్వబడుతుంది. నేను నా ముందు చూస్తాను. అప్పుడు సర్వ జాతులలో నా జాతి ప్రజలను కనుగొంటాను. నా వెనుక వైపు అదే విధంగా, నా కుడి వైపు అదే విధంగా, నా ఎడమ వైపు అదే విధంగా కనుగొంటాను." అని చెప్పగా వారిలో ఒకతను "ఓ ప్రవక్తా! మీరు అంత మంది ప్రజలలో అంటే ప్రవక్త నూహ్عليه السلام నుండి మీ ఉమ్మత్ వరకు ఉన్న అనేక తెగల ప్రజలలో (మీ తెగ ప్రజలను) ఎలా కనుగొంటారు?" అని ప్రశ్నించాడు.

దానికి ప్రవక్తﷺ: **"నా ఉమ్మత్ ప్రజలు వుజూ కారణంగా వాళ్ళ కాళ్ళు, చేతులు ప్రకాశిస్తూ ఉటాయి. వారిలా ఎవ్వరు ఉండరు.** మరియు వారి కుడి చేతులలో కర్మల పత్రాలను చూసి కనుగొంటాను. వారి ముందు వారి సంతానం యొక్క పరుగులను చూసి కనుగొంటాను" అని ముహమ్మద్ﷺ తెలియజేసారు. (అహ్మద్,సహీహ్ తర్గీబ్ వత్ తర్హీబ్: 180)

హ|జత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ఒక ముస్లిం లేక మూమిన్ వుజూకై తమ ముఖాన్ని కడిగినట్లయితే, అతని ముఖాన్నుండి చిన్నచిన్న పాపాలంతయూ ఏవైతే అతని కళ్ళతో జరిగిఉంటాయో అవి కడుగవేయడం జరుగుతాయి. తమ చేతులను కడిగినట్లయితే అతని చేతుల ద్వారా చేసిన పాపాలంతయూ నీటితో కడుగుతుండగా తొలిగిపోతాయి. లేక చేతి ఆఖరి చుక్కతో సహితం తొలిగిపోతాయి. తమ కాళ్ళను కడిగినట్లయితే అతని కాళ్ళ ద్వారా నడిచిపోయి చేసిన చిన్నచిన్న పాపాలంతయూ నీటితో కడుగుతండగా తొలిగిపోతాయి. లేక కాళ్ళ ఆఖరి చుక్కతో సహితం తొలిగిపోతాయి. ఈ విధంగా అతను చేసిన చిన్న పాపాలంతయూ తొలిగిపోతాయి." (ముస్లిం)

## 9-ఇస్లాం ధర్మంలోనే ఉంటూ వృద్ధాప్యం పొందినవారు.

హ|జత్ అమర్ బిన్ అబసﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَنْ شَابَ شَيْبَةً فِي الإِسْلاَمِ كَانَتْ لَهُ نُورًا يَوْمَ الْقِيَامَةِ. (ترمذي)

"ఎవరైతే ఇస్లాం ధర్మాన్ని (ఆచరిస్తూ) వృద్ధాప్యానికి చేరుకుంటారో, వారికి ప్రళయ దినాన కాంతి ప్రాప్తమవుతుంది."

(తిర్మిజీ, అహ్మద్, సహీహ్ అల్ జామే: 6184)

# ఆరవ అధ్యాయం

## మహా సిఫారసు (షఫాఅత్).

ప్రళయ దినాన ప్రజలందరూ తమ తమ కర్మలనుబట్టి భయాందోళనలకు, అశాంతికి గురికాబడి ఉంటారు. కఠినమ్మైన స్థితిలో, బిత్తరపోయిన జంతువుల్లా అటూఇటూ పరుగులు పెడుతూ ఉంటారు. వారు తమ శాంతి సుఖాలకై సర్వ ప్రయత్నాలు చేస్తుంటారు. ఆ రోజు ఎవరికీ అల్లాహ్ ముందు నిలబడి మాట్లాడే శక్తి ఉండదు. అప్పుడు ప్రజలందరూ ప్రవక్తల వద్దకు వచ్చి అల్లాహ్ యందు సిఫారసు చేయమని కోరుతారు.

ప్రజలందరూ ఒక్కొక్క ప్రవక్త వద్దకు పోయి సిఫారసు చేయమని బతిమాలుతారు. ప్రతి ప్రవక్తా నేను అల్లాహ్ ముందు సిఫారసు అడగలేను, మీరు మరో ప్రవక్త వద్దకు వెళ్ళండనీ చెప్పి ప్రవక్తలందరూ సిఫారసు చేయలేక తప్పుకుంటారు. చివరకు ప్రజలందరూ ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు వస్తారు, అప్పుడు ప్రవక్త ﷺ సిఫారసు చేయుటకు అంగీకరిస్తారు.

ఎందుకంటే అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ وَكَم مِّن مَّلَكٍ فِي ٱلسَّمَٰوَٰتِ لَا تُغۡنِي شَفَٰعَتُهُمۡ شَيۡـًٔا إِلَّا مِنۢ بَعۡدِ أَن يَأۡذَنَ ٱللَّهُ لِمَن يَشَآءُ وَيَرۡضَىٰٓ ﴿٢٦﴾ ﴾ النجم: 26

“ఆకాశాలలో ఎంతో మంది అల్లాహ్ దూతలు ఉన్నారు. కాని వారి సిఫారసు ఏ మాత్రం ఉపయోగపడదు, అల్లాహ్ తాను ఎవరి గురించినైతే ఏదైనా విన్నపం వినదలుస్తాడో, దానికి (సిఫారసుకు) అనుమతి ఇస్తేనే తప్ప.”

(53,సూరతున్ నజ్మ్: 26)

మరోకచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: ﴿مَا مِن شَفِيعٍ إِلَّا مِنۢ بَعۡدِ إِذۡنِهِۦ﴾ “వారెవ్వరూ సిఫారసు చేయలేరు, అల్లాహ్ ఎవరికైతే సిఫారసు చేసే అనుమతి ప్రసాదిస్తాడో వారు తప్ప.” (10,సూరతు యూనుస్: 3)

## 1–ప్రళయ దినాన సిఫారసు ఎనిమిది విధాలుగా ఉంటుంది.

1) మహా సిఫారసు(అది మఖామే మహ్మూద్) హక్కు ముహమ్మద్ﷺకు మాత్రమే ప్రసాదించబడుతుంది.
2) ఎవరి పాపాలు మరియు పుణ్యాలు సరిసమానంగా ఉంటాయో వారికి ప్రవక్త ముహమ్మద్ﷺ సిఫారసు చేస్తారు.
3) బహుదైవారాధనకు గురికాకుండా, ఏకేశ్వరోపాసన చేసిన ముస్లిములకు వారి ఇతర పాపాల వలన నరకంలోకి పోయే తీర్పు జరిగినప్పటికీ, ప్రవక్త ముహమ్మద్ﷺవారి కొరకు సిఫారసు చేసి, వారిని నరకంలోకి పోనివ్వరు.
4) ఎవరైతే స్వర్గంలో చేరుకున్నారో, వారి అంతస్తులు పెంచుటకై ప్రవక్త ముహమ్మద్ﷺ సిఫారసు చేస్తారు.
5) కొందరినీ లెక్క తీసుకోకుండానే స్వర్గంలోకి పోవుటకై ముహమ్మద్ﷺ సిఫారసు చేస్తారు. (ఉకాష బిన్ ముహ్సిన్رضي الله عنهకై చేసిన సిఫారసు)

https://teluguislam.net



6) కొందరిని నరక యాతన తగ్గించుటకై ప్రవక్త ముహమ్మద్ﷺ సిఫారసు చేస్తారు. (ప్రవక్త ముహమ్మద్ﷺ బాబాయి అబూతాలిబ్)

7) విశ్వాసులందరూ స్వర్గంలోకి పోవుటకై ప్రవక్త ముహమ్మద్ﷺ సిఫారసు చేస్తారు.

8) పెద్దపెద్ద తప్పులకు గురికాబడిన ముస్లిములకు ప్రవక్త ముహమ్మద్ﷺ సిఫారసు చేస్తారు.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: لِكُلِّ نَبِيٍّ دَعْوَةٌ قَدْ دَعَا بِهَا فِي أُمَّتِهِ وَخَبَأْتُ دَعْوَتِي شَفَاعَةً لِأُمَّتِي يَوْمَ الْقِيَامَةِ "ప్రతి ప్రవక్తకు అల్లాహ్ ఒక దుఆను (వేడుకోలు) ప్రత్యేకించాడు. ప్రవక్తలంతా తమ తమ దుఆలను తమ జాతివారి కొరకై వినియోగించుకున్నారు. కాని నా దుఆను నా ప్రజల కొరకై ప్రళయ దినాన అల్లాహ్ వద్ద సిఫారసు కోరుకునెందుకు (వినియోగించకుండా) భద్రపరుచుకున్నాను."

(ముస్లిం)

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

لِكُلِّ نَبِيٍّ دَعْوَةٌ مُسْتَجَابَةٌ فَتَعَجَّلَ كُلُّ نَبِيٍّ دَعْوَتَهُ وَإِنِّي اخْتَبَأْتُ دَعْوَتِي شَفَاعَةً لِأُمَّتِي يَوْمَ الْقِيَامَةِ فَهِيَ نَائِلَةٌ إِنْ شَاءَ اللَّهُ مَنْ مَاتَ مِنْ أُمَّتِي لَا يُشْرِكُ بِاللَّهِ شَيْئًا. (بخاري ومسلم)

"ప్రతి ప్రవక్తకు అల్లాహ్ ఒక దుఆను ప్రత్యేకించాడు. ప్రవక్తలంతా తమ తమ దుఆలను తమ జాతివారి కొరకై(ఇహలోకంలోనే) వినియోగించుకున్నారు. కాని నా దుఆను నా ప్రజల కొరకై ప్రళయ దినాన అల్లాహ్ వద్ద సిఫారసు కోరుకునేందుకు భద్ర పరుచుకున్నాను. అల్లాహ్ చిత్తమైతే అల్లాహ్‌తో

ఎవరిని సాటి నిలబెట్టకుండా చనిపోయిన నా ప్రజలకూ ఆ దుఆ ఉపయోగ పడుతుంది.'' (బుఖారీ, ముస్లిం)

మరోకచోట అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ﴿ عَسَىٰٓ أَن يَبۡعَثَكَ رَبُّكَ مَقَامًا مَّحۡمُودًا ﴾ ''నీ ప్రభువు నిన్ను ప్రశంశనీయమ్మైన ఉన్నత స్థానంలో ప్రతిష్ఠింపజేయటం అసంభవం ఏమి కాదు.'' (17,బనీ ఇస్రాయిల్: 79)

హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయ దినాన నా సిఫారసు నా అనుచర సమాజంలో పెద్ద పెద్ద పాపాలకు గురికాబడిన వారికొరకు ఉంటుంది.''

(తిర్మిజీ,అబూదావూద్, ఇబ్నుమాజ:3479)

హజ్రత్ ముఆబద్ బిన్ హిలాల్ అల్ అనజీﷺ కథనం; ఒక రోజు మేము అనస్ బిన్ మాలిక్ﷺ దగ్గరకు వచ్చాము. అక్కడే ఉన్న హజ్రత్ సాబిత్ﷺతో ఆయనను కలవాలనీ అనుమతి తీసుకున్నాము.

అప్పుడు అనస్ బిన్ మాలిక్ﷺ 'జుహా నమాజు' చేయుచున్నారు.

తరువాత సాబిత్ﷺ మా కొర్కై ఆయన 'అనుమతి' తీసుకున్నారు.

తరువాత సాబిత్ﷺతో కలిసి మేము అక్కడ ఉన్న మంచముపై కూర్చున్నాము.

ఓ అబూ హమ్జాﷺ ''వీరు మీ సహోదరులు బసరా పట్టణము నుంచి ''షఫాఅత్ హదీసు'' మీ ద్వారా తెలుసుకొనుటకై'' వచ్చారు.

అప్పుడు అనస్ బిన్ మాలిక్ﷺ (ఆ హదీసును) ఇలా చెప్పుకొచ్చారు: ''ప్రళయదినాన ప్రజలందరూ గుంపులు గుంపులుగా (హష్ర్ మైదానంలో) సమీకరించబడుతారు. ప్రజలందరూ కలిసి ఆదంعليه السلام వద్దకు వస్తారు.

https://teluguislam.net



తరువాత ఇలా అంటారు: “మీరు ప్రజలందరి కోసం అల్లాహ్ వద్ద సిఫారసు చేయండీ” అని అడుగుతారు.

అప్పుడు హజ్రత్ ఆదంعليه السلام “నేను మీ కొరకు సిఫారసు చేయలేను మీరు హజ్రత్ ఇబ్రాహీంعليه السلام వద్దకు పోండి ఆయనను అల్లాహ్ తన మిత్రునిగా (ఖలీలుల్లాహ్) చేసుకున్నాడు.” అని అంటారు.

తరువాత వారంతా ఇబ్రాహీంعليه السلام వద్దకు వస్తారు.

హజ్రత్ ఇబ్రాహీంعليه السلام “నేను మీ కొరకు సిఫారసు చేయలేను. మీరు మూసాعليه السلام వద్దకు పోండి. ఎందుకంటే అల్లాహ్ ఆయనతో ప్రత్యక్షంగా సంభాషించాడు (కలీముల్లాహ్)” అని అంటారు.

తరువాత వారంతా మూసాعليه السلام వద్దకు వస్తారు.

అప్పుడు మూసాعليه السلام “నేను మీ కోసం సిఫారసు చేయలేను మీరు ఈసాعليه السلام వద్దకు పోండి. ఆయన అల్లాహ్ తరుపు నుండి ఒక ఆత్మ మరియు ఆయన వచనం (రూహుల్లాహి వ కలిమతుహు)” అని అంటారు.

తరువాత వారంతా హజ్రత్ ఈసాعليه السلام వద్దకు వస్తారు.

అప్పుడు హజ్రత్ ఈసాعليه السلام కూడా “నేను మీ కొరకు సిఫారసు చేయలేను మీరు హజ్రత్ ముహమ్మద్ﷺ వద్దకు పోండి” అని అంటారు.

చివరికి ప్రజలంతా ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు వచ్చి సిఫారసు చేయమని కోరుతారు.

అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ: “నేను దాని కోసమే. నేను మీ కొరకు సిఫారసు చేయగలను” అని అంటారు.

https://teluguislam.net


ఆ తరువాత “నేను నా ప్రభువు సమక్షంలో (సిఫారసు చేసే) అనుమతి కోరుతాను. నాకు అనుమతిని ప్రసాదిస్తాడు. నేను అల్లాహ్ సమక్షంలో నిలబడతాను, ఆయన పవిత్రతలను స్తుతిస్తాను. వాటిని ఇప్పుడు స్తుతించే శక్తి నాకు లేదు. (ప్రళయ దినాన)అల్లాహ్ నా హృదయంలో ఆ (స్తుంతించే) వాక్యాలను కలిగిస్తాడు. అప్పుడు నేను ఆయన సన్నిధిలో సాష్టాంగ పడుతాను.”

ఆ తరువాత అల్లాహ్ నాతో అంటాడు: “ఓ ముహమ్మద్ﷺ తలపైకెత్తు నీవు చెప్పాలనుకున్నది చెప్పు, నీ మాటలు ఆలకిస్తాను, నీ కోరికేమిటో తెలుపు నీ కోరికను తీరుస్తాను, సిఫారసు చేయాలనుకుంటే సిఫారసు చెయ్యి, నీ సిఫారసు అంగీకరిస్తాను.”

అప్పుడు నేను “(ఓ అల్లాహ్!) నా ఉమ్మతూ నా ఉమ్మతూ (నా ప్రజలు)” అని అంటాను.

తరువాత “సరే నీవు వెళ్ళు ఎవరి మనసులోనైతే బార్లగింజంత లేక గోధుమ గింజంత విశ్వాసం ఉన్నదో, వారందరినీ నరకం నుండి బయటకు తీసుకో” అని అల్లాహ్ అంటాడు.

అలాగే నేను పోతాను: “నరకం నుండి ప్రజలను బయటకు తీస్తాను.”

తరువాత తిరిగి నేను నా ప్రభువు దగ్గరకు వస్తాను: “అలాంటివే పవిత్రతలను స్తుతిస్తాను, ఆయన సన్నిధిలో సాష్టాంగపడుతాను.”

ఆ తరువాత అల్లాహ్ అంటాడు: “ఓ ముహమ్మద్ﷺ తలపైకెత్తు నీవు చెప్పాలనుకున్నది చెప్పు, నీ మాటలు ఆలకిస్తాను, నీ కోరికేమిటో తెలుపు నీ కోరికను తీరుస్తాను. సిఫారసు చేయాలనుకుంటే సిఫారసు చెయ్యి, నీ సిఫారసు అంగీకరిస్తాను.”

https://teluguislam.net



అప్పుడు నేను: "(ఓ అల్లాహ్!) నా ఉమ్మతూ నా ఉమ్మతూ (నా ప్రజలు)" అని అంటాను.

తరువాత: "సరే నీవు వెళ్ళు ఎవరి మనసులోనైతే, ఆవగింజకు (సమానమైన) విశ్వాసం ఉన్నదో, వారందరినీ నరకం నుండి బయటకు తీసుకో" అని అల్లాహ్ అంటాడు.

అలాగే నేను పోతాను: "నరకం నుండి ప్రజలను బయటకు తీస్తాను."

తరువాత మరలా నేను నా ప్రభువు దగ్గరకు వస్తాను: "అలాంటివే పవిత్రతలను స్తుతిస్తాను, ఆయన సన్నిధిలో సాష్టాంగపడుతాను."

ఆ తరువాత అల్లాహ్ అంటాడు: "ఓ ముహమ్మద్ ﷺ తలపైకెత్తు నీవు చెప్పాలనుకున్నది చెప్పు, నీ మాటలు ఆలకిస్తాను, నీ కోరికేమిటో తెలుపు నీ కోరికను తీరుస్తాను. సిఫారసు చేయాలనుకుంటే, సిఫారసు చెయ్యి నీ సిఫారసు అంగీకరిస్తాను."

అప్పుడు నేను: "(ఓ అల్లాహ్!) నా ఉమ్మతూ నా ఉమ్మతూ (నా ప్రజలు)" అని అంటాను.

తరువాత: "సరే నీవు వెళ్ళు, ఎవరి మనసులోనైతే రవ్వంత, రవ్వంత, రవ్వంత ఆవగింజకు (సమానమైన) విశ్వాసం ఉన్నదో, వారందరినీ నరకం నుండి బయటకు తీసుకో" అని అల్లాహ్ అంటాడు.

అలాగే నేను పోతాను: "నరకం నుండి ప్రజలను బయటకు తీస్తాను."

తరువాత నాల్గవసారి నేను నా ప్రభువు దగ్గరకు వస్తాను: "అలాంటివే పవిత్రతలను స్తుతిస్తాను. ఆయన సన్నిధిలో సాష్టాంగపడుతాను."

ఆ తరువాత అల్లాహ్ అంటాడు: "ఓ ముహమ్మద్ ﷺ తలపైకెత్తు నీవు చెప్పాలనుకున్నది చెప్పు, నీ మాటలు ఆలకిస్తాను. నీ కోరికేమిటో తెలుపు

https://teluguislam.net


నీ కోరికను తీరుస్తాను, సిఫారసు చేయాలనుకుంటే సిఫారసు చెయ్యి, నీ సిఫారసు అంగీకరిస్తాను.''

అప్పుడు నేను: ''ఓ నా ప్రభూ! ఎవరైతే **'లా ఇలాహ ఇల్లల్లాహ్'** అని చెప్పారో, వారిని కూడా నరకం నుండి బయటకు తీసే అనుమతిని ప్రసాదించు'' అని అంటారు.

అప్పుడు అల్లాహ్ అంటాడు: ''ఈ అనుమతి నీకు లేదు. కాని నా గౌరవోన్నతుల సాక్షిగా! నా గొప్పతనాల సాక్షిగా! మరియు నా మహోన్నతుల సాక్షిగా! నా అధిపత్యాల సాక్షిగా! **'లా ఇలాహ ఇల్లల్లాహ్' చెప్పిన ప్రతి వ్యక్తికి నరకం నుండి బయటకు నేను తీస్తాను''** అని అల్లాహ్ అంటాడు. (బుఖారీ, ముస్లిం)

## 2- న్యాయాన్ని స్థాపించబడును

లెక్క తీసుకొనబడే రోజు గురించి అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా తెలియజేసాడు: ﴿ ثُمَّ تُوَفَّىٰ كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٢٨١﴾ ﴾

''అక్కడ ప్రతి ఒక్కరికీ వారు చేసిన (మంచి చెడ్డలకు) పరిపూర్ణ ప్రతిఫలం లభిస్తుంది. ఎవరికీ ఏ మాత్రం అన్యాయం జరగదు.''

(2,సూరతుల్ బఖరా: 281)

హజ్రత్ లుఖ్మాన్ తన కుమారునికి తెలిపిన విషయం ఖుర్ఆన్‌లో ఈ విధంగా ఉంది:

﴿ يَـٰبُنَىَّ إِنَّهَآ إِن تَكُ مِثْقَالَ حَبَّةٍ مِّنْ خَرْدَلٍ فَتَكُن فِى صَخْرَةٍ أَوْ فِى ٱلسَّمَـٰوَٰتِ أَوْ فِى ٱلْأَرْضِ يَأْتِ بِهَا ٱللَّهُ ۚ إِنَّ ٱللَّهَ لَطِيفٌ خَبِيرٌ ﴾ لقمان: 16

''కుమారా! ఒకవస్తువు అది ఆవగింజంతటిదైనప్పటికీ అది కొండరాయిలా గాని, ఆకాశాలలో గాని, భూమిలో గాని, ఎక్కడ దాగి ఉన్నప్పటికీ, అల్లాహ్

https://teluguislam.net



దానిని బయటకి తీసుకువస్తాడు. ఆయన సూక్ష్మగ్రాహి మరియు సర్వజ్ఞుడు.'' (31,సూరతు లుఖ్మాన్:16)

## 1-సమానమైన న్యాయం జరుగును.

అల్లాహ్ ఏ ఒక్కరిపై రవ్వంత అన్యాయం కూడా చెయ్యడు. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ﴿ إِنَّ ٱللَّهَ لَا يَظۡلِمُ مِثۡقَالَ ذَرَّةٖۖ ﴾ ''నిశ్చయంగా అల్లాహ్ ఎవరికీ రవ్వంత అన్యాయం కూడా చెయ్యడు.'' (4,సూరతున్ నిసా:40)

﴿ وَمَن يَعۡمَلۡ مِنَ ٱلصَّٰلِحَٰتِ مِن ذَكَرٍ أَوۡ أُنثَىٰ وَهُوَ مُؤۡمِنٞ فَأُوْلَٰٓئِكَ يَدۡخُلُونَ ٱلۡجَنَّةَ وَلَا يُظۡلَمُونَ نَقِيرٗا ١٢٤ ﴾ النساء:124

''పుణ్యకార్యాలు చేసేవారు పురుషులైనా స్త్రీలైనా – వారు గనక విశ్వాసులైతే (మూమిన్) స్వర్గంలో ప్రవేశిస్తారు. వారికి రవ్వంత అన్యాయం కూడా జరగదు.'' (4,సూరతున్ నిసా: 124)

## 2-తమ తమ కర్మలన్నిటినీ ప్రతి ఒక్కరు చూసుకుంటారు.

అల్లాహ్ ప్రజలందరి కొరకు రవ్వంత అన్యాయం చెయ్యకుండా తీర్పు చేస్తాడు. కనుక వారు చేసిన తప్పు ఒప్పులను వారు చేసిన ప్రతి అతిచిన్న కార్యాన్ని సయితం వారి కళ్ళముందు ఉంచుతాడు. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ وَكُلَّ إِنسَٰنٍ أَلۡزَمۡنَٰهُ طَٰٓئِرَهُۥ فِي عُنُقِهِۦۖ وَنُخۡرِجُ لَهُۥ يَوۡمَ ٱلۡقِيَٰمَةِ كِتَٰبٗا يَلۡقَىٰهُ مَنشُورًا ١٣ ٱقۡرَأۡ كِتَٰبَكَ كَفَىٰ بِنَفۡسِكَ ٱلۡيَوۡمَ عَلَيۡكَ حَسِيبٗا ١٤ ﴾ بني إسرائيل: 13-14

''ప్రతి మనిషి జాతకాన్ని మేము అతని మెడలోనే వ్రేలాడగట్టాము. ప్రళయంనాడు మేము ఒక పుస్తకాన్ని అతని కొరకు బయటకి తీస్తాము. అతడు దాన్ని ఒక తెరిచిన పుస్తకం వంటిదని తెలుసుకుంటాడు. ఇదిగో!

చదవు నీ కర్మ పత్రాన్ని, ఈ నాడు నీ లెక్క కట్టడానికి స్వయంగా నీవే సరిపోతావు.'' (17,బనీ ఇస్రాయీల్: 13-14)

﴿ يَوْمَ تَجِدُ كُلُّ نَفْسٍ مَّا عَمِلَتْ مِنْ خَيْرٍ مُّحْضَرًا وَمَا عَمِلَتْ مِن سُوٓءٍ تَوَدُّ لَوْ أَنَّ بَيْنَهَا وَبَيْنَهُۥٓ أَمَدًۢا بَعِيدًا ﴿٣٠﴾ ﴾ آل عمران:30

''ప్రళయ దినాన ప్రతి మనిషి తాను - మంచి చేసినా చెడు చేసినా దాని ఫలితాన్ని ప్రత్యక్షంగా చూసే రోజు రాబోతుంది. తనకు ఈరోజు ఇంకా ఎంతో దూరంగా ఉంటే ఎంత బాగుండేది అని మనిషి ఆ రోజున కోరుకుంటాడు.'' (3,సూరతు ఆలి ఇమ్రాన్: 30)

﴿ وَوُضِعَ ٱلْكِتَٰبُ فَتَرَى ٱلْمُجْرِمِينَ مُشْفِقِينَ مِمَّا فِيهِ وَيَقُولُونَ يَٰوَيْلَتَنَا مَالِ هَٰذَا ٱلْكِتَٰبِ لَا يُغَادِرُ صَغِيرَةً وَلَا كَبِيرَةً إِلَّآ أَحْصَىٰهَا ۚ وَوَجَدُوا۟ مَا عَمِلُوا۟ حَاضِرًا ۗ وَلَا يَظْلِمُ رَبُّكَ أَحَدًا ﴿٤٩﴾ ﴾

''అప్పుడు కర్మల పత్రం వారి ముందు ఉంచబడుతుంది. ఆ సమయంలో అపరాధులు తమ జీవిత గ్రంథంలో నమోదు చేయబడిన విషయాలకు భయపడుతూ ఉండటాన్ని నీవు చూస్తావు. వారు. 'అయ్యో! (ఎంతటి) మా దౌర్భాగ్యం! ఇదేమి గ్రంథం! మేము చేసిన చిన్న పనిగానీ, ఏదీ ఈ గ్రంథంలో నమోదు చేయబడకుండా ఉండలేదే'' అని అంటూ ఉంటారు. వారు ఏమేమి చేసారో అదంతా తమ ముందు ప్రత్యక్షం కావటాన్ని చూస్తారు. నీ ప్రభువు ఎవరికీ ఏ మాత్రమూ అన్యాయం చేయడు.'' (18,సూరతుల్ కహఫ్: 49)

## 3- ఒకరి పాపాలు మరొకరు మొయ్యరు.

﴿ مَّنِ ٱهْتَدَىٰ فَإِنَّمَا يَهْتَدِى لِنَفْسِهِۦ ۖ وَمَن ضَلَّ فَإِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۚ وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۗ وَمَا كُنَّا مُعَذِّبِينَ حَتَّىٰ نَبْعَثَ رَسُولًا ﴿١٥﴾ ﴾ بني إسرائيل:15

https://teluguislam.net



“ఏ మనిషి సన్మార్గాన్ని అవలంభిస్తాడో, ఆ సన్మార్గం అతనికే ప్రయోజనకరమవుతుంది. అలాగే ఎవడు మార్గభ్రష్టుడైపోతాడో, ఆ మార్గభ్రష్టత్వం యొక్క దుష్ఫలితాన్ని అతడే అనుభవిస్తాడు. (ఎందుకంటే) భారం మోసే వాడెవడూ ఇతరుల భారాన్ని మోయడు. మేము (అల్లాహ్) ఒక సందేశహరుణ్ణి పంపనంతవరకు ఎవరినీ శిక్షించము.”

(17,సూరతు బనీ ఇస్రాయీల్:15)

﴿ أَلَّا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ﴿٣٨﴾ وَأَن لَّيْسَ لِلْإِنسَانِ إِلَّا مَا سَعَىٰ ﴿٣٩﴾ وَأَنَّ سَعْيَهُ سَوْفَ يُرَىٰ ﴿٤٠﴾ ثُمَّ يُجْزَاهُ الْجَزَاءَ الْأَوْفَىٰ ﴿٤١﴾ وَأَنَّ إِلَىٰ رَبِّكَ الْمُنتَهَىٰ ﴿٤٢﴾ ﴾ النجم:38–42

“(గుర్తుంచుకోండి!) బరువు మోసేవాడు ఇతరుల బరువును మోయడు. దేనికై మానవుడు కృషి చేస్తాడో, అదితప్ప అతనికి మరొకటేదీ లభించదు. త్వరలోనే అతని కృషిని చూసి, దాని ప్రతిఫలం పూర్తిగా అతనికి ఇవ్వబడుతుంది. చివరకు నీ ప్రభువు వద్దకే చేరవలసి ఉంది.”[8]

(53,సూరతున్ నజ్మ్: 38–42)

## 4–ఇతరులు చేసే పుణ్యాలకు లేక పాపాలకు భాగస్తులు కాగలరు.

ఒక మనిషి ఇతరులకు అపమార్గానికి గురిచేయడం వల్ల, వారు పొందే పాపాలకు సమానమైన పాపం, అపమార్గం పట్టించిన వారికి కూడా లభిస్తుంది.

---

[8] అంటే ప్రతి వ్యక్తి తాను చేసిన పనుల ప్రతి ఫలాన్ని మాత్రమే పొందుతాడు. ఒక వ్యక్తి చేసిన పనుల ప్రతిఫలం మరొక వ్యక్తికి లభించదు. ఏ వ్యక్తి అయినా ప్రయత్నం లేకుండా, ఆచరణ లేకుండా దేనినీ పొందలేడు. అలాగే మరొక వ్యక్తి చేసిన పనికి బాధ్యతను తనపై వేసుకోలేడు. అసలు నేరస్తుడి స్థానంలో, అతడి శిక్షను అనుభవించటానికి మరొక వ్యక్తి తనను తాను సమర్పించుకున్నప్పటికీ అతనిని వదలిపెట్టడం జరగదు.

https://teluguislam.net



ఎందుకంటే ఆ పాపానికి అతను సూత్రధారి. అలాగే ఒక మనిషి ఇతరులకు పుణ్యమార్గం పొందుటకు కారకుడైనందున వారుపొందే పుణ్యాలకు సమానంగా పుణ్యమార్గం చూపించిన వారికి కూడా ఆ పుణ్యం లభిస్తుంది. ఎందుకంటే ఆ పుణ్యం చేయుటకై ఇతను బోధించాడు కనుక. దాని పుణ్యం గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ إِنَّا نَحْنُ نُحْيِ ٱلْمَوْتَىٰ وَنَكْتُبُ مَا قَدَّمُوا۟ وَءَاثَٰرَهُمْ ۚ وَكُلَّ شَىْءٍ أَحْصَيْنَٰهُ فِىٓ إِمَامٍ مُّبِينٍ ﴿١٢﴾ ﴾

"మేము నిశ్చయంగా ఒక రోజున మృతులను బ్రతికిస్తాము. వారు చేసే పనులన్నింటినీ మేము నమోదు చేస్తూనే ఉన్నాము. **వారు తమ వెనుక వదిలి వెళ్ళిన చిహ్నాలను కూడా మేము నమోదు చేస్తూ ఉన్నాము.** ప్రతి విషయాన్ని మేము ఒక స్పష్టమైన గ్రంథంలో నమోదు చేసి పెట్టాము."

(36,సూరతు యాసీన్: 12)

﴿ وَلَيَحْمِلُنَّ أَثْقَالَهُمْ وَأَثْقَالًا مَّعَ أَثْقَالِهِمْ ۖ وَلَيُسْـَٔلُنَّ يَوْمَ ٱلْقِيَٰمَةِ عَمَّا كَانُوا۟ يَفْتَرُونَ ﴿١٣﴾ ﴾

"వారు తప్పకుండా తమ బరువులనూ మోస్తారు. తమ బరువులతో పాటు అనేక **ఇతర బరువులను కూడా మోస్తారు.** నిశ్చయంగా ప్రళయ దినాన వారిని వారి అభూత కల్పనలను గురించి అడగటం జరుగుతుంది."

(29,సూరతు అన్కబూత్: 13)

మరోకచోట అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ لِيَحْمِلُوٓا۟ أَوْزَارَهُمْ كَامِلَةً يَوْمَ ٱلْقِيَٰمَةِ ۙ وَمِنْ أَوْزَارِ ٱلَّذِينَ يُضِلُّونَهُم بِغَيْرِ عِلْمٍ ۗ

أَلَا سَآءَ مَا يَزِرُونَ ﴿٢٥﴾ ﴾ النحل: 25

"వారు ప్రళయం నాడు తమ బరువులను పూర్తిగా మోస్తారు. దానికితోడు వారు అజ్ఞానం వల్ల అపమార్గం పట్టిస్తున్న బరువును కూడా మోస్తారు. చూడండి! వారు మోసే బాధ్యత (ఎంత) చెడ్డదైనది." (16,సూరతున్ నహ్ల్:25)

https://teluguislam.net



హ|జ్రత్ మున్‌జిర్ బిన్ జరీర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَنْ سَنَّ سُنَّةً حَسَنَةً فَعَمِلَ بِهَا كَانَ لَهُ أَجْرُهَا وَمِثْلُ أَجْرِ مَّنْ عَمِلَ بِهَا لاَ يَنْقُصُ مِنْ أُجُوْرِهِمْ شَيْئًا

"ఎవరైతే ఇస్లాం యొక్క ఒక మంచి ఆచారాన్ని (సున్నతును) జారిజేసి దానిని నెరవేరుస్తారో, వారికి పుణ్యం లభిస్తుంది. దానిని చూసి ఇతరులు అనుసరించిన పుణ్యానికి సమానమైన పుణ్యం కూడా వారికి లభిస్తుంది. అయినా ఇతరుల పుణ్యం నుండి రవ్వంత కూడా తగ్గించడం జరగదు."

وَمَنْ سَنَّ سُنَّةً سَيِّئَةً فَعَمِلَ بِهَا كَانَ عَلَيْهِ وِزْرُهَا وَوِزْرُ مَنْ عَمِلَ بِهَا مِنْ بَعْدِهِ لاَ يَنْقُصُ مِنْ أَوْزَارِهِمْ شَيْئًا

"ఎవరైతే ఒక చెడ్డ ఆచారాన్ని (ధర్మంలో లేని ఆచారాలను) జారిజేసి దానిని నెరవేరుస్తారో, వారు దాని పాపాన్ని మోస్తారు. దానిని చూసి ఇతరులు అనుసరించినవారు పొందే పాపానికి సమానమైన పాపం కూడా వారికి లభిస్తుంది. అయినా ఇతరులు చేసిన పాపాన్ని రవ్వంత కూడా తగ్గించడం జరగదు." (సహీహ్ ఇబ్ను మాజ: 168)

## 5-పుణ్యాలు రెట్టింపు చేయబడుతాయి. కాని పాపాలు ఎంత చేస్తే అంతే ఉంటాయి.

ఒక వ్యక్తి పాపాలు చేస్తే ఎంత పాపం చేస్తాడో అంతే దుష్ఫలితం పొందుతాడు. కాని ఆ పాపానికి బదులు ఎక్కువ దుష్ఫలితం పొందడు. అదే ఒక వ్యక్తి పుణ్యకార్యాన్ని చేస్తే దానికి ఎంత పుణ్యమో అంతే ప్రతిఫలం పొందుతాడు. అలాగే కొన్ని సార్లు ఒకే పుణ్యానికి బదులు దాని ప్రతిఫలం ఎన్నో రెట్లు పెంచి ఇవ్వడం జరుగును. అది అల్లాహ్ వైపునుండి ప్రత్యేకమైన

https://teluguislam.net



సందర్భాలలో మరియు ప్రత్యేకమైన పుణ్యాలను బట్టి ప్రతిఫలం ప్రాప్తమవుతుంది. కనుక అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ إِن تُقْرِضُوا۟ ٱللَّهَ قَرْضًا حَسَنًا يُضَـٰعِفْهُ لَكُمْ وَيَغْفِرْ لَكُمْ ۚ وَٱللَّهُ شَكُورٌ حَلِيمٌ ﴿١٧﴾ ﴾

"మీరు గనక అల్లాహ్‌కు మంచి ఋణాన్ని ఇస్తే, ఆయన మీకు దానిని ఎన్నో రెట్లు పెంచి తిరిగి ఇస్తాడు. మీ పొరపాట్లను మన్నిస్తాడు."

(64,సూరతుత్ తగాబున్: 17)

﴿ مَن جَآءَ بِٱلْحَسَنَةِ فَلَهُۥ عَشْرُ أَمْثَالِهَا ۖ وَمَن جَآءَ بِٱلسَّيِّئَةِ فَلَا يُجْزَىٰٓ إِلَّا مِثْلَهَا وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١٦٠﴾ ﴾

"అల్లాహ్ వద్దకు సత్కార్యాన్ని తీసుకువచ్చేవాని కొరకు పది వంతులు ప్రతిఫలం ఉంది. దుష్కార్యాన్ని తీసుకువచ్చే వాని కొరకు అతడు ఎంత తప్పు చేశాడో అంతే ప్రతిఫలం లభిస్తుంది. ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగదు." (6,సూరతు అన్ఆమ్: 160)

హజ్రత్ అబూ జర్రీన్ﷺ కథనం; అల్లాహ్ ప్రవచించాడనీ ప్రవక్త ముహమ్మద్ﷺ తెలియజేసారు:

الْحَسَنَةُ بِعَشْرِ أَمْثَالِهَا أَوْ أَزِيدُ وَالسَّيِّئَةُ بِوَاحِدَةٍ أَوْ أَغْفِرُ وَلَوْ لَقِيتَنِي بِقُرَابِ الْأَرْضِ خَطَايَا مَا لَمْ تُشْرِكْ بِي لَقِيتُكَ بِقُرَابِهَا مَغْفِرَةً.(أحمد)

"ప్రతి పుణ్యం పది పుణ్యాల వంటిది లేక దానికంటే ఎక్కువ. మరియు పాపము ఒక పాపము వంటిది. లేక దానిని కూడా అల్లాహ్ క్షమించవచ్చు. నీవు అల్లాహ్‌కు సాటి కల్పించకుండా భూమి నిండా పాపాలు చేసి కలిసినా, అల్లాహ్ కూడా నిన్ను భూమినిండ క్షమాపణలతో కలుస్తాడు."

(అహ్మద్, హాకిమ్, అస్ సహీహ: 128)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను మసూద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

https://teluguislam.net



مَنْ قَرَأَ حَرْفًا مِنْ كِتَابِ اللَّهِ فَلَهُ بِهِ حَسَنَةٌ وَالْحَسَنَةُ بِعَشْرِ أَمْثَالِهَا لَا أَقُولُ الم حَرْفٌ وَلَكِنْ أَلِفٌ حَرْفٌ وَلَامٌ حَرْفٌ وَمِيمٌ حَرْفٌ. (ترمذي)

“ఎవరైతే ఖుర్‌ఆన్ నుండి ఒక అక్షరము పారాయణం చేస్తాడో అతనికి ఒక పుణ్యం లభిస్తుంది. ప్రతి పుణ్యం పది పుణ్యాల వంటిది. **“అలిఫ్ లామ్ మీమ్”** ఒక అక్షరము అని నేను చెప్పటం లేదు. **అలిఫ్** ఒక అక్షరం, **లామ్** ఒక అక్షరం, **మీమ్** ఒక అక్షరం” అని తెలిపారు. (తిర్మిజీ, అస్ సహీహా:3327)

﴿مَّثَلُ ٱلَّذِينَ يُنفِقُونَ أَمْوَٰلَهُمْ فِى سَبِيلِ ٱللَّهِ كَمَثَلِ حَبَّةٍ أَنۢبَتَتْ سَبْعَ سَنَابِلَ فِى كُلِّ سُنۢبُلَةٍ مِّا۟ئَةُ حَبَّةٍ ۗ وَٱللَّهُ يُضَٰعِفُ لِمَن يَشَآءُ ۗ وَٱللَّهُ وَٰسِعٌ عَلِيمٌ ﴿٢٦١﴾﴾ البقرة:261

“తమ సంపదను అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసేవారి ఖర్చు ఉపమానం ఇలా ఉంటుంది. ఒక్క విత్తనాన్ని నాటితే అది మొలచి ఏడు వెన్నులను ఈనుతుంది. ప్రతి వెన్నుకూ నూరేసి గింజలు ఉంటాయి. ఇదే విధంగా అల్లాహ్ తాను కోరిన వారి సత్కార్యాన్ని వికసింపజేస్తాడు. అల్లాహ్ అమితంగా ఇచ్చేవాడూ, అన్నీ తెలిసినవాడూను.”

(2,సూరతుల్ బఖరా: 261)

ఒక వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు వచ్చి అల్లాహ్ మార్గంలో ఒక ఒంటెను దానం చేసాడు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ అతనికి ఇలా (శుభవార్తను) తెలిపారు: “ప్రళయ దినాన దీనికి బదులు నీకు అల్లాహ్ ఏడు వందల ఒంటెలను ప్రసాదిస్తాడు.” (ముస్లిం)

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్رضي الله عنه కథనం; అల్లాహ్ ప్రవచించాడనీ ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు:

إِنَّ اللَّهَ كَتَبَ الْحَسَنَاتِ وَالسَّيِّئَاتِ ثُمَّ بَيَّنَ ذَلِكَ فَمَنْ هَمَّ بِحَسَنَةٍ فَلَمْ يَعْمَلْهَا كَتَبَهَا اللَّهُ عِنْدَهُ حَسَنَةً كَامِلَةً وَإِنْ هَمَّ بِهَا فَعَمِلَهَا كَتَبَهَا اللَّهُ عَزَّ وَجَلَّ عِنْدَهُ عَشْرَ حَسَنَاتٍ إِلَى سَبْعِ مِائَةِ ضِعْفٍ

https://teluguislam.net



إِلَى أَضْعَاف كَثِيرَةٍ وَإِنْ هَمَّ بِسَيِّئَةٍ فَلَمْ يَعْمَلْهَا كَتَبَهَا اللَّهُ عِنْدَهُ حَسَنَةً كَامِلَةً وَإِنْ هَمَّ بِهَا فَعَمِلَهَا كَتَبَهَا اللَّهُ سَيِّئَةً وَاحِدَةً . (البخاري)

“అల్లాహ్ పుణ్యాలను మరియు పాపాలను విధిరాతలో పొందుపరిచాడు. తరువాత వాటిని వేరువేరు చేసాడు. ఎవరైనా మంచిని చేయాలని అనుకున్నాడు, కాని దానిని చేయలేక పోయాడు, అయిన అల్లాహ్ దాని పూర్తి పుణ్యాన్ని ప్రసాదిస్తాడు. ఒక వేళ అతను చేయాలనుకున్న పుణ్యకార్యాన్ని చేస్తే, అల్లాహ్ అతనికి ఆ పుణ్యానికి ప్రతిఫలంగా పది రెట్లనుండి పెంచీ ఏడువందల రెట్లు వరకూ పెంచుతాడు. (అతను అనుకుంటే) మరింత ఎక్కువగా కూడా పెంచుతాడు. ఎవరైనా చెడుని గురించి ఆలోచించి దానిని చేయలేదు, అయినా దానికి బదులు ఒక పూర్తి పుణ్యాన్ని ప్రసాదిస్తాడు. **ఒక వేళ అతను అనుకున్న చెడు కార్యాన్ని చేస్తే, దానికి బదులు అతనికై ఒక పాపమే పొందుపరుస్తాడు.**” (బుఖారీ)

## 6–పాపాలను పుణ్యాలుగా మార్చబడును.

మానవుడు ఘోరమైన పాపాలు చేసినప్పటికీ అల్లాహ్ కరుణ పట్ల నిరాశ చెందనవసరం లేదు. అతను తన విశ్వాసాన్ని సరిదిద్దుకొని, అపమార్గాన్ని విడిచిపెట్టి, చిత్తశుద్ధితో పశ్చాత్తాపపడి, సత్యమార్గానికి అనుగుణంగా ఆచరిస్తే గతంలో చేసిన పాపాలన్నిటినీ అల్లాహ్ పుణ్యాలుగా మార్చేస్తాడు. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ إِلَّا مَن تَابَ وَءَامَنَ وَعَمِلَ عَمَلًا صَٰلِحًا فَأُوْلَٰٓئِكَ يُبَدِّلُ ٱللَّهُ سَيِّـَٔاتِهِمْ حَسَنَٰتٍ ۗ وَكَانَ ٱللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿٧٠﴾ ﴾ الفرقان:70

“పశ్చాత్తాపపడి, మరియు (ఇస్లాం ధర్మాన్ని) విశ్వసించి, సత్కార్యాలు చెయ్యటం ప్రారంభించే వాడి పాపాలను అల్లాహ్ పుణ్యాలుగా మారుస్తాడు. ఆయన క్షమించేవాడు, కరుణించేవాడూను.” (25,సూరతుల్ ఫుర్ఖాన్:70)

﴿ أُوْلَٰٓئِكَ ٱلَّذِينَ نَتَقَبَّلُ عَنۡهُمۡ أَحۡسَنَ مَا عَمِلُواْ وَنَتَجَاوَزُ عَن سَيِّـَٔاتِهِمۡ فِيٓ أَصۡحَٰبِ ٱلۡجَنَّةِۖ وَعۡدَ ٱلصِّدۡقِ ٱلَّذِي كَانُواْ يُوعَدُونَ ١٦ ﴾ الأحقاف:16

“ఇటువంటి వారి నుండి మేము వారు చేసిన మంచి కర్మలను స్వీకరిస్తాము, వారు చేసిన చెడుకర్మలను మన్నిస్తాము. వారికి చేస్తూ వచ్చిన సత్యవాగ్దానం ప్రకారం స్వర్గవాసులలో చేరిపోతారు.” (46,సూరతుల్ అహ్ఖాఫ్:16)

హ్జ్రత్ అబూ జర్రీన్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: “నిశ్చయంగా స్వర్గంలో చిట్టచివరిగా పోయే వ్యక్తి గురించి నాకు తెలుసు. అలాగే నరకం నుండి అందరికంటే చివరిగా బయటకు తీయబడే వ్యక్తి గురించి కూడా నాకు తెలుసు.”

ప్రళయ దినాన ఒక వ్యక్తిని తీసుకొనిరావటం జరుగుతుంది, అప్పుడు అతను చేసిన చిన్నచిన్న పాపాలన్నీ చూపించమని ఆదేశింపబడును.

తరువాత అతనితో “నీవు ఆ రోజు ఇవి అవీ (పాపాలు) చేసావు కదా! ఆ రోజు నీవు ఇవి అవీ (పాపాలు) చేసావు కదా!” అని అతని ముందు బహిర్గతం చేయబడటం జరుగుతుంది.

దానికతను: ‘అవునంటాడు’ వాటిని తిరస్కరించలేడు. ఎందుకంటే అతను చేసిన “ఘోర పాపాలు ఎక్కడ బహిర్గతం చేస్తారోననీ” లోలోపల భయపడుతూ ఉంటాడు.

అంతలో అతనికి “(చూపించబడిన) ప్రతి పాపానికి బదులుగా ఒక్కొక్క పుణ్యం లభిస్తుంది వెళ్ళు” అని చెప్పడం జరుగుతుంది.

https://teluguislam.net


అప్పుడతను: దాన్ని చూసి (అల్లాహ్ క్షమించి అతనికి పుణ్య వరాలను ప్రసాదించిన సంగతిని గమనించి) "ఓ ప్రభూ! నేనింకా కొన్ని (ఘోరపాపాలు) కూడా చేసాను. ఇక్కడ నాకు అవి చూపించబడ లేదే?" అంటాడు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ గారు: "నోటిలోని దవడలు కనిపించినట్లు ఫక్కున నవ్వారని" హదీసు ఉల్లేఖించిన వారు తెలిపారు. (ముస్లిం)

## 7–అవిశ్వాసులకు మరియు వంచకులకు విరుద్ధంగా సాక్షులను నిలబెట్టడము జరుగును.

అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ وَيَوْمَ نَبْعَثُ فِي كُلِّ أُمَّةٍ شَهِيدًا عَلَيْهِم مِّنْ أَنفُسِهِمْ ۖ وَجِئْنَا بِكَ شَهِيدًا عَلَىٰ هَٰؤُلَاءِ ۚ ﴾

(ప్రవక్తా!) "మేము ప్రతి సంఘంలో నుండి ఒక సాక్షిని లేపి నిలబెట్టే రోజును గురించి, ప్రవక్తా! వారిని హెచ్చరించు. ఆ సాక్షి తన సంఘానికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాడు. వారికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వటానికి మేము నిన్ను తీసుకొని వస్తాము." (16,సూరతున్ నహ్ల్: 89)

ప్రళయ దినాన ముహమ్మద్ﷺను మరియు ఆయన ప్రజలను అల్లాహ్ ప్రత్యేకించి ఇతర సమాజాలపై సాక్షులుగా నిలబెట్టుతాడు. కనుక ప్రవక్త ముహమ్మద్ﷺ ద్వారా ప్రవచించబడిన అనేక హదీసులున్నాయి.

హజ్రత్ అబీ సయీదుల్ ఖుద్రీ(రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: (ప్రళయ దినాన)

అల్లాహ్: "నూహ్(అలైహిస్సలాం)కు పిలుపునిస్తాడు."

అప్పుడు నూహ్(అలైహిస్సలాం): "నేను హాజరయ్యాను ప్రభూ! మేళ్ళన్నీ నీ చేతుల్లోనే ఉన్నాయి" అని అంటారు.

అప్పుడు అల్లాహ్: "నీవు సందేశాన్ని ప్రజలకు అందజేసావా?" అని ప్రశ్నిస్తాడు.

దానికి నూహ్عَلَيْهِ السَّلَام: "అవునంటారు."

ఆ తరువాత అల్లాహ్ ప్రజలతో కూడా ఇలా ప్రశ్నిస్తాడు: "మీకు సత్య సందేశం (నూహ్عَلَيْهِ السَّلَام) అందించారా?"

వారు జవాబుగా: "మా వద్దకు ఎలాంటి భయభక్తిని బోధించేవారు రాలేదు" అని నిరాకరిస్తారు.

తరువాత (అల్లాహ్ నూహ్عَلَيْهِ السَّلَامతో నీవు సందేశాన్ని అందించినట్లుగా) నీకు సాక్షి ఎవరున్నారు? అని ప్రశ్నిస్తాడు.

నూహ్عَلَيْهِ السَّلَام: "ముహమ్మద్ﷺ మరియు వారి ప్రజలే సాక్షి" అని సమాధానమిస్తారు.

అలా వారందరూ (నూహ్عَلَيْهِ السَّلَام మాటకు) సాక్షులుగా నిలబడుతారు. మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ కూడా (నూహ్عَلَيْهِ السَّلَام మాటకు) సాక్షిగా నిలబడుతారు.

తరువాత అల్లాహ్ సూక్తిని ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా పఠించారు:

﴿ فَكَيْفَ إِذَا جِئْنَا مِن كُلِّ أُمَّةٍ بِشَهِيدٍ وَجِئْنَا بِكَ عَلَىٰ هَٰؤُلَاءِ شَهِيدًا ﴿٤١﴾ ﴾ النساء: ٤١

"(ముహమ్మద్!) మేము (పరలోక న్యాయస్థానంలో) ప్రతి సమాజం నుండి ఒక సాక్షిని తెచ్చి, నిన్ను వారికి సాక్షిగా నిలబెట్టినప్పుడు వారు ఏంచేస్తారు."

(4,సూరతున్ నిసా: 41) (బుఖారీ)

https://teluguislam.net


## 3- మానవులు తమ జీవితాలకు విలువనివ్వకుండా గడిపినందుకు ప్రశ్నించబడుతారు.

అన్నిటికంటే కఠోరమైన ప్రశ్నలు అల్లాహ్‌ను విశ్వసించని వారికి మరియు అల్లాహ్‌కు ఇతరులను సాటిచేసి ఆరాధించిన వారికి వేయబడుతాయి. అదే విధంగా మనుషులు తమ కర్మల గురించి, వారికి ప్రసాదించిన అనుగ్రహాల గురించి, అలాగే కళ్ళూ, చెవులు, మనసు గురించి ప్రత్యేకంగా ప్రశ్నించబడుతారు.

### 1–తిరస్కారులు మరియు బహుదైవారాధకులు పశ్నించబడుతారు.

తిరస్కారులను మరియు బహుదైవారాధకులతో అల్లాహ్ ప్రశ్నిస్తాడు. అల్లాహ్‌ను ఆరాధిస్తూ సమాధుల వద్దకు పోయి ఆరాధించేవారిని లేదా ఇతర పెద్దలను అల్లాహ్‌కు సహవర్తులుగా నిలబెట్టి పూజించినవారిని, ఎందుకు అలా చేసారనీ? ప్రశ్నిస్తాడు. దాని గురించి ఖుర్ఆన్ గ్రంథంలో అనేక చోట్ల అల్లాహ్ తెలియజేసాడు:

﴿ وَقِيلَ لَهُمْ أَيْنَ مَا كُنتُمْ تَعْبُدُونَ ﴿٩٢﴾ مِن دُونِ اللَّهِ هَلْ يَنصُرُونَكُمْ أَوْ يَنتَصِرُونَ ﴿٩٣﴾ ﴾

“అల్లాహ్‌ను వదిలిపెట్టి మీరు ఆరాధించేవారు ఇప్పుడు ఎక్కడున్నారు? వారు మీకేమైనా సహాయం చేస్తున్నారా? లేదా తమను తాము రక్షించుకోగలరా.” (26,సూరతు షూరా: 92-93)

﴿ وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ أَيْنَ شُرَكَائِيَ الَّذِينَ كُنتُمْ تَزْعُمُونَ ﴿٦٢﴾ ﴾ القصص:62

ప్రళయ దినాన అల్లాహ్ వారిని (బహుదైవారాధకులను) పిలిచి “మీరు నా భాగస్వాములుగా భావించిన వారెక్కడున్నారు?” అని అంటాడు.

(28,సూరతు ఖసస్: 62)

https://teluguislam.net



## 2-ప్రళయ దినాన మానవులందరూ ఐదు ప్రశ్నలకు తప్పక సమాధానమివ్వాలి.

﴿ فَوَرَبِّكَ لَنَسْأَلَنَّهُمْ أَجْمَعِينَ ﴿٩٢﴾ عَمَّا كَانُوا يَعْمَلُونَ ﴿٩٣﴾ ﴾ الحجر:92-93

“నీ ప్రభువు సాక్షిగా! మేము తప్పకుండా వారందరినీ మీరేమిచేస్తూ ఉండేవారు? అని అడుగుతాము.” (15,సూరతుల్ హిజ్ర్: 92-93)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను మస్వూద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

لاَ تَزُولُ قَدَمُ ابْنِ آدَمَ يَوْمَ الْقِيَامَةِ مِنْ عِنْدِ رَبِّهِ حَتَّى يُسْأَلَ عَنْ خَمْسٍ عَنْ عُمُرِهِ فِيمَ أَفْنَاهُ وَعَنْ شَبَابِهِ فِيمَ أَبْلَاهُ وَمَالِهِ مِنْ أَيْنَ اكْتَسَبَهُ وَفِيمَ أَنْفَقَهُ وَمَاذَا عَمِلَ فِيمَا عَلِمَ. (الترغيب والترهيب)

“ప్రళయం నాడు మనిషి పాదాలు ఐదు ప్రశ్నలకు జవాబు ఇవ్వనంత వరకూ అల్లాహ్ ముందు నుంచి కదల లేవు: నీ జీవితం గురించి, దాన్ని ఎలా గడిపినావనీ. యుక్త వయస్సు గురించి, దాన్ని ఎలా జీవించావనీ. సంపద గురించి దాన్ని ఎలా సంపాదించావు మరియు దాన్ని ఎలా ఖర్చు పెట్టావనీ. చదువుకున్న జ్ఞానంగురించి, దానిపై ఎంతవరకూ ఆచరించావనీ.”

(సహీహ్ తర్గీబ్ వత్తర్హీబ్: 128)

హజ్రత్ అబూ బర్జతల్ అస్లమీﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ప్రళయం నాడు మనిషి పాదాలు నాలుగు ప్రశ్నలకు జవాబు ఇవ్వనంతవరకూ కదలలేవు:“నీ జీవితం గురించి, దాన్ని ఎలా గడిపినావనీ. జ్ఞానం గురించి, దానిపై ఎంతవరకూ ఆచరించావనీ. సంపద గురించి, దాన్ని ఎలా సంపాదించావు మరియు దాన్ని ఎలా ఖర్చు పెట్టావనీ. నీ శరీరం (అంగాల) గురించి, దాన్ని ఎలా వాడుకున్నావనీ (గడిపావనీ).”

(సహీహుల్ జామే: 7300)

https://teluguislam.net


హ|జత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయ దినాన ధనవంతులకంటే బీదవారుగా ఉన్న ముహాజిరీన్ (అల్లాహ్ మార్గంలో వలసపోయినవారు) నలభై సంవత్సరాలకు ముందు స్వర్గానికి పోతారు.'' (ముస్లిం)

## 3-అనుభవించిన అనుగ్రహాల పట్ల ప్రశ్నించబడుతారు.

﴿ وَإِن تَعُدُّواْ نِعۡمَتَ ٱللَّهِ لَا تُحۡصُوهَآۗ ﴾ ابراهيم:34

''అల్లాహ్ (ప్రసాదించిన) అనుగ్రహాలను లెక్కించదలచినట్లయితే వాటిని మీరు (ఎన్నటికీ) లెక్కించలేరు.'' (14,సూరతుల్ ఇబ్రాహీం :34)

హ|జత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

إِنَّ أَوَّلَ مَا يُسْأَلُ عَنْهُ يَوْمَ الْقِيَامَةِ يَعْنِي الْعَبْدَ مِنَ النَّعِيمِ أَنْ يُقَالَ لَهُ أَلَمْ نُصِحَّ لَكَ جِسْمَكَ وَنُرْوِيَكَ مِنَ الْمَاءِ الْبَارِدِ . (ترمذي)

''ప్రళయ దినాన మొట్టమొదట దాసునికి ప్రసాదించిన అనుగ్రహాల పట్ల విచారణ జరుగుతుంది. అతనితో ''నీకు నేను ఆరోగ్యాన్ని ప్రసాదించలేదా? నీకు చల్లని మంచి నీరు ప్రసాదించలేదా?'' అని అల్లాహ్ ప్రశ్నిస్తాడు.

(సహీహ్ తిర్మిజీ: 2674)

హ|జత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అబ్బాస్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: نِعْمَتَانِ مَغْبُونٌ فِيهِمَا كَثِيرٌ مِنَ النَّاسِ الصِّحَّةُ وَالْفَرَاغُ .(البخاري)

''రెండు అనుగ్రహాల పట్ల చాలా మంది ప్రజలు అమాయకంలో పడి ఉన్నారు. (దాని విలువను గ్రహించడం లేదు) ఒకటేమో ఆరోగ్యము. రెండవదేమో వారికి అందుబాటులో ఉన్న సమయం.'' (బుఖారీ)

https://teluguislam.net


హ్రజత్ ఇబ్ను మాలిక్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: (إِنَّ اللَّهَ لَيَرْضَى عَنِ الْعَبْدِ أَنْ يَأْكُلَ الْأَكْلَةَ فَيَحْمَدَهُ عَلَيْهَا أَوْ يَشْرَبَ الشَّرْبَةَ فَيَحْمَدَهُ عَلَيْهَا) "నిశ్చయంగా అల్లాహ్ ఆ దాసునిపట్ల చాలా సంతోషిస్తాడు. ఏ దాసుడయితే ఆహారం తినిన తరువాత అల్లాహ్‌ను **(అల్‌హమ్దు లిల్లాహ్** అని) స్తుతిస్తాడో, లేక ఏమైనా పానీయాన్ని త్రాగిన తరువాత అల్లాహ్‌ను **(అల్‌హమ్దు లిల్లాహ్** అని) స్తుతిస్తాడో" అని తెలిపారు. (ముస్లిం)

హ్రజత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: దాసుడు ప్రభువును కలిసినప్పుడు,

"ఓ ఫలాన వ్యక్తీ! నేను నీకు గౌరవాన్ని ప్రసాదించలేదా? నీకు సౌకర్యాలను ప్రసాదించలేదా? నీకు వివాహం చేయలేదా? నీకు ఒంటెలు, గుర్రాలు ప్రసాదించలేదా? నీకు (ప్రపంచ) రాజ్యాంగం ప్రసాదించి దానిపై (రాజపీఠంపై) కూర్చోపెట్టలేదా?" అని ప్రభువు ప్రశ్నిస్తాడు.

అతను: "అవునంటాడు."

"నీకు నన్ను కలిసే విషయం గుర్తు ఉన్నిందా?" అని ప్రభువు అడుగుతాడు.

అతను: 'లేదు' అని అంటాడు.

"అయితే నేను కూడా నీకు (ఈ రోజు) మరిచిపోతున్నాను, ఎలాగైతే నీవు నన్ను మరిచిపోయావో!" అని అల్లాహ్ అంటాడు.

తరువాత మరొక వ్యక్తి అల్లాహ్‌ను కలుస్తాడు. "ఓ ఫలాన వ్యక్తీ! నేను నీకు గౌరవాన్ని ప్రసాదించలేదా? నీకు సౌకర్యాలను ప్రసాదించలేదా? నీకు వివాహం చేయలేదా? నీకు ఒంటెలు, గుర్రాలు ప్రసాదించలేదా? నీకు (ప్రపంచ)రాజ్యాంగం ప్రసాదించి దానిపై (రాజపీఠంపై) కూర్చోపెట్టలేదా?" అని ప్రభువు ప్రశ్నిస్తాడు.

అతను: ‘‘అవునంటాడు.’’

‘‘నీకు నన్ను కలిసే విషయం గుర్తు ఉన్నిందా?’’ అని ప్రభువు అడుగుతాడు.

అతను: ‘లేదు’ అని అంటాడు.

‘‘అయితే నేను కూడా నిన్ను (ఈ రోజు) మరిచిపోతున్నాను, ఎలాగైతే నీవు నన్ను మరిచిపోయావో!’’ అని అల్లాహ్ అంటాడు.

తరువాత మూడోవ్యక్తి అల్లాహ్‌ను కలిసినప్పుడు అలాగే ప్రశ్నించబడుతాడు.

అప్పుడితను: ‘‘ఓ అల్లాహ్ నేను నిన్నూ, నీ గ్రంథాలను, నీ ప్రవక్తలను విశ్వసించాను, నేను నమాజును (సదా) పాటించాను, ఉపవాసాలను కూడా పాటించాను, దాన ధర్మాలు చేసాను, నా శక్తి మేరకు నీ నామాన్ని స్తుతించాను’’ అని సమాధానమిస్తాడు.

తరువాత అల్లాహ్: ‘‘ఇక నీవు చెప్పింది చాలు సుమా! నీ మాటలకు (విరుద్ధంగా) నేను సాక్షులను నిలబెడతాను’’ అని అంటాడు.

అంతలో ఆ వ్యక్తి: ‘‘నాకు వ్యతిరేకంగా సాక్ష్యం ఎవరిస్తారనే ఆలోచనలో పడగానే అల్లాహ్ అతనికి మాట్లాడనివ్వకుండా నోటిపై ముద్రవేస్తాడు. తరువాత అతని తొడను, అతని మాంసాన్ని, అతని ఎముకలను మాట్లాడమనీ ఆదేశిస్తాడు.’’

అప్పుడు ‘‘అతని తొడ, అతని మాంసము, అతని ఎముకలు అతడు చేసిన కర్మల (వాటితో జరిగిన కార్యాలన్నీ) గురించి’’ సాక్ష్యమిస్తాయి.

ఆ కారణంగా అతని వద్ద ఏ సాకూ మిగలదు. అలాంటి వాడే మునాఫిఖ్ (వంచకుడు) అలాంటి వ్యక్తే కదా అల్లాహ్ అయిష్టతకు గురికాబోయేది’’ అని తెలిపారు. (ముస్లిం )

## 4–చేసిన వాగ్దానాల గురించి ప్రశ్నించబడుతారు.

﴿ وَأَوۡفُواْ بِٱلۡعَهۡدِۖ إِنَّ ٱلۡعَهۡدَ كَانَ مَسۡـُٔولٗا ٣٤ ﴾ "చేసిన వాగ్దానాన్ని నెరవేర్చండి. వాగ్దానం గురించి మీరు తప్పనిసరిగా (అల్లాహ్ ముందు) సమాధానం చెప్పవలసి ఉంటుంది." (17,బనీ ఇస్రాయీల్:34)

﴿ وَأَوۡفُواْ بِعَهۡدِ ٱللَّهِ إِذَا عَٰهَدتُّمۡ وَلَا تَنقُضُواْ ٱلۡأَيۡمَٰنَ بَعۡدَ تَوۡكِيدِهَا وَقَدۡ جَعَلۡتُمُ ٱللَّهَ عَلَيۡكُمۡ كَفِيلًاۚ إِنَّ ٱللَّهَ يَعۡلَمُ مَا تَفۡعَلُونَ ٩١ ﴾ النحل:91

"మీరు అల్లాహ్ (పేరు)తో ఏదైనా వాగ్దానం చేసివుంటే ఆ వాగ్దానాన్ని నెరవేర్చండి. ప్రమాణాలను దృఢపరిచిన తరువాత భంగపరచకండి. (ఎందుకంటే) మీరు అల్లాహ్‌ను దానిపై సాక్షిగా నిలబెట్టారు. నిశ్చయంగా అల్లాహ్‌కు మీ చర్యల గురించి బాగా తెలుసు."(16,సూరతున్ నహ్ల్: 91)

﴿ وَلَقَدۡ كَانُواْ عَٰهَدُواْ ٱللَّهَ مِن قَبۡلُ لَا يُوَلُّونَ ٱلۡأَدۡبَٰرَۚ وَكَانَ عَهۡدُ ٱللَّهِ مَسۡـُٔولٗا ١٥ ﴾

"గతంలో వారు (యుద్ధం నుండి) పారిపోమనీ అల్లాహ్ సమక్షంలో ప్రమాణం చేసారు. అల్లాహ్ సమక్షంలో చేసిన ప్రమాణం గురించి (వారిని) తప్పక ప్రశ్నించటం జరుగుతుంది." (33,సూరతుల్ అహ్జాబ్: 15)

## 5–కళ్ళు, చెవులు, మనస్సు పట్ల విచారణ జరుగును.

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱجۡتَنِبُواْ كَثِيرٗا مِّنَ ٱلظَّنِّ إِنَّ بَعۡضَ ٱلظَّنِّ إِثۡمٞۖ وَلَا تَجَسَّسُواْ ﴾ حجرات:12

"ఓ విశ్వాసులారా! అతిగా అనుమానించటం మానివేయండి. కొన్ని అనుమానాలు పాపాలు అవుతాయి. గూఢచారులుగా వ్యవహరించకండి." (49,సూరతుల్ హుజురాత్: 12)

﴿ وَلَا تَقۡفُ مَا لَيۡسَ لَكَ بِهِۦ عِلۡمٌۚ إِنَّ ٱلسَّمۡعَ وَٱلۡبَصَرَ وَٱلۡفُؤَادَ كُلُّ أُوْلَٰٓئِكَ كَانَ عَنۡهُ مَسۡـُٔولٗا ٣٦ ﴾

“మీకు తెలియని విషయం వెంట పడకండీ. నిశ్చయంగా కళ్ళూ, చెవులూ, మనస్సూ అన్నింటి విషయంలోనూ విచారణ జరుగుతుంది. భూమిపై విర్రవీగుతూ నడవకండీ. మీరు భూమిని చీల్చనూ లేరు. పర్వతాల ఎత్తుకు చేరనూలేరు.”(17,బనీ ఇస్రాయీల్: 36)

హజ్రత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు: “అనుమానించకండీ, అనుమానాలకు దూరంగా ఉండండీ, అనుమానించడం మాటలన్నిటిలోకి అతి పెద్ద అబద్ధం. ఇతరుల రహస్యాల వెనుక పడకండీ. (అన్యాయమైన)దళారీలుగా వ్యవహరించకండీ. ఈర్ష్యకు దూరంగా ఉండండీ. కుళ్ళుబుద్ధిని పెంచుకోకండీ. ఇతరుల (తప్పులను తెలుసుకొనుటకు) వెనుక పడకండీ. పరస్పర సోదరభావనతో మసులుకోండి”

(బుఖారీ, ముస్లిం)

# ఏడవ అధ్యాయం

## ప్రళయ దినాన లెక్క తీసుకునే అనేక విధానాలు.

### 1-అవిశ్వాసులకు లెక్క తీసుకునే విధానం.

అవిశ్వాసుల నుండి చాలా కఠినంగా లెక్క తీసుకోవడము జరుగుతుంది. ప్రతి ఒక్క కార్యాన్ని గురించి అడగటం జరుగుతుంది. అల్లాహ్‌పై విశ్వాసం లేనందున వారు చేసిన మంచి కార్యాలు కూడా వ్యర్థమైపోతాయి. చివరికి వారు శాశ్వతమైన యాతనలకు గురి అవుతారు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَمَن يَرْتَدِدْ مِنكُمْ عَن دِينِهِۦ فَيَمُتْ وَهُوَ كَافِرٌ فَأُوْلَٰٓئِكَ حَبِطَتْ أَعْمَٰلُهُمْ فِى ٱلدُّنْيَا وَٱلْءَاخِرَةِ ۖ وَأُوْلَٰٓئِكَ أَصْحَٰبُ ٱلنَّارِ ۖ هُمْ فِيهَا خَٰلِدُونَ ﴿٢١٧﴾ ﴾ البقرة:217

“మీలో ఎవరైనా ఈ (సత్య) ధర్మాన్ని తిరస్కరించి చనిపోతే అతను చేసిన కర్మలన్నీ ఇహలోకంలోనూ పరలోకంలోనూ వృధా అయిపోతాయి. అలాంటి వారంతా నరకవాసులే. నరకంలోనే వారు శాశ్వతంగా ఉంటారు.”

(2,సూరతుల్ బఖరా: 217)

﴿ وَعَدَ ٱللَّهُ ٱلْمُنَٰفِقِينَ وَٱلْمُنَٰفِقَٰتِ وَٱلْكُفَّارَ نَارَ جَهَنَّمَ خَٰلِدِينَ فِيهَا ۚ هِىَ حَسْبُهُمْ ۚ وَلَعَنَهُمُ ٱللَّهُ ۖ وَلَهُمْ عَذَابٌ مُّقِيمٌ ﴿٦٨﴾ ﴾ التوبة:68

“కపటులైన పురుషులకూ, స్త్రీలకూ, అవిశ్వాసులకూ అల్లాహ్ నరకాగ్ని యొక్క వాగ్దానం చేసాడు. అందులో వారు కలకాలం పడిఉంటారు. అదే

https://teluguislam.net



వారికి తగిన శిక్ష. వారిపై అల్లాహ్ శాపం పడింది. మరియు వారి కొరకే శాశ్వతమైన శిక్ష ఉంది.'' (9,సూరతుత్ తౌబా: 68)

## 2-ప్రతి ఒక్కరికి లెక్కల పత్రాలు ఇవ్వబడుతాయి.

ప్రతి వ్యక్తికి తమ తమ లెక్కాచారాల పత్రాలు ప్రసాదించబడును. విశ్వాసుల పత్రాలు వారి కుడిచేతికి ప్రసాదించబడుతాయి. అప్పుడు వారందరూ సుఖసంతోషాలతో మురిసిపోతారు. మరియు అవిశ్వాసుల పత్రాలు వారి ఎడమ చేతికి ఇవ్వబడుతాయి. దాని వలన వారి దుఃఖాలు, బాధలు మరింత పెరిగిపోతాయి. కర్మల పత్రాలు కుడిచేతిలో ఇవ్వబడేవారి గురించి ఖుర్ఆన్ గ్రంథంలో అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ فَأَمَّا مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ بِيَمِينِهِۦ ﴿٧﴾ فَسَوْفَ يُحَاسَبُ حِسَابًا يَسِيرًا ﴿٨﴾ وَيَنقَلِبُ إِلَىٰٓ أَهْلِهِۦ مَسْرُورًا ﴿٩﴾ ﴾

''కర్మల పత్రం కుడిచేతికి ఇవ్వబడిన వ్యక్తినుండి తేలికపాటి లెక్క తీసుకోబడుతుంది. అప్పుడు అతను తెగ సంతోషపడుతూ తనవారి వైపునకు (బంధు మిత్రుల వద్దకు) మరలిపోతాడు.''(84,అల్ ఇన్షిఖాఖ్: 7-9)

﴿ فَأَمَّا مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ بِيَمِينِهِۦ فَيَقُولُ هَآؤُمُ ٱقْرَءُواْ كِتَٰبِيَهْ ﴿١٩﴾ إِنِّي ظَنَنتُ أَنِّي مُلَٰقٍ حِسَابِيَهْ ﴿٢٠﴾
فَهُوَ فِي عِيشَةٍ رَّاضِيَةٍ ﴿٢١﴾ فِي جَنَّةٍ عَالِيَةٍ ﴿٢٢﴾ قُطُوفُهَا دَانِيَةٌ ﴿٢٣﴾ كُلُواْ وَٱشْرَبُواْ هَنِيٓـَٔۢا بِمَآ أَسْلَفْتُمْ
فِي ٱلْأَيَّامِ ٱلْخَالِيَةِ ﴿٢٤﴾ ﴾ الحاقة:19-24

''ఎవరికైతే కర్మల పత్రాన్ని తమ కుడిచేతికి ఇవ్వబడుతుందో అతను (చదివి ఇతరులతో) ''ఇదిగో నా కర్మల పత్రం మీరంతా చదవండీ, నిశ్చయంగా నా లెక్కలు నాకు (సవ్యంగానే) లభిస్తాయనీ నేను విశ్వసించేవాణ్ణి'' అని అంటాడు. తరువాత అతను ఎంతో సంతోషమైన భోగభాగ్యాలనూ అనుభవిస్తాడు. అత్యున్నత స్వర్గవనాలలో ఉంటాడు. దానిలో పండ్లగుత్తులు అతి సమీపంలో (గుత్తులు చేతులకు సులభంగా అందినట్లు) ఉంటాయి.

మీరు హాయిగా తినండీ, త్రాగండీ, గత జీవితంలో మీరు చేసుకున్న పుణ్య కర్మలకు ప్రతిఫలంగా ప్రసాదించబడ్డాయి'' అని వారితో అనబడుతుంది.

(69,సూరతుల్ హాఖ్ఖహ్: 19-24)

ఎవరికైతే కర్మల పత్రాన్ని ఎడమ చేతికి ఇవ్వబడుతుందో వారి బాధల గురించి అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ وَأَمَّا مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ بِشِمَالِهِۦ فَيَقُولُ يَٰلَيْتَنِي لَمْ أُوتَ كِتَٰبِيَهْ ﴿٢٥﴾ وَلَمْ أَدْرِ مَا حِسَابِيَهْ ﴿٢٦﴾ يَٰلَيْتَهَا كَانَتِ ٱلْقَاضِيَةَ
﴿٢٧﴾ مَآ أَغْنَىٰ عَنِّي مَالِيَهْ ﴿٢٨﴾ هَلَكَ عَنِّي سُلْطَٰنِيَهْ ﴿٢٩﴾ خُذُوهُ فَغُلُّوهُ ﴿٣٠﴾ ثُمَّ ٱلْجَحِيمَ صَلُّوهُ ﴿٣١﴾ ﴾ الحاقة:25-31

''ఎవరికైతే కర్మల పత్రాన్ని తన ఎడమ చేతికి ఇవ్వబడుతుందో, అతను (చదివి ఇలా వాపోతాడు) అయ్యో! ''నా కర్మల పత్రం నాకు అసలు ఇవ్వకుండా ఉంటే ఎంత బాగుండేది! నా లెక్కేమిటో నాకు తెలియకుండా ఉంటే ఎంత బాగుండేది! నాకొచ్చిన (తొలి) చావే శాశ్వత మరణమై ఉంటే ఎంత బాగుండేది! ఈ రోజు నా సిరిసంపదలు ఏ మాత్రం పనికి రాలేదే! నా అధికారమంతా అంతరించిపోయిందే'' అని అంటాడు. (తరువాత ఇలా ఆజ్ఞాపించబడుతుంది) అతనిని పట్టుకోండి, అతని (మెడకు) గుదిబండ కట్టండి. తరువాత అతనిని నరకంలోకి విసరివేయండి''

(69,సూరతుల్ హాఖ్ఖహ్: 25-31)

## 2-విశ్వాసుల నుండి లెక్క తీసుకునే కొన్ని విధానాలు.

1-మొట్టమొదట విధిగావించబడిన నమాజు విచారణ.

హ్జ్రత్ అబూ హురైరా‌رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

إِنَّ أَوَّلَ مَا يُحَاسَبُ بِهِ الْعَبْدُ يَوْمَ الْقِيَامَةِ مِنْ عَمَلِهِ صَلَاتُهُ فَإِنْ صَلُحَتْ فَقَدْ أَفْلَحَ وَأَنْجَحَ وَإِنْ فَسَدَتْ فَقَدْ خَابَ وَخَسِرَ فَإِنِ انْتَقَصَ مِنْ فَرِيضَتِهِ شَيْءٌ قَالَ الرَّبُّ عَزَّ وَجَلَّ انْظُرُوا هَلْ لِعَبْدِي مِنْ تَطَوُّعٍ فَيُكَمَّلَ بِهَا مَا انْتَقَصَ مِنَ الْفَرِيضَةِ ثُمَّ يَكُونُ سَائِرُ عَمَلِهِ عَلَى ذَلِكَ.(ترمذي)

“ప్రళయ దినాన మనిషి అన్నిటికంటే ముందు ప్రశ్నించబడేది అతను విధిగా చేయవలసిన నమాజు గురించి. అతను నమాజు సవ్యంగా ఆచరించి ఉంటే సాఫల్యాన్ని, విజయాన్ని పొందుతాడు. ఒకవేళ నమాజు సవ్యంగా లేదంటే అవమాన పాలవుతాడు, నష్టపోతాడు. కొందరు (నమాజులను ఆచరించువారే! కాని విధిగాఉన్న కొన్ని) నమాజులను (చదవని కారణంగా) కొరత చేసిఉంటే, ప్రళయ దినాన అల్లాహ్ ఇలా అంటాడు: “నా దాసుడు నఫిల్ (ఆదనపు) నమాజు ఏమైనా చదివి ఉంటే వాటి ద్వారా విధిగావించ బడిన నమాజుల కొరతను పూర్తి చేయండి” అని ఆజ్ఞాపిస్తాడు. అలా (విశ్వాసులుగా ఉన్న) వారి (ఇతర) కర్మల పట్లా ఇదే విధంగా లెక్క తీసుకోవడం జరుగుతుంది.”

(తిర్మిజీ, నసాయి, అబూదావూద్, సహీహుల్ జామే: 2016)

హజ్రత్ అబూ హురైరా(రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

إِنَّ أَوَّلَ مَا يُحَاسَبُ النَّاسُ بِهِ يَوْمَ الْقِيَامَةِ مِنْ أَعْمَالِهِمُ الصَّلَاةُ قَالَ يَقُولُ رَبُّنَا جَلَّ وَعَزَّ لِمَلَائِكَتِهِ وَهُوَ أَعْلَمُ انْظُرُوا فِي صَلَاةِ عَبْدِي أَتَمَّهَا أَمْ نَقَصَهَا فَإِنْ كَانَتْ تَامَّةً كُتِبَتْ لَهُ تَامَّةً وَإِنْ كَانَ انْتَقَصَ مِنْهَا شَيْئًا قَالَ انْظُرُوا هَلْ لِعَبْدِي مِنْ تَطَوُّعٍ فَإِنْ كَانَ لَهُ تَطَوُّعٌ قَالَ أَتِمُّوا لِعَبْدِي فَرِيضَتَهُ مِنْ تَطَوُّعِهِ ثُمَّ تُؤْخَذُ الْأَعْمَالُ عَلَى ذَلِكُمْ. (أبوداود)

“నిశ్చయంగా ప్రళయ దినాన అన్నిటికంటే ముందు మనిషి (విధిగా) ఆచరించవలసిన నమాజు గురించి లెక్క తీసుకోవడం జరుగుతుంది. అల్లాహ్ (ప్రళయ దినాన) తన దూతలను ఇలా ఆజ్ఞాపిస్తాడు: “నా దాసుని

https://teluguislam.net


నమాజు చూడండి. అతను దానిని పూర్తిగా ఆచరించాడా, లేక తక్కువ చేసాడా? అతను (విధిగావించబడిన నమాజు) పూర్తిగా ఆచరించి ఉంటే, నమాజు (విధిని) పూర్తిగా నెరవేర్చాడని వ్రాయండి. ఒకవేళ ఏమైన (విధిగాఉన్న నమాజు) కొరత చేసిఉంటే, నా దాసుడు ఏమైన నఫిల్ (అదనపు) నమాజు చదివి ఉన్నాడా చూడండి'' అని అంటాడు. అతను నఫిల్ నమాజు ఆచరించి ఉంటే, వాటి ద్వారా విధిగావించబడిన నమాజుల కొరతను పూర్తి చెయ్యండనీ' అల్లాహ్ ఆజ్ఞాపిస్తాడు. ఇదే విధంగా (విశ్వాసులుగా ఉన్న) వారి కర్మలన్నిటికి లెక్క తీసుకోవడం జరుగుతంది.''

(అబూదావూద్, సహీహుల్ జామే: 2568)

## 2–పేరు ప్రఖ్యాతులకై చేసే పుణ్యాలు.

హ్రజత్ అబూ హురైరా(ర) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు: ''ప్రళయ దినాన తీర్పు చేయుటకై అల్లాహ్ ప్రజల వద్దకు వచ్చినప్పుడు ప్రజలందరూ మోకాళ్ళపై నిలబడి ఉంటారు.

అందరికంటే ముందు: ''ఖుర్ఆన్ గ్రంథం చదువుకున్న వ్యక్తిని, జిహాద్ చేస్తూ, అల్లాహ్ మార్గంలో చంపబడిన వ్యక్తిని, అధికంగా డబ్బుగల వ్యక్తిని (ధర్మదాతను) అల్లాహ్ సమక్షంలో పిలువడం జరుగుతుంది.

(ఖుర్ఆన్ గ్రంథం) చదువుకున్న వ్యక్తిని అల్లాహ్ ఇలా ప్రశ్నిస్తాడు:

''నా ప్రవక్తపై అవతరింపజేసిన (ఖుర్ఆన్ గ్రంథాన్ని) దాన్ని నీకు నేను నేర్పించలేదా?''

అతను: 'అవును ప్రభూ!' అని సమాధానమిస్తాడు.

నీవు చదువుకున్న దాని ప్రకారం ''ఎంతవరకు ఆచరించావనీ'' అల్లాహ్ తిరిగి ప్రశ్నిస్తాడు.

అప్పుడు అతను: "నేను రాత్రింబవళ్ళు ఆరాధనలు చేసానని" సమాధానమిస్తాడు.

అంతలో అల్లాహ్: "కాదు, నీవు అబద్ధాన్ని పలుకుతున్నావని" అంటాడు.

తరువాత అల్లాహ్ దూతలు కూడా "నీవు అబద్ధాన్నే పలుకుతున్నావని" అంటారు.

తరువాత అతనితో: **"నీవు ఆచరించింది (పేరు ప్రతిష్టలకు) అబ్బో ఫలాన వ్యక్తి బలే చదివేవాడని అనిపించుకోవుటకై ఆచరించావు, అలాగే నీవు అనిపించుకున్నావు"** అని అల్లాహ్ అంటాడు.

తరువాత **ఎక్కువగా డబ్బుగల వ్యక్తి (ధర్మదాత)ని** పిలిచి, అల్లాహ్ ఇలా ప్రశ్నిస్తాడు: "నేను నీకు ధనాన్ని అమితంగా ప్రసాదించలేదా? నీకు నీ అవసరాలకై ఎవరి దగ్గర అడుక్కోకుండా చేసాను కదా?"

అతను: "అవును ప్రభూ!" అని అంటాడు.

అయితే నేను ప్రసాదించిన దానిని "(ధనాన్ని) నీవు ఎలా ఖర్చు చేసావని" అల్లాహ్ ప్రశ్నిస్తాడు.

అప్పుడు అతను: "నేను (ఆ ధనంలో నుంచి) బంధుమిత్రుల హక్కులను చెల్లించాను మరియు (అనేక) దాన ధర్మాలు చేసాను" అని అంటాడు.

అంతలో అల్లాహ్: "కాదు, నీవు అబద్ధాన్ని పలుకుతున్నావని" నిరాకరిస్తాడు.

తరువాత అల్లాహ్ దూతలు కూడా "నీవు అబద్ధాన్నే పలుకుతున్నావని" అంటారు.

తరువాత అతనితో: **"నీవు దానం చేసింది (పేరు ప్రతిష్టలకు) అబ్బో ఫలాన వ్యక్తి ధర్మదాత అనిపించుకోవుటకై చేసావు, అలాగే నీవు అనిపించుకునే సావు"** అని అల్లాహ్ అంటాడు.

https://teluguislam.net


తరువాత **జిహాద్ చేస్తూ అల్లాహ్ మార్గంలో చంపబడిన వ్యక్తిని** పిలిచి: "ఎలా (ఎవరికోసం) నీవు చంపబడ్డావు?" అని అల్లాహ్ ప్రశ్నిస్తాడు.

అతను "నీ మార్గంలో యుద్ధం చేయుటకై నన్ను ఆజ్ఞాపించబడింది. అందువలన నేను నీ మార్గంలో యుద్ధం చేస్తూ ఉండగా చంపబడ్డాను" అని అంటాడు.

అంతలో: "కాదు, నీవు అబద్దాన్ని పలుకుతున్నావనీ" అల్లాహ్ నిరాకరిస్తాడు.

తరువాత అల్లాహ్ దూతలు కూడా "నీవు అబద్దాన్నే పలుకుతున్నావనీ" అంటారు.

తరువాత అతనితో: **"నీవు (నా మార్గంలో) పోరాడింది (పేరు ప్రతిష్టలకు) అబ్బో ఫలాన వ్యక్తి యుద్ధవీరుడనీ అనిపించుకోవుటకై పోరాడావు, అలాగే నీవు అనిపించుకున్నావు"** అని అల్లాహ్ అంటాడు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ నా (అబూహురైరా) మోకాళ్ళపై తట్టి ఇలా ప్రవచించారు: "ఓ అబూహురైరా! సర్వసృష్టిలో అందరికంటే ముందు ఇలాంటి మూడు (గుణాల) వ్యక్తులే ప్రళయ దినాన నరక యాతనకు గురికాబోయేది." (తిర్మిజీ, హాకిమ్, ముస్లిం)

ఈ హదీసును హజ్రత్ ముఆవియా رضي الله عنه గారికి వినిపించినప్పుడు ఆయన ఇలా అన్నారు. **'అలాంటి వ్యక్తులతోనే ఇలా జరిగితే ఇక మా వంటి మనుషుల గతి ఏమవ్వాలీ? అని విలపించారు.** ఆ ఏడ్పు (తీవ్రత)ను చూసి ఇక వారు (ఏడ్చి ఏడ్చి) చనిపోతారేమోననీ మేము అనుకున్నాము. ఆ వ్యక్తి ఎంత భయంకరమైన విషయంతో వచ్చాడని మేము అనుకున్నాము. తరువాత హజ్రత్ ముఆవియ رضي الله عنه స్పృహలోకి వచ్చి తమ ముఖముపై మసా

చేసుకొని అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తﷺ చెప్పింది ముమ్మాటికి నిజమేననీ ఖుర్ఆన్ సూక్తిని ఇలా వినిపించారు:

﴿ مَن كَانَ يُرِيدُ ٱلْحَيَوٰةَ ٱلدُّنْيَا وَزِينَتَهَا نُوَفِّ إِلَيْهِمْ أَعْمَٰلَهُمْ فِيهَا وَهُمْ فِيهَا لَا يُبْخَسُونَ ﴿١٥﴾ أُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ لَيْسَ لَهُمْ فِى ٱلْءَاخِرَةِ إِلَّا ٱلنَّارُ ۖ وَحَبِطَ مَا صَنَعُوا۟ فِيهَا وَبَٰطِلٌ مَّا كَانُوا۟ يَعْمَلُونَ ﴿١٦﴾ ﴾ هود:15-16

''కేవలం ఈ ప్రాపంచిక జీవితాన్ని దాని ఆకర్షకాలనూ (తళుకు బెళుకులను) కోరుకునేవారికి వారి కర్మల ప్రతిఫలాన్ని ఇక్కడే ఇచ్చేస్తాము. అందులో వారికి ఎలాంటి కొరతా చేయము. అయితే పరలోకంలో అటువంటి వారికి అగ్నితప్ప మరేమి ఉండదు. వారు (ప్రపంచంలో) చేసినదంతా (మేలు) నిరర్థకమైపోతుంది. మరియు వారు చేస్తున్న కర్మలన్ని వ్యర్థమైపోతాయి.''

(11,సూరతుల్ హూద్:15-16) (తిర్మిజీ, హాకిమ్, సహీహుల్ జామే: 1713)

## 3-మానవులు చేసిన పాపాలు చూపించబడుతాయి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్రదియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్తుండగా నేను ఇలా విన్నాను:

''అల్లాహ్ విశ్వాసిని తన దగ్గరకు చేర్చుకుంటాడు. అతనిని (ఎవరూ చూడకుండా తన దగ్గర) దాచుకుంటాడు. తరువాత అల్లాహ్: ''నీవు ఈ ఈ పాపాలు చేసావు కదా! నీకు తెలుసా? నీవు ఈ పాపాలు చేసావు కదా! నీకు తెలుసా?'' అని అడుగుతాడు.

అతను: ''అవును ప్రభూ!' ఆ పాపాలు నేను చేసినవే'' అని అంగీకరిస్తాడు. ఇంకా తనకు చావు తప్పదేమోననీ లోలోనే అనుకుంటూ ఉంటాడు.

అంతలో అల్లాహ్: ''ఆ పాపాలన్నిటినీ భూలోకంలో (ఇతరులకు తెలియకుండా) నేను దాచాను. ఈ రోజు వాటినన్నిటిని క్షమించాననీ'' అంటాడు.

https://teluguislam.net


తరువాత అతనికి పుణ్యాల పుస్తకాన్ని ప్రసాదిస్తాడు.

అదే గనుక అవిశ్వాసులు మరియు వంచకులు అయితే, వారిని సర్వసృష్టి ముందర పిలవడం జరుగుతుంది. (అల్లాహ్ వారి గురించి ఇలా తెలియజేసాడు:) ﴿ٱلَّذِينَ كَذَبُوا۟ عَلَىٰ رَبِّهِمْ ۚ أَلَا لَعْنَةُ ٱللَّهِ عَلَى ٱلظَّـٰلِمِينَ ١٨﴾

"తమ ప్రభువుకు అబద్ధాన్ని అంటగట్టిన దుర్మార్గుల మీద అల్లాహ్ శాపం విరుచుకుపడుతుంది." (11,సూరతుల్ హూద్: 18, బుఖారీ, ముస్లిం)

## 4-ప్రజలను అల్లాహ్ నిందిస్తాడు.

హజ్రత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: అల్లాహ్ ప్రళయ దినాన (దాసునికి)

"ఓ ఆదం పుత్రుడా! నేను అస్వస్థతలో ఉన్నప్పుడు నీవు నన్ను పరామర్శించలేదే?" అని ప్రశ్నిస్తాడు.

అప్పుడు (దాసుడు) "ఓ నా ప్రభూ! నేను నిన్ను పరామర్శించడమేమిటి? నీవే సర్వలోకాలకు ప్రభువు కదా!" అని అంటాడు.

తరువాత అల్లాహ్ "నీకు గుర్తులేదా! నా ఫలాన దాసుడు అనారోగ్యంతో ఉంటే నీవు పరామర్శకు అతని వద్దకు పోలేదే. ఏం నీకు తెలీదా! అతన్ని నీవు పరామర్శించినట్లయితే నన్ను అక్కడ నీవు పొందేవాడివి కదా!" అని అంటాడు.

ఓ ఆదం పుత్రుడా! 'నేను నీ వద్దకు అన్నానికై వచ్చాను. కాని నీవు నాకు అన్నం పెట్టలేదే?" అని అల్లాహ్ ప్రశ్నిస్తాడు.

అప్పుడు (దాసుడు) "ఓ నా ప్రభూ! నేను నీకు అన్నంపెట్టేదేమిటి? నీవే సర్వలోకాలకు ప్రభువు కదా!" అని అంటాడు.

https://teluguislam.net


తరువాత అల్లాహ్ "నీకు గుర్తులేదా! నా ఫలాన దాసుడు అన్నం పెట్టమని అడిగినప్పుడు నీవు అతనికి అన్నం పెట్టలేదే. ఏం నీకు తెలీదా! అతనికి నీవు అన్నం పెట్టిఉంటే నీవు దానిని నా దగ్గర (పుణ్యాన్ని) పొందేవాడివి కదా?" అని అంటాడు.

ఓ ఆదం పుత్రుడా! "నేను నీ వద్దకు నీళ్ళు త్రాగటానికి వచ్చాను. కాని నీవు నాకు నీళ్ళని త్రాగించలేదే?" అని అల్లాహ్ ప్రశ్నిస్తాడు.

అప్పుడు(దాసుడు) "ఓ నా ప్రభూ! నేను నీకు నీళ్ళని త్రాగించడమేమిటి? నీవే సర్వలోకాలకు ప్రభువు కదా!' అని అంటాడు.

తరువాత అల్లాహ్: "నీకు గుర్తులేదా! నా ఫలాన దాసుడు నీళ్ళు త్రాగించమని వచ్చినప్పుడు నీవు అతనికి త్రాగించలేదే! ఏం నీకు తెలీదా! అతన్ని నీవు నీళ్ళు త్రాగించి ఉంటే నీవు దానిని నా దగ్గర (పుణ్యాన్ని) పొందేవాడివి కదా?" అని అంటాడు. (ముస్లిం)

## 3-ప్రళయ దినాన కర్మలు బరువు వేసే త్రాసు స్థాపించబడుతుంది.

త్రాసు గురించి అల్లాహ్ ఖుర్‌ఆన్ గ్రంథంలో ఇలా సెలవిచ్చాడు:

﴿ وَنَضَعُ ٱلْمَوَٰزِينَ ٱلْقِسْطَ لِيَوْمِ ٱلْقِيَٰمَةِ فَلَا تُظْلَمُ نَفْسٌ شَيْـًٔا ۖ وَإِن كَانَ مِثْقَالَ حَبَّةٍ مِّنْ خَرْدَلٍ أَتَيْنَا بِهَا ۗ وَكَفَىٰ بِنَا حَٰسِبِينَ ﴿٤٧﴾ ﴾ الأنبياء: 47

"ప్రళయ దినాన కచ్చితంగా తూచేటటువంటి తరాజులను మేము ఏర్పాటు చేస్తాము. ఆ తర్వాత ఎవరిపై కూడా రవ్వంత అన్యాయం జరగదు. ఎవరైనా ఒక ఆవగింజకు సమానమైన అన్యాయం చేసిఉన్నా దాన్ని కూడా మేము ముందుకు తీసుకొస్తాము. లెక్క తీసుకొనుటకు మేమే చాలు."

(21,సూరతుల్ అంబియా: 47)

https://teluguislam.net


హజ్రత్ ఇమామ్ ఖుర్తబీ (رحمة الله عليه) ఇలా ప్రవచించారు: ‘‘లెక్కలు తీసుకున్న తరువాత కర్మలను తూకం వేస్తారు. వారి పుణ్యాల బరువుకు తగ్గట్టుగా ప్రతిఫలం కూడా ఉంటుంది. అందుకనే లెక్కలు తీసుకున్న తరువాత కర్మలు తూయబడును. తరువాత వాటి ఆధారంగా మానవులకు (అంతస్తుల) ప్రతిఫలం ప్రసాదించడం జరుగుతుంది.

(తజ్కిరతుల్ ఖుర్తుబి: 309)

హజ్రత్ సల్మాన్ ఫార్సీ(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా ప్రవచించారు: ‘‘ప్రళయ దినాన త్రాసులో (కర్మలు) తూకం వేయబడును. ఆ త్రాసు భూమ్యాకాశాలను తూకం వేసేటంత విశాలంగా ఉంటుంది.[9]

ఓ ప్రభూ! ‘‘దీనిలో ఎవరినీ తూకం వేస్తారు?’’ అని అల్లాహ్ దూతలు ప్రశ్నించారు.

దానికి అల్లాహ్: ‘‘నా సృష్టిలో నేను తలచుకున్నవారందరినీ’’ అని అన్నాడు.

అప్పుడు అల్లాహ్ దూతలు: **సుబ్హానక!** మేము నీకు ఎంతగా ఆరాధించాలో అంతగా ఆరాధించ లేదే!’’ అని అంటారు.(హాకిమ్, అస్ సహీహా: 941)

---

[9] **గమనిక:** కొందరు త్రాసు అనగా ‘‘అల్లాహ్ న్యాయాన్ని స్థాపిస్తాడే తప్ప త్రాసు రూపాంతరము ఉండదనీ భావించారు’’. అలా భావించడం సరికాదు. నిజమైన విషయం ఏమంటే! అల్లాహ్ సాక్ష్యాత్తు త్రాసును నిలబెట్టుతాడు. ఇలా మనం విశ్వసించడం వల్ల ఖుర్ఆన్, హదీసులలో ప్రచురించబడిఉన్న నిజమైన వాక్యాలకు అనుగుణమైన విశ్వాసం అవుతుంది. కనుక విశ్వాసులందరూ ఆ త్రాసును తప్పక విశ్వసించాలి. మరియు ప్రళయ దినాన దానిలో కర్మలు తూయబడుతాయనీ, దానికి రెండు తూకం వేసే పళ్ళెములు ఒక సరిసమానం చేసే ముళ్ళు కూడా ఉందనీ విశ్వసించాలి. ఇంకా దానిలో కర్మలు తూకం వేస్తే పైకీ క్రిందికి ఆ పళ్ళెములు వంగుతాయనీ కూడా విశ్వసించాలి. ఇదే ‘అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్’ విశ్వాసం.

https://teluguislam.net


# 4-ఎలాంటి కర్మలను త్రాసులో తూకం వేస్తారు?

హజ్రత్ అబూ హురైరా ﷛ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు:

كَلِمَتَانِ خَفِيفَتَانِ عَلَى اللِّسَانِ ثَقِيلَتَانِ فِي الْمِيزَانِ حَبِيبَتَانِ إِلَى الرَّحْمَنِ **سُبْحَانَ اللَّهِ وَبِحَمْدِهِ سُبْحَانَ اللَّهِ الْعَظِيمِ.** (بخاري ومسلم)

''రెండు వాక్యాలు పలకటానికి చాలా తేలికైనవి, కాని **అవి త్రాసులో చాలా బరువైనవి,** కరుణామయునికి ఎంతో ప్రియమైనవి. అవి, **'సుబ్‌హానల్లాహి వబిహమ్‌దిహి, సుబ్‌హానల్లాహిల్ అజీమ్.''** (బుఖారీ,ముస్లిం)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ ﷛ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయ దినాన ప్రజలందరి ముందు నా ఉమ్మత్‌కు చెందిన ఒక వ్యక్తిని కేకలు పెట్టి పిలువడం జరుగుతుంది. తరువాత అతని ముందు తొంభైతొమ్మిది (కర్మల) పత్రాలను తెరిచి పరుస్తారు. ప్రతి పత్రం అతను చూడగలిగినంత దూరం వరకూ (పెద్దదిగా) ఉంటుంది.''

తరువాత అల్లాహ్ అతనితో: ''దీని (పాపాల పత్రాల)లో నీవు చేయని (విషయాలు) ఏమైనా ఉన్నాయనీ చెప్పగలవా?'' అని ప్రశ్నిస్తాడు.

అతను: ''లేదు నా ప్రభూ!'' అని అంటాడు.

మరలా అల్లాహ్ అతనితో: ''వాటిని జాగ్రత్తగా రాసేవారు (మున్కర్ నకీర్) నీపై (నీ పత్రాలలో) అన్యాయంగా ఏమైనా రాసారా!'' అని ప్రశ్నిస్తాడు.

తరువాత అతనితో: ''నీ వద్ద వాటికి (ఆ పాపాల పత్రాలకు) బదులు పుణ్యాలేమైనా ఉన్నాయా?'' అని అల్లాహ్ ప్రశ్నిస్తాడు.

https://teluguislam.net


అప్పుడు అతను: లోలోన భయపడుతూ ''నా వద్ద (పుణ్యాలు) లేవు'' అని అంటాడు.

ఆ తరువాత అల్లాహ్ అతనితో: ''ఎందుకు లేవు మా వద్ద నీపుణ్యం ఒకటుంది. ఈ రోజు మేము ఎవరికీ అన్యాయం చెయ్యబోము'' అని అల్లాహ్ (షహాదత్) **أَشْهَدُ أَنْ لا إِلَهَ إلاَّ اللَّهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْـدُهُ وَرَسُـولُهُ** **''అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్, వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు''** పత్రాన్ని అతనికి ప్రసాదిస్తాడు.

అతను: (దాన్ని చూసి) ''ఓ అల్లాహ్ ఈ ఒక్క పత్రం అన్ని (పాపాల) పత్రాలకు సరిసమానమవుతుందా?'' అని ఆశ్చర్యపడుతూ అంటాడు.

తరువాత అల్లాహ్: ''ఈ రోజు నీకు ఎలాంటి అన్యాయం జరగదనీ'' అంటాడు.

తరువాత ''(అతని పాపాల) పత్రాలన్ని ఒక పళ్లెంలో వేస్తారు. మరియు **'షహాదత్ పత్రం'** మరొక పళ్లెంలో వేస్తారు. ఆ (పాపాల) పత్రాలన్ని తేలికైపోతాయి. **షహాదత్ పత్రం** (అన్ని పత్రాలపై) బరువైపోతుంది. (ఎందుకంటే) **అల్లాహ్ పేరు కంటే (ఎక్కువ) ఏదీ బరువు ఉండదు.''**

(తిర్మిజీ హాకిమ్, సహీహ్ ఇబ్నుమాజ: 3469)

హజ్రత్ అబూ దర్దా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: **مَا مِنْ شَيْءٍ يُوضَعُ فِي الْمِيزَانِ أَثْقَلُ مِنْ حُـسْنِ الْخُلُـقِ** ''ప్రళయం రోజున త్రాసులో తూకం చేసినప్పుడు ఉత్తమ గుణాలకంటే ఎక్కువ బరువు ఏ విషయము ఉండదు.'' (ఇబ్నుమాజ, తిర్మిజీ, హాకిమ్)

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం రోజు ఒక లావుగా బలసిన వ్యక్తి వస్తాడు.

https://teluguislam.net



అయినా అతను (త్రాసులో) దోమ రెక్కకు సమానం కూడా బరువు ఉండడు. తరువాత ఖుర్‌ఆన్ సూక్తిని ఇలా పఠించారు:

﴿فَلَا نُقِيمُ لَهُمْ يَوْمَ الْقِيَٰمَةِ وَزْنًا ﴿١٠٥﴾﴾ "ప్రళయం రోజున మేము వారిని ఏ మాత్రము బరువుగా నిలబెట్టము."(18,సూరతుల్ కహఫ్:105) (బుఖారీ)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ﷺ కథనం; "ఒక రోజు నేను ప్రవక్త ముహమ్మద్ﷺ కొరకు మిస్వాక్ చెట్టు నుండి మిస్వాక్‌ను తెంపుకొనే టప్పుడు క్రిందకు (నేలపై) పడిపోయేటట్టు గాలి వీచింది. ఆ (పరిస్థితిని చూసి) ప్రజలు నవ్వినారు. మీరు ఎందుకు నవ్వుతున్నారనీ? ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రశ్నించారు. దానికి వారందరూ: ఓ అల్లాహ్ ప్రవక్తా! "ఆయన కాళ్ళు సన్నగా ఉన్నందువలన" అని సమాధానమిచ్చారు. ఆ తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో, అతని సాక్షిగా! **ప్రళయ దినాన త్రాసులో ఆయన కాళ్ళు ఉహద్ కొండకంటే ఎక్కువ బరువు ఉంటాయి.**"

(అహ్మద్,ఇర్వావుల్ గలీల్:65)

హజ్రత్ అబూ మాలిక్ అల్ అష్‌అరీﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

الطُّهُورُ شَطْرُ الْإِيمَانِ **وَالْحَمْدُ لِلَّهِ** تَمْلَأُ الْمِيزَانَ **وَسُبْحَانَ اللَّهِ وَالْحَمْدُ لِلَّهِ** تَمْلَآنِ أَوْ تَمْلَأُ مَا بَيْنَ السَّمَاوَاتِ وَالْأَرْضِ. (مسلم)

"పరిశుభ్రత విశ్వాసానికి ఒక షరతు. **అల్ హమ్‌దులిల్లాహ్** (అనే పదాలు) త్రాసులో నిండిపోతాయి. **సుబ్‌హానల్లాహి, వల్ హమ్‌దు లిల్లాహి** (అనే పదాలు) భూమ్యాకాశాల మధ్యలో ఉన్న (స్థలమంతా) నిండిపోతాయి."

(ముస్లిం)

https://teluguislam.net



హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

مَنِ احْتَبَسَ فَرَسًا فِي سَبِيلِ اللَّهِ إِيمَانًا بِاللَّهِ وَتَصْدِيقًا لِمَوْعُودِهِ كَانَ شِبَعُهُ وَرِيُّهُ وَبَوْلُهُ وَرَوْثُهُ حَسَنَاتٍ فِي مِيزَانِهِ يَوْمَ الْقِيَامَةِ. (بخاري)

"ఎవరైనా అల్లాహ్‌ను విశ్వసిస్తూ, అతని వాగ్దానాన్ని ధృవీకరిస్తూ, తన గుర్రానికి (ధర్మ పోరాటానికై ఎల్లప్పుడు) సిద్ధంగా ఉంచినట్లయితే, ఆ గుర్రానికి అతను మేత పెట్టినందుకు, నీరు త్రాగించినందుకు, (ఆ గుర్రం) పేడ వేసినందుకు, మూత్ర విసర్జన చేసినందుకు బదులుగా, ప్రళయ దినాన ఆ వ్యక్తి కొరకు త్రాసులో పుణ్యాలు బరువు చేయ బడుతాయి." (బుఖారీ)

# ఎనిమిదవ అధ్యాయం

## ప్రళయ దినాన చివరి గడియలు

### 1-ప్రజలు ఎవరినైతే పూజించారో లేక విధేయులుగా ఉన్నారో వారివెంట పోతారు.

ప్రజలందరూ నరకంలోనికి లేక స్వర్గంలోనికి పోతారు. అవే ప్రజలందరికి శాశ్వతమైన నివాసాలు. ప్రళయ దినాన ప్రతి మనిషి తన ఆరాధ్యుల వెంట ఉంటాడు. నాస్తికులు, బహుదైవారాధకులు, అల్లాహ్‌ను తిరస్కరించినవారు, ధర్మ విద్వాంసులను, పుణ్యాత్ములను, సత్పురుషులను (ఔలియాలనూ, వారి సమాధులనూ) అల్లాహ్‌కు సహవర్తులుగా నిలబెట్టి పూజించిన వారందరినీ నరకంలోకి నెట్టివేయబడుతారు. అదే విధంగా విగ్రహాలను, వారి పూజ్యులను కలిపి నరకంలో విసరెయ్యబడును. ఇంకా మూఢ నమ్మకాల ఆధారంగా జీవించినవారు, ధర్మాన్ని తమ ఇష్టానుసారంగా రచించుకొని మార్గభ్రష్టత్వానికి గురికాబడిన వారందరూ నరకానికే పోతారు. కనుక అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా సెలవిచ్చాడు:

﴿ إِنَّكُمْ وَمَا تَعْبُدُونَ مِن دُونِ ٱللَّهِ حَصَبُ جَهَنَّمَ أَنتُمْ لَهَا وَٰرِدُونَ ﴿٩٨﴾ لَوْ كَانَ هَٰٓؤُلَآءِ ءَالِهَةً مَّا وَرَدُوهَا ۖ وَكُلٌّ فِيهَا خَٰلِدُونَ ﴿٩٩﴾ لَهُمْ فِيهَا زَفِيرٌ وَهُمْ فِيهَا لَا يَسْمَعُونَ ﴿١٠٠﴾ الأنبياء:98-100

‘‘నిస్సందేహంగా మీరూ, అల్లాహ్‌ను కాదనీ’ మీరు ఆరాధించే మీ దైవాలూ నరకానికి ఇంధనం అవుతారు. మీరంతా అక్కడికే (నరకాగ్నికే) చేరవలసి

https://teluguislam.net



ఉన్నది. వారు నిజంగానే దేవుళ్ళే అయితే, అక్కడకు (నరకాగ్నికే) పోయేవారు కారు. ఇక అందరూ శాశ్వతంగా అందులోనే ఉంటారు. దానిలో వారు బాధాకరమైన రోదనలూ, కేకలు పెడుతూ ఉంటారు. అందులో వారికి (ఆ రోదనల కారణంగా) ఏ శబ్దమూ వినిపించదు.''

(21,సూరతుల్ అంబియా: 98–100)

﴿ ٱحْشُرُوا۟ ٱلَّذِينَ ظَلَمُوا۟ وَأَزْوَٰجَهُمْ وَمَا كَانُوا۟ يَعْبُدُونَ ﴿٢٢﴾ مِن دُونِ ٱللَّهِ فَٱهْدُوهُمْ إِلَىٰ صِرَٰطِ ٱلْجَحِيمِ ﴿٢٣﴾ ﴾

''దుర్మార్గులందరినీ, వారి సహచరులనూ, అల్లాహ్‌ను కాదనీ వారు ఆరాధిస్తూ ఉండిన (ఇతర) దైవాలనూ చుట్టుముట్టి తీసుకురండీ. ఆ తరువాత వారందరికీ నరకానికి దారి చూపండి'' అని అంటాడు.

(37,సూరతుస్ సాఫ్ఫాత్: 22–23)

﴿ يَقْدُمُ قَوْمَهُۥ يَوْمَ ٱلْقِيَٰمَةِ فَأَوْرَدَهُمُ ٱلنَّارَ ۖ وَبِئْسَ ٱلْوِرْدُ ٱلْمَوْرُودُ ﴿٩٨﴾ ﴾ هود:98

''ప్రళయ దినాన అతను (ఫిరౌన్)తన జాతివారికి (నాయకత్వం వహించి) ముందు ముందు ఉంటాడు. తన నాయకత్వంలో వారిని నరకానికి తీసుకుపోతాడు. ఎవరైనా దానిలో చేరటానికి అది ఎంత నికృష్టమైన గమ్యస్థానం.'' (11,సూరతు హూద్: 98)

అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను విశ్వసించినవారు వారి ఆజ్ఞలకు అనుగుణంగా నడుచుకున్నవారు, భయభక్తులతో పాపాలకు దూరంగా ఉంటున్నవారు, మహా విశ్వాసులు, పుణ్యాత్ములు. ప్రళయ దినాన వారికి ఎలాంటి భయం ఉండదు. ప్రళయ దినాన వారు శాంతిని, స్థిరాన్ని, నిలకడను పొందుతారు. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ سَبَقَتْ لَهُم مِّنَّا ٱلْحُسْنَىٰٓ أُو۟لَٰٓئِكَ عَنْهَا مُبْعَدُونَ ﴿١٠١﴾ لَا يَسْمَعُونَ حَسِيسَهَا ۖ وَهُمْ
فِى مَا ٱشْتَهَتْ أَنفُسُهُمْ خَٰلِدُونَ ﴿١٠٢﴾ لَا يَحْزُنُهُمُ ٱلْفَزَعُ ٱلْأَكْبَرُ وَتَتَلَقَّىٰهُمُ ٱلْمَلَٰٓئِكَةُ هَٰذَا
يَوْمُكُمُ ٱلَّذِى كُنتُمْ تُوعَدُونَ ﴿١٠٣﴾ ﴾ الأنبياء: 101-103

https://teluguislam.net



“ఇక మా నుండి మేలు జరుగుతుందనీ ముందే నిర్ణయమైపోయిన ప్రజల విషయానికి వస్తే, వారు తప్పకుండా దానికి (అగ్నికి) దూరంగా ఉంచబడతారు. దాని రెపరెపను సైతం వారు వినరు. వారు కలకాలం తమ మనస్సులు కోరుకునే భాగ్యాల మధ్య ఉంటారు. తీవ్రమైన (ప్రళయ) బీభత్స సమయంలోనూ వారు ఏ మాత్రం ఆందోళన చెందరు. అల్లాహ్ దూతలు ఎదురు వచ్చి, వారికి స్వాగతం పలికి, “మీకు వాగ్దానం చేయబడిన మీ దినం ఇదే” అని అంటారు.

(21,సూరతుల్ అంబియా: 101-103)

విశ్వాసులు మరియు వంచకులు అల్లాహ్ ముందు హాజరవుతారు. వారందరూ అల్లాహ్ కొరకు నిరీక్షిస్తూ ఉంటారు. అప్పుడు అల్లాహ్ “మీరు ఎవరి కోసం నిరీక్షిస్తున్నారు” అని అంటాడు. వారంతా: “మా ప్రభువు కొరకు నిరీక్షిస్తున్నామనీ” అంటారు. ఆ తరువాత అల్లాహ్ తన “సాఖ్”ను (పిక్కలిని) బహిర్గతం చేస్తాడు. విశ్వాసులందరూ దాన్ని చూసి తమ ప్రభువనీ తెలుసుకుంటారు. తరువాత వారందరూ సజ్దా (సాష్టాంగ ప్రణామం) చేస్తారు. కాని వంచకులు సజ్దా చేయలేరు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ﴿يَوۡمَ يُكۡشَفُ عَن سَاقٖ وَيُدۡعَوۡنَ إِلَى ٱلسُّجُودِ فَلَا يَسۡتَطِيعُونَ ٤٢﴾

“ఆ (ప్రళయం) రోజు అల్లాహ్ తన “సాఖ్”ను (పిక్కలిని) తెరుస్తాడు. తరువాత సజ్దా (సాష్టాంగ ప్రణామం) చేయటానికి పిలువబడతారు. అప్పుడు వారు (అవిశ్వాసులు మరియు వంచకులు సాష్టాంగ ప్రణామం) చేయలేరు.” (68,సూరతుల్ ఖలమ్: 42)

తరువాత విశ్వాసులందరూ అల్లాహ్ వైపు మరలుతారు. అప్పుడు సిరాత్‌ను (స్వర్గంలోకి పోవుటకై నిలబెట్టే వంతెన) సిద్ధం చేయడం

జరుగుతుంది. విశ్వాసులకు ప్రత్యేకమైన జ్యోతి ప్రసాదించబడుతుంది. దాని వలన వారంతా ఆ వంతెనపై నుండి సులభంగా దాటుకొని స్వర్గానికి చేరుకుంటారు. వంచకులకు ఎలాంటి జ్యోతి ఇవ్వబడదు. వారికి ఇలా చెప్పబడును. "మీరు వెనక్కి పోండి జ్యోతి కోసం ప్రయత్నించండి" తరువాత వారి ముందు ఒక సరిహద్దు (కంచె) తయారు చేయడం జరుగుతుంది. దానికి ఒక తలుపు కూడా ఉంటుంది. దాని లోపల (అల్లాహ్) కారుణ్యం ఉంటుంది. దాని చుట్టూబయట కష్టాలు, దుఃఖాలు ఉంటాయి. తరువాత ప్రజలందరూ తమ తమ విశ్వాసాల ఆధారంగా మరియు తమ పుణ్యకార్యాలకు అనుగుణంగా సిరాత్‌పై వేగంగా నడుస్తారు. ఆ తరువాత స్వర్గానికి చేరుకోవలసినవారు స్వర్గంలోకి చేరుకుంటారు. లేదా ఆ వంతెనపై నుండే జారిపడి నరక గుండంలో పడి దాని యాతనలకు గురికాబడుతారు.

హజ్రత్ సయీద్ అల్ ఖుద్రీ (రదియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: "ప్రళయ దినాన ప్రతి జాతి ప్రజలకు వారు ఏ ఏ దైవాలను ఆరాధించారో, వారి వెంట పోవాలనీ కేకలు పెట్టి చెప్పేవాడు కేకలు పెట్టి చెప్పుతాడు. ఎవరైతే అల్లాహ్‌ను ఆరాధించకుండా విగ్రహాలను మరియు ఇతర విషయాలను ఆరాధించారో, వారందరూ ఒక్కరు కూడా మిగలకుండా నరకంలోకి చేరుకుంటారు. దాని తరువాత అల్లాహ్‌ను విశ్వసించే పుణ్యాత్ములు మరియు పాపాత్ములు మిగిలి ఉంటారు. వారితోనే గ్రంథ ప్రజలు (యూదులు, క్రైస్తవులు) కూడా ఉంటారు.

తరువాత యూదులను పిలిచి: "మీరు ఎవరిని ఆరాధించేవారు?" అని ప్రశ్నించబడును.

వారు: “మేము, అల్లాహ్ పుత్రుడు ఉజైర్ؑను ఆరాధించేవాళ్ళం” అని అంటారు.

అప్పుడు: “కాదు, మీరు అబద్ధము చెప్పుతున్నారు. అల్లాహ్ ఎవరినీ భార్యగా లేక పుత్రునిగా చేసుకోలేదు” అని అంటారు.

“సరే ఇప్పుడు మీకేం కావాలి?” అని అడుగుతారు.

వారు: “మాకు చాలా దాహంగా ఉంది. మా ప్రభూ! మాకు నీరు త్రాపించు” అని అంటారు.

తరువాత వారిని: “మీరు నీరు త్రాగుటకై అక్కడికి పోరాదా” అని సైగ చేయడం జరుగుతుంది.

అప్పుడు వారందరినీ “ఎండమావిగా కనిపిస్తున్న మరియు ఒకరిని ఒకరు చంపి తినేటట్టుగా ఉండే అగ్నివైపుకు సమీకరించడం జరుగుతుంది.” ఆ తరువాత వారందరూ నరకంలో పడిపోతారు.

తరువాత క్రైస్తవులను పిలిచి: “మీరు ఎవరిని ఆరాధించేవారు?” అని ప్రశ్నించబడును.

వారు: “మేము, అల్లాహ్ పుత్రుడు మసీహ్ؑ (ఏసుక్రీస్తు)ను ఆరాధించేవాళ్ళం” అని అంటారు.

అప్పుడు: “కాదు, మీరు అబద్ధము చెప్పుతున్నారు. “అల్లాహ్ ఎవరినీ భార్యగా లేక పుత్రునిగా చేసుకోలేదు” అని అంటారు.

సరే ఇప్పుడు మీకేం కావాలి? అని అడుగుతారు.

వారు: “మాకు చాలా దాహంగా ఉంది. మా ప్రభూ! మాకు నీరు త్రాపించు” అని అంటారు.

https://teluguislam.net



తరువాత వారిని: ‘‘మీరు నీరు త్రాగుటకై అక్కడికి పోరాదా’’ అని సైగ చేయడం జరుగుతుంది.

అప్పుడు వారందరినీ ‘‘ఎండమావిగా కనిపిస్తున్న మరియు ఒకరిని ఒకరు చంపి తినేటట్టుగా ఉండే అగ్నివైపుకు సమీకరించడం జరుగుతుంది.’’ ఆ తరువాత వారందరూ నరకంలో పడిపోతారు.

తరువాత అల్లాహ్‌ను ఆరాధించే పుణ్యాత్ములు మరియు పాపాత్ములు మాత్రమే ఉంటారు.

అప్పుడు: ‘‘సర్వలోకాల ప్రభువు ఇంతక ముందు చూసిన (అతని అసలు) రూపంలోకంటే కొంచం చిన్న రూపంలో ప్రజల ముందుకు వస్తాడు.’’

‘‘మీరెందుకు నిరీక్షిస్తున్నారు? మీరు కూడా వారందరు ఆరాధించే దైవాల వెంట పోరాదా!’’ అని అంటాడు.

వారు: ‘‘ఓ మా ప్రభూ! ప్రపంచంలో వారి సన్నిహితము మాకు అతి అవసరమైనప్పటికీ మేము వారిని (అక్కడే) వదిలేసాము. వారి సావాసమే మాకు వద్దనీ’’ అంటారు.

ఆ తరువాత అల్లాహ్: ‘‘నేనే మీ ప్రభువనీ’’ అంటాడు.

తరువాత వారు: ‘‘నీ బారి నుండి మేము అల్లాహ్ శరణు కోరుతున్నాము, మేము అల్లాహ్‌కు ఎవరినీ సహవర్తులుగా నిలబెట్టబోము’’ అని అంటారు. (ఇదే విధంగా రెండు లేక మూడు సార్లు అంటారు.) కొందరైతే అక్కడ నుండి తిరిగి వెళ్ళిపోవాలనీ నిర్ణయించుకుంటారు.

మరలా అల్లాహ్ వారిని ఇలా అడుగుతాడు: ‘‘ఆయనకు (అల్లాహ్‌కు) మీకు మధ్య ఏమైన చిహ్నం ఉందా? దాన్నిచూసి మీరు ఆయన్ను (అల్లాహ్ అని) తెలుసుకోవుటకై!’’

వారు: 'అవును' అని అంటారు.

అంతలో "(అల్లాహ్ తన) 'సాఖ్'ను తెరుస్తాడు. ఎవరైతే చిత్తశుద్ధితో (ఇహలోకంలో) అల్లాహ్‌కు సజ్దాలు చేసారో వారందరికీ అక్కడ సజ్దా చేసే అనుమతి ప్రాప్తమవుతుంది. ఇక ఎవరైతే (విశ్వాసులతో) తప్పించుకోవాలనీ లేక ఇతరులు చూసేందుకు (పేరు ప్రతిష్టలకు) సజ్దాలు చేసారో, వారందరి వీపులను అల్లాహ్ ఏటవాలుగా (వంగి సజ్దాచేసే శక్తి లేకుండా చెక్కలా) చేస్తాడు. వారందరూ సజ్దాలు చేయాలనుకుంటే కూడా వెల్లకిలా క్రిందకు (నేలపై) పడిపోతారు."

ఆ తరువాత "తమ తమ తలను పైకెత్తి చూస్తారు."

అప్పుడు ప్రజలందరూ: "అల్లాహ్‌ను మొదటి రూపంలో చూసినట్లే అదే (అసలైన రూపంలో) రూపంలోకి మారుతాడు."

తరువాత "నేను మీ ప్రభువును" అని అంటాడు.

అప్పుడు ప్రజలందరూ: "నీవే మా ప్రభువు" అని ధృవీకరిస్తారు.

తరువాత వంతెనను నరకముపై ఉంచబడును. తరువాత సిఫారసు చేసే అనుమతి ప్రాప్తమవుతుంది. అప్పుడు (ప్రజలంతా) "ఓ అల్లాహ్ (మాకు) శాంతి, శాంతి (శాంతిని ప్రసాదించు)" అని అంటారు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రశ్నించబడ్డారు. "ఓ ప్రవక్తా! వంతెన అంటే ఏమిటి?" దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ: "దానిపై నుండి జారిపడిపోవడం. దానిపై స్థిరంగా నిలబడలేం. అక్కడ (నుండి మానవులు నరకంలోకి) లాక్కొనబడుతారు. దానిలో కొండీలు, పెద్దపెద్ద ముల్లుల (ఇనుముతో తయారు చేయబడిన) దంతెలు ఉంటాయి. **నజద్** అనే

https://teluguislam.net


పట్టణములో **'సఅదాన్'** అనే పేరున లభ్యమయ్యే ముల్లులు" అని ప్రవక్త ముహమ్మద్ﷺ తెలిపారు.

తరువాత ఆ వంతెనపై నుండి విశ్వాసులు రెప్పపాటులో దాటిపోతారు. మరియు కొందరు పిడుగులా, గాలిలా, బలమైన గుర్రాలులా వేగంగా దాటిపోతారు. ఇంకా కొందరు నరకములో నెట్టివెయ్యబడుతారు. అని ప్రవక్త ముహమ్మద్ﷺ అన్నారు. (ముస్లిం)

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రజలు ప్రవక్త ముహమ్మద్ﷺతో అల్లాహ్‌ను చూడబోయే విధానం గురించి ప్రశ్నించారు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా సమాధానమిచ్చారు: "పున్నమి రాత్రి చంద్రునిపై ఎలాంటి మేఘాలు లేని సమయంలో దానిని దర్శించుటటానికి మీకు ఏమైనా కష్టం కలుగుతుందా?" అని అడిగారు. 'లేదు' అని ప్రజలు సమాధానమిచ్చారు. "అలాగే ప్రళయం రోజున (చాలా సులభంగా) అల్లాహ్‌ను మీరు చూస్తారు" అని ప్రవక్త ముహమ్మద్ﷺ అన్నారు.

(బుఖారీ, ముస్లిం)

## 2-అవిశ్వాసులు నరకానికి పోతారు

అల్లాహ్‌ను తిరస్కరించిన వారందరూ మరియు నాస్తికులు గుంపులు గుంపులుగా నరకానికి సమీకరించబడుతారు. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ﴿ هَٰذَا ۚ وَإِنَّ لِلطَّٰغِينَ لَشَرَّ مَـَٔابٍ ﴿٥٥﴾ جَهَنَّمَ يَصْلَوْنَهَا فَبِئْسَ ٱلْمِهَادُ ﴿٥٦﴾ ﴾ "ఇది హద్దు మీరిన దుర్మార్గుల కోసం అతి చెడ్డ నివాసం, అది నరకం. వారందరూ దానిలోనికే ప్రవేశిస్తారు, అది చాలా చెడ్డదైన పడక (నివాసం)." (38,సూరతు సాద్: 55-56)

అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ﴿رَبَّنَآ إِنَّكَ مَن تُدۡخِلِ ٱلنَّارَ فَقَدۡ أَخۡزَيۡتَهُۥۖ وَمَا لِلظَّٰلِمِينَ مِنۡ أَنصَارٖ ١٩٢﴾ "ప్రభూ! నీవు ఎవరినైతే నరకంలో పడవేస్తావో అతడికి ఘోరమైన అవమానానికి గురిచేసినట్లే, అలాంటి దుర్మార్గులకు ఎవరూ సహాయం చేయలేరు." (3,సూరతు ఆలి ఇమ్రాన్: 192)

﴿فَوَرَبِّكَ لَنَحۡشُرَنَّهُمۡ وَٱلشَّيَٰطِينَ ثُمَّ لَنُحۡضِرَنَّهُمۡ حَوۡلَ جَهَنَّمَ جِثِيّٗا ٦٨ ثُمَّ لَنَنزِعَنَّ مِن كُلِّ شِيعَةٍ أَيُّهُمۡ أَشَدُّ عَلَى ٱلرَّحۡمَٰنِ عِتِيّٗا ٦٩ ثُمَّ لَنَحۡنُ أَعۡلَمُ بِٱلَّذِينَ هُمۡ أَوۡلَىٰ بِهَا صِلِيّٗا ٧٠ وَإِن مِّنكُمۡ إِلَّا وَارِدُهَاۚ كَانَ عَلَىٰ رَبِّكَ حَتۡمٗا مَّقۡضِيّٗا ٧١ ثُمَّ نُنَجِّي ٱلَّذِينَ ٱتَّقَواْ وَّنَذَرُ ٱلظَّٰلِمِينَ فِيهَا جِثِيّٗا ٧٢﴾ مريم: 68-72

"నీ ప్రభువు సాక్షిగా! మేము వారందరినీ, వారితో పాటు షైతానులను కూడా తప్పకుండా చుట్టుముట్టి తీసుకొస్తాము. తరువాత నరకం చుట్టు హాజరుచేసి వారిని మోకాళ్ళమీద వంగబెడ్తాము. ఆ తరువాత కరుణామయునికి వ్యతిరేకంగా అహంకారంతో తిరుగుబాటు చేసిన ప్రతి విద్రోహిని ప్రతి వర్గంలో నుండి వేరు చేస్తాము. ఇంకా వారిలో నరకంలో విసరేయడానికి ఎక్కువ అర్హులెవరో మాకు బాగా తెలుసు. మీలో నరకం మీదుగా పోనివారంటూ ఎవరూ ఉండరు. ఇదొక నిర్ణయించబడిన (మా) తీర్పు. దానిని నెరవేర్చటం అనేది నీ ప్రభువు బాధ్యత. తరువాత మేము అల్లాహ్ భీతి కలవారందరినీ రక్షిస్తాము. దుర్మార్గులను మాత్రం మేము అందులో మోకాళ్ళమీద వంగబెట్టిన స్థితిలోనే వదలేస్తాం."

(19,సూరతు మర్యమ్: 68-72)

https://teluguislam.net



# 3–విశ్వాసులకు జ్యోతి లభిస్తుంది

విశ్వాసులకు జ్యోతి లభిస్తుంది. మరియు వంతెనపై నుండి స్వర్గానికి పోతారు. అల్లాహ్ ఇలా శుభవార్తను తెలియజేసాడు:

﴿ يَوْمَ لَا يُخْزِى ٱللَّهُ ٱلنَّبِىَّ وَٱلَّذِينَ ءَامَنُوا۟ مَعَهُۥ ۖ نُورُهُمْ يَسْعَىٰ بَيْنَ أَيْدِيهِمْ وَبِأَيْمَٰنِهِمْ يَقُولُونَ رَبَّنَآ أَتْمِمْ لَنَا نُورَنَا وَٱغْفِرْ لَنَآ ۖ إِنَّكَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ﴿٨﴾ ﴾ التحريم:8

“ఆ రోజు అల్లాహ్ తన ప్రవక్తనూ ఆయనతో పాటు విశ్వసించిన వారినీ ఎలాంటి అవమానాలకు గురిచేయడు. వారి జ్యోతి వారి ముందు మరియు వారి కుడివైపు పరుగెత్తుతూ ఉంటుంది. అప్పుడు వారు “ఓ అల్లాహ్ మా జ్యోతిని మా కోసం పరిపూర్ణం చెయ్యి, మమ్మల్ని క్షమించు, నిస్సందేహంగా నీవు ప్రతి దానిపై అధికారం కలిగి ఉన్నావు” (అని ప్రార్థిస్తారు.)

(66,సూరతుత్ తహ్రీమ్: 8)

ఇంకా విశ్వాసుల గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

“ఆ రోజు విశ్వాసులైన స్త్రీ పురుషుల ముందూ, వారి కుడివైపునా వారి జ్యోతి పరుగెడుతూ ఉండటాన్ని నీవు చూస్తావు. “ఈ రోజు (వారితో) మీకు గొప్ప శుభవార్త ఉంది” అని తెలుపడం జరుగుతుంది. “క్రింద ప్రవహించే స్వర్గ వనాలు ఉన్నాయి. దానిలో శాశ్వతంగా వారు ఉంటారు. ఇదే వారికి గొప్ప విజయం అపూర్వ సాఫల్యం. ఆ రోజు కపట పురుషుల కపట స్త్రీల పరిస్థితి ఎలా ఉంటుందంటే? వారు (వారిపై చీకటి కమ్ముకొని ఉంటుంది) విశ్వాసులతో “కాస్త మా వైపు చూడండీ, మేము మీ జ్యోతి ద్వారా కొంతవరకూ ప్రయోజనం పొందుతాం” అని అంటారు. కాని వారితో ‘‘వెనక్కి వెళ్ళి మీ జ్యోతి ఎక్కడుందో వెతుక్కోండీ’’ అని సమాధానం

ఇవ్వబడుతుంది. తరువాత వారి మధ్య ఒక గోడను అడ్డుగా నిలబెట్టటం జరుగుతుంది. దానికి ఒక ద్వారం కూడా ఉంటుంది. ఆ ద్వారానికి లోపల (అల్లాహ్) కారుణ్యం ఉంటుంది. దాని బయట మాత్రం (నరక) యాతన ఉంటుంది. వారు విశ్వాసులను కేకలు పెట్టి పిలిచి "మేము మీతో కలిసి ఉండలేదా?" అంటుంటారు. దానికి విశ్వాసులు "ఎందుకు ఉండలేదు, మీరు మాతోనే ఉన్నారు" కానీ, మిమ్మల్ని మీరు పరీక్షకు గురిచేసుకొని ప్రమాదం తెచ్చుకున్నారు, అవకాశవాదానికి పాల్పడ్డారు, అనుమానంలో పడిపోయారు. ఇంకా లేనిపోని ఆశలు మిమ్మల్ని మోసం చేసాయి. చివరకు అల్లాహ్ ఆజ్ఞ (మరణం) వచ్చేసింది. అంతిమ క్షణం వరకూ ఆ గజమోసగాడు (షైతాన్) మిమ్మల్ని అల్లాహ్ విషయంలో మోసం చేస్తూ వచ్చాడు. కనుక ఈ రోజు మీ నుండి (నరక రక్షణకు బదులుగా) ఎలాంటి పరిహారము తీసుకోవటం జరగదు. అలాగే బహిరంగంగా తిరస్కారానికి వడిగట్టినవారి నుండి కూడా (పరిహారము) స్వీకరించటం జరగదు. మీ నివాసస్థలం నరకమే. ఇదే (నరకం) మీకు సావాసం. ఇది చాలా చెడ్డ పర్యవసానం."

(57,సూరతు హదీద్: 12-15)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ".....ప్రళయ దినాన మానవులందరూ సమావేశమవుతారు. అప్పుడు:"వారిలో కొంత మందికి కొండంత జ్యోతి ప్రసాదించబడుతుంది. మరియు కొందరికి దానికంటే కొంత తక్కువ జ్యోతి ప్రసాదించ బడుతుంది. ఇంకా కొందరికి కుడివైపున ఖర్జూరం వృక్షముకు (సమానమైన) జ్యోతి ప్రసాదించబడుతుంది. మరియు కొందరికి అతని కుడివైపున దానికంటే కొంత తక్కువ జ్యోతి ప్రసాదించబడుతుంది. చివరికి

https://teluguislam.net


ఒక వ్యక్తి తన కాలి బొటన వ్రేలులో జ్యోతి పొందుతాడు. ఒక సారి అది ప్రకాశిస్తే మరొకసారి ప్రకాశించదు. అతను ఆ జ్యోతి ప్రకాశించినప్పుడెల్లా తన కాలు ముందుకు పెట్టి నడుస్తాడు. అది ఆరిపోయినప్పుడెల్లా నిలబడిపోతాడు.''

ఆ తరువాత: ''(ప్రజలు) సిరాత్‌పై నడుస్తారు. సిరాత్ (అనే దారి) ఖడ్గపు పదునులా (అతి కూసుగా, సన్నగా, దానిపైనుండి) జారిపడిపోయే దారి ఉంటుంది.''

అప్పుడు వారితో: ''మీకు ప్రసాదించిన జ్యోతి ప్రకాశం మేరకు (ముందుకు) పోండి'' అని అంటారు.

తరువాత వారిలో: ''కొంత మంది (వేగం ఆకాశం నుండి) నక్షత్రం తెగి పడేటట్లు (సిరాత్‌పై నుండి స్వర్గంలోకి) ప్రవేశిస్తారు. మరియు కొంత మంది గాలిలా, కొంత మంది రెప్పపాటులోనే (స్వర్గానికి) చేరుకుంటారు. ఇంకా కొంత మంది అతి వేగంగా పోతారు. అంటే వారి కర్మల ప్రకారం వారికి ప్రవేశ వేగం లభిస్తుంది. చివరికి కొంత మంది కాలి బొటన వ్రేలు (మాత్రం)ప్రకాశిస్తుంటుంది. అతని ఒక చెయ్యి క్రిందికి పడిపోయి, మరొక చెయ్యిని వ్రేలాడుతూ, ఒక కాలు క్రిందికి పడిపోయి, మరొక కాలిని వ్రేలాడుతూ, (పడుతూ లేస్తూ, కుంటుకుంటూ) అగ్ని సెగల మధ్య నుండి (ఏదో అలా కష్టాలుపడి స్వర్గానికి) చేరుకుంటాడు.'' ఇలా నరకాగ్ని నుండి (కొందరు) రక్షించబడుతారు.

తరువాత వారు ఇలా అంటారు: ''నిన్ను (నరకాగ్నిని) చూసిన తరువాత నీ(నరకం) నుండి రక్షించిన అల్లాహ్‌కే సర్వ స్తోత్రాలు. మాకు

ప్రసాదించబడినవి (అనుగ్రహాలు) ఎవరికీ ప్రసాదించబడ లేదు'' అని అంటారు. (బైహఖి, హాకిమ్, సహీహ్ తర్‌గీబ్ వత్ తర్‌హీబ్: 3591)

## 4- ప్రళయ దినాన ప్రతి ఒక్కరు తాను చేసిన దౌర్జన్యాలకు పరిహారం చెల్లించాలి

ప్రళయ దినాన ప్రతి ఒక్కరు తను చేసిన దౌర్జన్యాలకు పరిహారం చెల్లించాలి. చివరికి ఒకరిపై ఒకరు చేసిన ఎలాంటి దౌర్జన్యం మిగలదు. జంతువులు ఇతర జంతువులపై దౌర్జన్యం చేసిఉంటే, వారి మధ్యన కూడా పరిహారం విధించటం అనేది జరుగుతుంది. ఒక వేళ రెండు మేకలు పోట్లాడుకున్నట్లయితే ఆ రెండిట్లో ఒక దానికి కొమ్ములుండీ మరొక దానికి కొమ్ములు లేవంటే, కొమ్ములు లేని మేక కొమ్ములు ఉన్న మేక నుండి ప్రళయ దినాన పరిహారం తీసుకుంటుంది.

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: ''ప్రళయ దినాన ప్రతి ఒక్కరు వారి సంబంధీకుల హక్కులను చెల్లించాలి. చివరికి కొమ్ములు లేని మేక, కొమ్ములు ఉన్న మేక నుండి పరిహారం తీసుకుంటుంది.'' (ముస్లిం)

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: ''ఎవరైతే అన్యాయంగా (ఇతరులను) కొరడాతో కొడ్తాడో, ప్రళయ దినాన అతని నుండి పరిహారం తీసుకోవడం జరుగును.''

(బైహఖి, అదబుల్ ముఫ్రద్, సహీహ్ అల్‌జామే అస్సగీర్: 6250)

హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) కథనం. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: ''ఏ వ్యక్తి (యజమాని) అయితే తన పనిమనిషిని

https://teluguislam.net


అన్యాయంగా కొడ్తాడో, ఆ వ్యక్తి నుండి ప్రళయ దినాన అతను పరిహారం తీసుకుంటాడు.’’ (అల్‌జామే అస్సగీర్: 6252)

## 1–ప్రళయ దినాన పరిహారం ఎలా చెల్లిస్తారు.

హజ్రత్ అబూహురైరా﷛ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَنْ قَذَفَ مَمْلُوكَهُ بِالزِّنَا يُقَامُ عَلَيْهِ الْحَدُّ يَوْمَ الْقِيَامَةِ إِلَّا أَنْ يَكُونَ كَمَا قَالَ.
‘‘ఏ వ్యక్తి (యజమాని) అయితే తన పనిమనిషిపై అన్యాయంగా వ్యభిచారం నిందను మోపుతాడో, ప్రళయ దినాన అతను (నింద వేసినందుకు) శిక్ష అనుభవిస్తాడు. అతను చెప్పింది (మోపిన నింద) నిజమై ఉంటే తప్ప.’’ (ముస్లిం)

హజ్రత్ అబూ హురైరా﷛ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘ఎవరైనా ఇతరులకు డబ్బులు లేక అన్య విషయాల హక్కులు చెల్లించవలసి ఉంటే, దీనార్లు, దిర్హంలు లేని సమయానికి (ప్రళయానికి చేరక) ముందు (ఇహలోకంలోనే) వాటిని చెల్లించండి. ఎందుకంటే (ప్రళయ దినాన) పుణ్యాలు ఉంటే మీరు చేసిన అన్యాయాల మేరకు మీ నుండి మీ పుణ్యాలు తీసుకోబడుతాయి. ఒకవేళ పుణ్యాలు లేవంటే వాళ్ళ (మీ ద్వారా అన్యాయాలకు గురికాబడిన వారి) పాపాలు మీపై మోపబడుతాయి’’ (బుఖారీ)

హజ్రత్ అబూహురైరా﷛ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

قَالَ أَتَدْرُونَ مَا الْمُفْلِسُ قَالُوا الْمُفْلِسُ فِينَا مَنْ لَا دِرْهَمَ لَهُ وَلَا مَتَاعَ فَقَالَ إِنَّ الْمُفْلِسَ مِنْ أُمَّتِي يَأْتِي يَوْمَ الْقِيَامَةِ بِصَلَاةٍ وَصِيَامٍ وَزَكَاةٍ وَيَأْتِي قَدْ شَتَمَ هَذَا وَقَذَفَ هَذَا وَأَكَلَ مَالَ هَذَا وَسَفَكَ دَمَ

https://teluguislam.net



هَذَا وَضَرَبَ هَذَا فَيُعْطَى هَذَا مِنْ حَسَنَاتِهِ وَهَذَا مِنْ حَسَنَاتِهِ فَإِنْ فَنِيَتْ حَسَنَاتُهُ قَبْلَ أَنْ يُقْضَى مَا عَلَيْهِ أُخِذَ مِنْ خَطَايَاهُمْ فَطُرِحَتْ عَلَيْهِ ثُمَّ طُرِحَ فِي النَّارِ (مسلم)

"మీలో దరిద్రుడు ఎవరో మీకు తెలుసా?" అని ప్రవక్త ముహమ్మద్ﷺ (ప్రజలను) ప్రశ్నించారు.

దానికి వారు: "మాలో ఎవరి దగ్గరనైతే దిర్హంలు (డబ్బులు) మరియు ఎలాంటి సామగ్రి లేవో! అతనే దరిద్రుడు" అని అన్నారు.

ఆ తరువాత ముహమ్మద్ﷺ నా ఉమ్మత్‌కు చెందిన (అసలైన) దరిద్రుడు ఎవడంటే? "అతను ప్రళయ దినాన నమాజులను, ఉపవాసాలను, జకాత్ (పుణ్యాల)ను, తీసుకొస్తాడు. అప్పుడు ఒక్కొక్కరు వచ్చి (ఓ అల్లాహ్) ఇతను నన్ను దుర్భాషలాడాడు, ఇతను నాపై నిందలు మోపాడు. ఇతను నా ధనాన్ని (అన్యాయంగా) తినేసాడు. ఇతను (అన్యాయంగా) నా రక్తాన్ని చిందించాడు. ఇతను నన్ను కొట్టాడు." అని మొరపెట్టుకుంటారు.

అప్పుడు (అల్లాహ్): "ఇదిగో అతని పుణ్యాలను తీసుకో, ఇదిగో అతని పుణ్యాలను తీసుకోమనీ (ఇతరులకు పరిహారంగా) చెల్లిస్తాడు" అలా ఆ వ్యక్తి పుణ్యాలన్నీ తీర్పు పూర్తికాక ముందే అంతమై పోతాయి. (అప్పటికి ఇతరుల హక్కులు మిగిలి ఉంటే) వారి పాపాలను తీసి (పరిహారంగా అతని ఖాతాలో) అతనిపై మోపుతారు." అలా అతడు నరకములో విసరేయబడతాడు.

(ముస్లిం)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: الظُّلْمُ ظُلُمَاتٌ يَوْمَ الْقِيَامَةِ "దౌర్జన్యం ప్రళయ దినాన (వారి ముందు) చీకట్లుగా ఉంటుంది." (బుఖారీ, ముస్లిం)

హ॥జత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: اتَّقُوا الظُّلْمَ فَإِنَّ الظُّلْمَ ظُلُمَاتٌ يَـوْمَ الْقِيَامَـةِ "దౌర్జన్యానికి దూరంగా ఉండండీ! నిశ్చయంగా దౌర్జన్యం, ప్రళయ దినాన (వారి ముందు) చీకట్లుగా ఉంటుంది." (ముస్లిం)

## 2-రక్తపాతం ఘోరమైన పాపం.

హ॥జత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: أَوَّلُ مَا يُقْضَى بَيْنَ النَّاسِ فِي الـدِّمَاءِ "ప్రళయ దినాన అన్నిటికంటే ముందు రక్తానికి సంబంధించి తీర్పు ఇవ్వబడును." (బుఖారీ, ముస్లిం)

హ॥జత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ప్రళయ దినాన ఒక వ్యక్తి మరొక వ్యక్తి చేతిని పట్టుకొని తీసుకొస్తాడు."

అతను: "ఓ ప్రభూ! ఇతను నన్ను హత్య చేసాడు."

అల్లాహ్: "నీవు ఎందుకు హత్య చేసావు?"

హంతకుడు: "ఓ అల్లాహ్! నీ గౌరవోన్నతల కోసం ఇతన్ని నేను హత మార్చాను."

అల్లాహ్: "అవును, నీవు (హత్య)చేసింది నా కోసమే." (ఇతను చేసిన హత్య ధర్మపరమైనది)

తరువాత ఒక వ్యక్తి మరొక వ్యక్తి చేతిని పట్టుకొని తీసుకొస్తాడు.

అతను: "ఓ ప్రభూ! ఇతను నన్ను హత్య చేసాడు."

అల్లాహ్: "నీవు ఎందుకు హత్య చేసావు?"

హంతకుడు: "ఫలాన వ్యక్తి గౌరవోన్నతల కోసం హత్య చేసాను."

https://teluguislam.net



అల్లాహ్: ''ఫలాన వ్యక్తి కొరకు గౌరవోన్నతలు లేవు.'' (సర్వ గౌరవోన్నతులు అల్లాహ్ కోసమే) అలా ఆ వ్యక్తి చేసిన పాపాలను మోసుకుపోతాడు.

(తిర్మిజీ, సహీహుల్ జామే: 8029)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయ దినాన హత్యకు గురికాబడిన ఒక వ్యక్తి హంతకునితో తన ముంగురులు, మరియు తలను పట్టుకొని, తన మెడ నరాల నుండి రక్తం కారుతున్న స్థితిలో (అల్లాహ్ వద్దకు) వస్తాడు. తరువాత ఇలా అంటాడు: ''ఓ ప్రభూ! ఇతను నన్ను ఎందుకు హత్య చేసాడో! ప్రశ్నించమంటూ అల్లాహ్ సింహాసనం సమీపానికి చేరుకుంటాడు''

(తిర్మిజీ: సహీహుల్ జామే: 8031).

## 3-జంతువులు ప్రళయ దినాన ప్రతీకారం తీర్చుకుంటా యి.

అల్లాహ్ ప్రళయ దినాన మానవులకు జిన్నాతులకు, మరియు జంతువులకు మధ్య ఒకరిపై మరొకరు చేసుకున్న అన్యాయాలకు న్యాయమైన తీర్పును చేస్తాడు. మానవులకు మరియు జిన్నాతులకు తీర్పు తరువాత స్వర్గం లేక నరకం ప్రసాదిస్తాడు. కాని జంతువులకు తీర్పు చేసిన తరువాత మట్టిగా చేస్తాడు.

హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: لَتُؤَدُّنَّ الْحُقُوقَ إِلَى أَهْلِهَا يَوْمَ الْقِيَامَةِ حَتَّى يُقَادَ لِلشَّاةِ الْجَلْحَاءِ مِنَ الشَّاةِ الْقَرْنَـــاءِ ''ప్రళయ దినాన ప్రతి ఒక్కరు వారి సంబంధీకుల హక్కులను చెల్లించాలి. చివరికి కొమ్ములు లేని మేక, కొమ్ములు ఉన్న మేక నుండి పరిహారం తీసుకుంటుంది.'' (ముస్లిం)

https://teluguislam.net



హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "అల్లాహ్ సర్వసృష్టిని జంతువులను, పక్షులను, మరియు మానవులను సమావేశపరుస్తాడు. తరువాత జంతువులను పక్షులను మట్టిగా మారిపోమని ఆజ్ఞాపిస్తాడు. (అవి మట్టిగా మారిపోతాయి) అప్పుడు అవిశ్వాసులు (నరక యాతనకు భయపడి) ఇలా అంటారు: يَا لَيْتَنِي كُنْتُ تُرَابًا "నేను కూడా మట్టిగా మారిపోతే ఎంత బాగుటుంది."

(78,సూరతున్ నబా:40,-ఇబ్ను జరీర్ తబ్రీ, అస్ సహీహా:1966)

## 4-విశ్వాసులు ఒకర్నొకరు పరిహారము చెల్లించుకుంటారు.

హజ్రత్ అబూ సయీదుల్ ఖుద్రీﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

إِذَا خَلَصَ الْمُؤْمِنُونَ مِنَ النَّارِ حُبِسُوا بِقَنْطَرَةٍ بَيْنَ الْجَنَّةِ وَالنَّارِ فَيَتَقَاصُّونَ مَظَالِمَ كَانَتْ بَيْنَهُمْ فِي الدُّنْيَا حَتَّى إِذَا نُقُّوا وَهُذِّبُوا أُذِنَ لَهُمْ بِدُخُولِ الْجَنَّةِ فَوَالَّذِي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَأَحَدُهُمْ بِمَسْكَنِهِ فِي الْجَنَّةِ أَدَلُّ بِمَنْزِلِهِ كَانَ فِي الدُّنْيَا (البخاري)

"విశ్వాసులందరూ నరకాగ్ని నుండి రక్షించబడిన తరువాత స్వర్గానికి - నరకానికి మధ్యఉన్న **"ఖన్తరా"** అనేచోట ఆపేయటం జరుగును. అప్పుడు ప్రపంచంలో వాళ్ళ మధ్య జరిగిన (చిన్న చిన్న) అన్యాయాలకు ప్రతీకారం చెల్లించుకుంటారు. ఇలా వారంతా పరిశుద్ధులుగా చేయబడుతారు. ఆ తరువాత వారందరినీ స్వర్గానికి పోవుటకై అనుమతి ప్రాప్తమవుతుంది. ఎవరి చేతిలో ముహమ్మద్ﷺ ప్రాణం ఉందో, అతని సాక్షిగా! "మీలో ప్రతి ఒక్కరు స్వర్గంలో (మీ కొరకై) ఉన్న నివాసాలను ప్రపంచ నివాసాల కంటే అతి (సులభంగా) తెలుసుకోగలరు." (బుఖారీ)

https://teluguislam.net



# తొమ్మిదవ అధ్యాయం

## 1–స్వర్గం మరియు నరకం

సర్వ సృష్టికి కారకుడైన అల్లాహ్ స్వర్గం మరియు నరకం అనబడే లోకాలను సృష్టించాడు. మనుషులను సృష్టించక ముందే వాటిని సృష్టించాడు. అల్లాహ్ కరుణ కటాక్షాలు పొందినవారు స్వర్గానికి పోతారు. మరియు ఇతర మనుషులు తమతమ కర్మల తీర్పుకు అనుగుణంగా నరకానికి పోతారు. **'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్'** ధర్మ పండితులందురూ ఏకగ్రీవంగా ఇలా తీర్మానించారు: **"స్వర్గం మరియు నరకం అనే స్థలాలు అల్లాహ్ సృష్టికి చెందిన అనేకమైన సృష్టితాలలో ఒక సృష్టి, అవి ప్రస్తుతం ఉనికిలో ఉన్నాయి.** నరకం మరియు స్వర్గం ఎక్కడ తయారు చేయబడి ఉన్నాయన్న స్పష్టమైన విషయం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. అయినా వాటి యొక్క ఉనికి ఎక్కడ ఉన్నాయన్నదానికి ఖుర్‌ఆన్ మరియు హదీసు గ్రంథాలలో కొన్ని ఆధారాలు ఉన్నాయి.[10] ఇంకా నరకం మరియు స్వర్గం ఎలా

---

[10] స్వర్గం ఆకాశాలలో లేక ఆకాశాలపై ఉన్నది. నరకం భూమి క్రింద ఉంది. ఇదే **అహ్లుస్ సున్నత్ వల్ జమాత్** ధర్మ పండితుల విశ్వాసం.

ప్రవక్త ముహమ్మద్ﷺ గగన యాత్ర కొరకై ఆకాశాలపైకి వెళ్ళినప్పుడు అక్కడ స్వర్గాన్ని చూసారు. అదే విధంగా ఆకాశాలపై స్వర్గం ఉన్నట్లు ఖుర్‌ఆన్ ద్వారా కూడా మనకు తెలుస్తుంది. అల్లాహ్ స్వర్గం గురించి ఇలా తెలియజేసాడు: "తరువాత మరొకసారి అతను 'సిద్‌రతుల్ మున్‌తహా' వద్ద ఆయనను దిగుతూ ఉండగా చూసాడు. అక్కడికి దగ్గరలోనే "జన్నతుల్ మావా" (స్వర్గనివాస స్థలం) ఉంది. (సూరతున్ నజ్మ్13–15)

https://teluguislam.net


హ[జత్ అబూ హురైరా(రజి) కథనం ప్రాకారం; ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: "స్వర్గంలో వంద అంతస్తులు ఉన్నాయి. వాటిని అల్లాహ్ తన మార్గంలో పోరాడే వీరుల కొరకు సిద్ధం చేసాడు. ప్రతి అంతస్తుకు మధ్య వ్యత్యాసం, ఆకాశానికి భూమికి మధ్య ఉన్నంత ఉంది. మీరు అల్లాహ్‌ను వేడుకున్నప్పుడు ఫిర్‌దౌస్ (అనే స్వర్గ అంతస్తు)ను వేడుకోండి. ఎందుకంటే అది స్వర్గంలో మధ్యస్థ (శ్రేష్ఠమైన) అంతస్తు మరియు అన్నిటికంటే పైఅంతస్తు కూడా ఇదే. దానిపైనే అల్లాహ్ సింహాసనం ఉంది. అక్కడి నుండే స్వర్గం నదులు పారుతాయి." (బుఖారీ, తిర్మిజీ, అహ్మద్).

నరక వాసులకు ఆకాశపు ద్వారాలు తెరవబడవనీ అల్లాహ్ ఇలా తెలియజేసాడు: "నమ్మండి! మా ఆయతులను (వాక్యాలను) తిరస్కరించిన వారి కొరకూ, వాటిపట్ల తలబిరుసుతనం ప్రదర్శించినవారి కొరకూ ఆకాశ ద్వారాలు (ఎన్నటికీ) తెరవబడవు. సూది బెజ్జం గుండా ఒంటె దూరడం ఎంత అసంభవమో వారు స్వర్గంలో పోవటం కూడా అంతే అసంభవం. " (7,సూరతుల్ ఆరాఫ్: 40)

ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేసారు:.......తరువాత అతని కొరకై ఆకాశం యొక్క ద్వారాలు తెరవమనీ కోరుతారు. కాని వారి కొరకు తెరవబడవు అని (ఖుర్ఆన్ సూక్తిని ప్రవక్త) ఇలా పఠించారు: "నమ్మండి! మా ఆయతులను (వాక్యాలను) తిరస్కరించిన వారి కొరకూ" (7,సూరతుల్ ఆరాఫ్: 40) తరువాత అల్లాహ్: "అతని పేరును భూమి అతి అడుగు భాగంలోఉన్న సిజ్జీన్‌లో నమోదు చెయ్యండి." అని అంటాడు. తరువాత ఆ (ఖబీస్)ఆత్మ విసరేయబడును. అప్పుడు ఆ ఆత్మ అతని (సమాధిలో ఉన్న) దేహంలో చేరుకుంటుంది........ (అబూదావూద్, హాకిమ్, ఇబ్ను ఖుజైమా, సహీహ్ జామీ: 1676)

స్వర్గం ఆకాశాలపై మరియు నరకం భూమి అట్టడుగు భాగాన ఉన్నదనీ ఖుర్ఆన్ మరియు హదీసుల ద్వారా స్పష్టమైనది. అలాగే **'అహ్‌లుస్ సున్నత్ వల్ జమాఅత్'** గురువులు కూడా ఏకీభవించారు. వారిలో:

https://teluguislam.net



ఉన్నాయనే విషయాల గురించి వాటిలో ప్రవేశించేవారి గుణాల గురించి అనేక చోట్ల చాలా స్పష్టంగా తెలుపడం జరిగింది.

## 2- స్వర్గం మరియు నరకం శాశ్వతమైనవి

స్వర్గం మరియు నరకం శాశ్వతమైనవి వాటికి అంతం లేదు. నరకంలో ఉన్న కష్టాలు, దుఃఖాలు అంతంకానివి. అలాగే స్వర్గ సుఖాలు, దాని అనుగ్రహాలు శాశ్వతంగా లభించేటివి. ఏకదైవారాధకులు అనేక పాపాలు చేసిఉంటే నరక శిక్షలు అనుభవించిన తరువాత స్వర్గానికి ప్రవేశిస్తారు. కాని బహుదైవారాధకులు మరియు తిరస్కారులు శాశ్వతంగా నరకములోనే ఉంటారు. వాటన్నిటి పట్ల ఎలాంటి అనుమానం లేకుండా విశ్వసించాలనీ **''అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్''** ఏకగ్రీవంగా తీర్మానించారు.

(షర్హ్ అఖీదతుత్ తహావీ, అల్ మిలల్ వన్ నిహల్, లి ఇబ్నే హజమ్).

---

1,ఇబ్ను మస్వూద్رضي الله عنه 2, హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అబ్బాస్رضي الله عنه 3, అబ్దుల్లాహ్ బిన్ సలామ్رضي الله عنه 4, హజ్రత్ అనస్ బిన్ మాలిక్رضي الله عنه 5, హజ్రత్ ముజాహిద్ (తాబయీ) رحمه الله 6, హజ్రత్ ఇబ్ను జరీర్ అత్తబరీ رحمه الله
7, హజ్రత్ ఇమామ్ బగ్వీرحمه الله 8, హజ్రత్ ఇమామ్ అల్ బర్బహారీرحمه الله
9, హజ్రత్ ఇమామ్ నవవీرحمه الله 10, హజ్రత్ ఇమామ్ ఖుర్తుబీرحمه الله
11, హజ్రత్ ఇమామ్ హాఫిజ్ ఇబ్ను కసీర్رحمه الله 12, హజ్రత్ ఇమామ్ సుయూతీ رحمه الله 13, హజ్రత్ ఇమామ్ ఆలూసీرحمه الله 14, ఇమామ్ షౌకానీرحمه الله 15, షేఖుల్ ఇస్లాం ఇబ్ను తైమియాرحمه الله 16, హజ్రత్ ఇమామ్ ఇబ్నుల్ ఖయ్యూమ్ అల్ జౌజీرحمه الله 17, ఇమామ్ ఇబ్ను బత్తాల్ رحمه الله 18, హజ్రత్ హాఫిజ్ ఇబ్ను హజర్رحمه الله 19, ఇమామ్ బదరుద్దీన్ అల్ ఐనీ رحمه الله 20, ఇమామ్ సిద్దీఖ్ హసన్ ఖాన్رحمه الله 21, అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్ رحمه الله 22, ముహమ్మద్ బిన్ స్వాలెహ్ అల్ ఉసైమిన్ رحمه الله .

# 1–నరకం

నరకం ఒక అగ్ని గుండము. దానిని తిరస్కారులకై మరియు అవిశ్వాసులకై అల్లాహ్ సిద్ధం చేసాడు. అది ఒక కఠినమ్మైన శిక్ష, అల్లాహ్ తన శత్రువులను దానిలో పడేసి శిక్షిస్తాడు. అది ఎంతో ఘోరమ్మైన శిక్ష, అవమానకరమ్మైన శిక్ష, దానికంటే కఠినమ్మైన బాధలు ఏమి లేవు.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ رَبَّنَآ إِنَّكَ مَن تُدْخِلِ ٱلنَّارَ فَقَدْ أَخْزَيْتَهُۥ ۖ وَمَا لِلظَّـٰلِمِينَ مِنْ أَنصَارٍ ﴿١٩٢﴾ ﴾ آل عمران:192

“ప్రభూ! నీవు ఎవరినైతే నరకంలో పడవేస్తావో అతడికి ఘోరమ్మైన అవమానానికి గురిచేసినట్లే, అలాంటి దుర్మార్గులకు ఎవరూ సహాయం చేయలేరు.” (3,సూరతు ఆలి ఇమ్రాన్: 192)

﴿أَلَمْ يَعْلَمُوا أَنَّهُ مَنْ يُحَادِدِ اللَّهَ وَرَسُولَهُ فَأَنَّ لَهُ نَارَ جَهَنَّمَ خَالِداً فِيهَا ذَلِكَ الْخِزْيُ الْعَظِيمُ﴾.

“అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను వ్యతిరేకించే వారికి నరకాగ్ని గురించి వారికి తెలియదా! అందులోనే వారు శాశ్వతంగా పడిఉంటారు. అది అత్యంత అవమానకరమ్మైన శిక్ష”. (9,సూరతుత్ తౌబా: 63).

﴿ إِنَّ ٱلْخَـٰسِرِينَ ٱلَّذِينَ خَسِرُوٓا۟ أَنفُسَهُمْ وَأَهْلِيهِمْ يَوْمَ ٱلْقِيَـٰمَةِ ۗ أَلَا ذَٰلِكَ هُوَ ٱلْخُسْرَانُ ٱلْمُبِينُ ﴿١٥﴾ ﴾

“నిశ్చయంగా ప్రళయ దినాన నష్టాన్ని పొందేవారు (ఎవరంటే?) తమను, తమ భార్యా పిల్లలను నష్టంలో పడేసుకుంటున్నవారే! బాగా తెలుసుకోండి! స్పష్టమ్మైన నష్టాన్ని పొందేవారు వీరే కదా.” (39,సూరతుజ్ జుమర్: 15).

﴿ إِنَّهَا سَآءَتْ مُسْتَقَرًّا وَمُقَامًا ﴿٦٦﴾ ﴾ الفرقان:66

“ఆ (నరక) నివాసం పరమచెడ్డ నివాసం.” (25,సూరతుల్ ఫుర్ఖాన్: 66)

https://teluguislam.net


# 3-నరక యాతనలు

﴿ هَـٰذَا ۚ وَإِنَّ لِلطَّـٰغِينَ لَشَرَّ مَـَٔابٍ ﴿٥٥﴾ جَهَنَّمَ يَصْلَوْنَهَا فَبِئْسَ ٱلْمِهَادُ ﴿٥٦﴾ ﴾ ص:55-56

"ఇది హద్దు మీరిన దుర్మార్గుల కోసం అతి చెడ్డ నివాసం, ఇదే నరకం. వారందరూ దానిలోనికే ప్రవేశిస్తారు, అది చాలా చెడ్డదైన పడక."

(38,సూరతు సాద్: 55-56)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

إِنَّ أَحَدَكُمْ إِذَا مَاتَ عُرِضَ عَلَيْهِ مَقْعَدُهُ بِالْغَدَاةِ وَالْعَشِيِّ إِنْ كَانَ مِنْ أَهْلِ الْجَنَّةِ فَمِنْ أَهْلِ الْجَنَّةِ وَإِنْ كَانَ مِنْ أَهْلِ النَّارِ فَمِنْ أَهْلِ النَّارِ فَيُقَالُ هَذَا مَقْعَدُكَ حَتَّى يَبْعَثَكَ اللَّهُ يَوْمَ الْقِيَامَةِ (بخاري ومسلم)

"మీలో ఎవరైనా చనిపోయినప్పుడు అతనికి (సమాధిలో) ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉండవలసిన శాశ్వత స్థానం చూపబడుతుంది. అతను ఒక వేళ స్వర్గవాసి అయివుంటే అతనికి స్వర్గాన్ని (స్వర్గ నివాసాన్ని) చూపుతారు. ఒక వేళ అతను నరకవాసి అయివుంటే అతనికి నరకాన్ని (నరక నివాసాన్ని) చూపుతారు. తరువాత "ఇదే నీ అసలు స్థానం. నీవు ప్రళయ దినాన లేపబడిన తరువాత ఈ స్థానానికే చేరుకోవలసి ఉంటుందనీ" అతనికి చెప్పబడుతుంది. (బుఖారీ, ముస్లిం).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

وَالَّذِي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَوْ رَأَيْتُمْ مَا رَأَيْتُ لَضَحِكْتُمْ قَلِيلًا وَلَبَكَيْتُمْ كَثِيرًا قَالُوا وَمَا رَأَيْتَ يَا رَسُولَ اللَّهِ قَالَ رَأَيْتُ الْجَنَّةَ وَالنَّارَ (مسلم)

"ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో అతని సాక్షిగా! నేను చూసిన దాన్ని మీరు చూస్తే, చాలా తక్కువగా నవ్వుతారు, చాలా ఎక్కువగా ఏడుస్తారు.

https://teluguislam.net



“ఓ అల్లాహ్ ప్రవక్తా ﷺ! మీరు (అలాంటిది) ఏం చూసారని?” అని అనుచరులు ప్రశ్నించారు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ ﷺ “నేను స్వర్గాన్ని, నరకాన్ని చూసాను” అని అన్నారు. (ముస్లిం)

హ్రజత్ కఅబ్ బిన్ మాలిక్ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: إِنَّمَا نَسَمَةُ الْمُؤْمِنِ طَائِرٌ فِي شَجَرِ الْجَنَّةِ حَتَّى يَبْعَثَهُ اللَّهُ عَزَّ وَجَلَّ إِلَى جَسَدِهِ يَوْمَ الْقِيَامَةِ “విశ్వాసి ప్రాణము (రూహ్) స్వర్గంలో ఒక చెట్టుకు వ్రేలాడి ఉంటుంది. ప్రళయ దినాన అల్లాహ్ దానిని తిరిగి ఆ శరీరంలోనికి పంపే వరకూ.” (నసాయి, ఇబ్నుమాజ, అహ్మద్).

హ్రజత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: “అల్లాహ్ స్వర్గాన్ని నరకాన్ని సృష్టించిన తరువాత జిబ్రయీల్ عليه السلام ను స్వర్గానికి పొమ్మన్నాడు. దానిలో స్వర్గవాసులకై తయారు చేసి ఉన్నటువంటి (అనుగ్రహాలను) చూసిరమ్మనీ ఆదేశించాడు. అప్పుడు (జిబ్రయీల్ عليه السلام) దానిలోనికి పోయి స్వర్గవాసులకై తయారుచేసి ఉన్నటువంటి (అనుగ్రహాలను) చూసారు. తరువాత అల్లాహ్ వద్దకు తిరిగి వచ్చి ఇలా అన్నారు: “నీ గౌరవోన్నతుల సాక్షిగా! దాని (అనుగ్రహాల) గురించి ఎవరైతే వింటారో, వారందరూ తప్పక స్వర్గానికి చేరుకుంటారనీ నా అభిప్రాయం.” తరువాత స్వర్గం చుట్టు కష్టాలతో కంచు వేయమని (అల్లాహ్ దైవదూతలను) ఆదేశించాడు. ఆ తరువాత అల్లాహ్ (జిబ్రయీల్ عليه السلام ని నరకానికి) వెళ్ళు దానిలో తయారుచేసి ఉన్నటువంటి (కష్టాలను) చూసిరమ్మనీ ఆదేశించాడు. తరువాత (జిబ్రయీల్ عليه السلام) దానిని (నరకంలో ఉన్న కష్టాలను) చూసారు. తరువాత ఆయన అల్లాహ్

https://teluguislam.net



వద్దకు తిరిగివచ్చి ఇలా అన్నారు: “నీ గౌరవోన్నతుల సాక్షిగా! ఎవరైతే దాని (నరకంలో ఉన్న కష్టాలను) గురించి వింటారో వారందరూ తప్పక నరకానికి పోతారేమోననీ భయపడుతున్నాను.”[11] (ముస్లిం)

## 1-నరక నిర్వాహకులు.

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ قُوٓا۟ أَنفُسَكُمْ وَأَهْلِيكُمْ نَارًا وَقُودُهَا ٱلنَّاسُ وَٱلْحِجَارَةُ عَلَيْهَا مَلَٰٓئِكَةٌ غِلَاظٌ شِدَادٌ لَّا يَعْصُونَ ٱللَّهَ مَآ أَمَرَهُمْ وَيَفْعَلُونَ مَا يُؤْمَرُونَ ﴿٦﴾ ﴾ التحريم:6

“ఓ విశ్వసించిన ప్రజలారా! మీరు మిమ్మల్నీ, మీ సంతానం సభ్యులను నరకాగ్ని నుండి రక్షించుకోండి. దాని ఇంధనం మానవులు రాళ్ళు అవుతారు. అక్కడ (నిర్వాహకులు) బలిష్ఠులు, కఠినమ్మైన దైవదూతలు నియమించబడ్డారు. వారికి ఏ ఆజ్ఞ అయితే అల్లాహ్ ఇస్తాడో దానిని వారు (నెరవేర్చుటకై) తప్పరు. మరియు వారికి ఏ ఆజ్ఞ ఇచ్చినా దానిని శిరసావహిస్తారు.” (66,సూరతు తహ్రీమ్:6)

### పందొమ్మిది మంది అల్లాహ్ దూతలు నరక నిర్వాహకులుగా ఉన్నారు.

వారి గురించి అల్లాహ్ ఇలా తెలుపుతున్నాడు:

﴿ سَأُصْلِيهِ سَقَرَ ﴿٢٦﴾ وَمَآ أَدْرَىٰكَ مَا سَقَرُ ﴿٢٧﴾ لَا تُبْقِى وَلَا تَذَرُ ﴿٢٨﴾ لَوَّاحَةٌ لِّلْبَشَرِ ﴿٢٩﴾ عَلَيْهَا تِسْعَةَ عَشَرَ ﴿٣٠﴾ وَمَا جَعَلْنَآ أَصْحَٰبَ ٱلنَّارِ إِلَّا مَلَٰٓئِكَةً وَمَا جَعَلْنَا عِدَّتَهُمْ إِلَّا فِتْنَةً لِّلَّذِينَ كَفَرُوا۟ ﴾ المدثر:26-31

“త్వరలోనే నేనతడ్ని “సఖర్”లో పడవేస్తాను. ఆ “సఖర్” ఏమిటో నీకేం తెలుసు? (అంటే) అది (ఆ నరకం మనిషిని) మిగిలించదు, వదలిపెట్టదు. అది చర్మాన్ని మాడ్చి వేస్తుంది. దాని నిర్వహణ కోసం పందొమ్మిది మంది

---

[11] **అంటే స్వర్గాన్ని మరియు నరకాన్ని అల్లాహ్ గతకాలంలో సృష్టించాడనీ స్పష్టమవుతున్నది.**

https://teluguislam.net



(అల్లాహ్ దూతలు) నియుక్తులై ఉన్నారు. మేము అల్లాహ్ దూతలను మాత్రమే నరకానికి కార్య నిర్వాహకులుగా నియమించాము. వారి సంఖ్యను అవిశ్వాసుల కొరకు ఒక పరీక్షగా చేసాము.'' (74,సూరతుల్ ముద్దస్సిర్: 26-31)

## 2-నరకం దాని తీవ్రత మరియు దాని లోతు.

నరకంలో ఎంత మంది ప్రజలు పోయేది అసలైన సంఖ్య అల్లాహ్‌కు తప్ప ఎవరికీ తెలియదు. అయితే ఆ నరకంలో అధికమైన సంఖ్యలో మానవులు కూడా పోతారు. చివరికి అల్లాహ్ నరకాన్ని పూర్తిగా నింపేస్తాడు.ఆ నరకంలో ఒక మనిషి శరీరము అతిగా బలిసిపోతుంది. మనిషి దవడలు ఒక కొండలా ఉబ్బిపోతాయి. మనిషి భుజాలు అతి విశాలంగా పెరిగిపోతాయి. ఒక వ్యక్తి ఆ భుజముపైన మూడు రోజులపాటు నడిచిపోయేలా విశాలమైపోతాయి. అతని చర్మము చాలా మందముగా తయారవుతుంది.

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ كُنَّا مَعَ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِذْ سَمِعَ وَجْبَةً فَقَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ تَدْرُونَ مَا هَذَا قَالَ قُلْنَا اللَّهُ وَرَسُولُهُ أَعْلَمُ قَالَ هَذَا حَجَرٌ رُمِيَ بِهِ فِي النَّارِ مُنْذُ سَبْعِينَ خَرِيفًا فَهُوَ يَهْوِي فِي النَّارِ الْآنَ حَتَّى انْتَهَى إِلَى قَعْرِهَا [مسلم]

హజ్రత్ అబూ హురైరా﷛ కథనం; ఆయన ఇలా తెలుపుతున్నారు: ''ఒక రోజు మేము ప్రవక్త ముహమ్మద్ﷺతో ఉండగా హఠాత్తుగా ఒక శబ్దాన్ని విన్నాము. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ ''ఆ శబ్దము ఏమిటో మీకు తెలుసా?'' అని అడిగారు. అప్పుడు మేము ''అల్లాహ్‌కు ఆయన ప్రవక్తకే బాగా తెలుసనీ'' సమాధానమిచ్చాము. తరువాత ప్రవక్తﷺ: ''అది ఒక రాయి దానిని నరకంలో డెబ్బై సంవత్సరాల క్రితం విసరేసారు. ఈ నాటికి అది నరకంలోనికి (అడుగు భాగాన) చేరింది'' అని తెలిపారు. (ముస్లిం).

## 3-అల్లాహ్ నరకాన్ని పూర్తిగా నింపేస్తాడు.

అల్లాహ్ నరకాన్ని పూర్తిగా నింపే విషయాన్ని ఇలా తెలియజేసాడు:

﴿ يَوْمَ نَقُولُ لِجَهَنَّمَ هَلِ امْتَلَأْتِ وَتَقُولُ هَلْ مِن مَّزِيدٍ ﴾ ق :30

"ఆ రోజు మేము నరకాన్ని నీవు నిండిపోయావా? అని అడుగుతాం. అప్పుడు నరకం **'ఇంకా ఏమైన ఉందా?'** అని అంటుంది."

(50,సూరతుల్ ఖాఫ్:30)

హ|జత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం ప్రాకారం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "నరకంలో మనుషులను, జిన్నాతులను (అల్లాహ్) వేస్తూనే ఉంటాడు. అయినా నరకం ఇంకా ఏమైనా ఉందా? అని అడుగుతూనే ఉంటుంది. **చివరికి అల్లాహ్ తన పాదాన్ని నరకంలో ఉంచుతాడు.** అప్పుడు (నరకం) తనంతటా తాను సంకోచించిపోతుంది. తరువాత **"నీ గౌరవ ప్రతిష్ఠల సాక్ష్యం! ఇక చాలు. ఇక చాలు" అని (నరకం) అంటుంది.** అలాగే స్వర్గం కూడా (ప్రజలతో నిండాలనీ) ఆహ్వానిస్తూనే ఉంటుంది. చివరికి అల్లాహ్ స్వర్గానికై క్రొత్తగా (కొంత మంది ప్రజలను) సృష్టించి వారిని ప్రవేశింపజేసి స్వర్గాన్ని నింపుతాడు."

(బుఖారీ, ముస్లిం)

## ★ప్రజల ముందుకు నరకాన్ని ఈడ్చుకొని రావటం జరుగుతుంది.

హ|జత్ అబ్దుల్లాహ్ ఇబ్ను మస్వూద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: يُؤْتَى بِجَهَنَّمَ يَوْمَئِذٍ لَهَا سَبْعُونَ أَلْفَ زِمَامٍ مَعَ كُلِّ زِمَامٍ سَبْعُونَ أَلْفَ مَلَكٍ يَجُرُّونَهَا "ప్రళయం రోజు నరకాన్ని ఈడ్చుకొని రావడం జరుగుతుంది.

https://teluguislam.net


దానికి 70,డెబ్భైవేల కడియాలు ఉంటాయి. ప్రతి ఒక్క కడియానికి 70,డెబ్భైవేల అల్లాహ్ దూతలు పట్టుకొని ఈడ్చుకొని వస్తారు.'' (ముస్లిం)

## 4-నరకం యొక్క భాగాలు.

నరకంలో వివిధ శిక్షలకు వేరు వేరు భాగాలు ఉంటాయి. దాని గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు: إِنَّ الْمُنَافِقِينَ فِي الدَّرْكِ الْأَسْفَلِ مِنَ النَّارِ ''నిశ్చయంగా కపటులు నరకంలో అట్టడుగు భాగాన ఉంటారు.''

(4,సూరతున్ నిసా:145)

ప్రతి వ్యక్తికి తను చేసుకున్న కర్మల్ని బట్టి అంతస్తులు ఉంటాయి. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ﴿ أَفَمَنِ ٱتَّبَعَ رِضْوَٰنَ ٱللَّهِ كَمَنۢ بَآءَ بِسَخَطٍ مِّنَ ٱللَّهِ وَمَأْوَىٰهُ جَهَنَّمُ ۚ وَبِئْسَ ٱلْمَصِيرُ ﴿١٦٢﴾ هُمْ دَرَجَٰتٌ عِندَ ٱللَّهِ ۗ وَٱللَّهُ بَصِيرٌۢ بِمَا يَعْمَلُونَ ﴿١٦٣﴾ ﴾ ''ఒక వ్యక్తి అల్లాహ్ అభీష్టం ప్రకారం నడుచుకున్నాడు మరొక వ్యక్తి అల్లాహ్ ఆగ్రహం ప్రకారం నడుచుకున్నాడు. వారిద్దరు సమానమేనా! (కాదు) అతని నివాసం నరకం. అది పరమ చెడ్డ నివాసం. వారి కొరకు అల్లాహ్ యందు వేరు వేరు అనేక అంతస్తులు ఉన్నాయి. వారు చేసే కార్యాలన్నిటిని అల్లాహ్ చూస్తునే ఉన్నాడు.'' (3,సూరతు ఆలి ఇమ్రాన్: 162-163)

## 5-నరకం యొక్క ఇంధనం.

నరకం యొక్క ఇంధనంగా రాళ్ళు విగ్రహాలు పాపాత్ములైన తిరస్కారులు ఉంటారు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ قُوٓا۟ أَنفُسَكُمْ وَأَهْلِيكُمْ نَارًا وَقُودُهَا ٱلنَّاسُ وَٱلْحِجَارَةُ عَلَيْهَا مَلَٰٓئِكَةٌ غِلَاظٌ شِدَادٌ لَّا يَعْصُونَ ٱللَّهَ مَآ أَمَرَهُمْ وَيَفْعَلُونَ مَا يُؤْمَرُونَ ﴿٦﴾ ﴾ التحريم:6

https://teluguislam.net



‘‘ఓ విశ్వసించిన ప్రజలారా! మీరు మిమ్మల్నీ, మీ కుటుంబీకులను నరకాగ్ని నుండి రక్షించుకోండి. దాని ఇంధనం మానవులు, రాళ్ళు అవుతారు. అక్కడ (నిర్వాహకులు) బలిష్ఠులు, కఠినమైన అల్లాహ్ దూతలు నియమించబడ్డారు. వారికి ఏ ఆజ్ఞ అయితే అల్లాహ్ ఇస్తాడో, దానిని వారు (నెరవేర్చుటకై) తప్పరు. మరియు వారికి ఏ ఆజ్ఞ ఇచ్చినా దానిని శిరసావహిస్తారు.’’ (66,సూరతు తహ్రీమ్:6)

﴿ وَقُودُهَا ٱلنَّاسُ وَٱلْحِجَارَةُ أُعِدَّتْ لِلْكَٰفِرِينَ ﴿٢٤﴾ ﴾ البقرة:24

‘‘మానవులు రాళ్ళు ఇంధనం కాగల నరకాగ్నికి భయపడండి. తిరస్కారుల కోసం అది సిద్ధం చేయబడింది.’’ (2,సూరతుల్ బఖరా : 24)

﴿ إِنَّكُمْ وَمَا تَعْبُدُونَ مِن دُونِ ٱللَّهِ حَصَبُ جَهَنَّمَ أَنتُمْ لَهَا وَٰرِدُونَ ﴿٩٨﴾ لَوْ كَانَ هَٰٓؤُلَآءِ ءَالِهَةً مَّا وَرَدُوهَا ۖ وَكُلٌّ فِيهَا خَٰلِدُونَ ﴿٩٩﴾ ﴾ الأنبياء:98-99

‘‘మీరు మరియు అల్లాహ్ ను కాదనీ ఆరాధించే మీ మిథ్యాదైవాలు నరక ఇంధనం కానున్నారు. మీరందరూ దానిలోనికి పోతారు, వారు నిజంగానే ఆరాధ్యులైతే నరకానికి పోయేవారు కారు. తరువాత మీరందరూ దానిలో శాశ్వతంగా ఉంటారు.’’ (21,సూరతుల్ అంబియా:98-99)

## 6-నరకాగ్ని తీవ్రత.

అల్లాహ్ ఇలా తెలుపుతున్నాడు:

﴿ وَمَآ أَدْرَىٰكَ مَا سَقَرُ ﴿٢٧﴾ لَا تُبْقِى وَلَا تَذَرُ ﴿٢٨﴾ لَوَّاحَةٌ لِّلْبَشَرِ ﴿٢٩﴾ عَلَيْهَا تِسْعَةَ عَشَرَ ﴿٣٠﴾ ﴾ المدثر:27-30

‘‘త్వరలోనే నేనతడ్ని **‘‘సఖర్’’** లో పడవేస్తాను. ఆ **‘‘సఖర్’’** ఏమిటో నీకేం తెలుసు? అది (ఆ నరకం మనిషిని) మిగిలించదు, వదలీ పెట్టదు. అది చర్మాన్ని మాడ్చి వేస్తుంది.’’ (74,సూరతుల్ ముద్దస్సిర్: 27-30)

وَأَمَّا مَنْ خَفَّتْ مَوَٰزِينُهُۥ ﴿٨﴾ فَأُمُّهُۥ هَاوِيَةٌ ﴿٩﴾ وَمَآ أَدْرَىٰكَ مَا هِيَهْ ﴿١٠﴾ نَارٌ حَامِيَةٌۢ ﴿١١﴾

https://teluguislam.net


“మరెవరి త్రాసు పళ్ళెం తేలికగా ఉంటుందో అతని నివాసం **“హావియా”** అవుతుంది. **“హావియా”** అంటే ఏమిటో నీకేం తెలుసు. అది భగభగ మండే అగ్ని (గుండం).” (101,సూరతుల్ ఖారిఅ: 8-11)

హజ్రత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

نَارُكُمْ جُزْءٌ مِنْ سَبْعِينَ جُزْءًا مِنْ نَارِ جَهَنَّمَ، قِيلَ: يَا رَسُولَ اللَّهِ إِنْ كَانَتْ لَكَافِيَةً، قَالَ: فُضِّلَتْ عَلَيْهِنَّ بِتِسْعَةٍ وَسِتِّينَ جُزْءًا، كُلُّهُنَّ مِثْلُ حَرِّهَا. (بخاري ومسلم)

“నరకాగ్ని మీ(ఇహలోక) అగ్నికి డెబ్బై రెట్లు ఎక్కువ తీవ్రంగా ఉంటుంద”ని అన్నారు. ఈ విషయం విన్న అనుచరులు ‘అల్లాహ్ ప్రవక్తా! (కాల్చడానికి) ఈ (భూలోక)అగ్ని కూడా సరిపోతుంది కదా!’ అని అడిగారు. దానికి ప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లం): “నరకాగ్నికి మీ(ప్రాపంచిక) అగ్నిపై అరవై తొమ్మిది రెట్ల ఆధిక్యత చేయబడింది. వాటి (డెబ్బై భాగాలలోని) ప్రతి యొక్క భాగం తీవ్రత మీ(భూలోక) అగ్నిలా ఉంటుంది” అని అన్నారు. (బుఖారీ, ముస్లిం)

## 7-అగ్ని మాట్లాడుతుంది మరియు చూడగలుగుతుంది.

﴿إِذَا رَأَتْهُم مِّن مَّكَانٍ بَعِيدٍ سَمِعُوا۟ لَهَا تَغَيُّظًا وَزَفِيرًا ﴿١٢﴾﴾ الفرقان:12

“నరకం వారిని (నరకవాసులను) దూరం నుంచి చూడగానే, అప్పుడు ఆగ్రహంతో భయంకరమైన గర్జనలు చేసే శబ్దాలను (ప్రజలు) వింటారు.” (25,సూరతుల్ ఫుర్ఖాన్: 12)

హజ్రత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: تَخْرُجُ عُنُقٌ مِنَ النَّارِ يَوْمَ الْقِيَامَةِ لَهَا عَيْنَانِ تُبْصِرَانِ وَأُذُنَانِ تَسْمَعَانِ وَلِسَانٌ يَنْطِقُ يَقُولُ إِنِّي وُكِّلْتُ بِثَلَاثَةٍ بِكُلِّ جَبَّارٍ عَنِيدٍ وَبِكُلِّ مَنْ دَعَا مَعَ اللَّهِ إِلَهًا آخَرَ وَبِالْمُصَوِّرِينَ

“నరకంలో నుండి ఒక మెడ (పైకి) వస్తుంది. దానికి చూడగలిగే రెండు

https://teluguislam.net


కళ్ళూ, వినగలిగే రెండు చెవులు ఉంటాయి. మరియు మాట్లాడగలిగే ఒక నాలుక ఉంటుంది. తరువాత (నరకం): “నాకు మూడు (రకాల వ్యక్తులు) అప్పగించబడ్డారు. ప్రతి దౌర్జన్య పరుడిని మరియు అల్లాహ్‌తో సమానంగా ఇతరులను ఆరాధించిన వారిని, చిత్రాలు (విగ్రహాలు చేసేవారిని) చిత్రీకరించినవారిని” అని అంటుంది. (తిర్మిజీ, అహ్మద్, అస్ సహీహా: 512)

## 8–భూలోకంలో నరకం యొక్క ప్రభావం.

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: وَاشْتَكَتِ النَّارُ إِلَى رَبِّهَا فَقَالَتْ يَا رَبِّ أَكَلَ بَعْضِي بَعْضًا فَأَذِنَ لَهَا بِنَفَسَيْنِ نَفَسٍ فِي الشِّتَاءِ وَنَفَسٍ فِي الصَّيْفِ فَهُوَ أَشَدُّ مَا تَجِدُونَ مِنَ الْحَرِّ وَأَشَدُّ مَا تَجِدُونَ مِنَ الزَّمْهَرِيرِ.
“నరకాగ్ని అల్లాహ్‌ను ఇలా వేడుకున్నది: “నా ప్రభూ! నాలో ఒక భాగం మరొక భాగాన్ని తినేసింది. (ఈ అత్యుష్ణాన్ని భరించలేక పోతున్నా, నన్ను కాపాడు). అప్పుడు అల్లాహ్ దానికి (ప్రతి ఏడాదికి) రెండు సార్లు ఊపిరి పీల్చుకోవడానికి అనుమతిని ప్రసాదించాడు. ఒక శ్వాస చలికాలంలో మరొక శ్వాస ఎండాకాలంలో తీసుకుంటుంది. దాని వల్లనే మీరు ఎండ తీవ్రతను మరియు చలి తీవ్రతను అనుభవిస్తున్నారు.” (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: الْحَرُّ فَأَبْرِدُوا بِالصَّلَاةِ فَإِنَّ شِدَّةَ الْحَرِّ مِنْ فَيْحِ جَهَنَّمَ ... “ఎండ తీవ్రత అధికమైపోతే జుహర్ నమాజు (కాస్త ఆలస్యంగా) చల్లబడిన తరువాత చేయండి. ఎందుకంటే ఎండ తీవ్రత నరకం యొక్క జ్వలనం.”(బుఖారీ, ముస్లిం)

## 4– శాశ్వతంగా నరకంలోనే ఉండేవారు

﴿ وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَاسْتَكْبَرُوا عَنْهَا أُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٣٦﴾ ﴾

https://teluguislam.net



“ఎవరైతే మా సూక్తులను తిరస్కరించారో, వాటి పట్ల అహంకారాన్ని అవలంభించారో వారందరూ నరకవాసులే, దానిలోనే వారందరు శాశ్వతంగా ఉంటారు.” (7,సూరతుల్ ఆరాఫ్: 36)

﴿ وَالَّذِينَ كَفَرُوا لَهُمْ نَارُ جَهَنَّمَ لَا يُقْضَىٰ عَلَيْهِمْ فَيَمُوتُوا وَلَا يُخَفَّفُ عَنْهُم مِّنْ عَذَابِهَا ۚ كَذَٰلِكَ نَجْزِي كُلَّ كَفُورٍ ﴿٣٦﴾ ﴾ الفاطر:36

“ఎవరైతే (అల్లాహ్‌ను మరియు అంతిమ దినాన్ని) తిరస్కరించారో, వారి కోసం నరకాగ్ని సిద్ధంగా ఉంది. వారికి అక్కడ అంతం లేదు. చావాలను కుంటే చావు కూడా రాదు. వారిపై జరిగే నరక యాతనలు తగ్గించబడవు, ఈ విధంగా మేము సత్య తిరస్కారులకు ప్రతిఫలం ఇస్తాం.”

(35,సూరతు ఫాతిర్: 36)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: స్వర్గానికి చేరుకునేవారు స్వర్గానికి, నరకానికి చేరుకునేవారు నరకానికి చేరుకుంటారు. తరువాత వారి మధ్యన ఒక వ్యక్తి నిలబడి ఇలా కేకపెట్టి వినపిస్తాడు: ఓ స్వర్గ వాసులారా! ఇక చావు లేదూ. “ఓ నరక వాసులారా! ఇక చావు లేదూ. శాశ్వతంగా(ఇక్కడే) ఉండండీ.”(బుఖారీ)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

إِذَا صَارَ أَهْلُ الْجَنَّةِ إِلَى الْجَنَّةِ وَأَهْلُ النَّارِ إِلَى النَّارِ جِيءَ بِالْمَوْتِ حَتَّى يُجْعَلَ بَيْنَ الْجَنَّةِ وَالنَّارِ ثُمَّ يُذْبَحُ ثُمَّ يُنَادِي مُنَادٍ يَا أَهْلَ الْجَنَّةِ لَا مَوْتَ وَيَا أَهْلَ النَّارِ لَا مَوْتَ فَيَزْدَادُ أَهْلُ الْجَنَّةِ فَرَحًا إِلَى فَرَحِهِمْ وَيَزْدَادُ أَهْلُ النَّارِ حُزْنًا إِلَى حُزْنِهِمْ. (بخاري)

“స్వర్గానికి చేరుకునేవారు స్వర్గానికి, నరకానికి చేరుకునేవారు నరకానికి చేరుకున్న తరువాత మృత్యువును స్వర్గం, నరకం మధ్యకు తెస్తారు.

https://teluguislam.net



తరువాత (అందరి ముందు) దాన్ని బలి చేస్తారు. ఆ తరువాత కేకపెట్టేవాడు ఇలా కేకపెట్టి వినిపిస్తాడు: ''ఓ నరక వాసులారా! ఇక చావు లేదు, ఓ స్వర్గవాసులారా! ఇక చావు లేదు అని అనగానే, స్వర్గ వాసులకు సంతోషం ఇంకా అధికమవుతుంది. మరియు నరకవాసులకు దుఃఖం మరింత అధికమవుతుంది.'' (బుఖారీ)

హ|జత్ అబూ సయీదుల్ ఖుద్రీ ﵁ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''(ప్రళయ దినాన) మృత్యువును, చామనఛాయ రంగులో పొట్టేలు రూపంలో తీసుకురావడం జరుగుతుంది. తరువాత దానిని స్వర్గం, నరకం మధ్య నిలబెట్టుతారు. అప్పుడు (ఒక వ్యక్తి): ''ఓ స్వర్గ నివాసులారా! ఇదేమిటో మీకు తెలుసా?'' అని అడుగుతాడు.

వారు (ప్రజలు): తమ తలలను పైకెత్తి (స్వర్గములో నుండి దాన్ని) చూస్తారు. తరువాత వారు: ''అవును, ఇది మృత్యువు'' అని అంటారు.

(ఆ వ్యక్తి): ''ఓ నరక నివాసులారా! ఇదేమిటో మీకు తెలుసా?'' అని అడుగుతాడు.

వారు (ప్రజలు): తమ తలలను పైకెత్తి (నరకంలో నుండి దాన్ని) చూస్తారు. తరువాత వారు: ''అవును, ఇది మృత్యువు'' అని అంటారు.

తరువాత ఆ పొట్టేలును(మృత్యువును) నరికి చంపమని ఆదేశించబడును. అలాగే దాన్ని నరుకుతారు (అది చచ్చిపోతుంది).

చివరకు (ఆ వ్యక్తి): ''ఓ స్వర్గవాసులారా! ఇక మీకు చావు లేదు. ఓ నరక వాసులారా! ఇక మీకు చావు లేదు. శాశ్వతంగా ఉండండి'' అని అంటాడు.

ఆ తరువాత ఖుర్ఆన్ యొక్క సూక్తిని (ప్రవక్త ﷺ) ఇలా పఠించారు:

﴿وَأَنذِرْهُمْ يَوْمَ ٱلْحَسْرَةِ إِذْ قُضِىَ ٱلْأَمْرُ وَهُمْ فِى غَفْلَةٍ وَهُمْ لَا يُؤْمِنُونَ ٣٩﴾ مريم: 39

“మీరు (ముహమ్మద్) పశ్చాతాపం పడే రోజు (ప్రళయం) గురించి వారిని భయపెట్టండి. ఆ రోజు (కర్మలన్నిటికి) చివరి తీర్పు జరుగుతుంది. అయినా వారు ఏమరుపాటులో ఉన్నారు. వారు (సత్యాన్ని) విశ్వసించే స్థితిలో లేరు.” (19,సూరుతు మర్యం:39) (బుఖారీ, ముస్లిం)

## 5–నరకంలో శాశ్వతంగా ఉండేవారి పాపాలు

### 1– తిరస్కారము మరియు బహుదైవారాధన.

﴿ إِنَّ ٱلَّذِينَ كَفَرُواْ يُنَادَوْنَ لَمَقْتُ ٱللَّهِ أَكْبَرُ مِن مَّقْتِكُمْ أَنفُسَكُمْ إِذْ تُدْعَوْنَ إِلَى ٱلْإِيمَٰنِ فَتَكْفُرُونَ ﴿١٠﴾ قَالُواْ رَبَّنَآ أَمَتَّنَا ٱثْنَتَيْنِ وَأَحْيَيْتَنَا ٱثْنَتَيْنِ فَٱعْتَرَفْنَا بِذُنُوبِنَا فَهَلْ إِلَىٰ خُرُوجٍ مِّن سَبِيلٍ ﴿١١﴾ ذَٰلِكُم بِأَنَّهُۥٓ إِذَا دُعِيَ ٱللَّهُ وَحْدَهُۥ كَفَرْتُمْ وَإِن يُشْرَكْ بِهِۦ تُؤْمِنُواْ فَٱلْحُكْمُ لِلَّهِ ٱلْعَلِيِّ ٱلْكَبِيرِ ﴿١٢﴾ ﴾ المؤمن :10-12

(ప్రళయ దినాన) సత్య తిరస్కారులను పిలిచి: “ఈ రోజు మీకు మీపై వస్తున్న కోపానికంటే ఎక్కువ కోపం అల్లాహ్‌కు వచ్చేది. ఎప్పుడైతే మిమ్మల్ని (అల్లాహ్‌ను) విశ్వసించమని పిలిచినప్పుడు మీరు దాన్ని నిరాకరించినారో అప్పుడు. (తరువాత) వారు ఇలా అంటారు. “ఓ మాప్రభూ! నీవు మాకు రెండు సార్లు మరణాన్ని, రెండు సార్లు జీవితాన్ని ప్రసాదించావు. ఇప్పుడు మేము మా తప్పులను అంగీకరిస్తున్నాము. కాని ఇప్పుడు మాకు (శిక్ష నుండి) బయటపడే మార్గం ఏదైనా ఉందా? (అని అంటారు). ఆ రోజు మీకు ఏకైక అల్లాహ్ వైపుకు పిలిచినప్పుడు మీరు (చిరాకుగా) తిరస్కరించేసారు. ఇతరులను (దైవేతరులను) ఆయనకు సమానులుగా చేస్తారంటే వారిని (సంతోషంగా) విశ్వసించారు. ఇప్పుడు తీర్పునిచ్చే అధికారమంతా పరమ మహోన్నతుడైన అల్లాహ్‌కు మాత్రమే ఉంది.”

(40,సూరతు మోమిన్(గాఫిర్): 10–12)

https://teluguislam.net



## 2- ధర్మాన్ని సక్రమంగా విశ్వసించనివారు.

ప్రజలు ధర్మాన్ని సక్రమంగా విశ్వసించకుండా, దానిని నిర్వహించకపోడం వలన నరకానికి పోతారు. పాపాత్ములను చూసి స్వర్గవాసులు ఇలా అడుగుతారు:

﴿ مَا سَلَكَكُمْ فِي سَقَرَ ۝٤٢ قَالُوا لَمْ نَكُ مِنَ الْمُصَلِّينَ ۝٤٣ وَلَمْ نَكُ نُطْعِمُ الْمِسْكِينَ ۝٤٤ وَكُنَّا نَخُوضُ مَعَ الْخَائِضِينَ ۝٤٥ وَكُنَّا نُكَذِّبُ بِيَوْمِ الدِّينِ ۝٤٦ حَتَّىٰ أَتَانَا الْيَقِينُ ۝٤٧ ﴾ المدثر: 42-47

‘‘మీరు ఎందువల్ల నరకంలో పడ్డారు? (అప్పుడు వారు ఇలా సమాధానమిస్తారు). ‘‘మేము నమాజును స్థాపించలేదు. మేము పేదలకు అన్నదానం చేసేవారము కాము. మరియు మేము సత్యాన్ని తిరస్కరించే వారితో కలిసి సత్యాన్ని తిరస్కరిస్తూ ఉండేవారము. ప్రళయ దినాన్ని అబద్ధంగా భావించాము, చివరికి మాకు మృత్యువు వచ్చేసింది.’’

(74,సూరతుల్ ముద్దసిర్:42-47)

## 3- మార్గభ్రష్టులను అనుసరించడం.

మార్గభ్రష్టులను అనుసరించడం వలన నరకానికి పోతారు:

﴿ إِنَّ اللَّهَ لَعَنَ الْكَافِرِينَ وَأَعَدَّ لَهُمْ سَعِيرًا ۝٦٤ خَالِدِينَ فِيهَا أَبَدًا ۖ لَّا يَجِدُونَ وَلِيًّا وَلَا نَصِيرًا ۝٦٥ يَوْمَ تُقَلَّبُ وُجُوهُهُمْ فِي النَّارِ يَقُولُونَ يَا لَيْتَنَا أَطَعْنَا اللَّهَ وَأَطَعْنَا الرَّسُولَا ۝٦٦ وَقَالُوا رَبَّنَا إِنَّا أَطَعْنَا سَادَتَنَا وَكُبَرَاءَنَا فَأَضَلُّونَا السَّبِيلَا ۝٦٧ رَبَّنَا آتِهِمْ ضِعْفَيْنِ مِنَ الْعَذَابِ وَالْعَنْهُمْ لَعْنًا كَبِيرًا ۝٦٨ ﴾

‘‘నిశ్చయంగా అల్లాహ్ తిరస్కారుల్ని శపించాడు. వారికోసం నరకాగ్నిని సిద్ధం చేసాడు. దానిలోనే శాశ్వతంగా వారు ఉంటారు. వారికి ఎలాంటి ఆప్తమిత్రుడు లేక సహాయకుడు ఉండడు. వారి ముఖాలను అగ్నిపై (పైకి క్రిందికి) త్రిప్పినప్పుడు ‘అయ్యయ్యో! మనం అల్లాహ్‌కు విధేయులై మరియు ప్రవక్తకు విధేయులై ఉంటే ఎంత బాగుండేది’ అని అంటారు. ఓ మాప్రభూ! మేము మా నాయకులకు, మా పెద్దలకూ, విధేయులుగా

https://teluguislam.net



ఉంటిమి. మమ్మల్ని వారే రుజు మార్గం నుండి తప్పించారు. కనుక మా ప్రభూ! వారికి రెట్టింపు శిక్ష విధించు. వారిని తీవ్రంగా శపించు'' అని అంటారు. (33,సూరతుల్ అహ్జాబ్: 64-68)

## 4- కపట విశ్వాసులు.

﴿ وَعَدَ ٱللَّهُ ٱلْمُنَٰفِقِينَ وَٱلْمُنَٰفِقَٰتِ وَٱلْكُفَّارَ نَارَ جَهَنَّمَ خَٰلِدِينَ فِيهَا ۚ هِىَ حَسْبُهُمْ ۚ وَلَعَنَهُمُ ٱللَّهُ ۖ وَلَهُمْ عَذَابٌ مُّقِيمٌ ﴿٦٨﴾ ﴾ التوبة:68

''కపట స్త్రీపురుషుల కొరకు మరియు సత్య తిరస్కారుల కొరకు నరకాన్ని సిద్ధం చేసాడు. అందులోనే శాశ్వతంగా ఉంటారని అల్లాహ్ వాగ్దానం చేసాడు. ఇదే వారికి తగిన శిక్ష, అల్లాహ్ వారిని శపించాడు. మరియు వారికి శాశ్వతమైన శిక్ష తప్పదు.'' (9,సూరతు తౌబా: 68)

## 5- అహంకారం.

﴿ وَٱلَّذِينَ كَذَّبُوا۟ بِـَٔايَٰتِنَا وَٱسْتَكْبَرُوا۟ عَنْهَآ أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلنَّارِ ۖ هُمْ فِيهَا خَٰلِدُونَ ﴿٣٦﴾ ﴾

''ఎవరైతే మా సూక్తులు తిరస్కరించారో! వాటి పట్ల అహంకారాన్ని అవలంభించారో! వారందరూ నరకవాసులే. దానిలోనే వారందరు శాశ్వతంగా ఉంటారు.'' (7,సూరతుల్ ఆరాఫ్: 36)

హజ్రత్ హారిసా బిన్ వహబ్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''స్వర్గ నివాసులు ఎవరో మీకు తెలుపమంటారా? ప్రతి బలహీనుడు, మరియు దయామయుడు (హుందాతనం). వారు (ఏ విషయంలోనైనా) అల్లాహ్పై ఒట్టేసి చెప్పారంటే దాన్ని అల్లాహ్ పూర్తి చేస్తాడు. ''నరక నివాసులు ఎవరో మీకు తెలుపమంటారా? ప్రతి దుర్మార్గుడు, పొగరుబోతు, అహంకారుడు'' అని అన్నారు. (బుఖారీ, ముస్లిం)

## 6- ఘోరమ్మైన పాపాల కారణంగా నరకానికి పోతారు

ప్రవక్త ముహమ్మద్ﷺ ఉమ్మత్‌లో 73 వర్గాలలో ఒక వర్గం స్వర్గానికి పోతుంది. మిగతా వారు వారి పాపాలకు శిక్ష అనుభవించిన తరువాత మరియు అల్లాహ్ క్షమించిన తరువాత స్వర్గానికి పోతారు.

### 1- హిజ్రత్ చేయనివారు.

ధర్మాన్ని కాపాడుకొనుటకై వేరే దేశానికి వలసపోయి ఆచరించే అవకాశం ఉన్నాకూడా వలస పోకుండా అదే దేశంలో స్థిరపడి పాపాలకు గురికాబడిన వారందరూ నరకానికి పోతారు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ تَوَفَّىٰهُمُ ٱلْمَلَـٰٓئِكَةُ ظَالِمِىٓ أَنفُسِهِمْ قَالُوا۟ فِيمَ كُنتُمْ ۖ قَالُوا۟ كُنَّا مُسْتَضْعَفِينَ فِى ٱلْأَرْضِ ۚ قَالُوٓا۟ أَلَمْ تَكُنْ أَرْضُ ٱللَّهِ وَٰسِعَةً فَتُهَاجِرُوا۟ فِيهَا ۚ فَأُو۟لَـٰٓئِكَ مَأْوَىٰهُمْ جَهَنَّمُ ۖ وَسَآءَتْ مَصِيرًا ﴿٩٧﴾ إِلَّا ٱلْمُسْتَضْعَفِينَ مِنَ ٱلرِّجَالِ وَٱلنِّسَآءِ وَٱلْوِلْدَٰنِ لَا يَسْتَطِيعُونَ حِيلَةً وَلَا يَهْتَدُونَ سَبِيلًا ﴿٩٨﴾ فَأُو۟لَـٰٓئِكَ عَسَى ٱللَّهُ أَن يَعْفُوَ عَنْهُمْ ۚ وَكَانَ ٱللَّهُ عَفُوًّا غَفُورًا ﴿٩٩﴾ ﴾ النساء:97-99

“తమకు తాము అన్యాయం చేసుకున్న వారి ప్రాణాలను (అల్లాహ్) దూతలు తీస్తారు. అప్పుడు (దూతలు) వారితో: “మీరెందుకు ఇక్కడే ఉండిపోయారు” అని ప్రశ్నిస్తారు. అప్పుడు వారు: “మేము ఈ దేశంలో చాలా బలహీనులుగా ఉన్నాము” అని అంటారు. (తరువాత దూతలు) “ఏం? అల్లాహ్ భూమి విశాలంగా లేదా! మీరు మరోకచోట (దేశానికి) వలస పోయేది” అనంటారు. అలాంటి (వలసపోని)వారి నివాసం నరకం. అది పరమ చెడ్డ నివాసం. కాని బలహీనులైన స్త్రీపురుషులు మరియు పిల్లలు ఎలాంటి ఉపాయం చేసే స్థితిలో లేక, ఎటు వెళ్ళాలనే దారి అర్థంకాక ఉండి పోయిన వారు (ఈ శిక్షలకు లోనుకారు). అల్లాహ్ అలాంటి వారిని త్వరలోనే క్షమిస్తాడు. అల్లాహ్ ఎంతో క్షమాశీలి, అమిత దయామయుడు.”

(4,సూరతున్ నిసా:97-99).

https://teluguislam.net



## 2- అన్యాయంగా తీర్పు ఇచ్చినందుకు నరకానికి పోతారు.

﴿ إِنَّ ٱللَّهَ يَأۡمُرُكُمۡ أَن تُؤَدُّواْ ٱلۡأَمَٰنَٰتِ إِلَىٰٓ أَهۡلِهَا وَإِذَا حَكَمۡتُم بَيۡنَ ٱلنَّاسِ أَن تَحۡكُمُواْ بِٱلۡعَدۡلِۚ إِنَّ ٱللَّهَ نِعِمَّا يَعِظُكُم بِهِۦٓۗ إِنَّ ٱللَّهَ كَانَ سَمِيعَۢا بَصِيرٗا ٥٨ ﴾ النساء:58

"అల్లాహ్ మిమ్మల్ని ఇలా ఆదేశిస్తున్నాడు: "ఎవరైనా మిమ్మల్ని నమ్మి (ఏమైనా భద్రపరిస్తే) వారికి తిరిగి అప్పగించండి. మరియు ప్రజల మధ్య (ఏ విషయంలోనైనా) తీర్పుచేస్తే న్యాయంగా తీర్పు చెయ్యండి." నిశ్చయంగా అల్లాహ్ మీకు ఎంతో గొప్ప హితోపదేశం చేస్తున్నాడు. కచ్చితంగా అల్లాహ్ అంతా వింటున్నాడు, చూస్తున్నాడు."

(4,సూరతున్ నిసా:58)

హజ్రత్ బురైద బిన్ హుసైబ్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: మూడు రకాల న్యాయ మూర్తులు (ప్రళయ దినాన) ఉంటారు. వారిలో ఒకడు స్వర్గానికి, ఇద్దరు నరకానికి పోతారు.

**స్వర్గానికి పోయే వ్యక్తి:** "(పూర్తి) వాస్తవాన్ని గ్రహించి దాని ప్రకారం తీర్పునిస్తాడు."

**మరో వ్యక్తి:** "(పూర్తి)వాస్తవాన్ని గ్రహించినప్పటికి అన్యాయంగా తీర్పునిస్తాడు అతను నరకానికి పోతాడు."

**మూడవ వ్యక్తి:** "(పూర్తి) వాస్తవం తెలుసుకోకుండానే తీర్పునిస్తాడు. కాబట్టి అతను కూడా నరకానికి పోతాడు." (అబూదావూద్).

## 3- ప్రవక్త ముహమ్మద్ﷺపై అబద్ధాలను కల్పించినవారు.

హజ్రత్ సల్మా బిన్ అల్ అకువﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రవచించగా నేను ఇలా విన్నాను: "నేను చెప్పని విషయాలను నేను

https://teluguislam.net



(ముహమ్మద్ﷺ) చెప్పినట్టుగా ఎవరైతే ప్రచురిస్తారో! వారు నరకాన్ని తమ నివాసంగా చేసుకోండనీ'' అన్నారు. (బుఖారీ)

## 4- అహంకారులు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

لَا يَدْخُلُ الْجَنَّةَ مَنْ كَانَ فِي قَلْبِهِ مِثْقَالُ ذَرَّةٍ مِنْ كِبْرٍ قَالَ رَجُلٌ إِنَّ الرَّجُلَ يُحِبُّ أَنْ يَكُونَ ثَوْبُهُ حَسَنًا وَنَعْلُهُ حَسَنَةً قَالَ إِنَّ اللَّهَ جَمِيلٌ يُحِبُّ الْجَمَالَ الْكِبْرُ بَطَرُ الْحَقِّ وَغَمْطُ النَّاسِ. (مسلم)

''ఏ వ్యక్తి మనుసులో రవ్వంత అహంకారం ఉన్నదో వారు స్వర్గానికి వెళ్ళరు.'' దానికి ఒక వ్యక్తి: ''ఒక మనిషి తమ దుస్తులు, తమ జోళ్ళు మంచివిగా ఉండాలనీ ఇష్టపడుతాడు కదా'' అని అడిగాడు.

దానికి ప్రవక్తﷺ ఇలా బదులిచ్చారు: ''నిశ్చయంగా అల్లాహ్ సుందరుడు సౌందర్యాన్ని ఇష్ట పడుతాడు'' అని చెప్పి,

**అహంకారం అంటే:** ''వాస్తవాన్ని గ్రహించి కూడా తప్పునే సమర్థించుకోవడం, ప్రజలను హీనంగా చూడటం'' అని అన్నారు. (ముస్లిం)

## 5- అన్యాయంగా హత్యలు చేసినవారు.

అల్లాహ్ ఇలా హెచ్చరించాడు: ﴿ وَمَن يَقْتُلْ مُؤْمِنًا مُّتَعَمِّدًا فَجَزَآؤُهُۥ جَهَنَّمُ خَٰلِدًا فِيهَا وَغَضِبَ ٱللَّهُ عَلَيْهِ وَلَعَنَهُۥ وَأَعَدَّ لَهُۥ عَذَابًا عَظِيمًا ﴿٩٣﴾ ﴾

''ఉద్దేశపూర్వకంగా ఒక విశ్వాసిని హతమార్చిన దాని పరిణామం నరకమే. దానిలో శాశ్వతంగా ఉండాలి. అతనికి అల్లాహ్ ఆగ్రహం, శాపం చుట్టుకుంటుంది. అతని కొరకు ఆయన ఘోరమైన శిక్షలు సిద్ధం చేసాడు.''

(4,సూరతున్ నిసా: 93)

https://teluguislam.net



హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

لاَ يَحِلُّ دَمُ امْرِئٍ مُسْلِمٍ يَشْهَدُ أَنْ لاَّ إِلَهَ إِلاَّ اللهُ وَأَنِّي رَسُوْلُ اللهِ، إِلاَّ بِإِحْدَى ثَـلاَثٍ: اَلـنَّفْسُ بِالنَّفْسِ، وَالثَّيِّبُ الزَّانِي، وَالتَّارِكُ لِدِيْنِهِ الْمُفَارِقُ لِلْجَمَاعَةِ . (بخاري و مسلم)

**"లా ఇలాహ ఇల్లల్లాహ్,** మరియు **ముహమ్మద్ రసూలుల్లాహ్"** అని సాక్ష్యమిచ్చిన **ఏ ముస్లిమునైనా చంపడం ధర్మ సమ్మతం కాదు. అయితే మూడు కారణాలలో ఏదైనా ఒక కారణం మీద చంపవచ్చు.** "అన్యాయంగా ఎవరినైనా హత్య చేసినందుకు (ప్రతీకారంగా చంపవచ్చు), వివాహితుడై ఉండి కూడా వ్యభిచారం చేసినందుకు, ఇస్లాం ధర్మాన్ని వదలిపెట్టి మార్గ భ్రష్టుడయిపోయి ముస్లిం సమాజం నుండి విడిపోయినందుకు (మరణ దండన విధించాలి)"[12] అని తెలిపారు. (బుఖారీ ముస్లిం)

## 6– వడ్డీ తీసుకునేవారు.

వడ్డీ ఇవ్వడం, పుచ్చుకోవడం, వడ్డీ కార్యాలన్ని ఇస్లాం చట్టప్రకారం నిషేధించబడ్డాయి. దాన్ని అతిక్రమించిన వారికి నరకంలో కఠినమ్మైన శిక్షలు ఉన్నాయి. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَأَخۡذِهِمُ ٱلرِّبَوٰاْ وَقَدۡ نُهُواْ عَنۡهُ وَأَكۡلِهِمۡ أَمۡوَٰلَ ٱلنَّاسِ بِٱلۡبَٰطِلِۚ وَأَعۡتَدۡنَا لِلۡكَٰفِرِينَ مِنۡهُمۡ عَذَابًا أَلِيمًا ١٦١ ﴾

---

[12] ఇస్లాంధర్మం నిర్ణయించిన శిక్షలను చట్టప్రకారం తేలిన తరువాత వాటిని ప్రజలపై విధించే హక్కు ధర్మచట్టానికి మాత్రమే ఉంది. ఆ శిక్షలు విధించే అధికారం లేక శిక్షించే హక్కు ఇతర ప్రజలకుగాని లేక ముస్లిం సమాజానికి గాని తమ చేతులలో తీసుకొనే హక్కు ఎన్నటికి లేదు.

https://teluguislam.net



“వడ్డీ నిషేధించబడినప్పటికీ వారు దాన్ని తీసుకుంటున్నారు. ప్రజల సొమ్మును అక్రమంగా కాజేస్తున్నారు. అలాంటి అవిశ్వాసుల కొరకు మేము బాధాకరమైన నరక యాతనలను సిద్ధం చేసాము.”

(4,సూరతున్ నిసా: 161)

హజ్రత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు:

"اجْتَنِبُوْا السبْعَ الْمُوْبِقَات" قِيْلَ: يَارَسُوْلَ اللّه، وَمَا هُنَّ؟ قَالَ: "الشِّرْكُ بِاللّه، وَالسِّحْرُ، وَقَتْلُ النَّفْسِ الَّتِي حَرَّمَ اللّهُ إلاَّ بِالْحَقِّ، وَأَكْلُ الرِّبَا، وَأَكْلُ مَالِ الْيَتِيْمِ، وَالتَّوَلِّي يَوْمَ الزَّحْفِ، وَقَذْفُ الْمُحْصَنَاتِ الْغَافِلاَتِ الْمُؤْمِنَاتِ (بخاري ،مسلم)

“నాశనం చేసే ఏడు తప్పుల నుండి దూరంగా ఉండండి!” ఓ ప్రవక్తా ﷺ! ‘ఆ విషయాలేమిటీ?’ అని అనుచరులు అడిగారు. దానికి ముహమ్మద్ ﷺ ఇలా వివరించారు: “ఇతరులను అల్లాహ్‌తో సాటి చెయ్యడం, చేతబడి చెయ్యడం, ధర్మ పరంగా తప్ప అన్యాయంగా ఇతరులను హత మార్చడం, **వడ్డీని తినడం,** అనాధుల సొమ్మును (అన్యాయంగా) తినడం, యుద్ధ మైదానం నుండి (పిరికితనంతో) పారిపోవడం, శీలవంతులైన అమాయక ముస్లిం మహిళలపై అపనిందలు మోపడం” అని అన్నారు. (బుఖారీ ముస్లిం)

## 7– అన్యాయంగా ధనాన్ని కాజేసేవారు.

అల్లాహ్ ఇలా హెచ్చరించాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَأۡكُلُوٓاْ أَمۡوَٰلَكُم بَيۡنَكُم بِٱلۡبَٰطِلِ إِلَّآ أَن تَكُونَ تِجَٰرَةً عَن تَرَاضٖ مِّنكُمۡۚ وَلَا تَقۡتُلُوٓاْ أَنفُسَكُمۡۚ إِنَّ ٱللَّهَ كَانَ بِكُمۡ رَحِيمٗا ٢٩ وَمَن يَفۡعَلۡ ذَٰلِكَ عُدۡوَٰنٗا وَظُلۡمٗا فَسَوۡفَ نُصۡلِيهِ نَارٗاۚ وَكَانَ ذَٰلِكَ عَلَى ٱللَّهِ يَسِيرًا ٣٠ ﴾ النساء:29-30

https://teluguislam.net


‘‘విశ్వాసులారా! ఒకరి సొమ్మును మరొకరు అన్యాయంగా తినకండి. పరస్పర అంగీకారంతో వ్యాపారాల లావాదేవీలు చేసుకోండి. మీరు ఆత్మహత్య చేసుకోకండి. నిశ్చయంగా అల్లాహ్ మిమ్మల్ని ఎంతగానో కనికరిస్తున్నాడు. హింసా దౌర్జన్యాలద్వారా అలా చేసేవాడ్ని అతి దగ్గరలోనే మేము నరకంలో పడేస్తాము. ఇదంతా అల్లాహ్‌కు అతి సులభమైనది.’’

(4,సూరతున్ నిసా: 29-30)

## 8- చిత్రపటాలు చిత్రీకరించేవారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్తుండగా నేను ఇలా విన్నాను: ‘‘అల్లాహ్ వద్ద అందరికంటే అతి కఠినమైన శిక్షకు గురికాబోయేది చిత్ర పటాలు (విగ్రహాలు) చేసేవారు.’’

(బుఖారీ,ముస్లిం)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అబ్బాస్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్తుండగా నేను ఇలా విన్నాను:

كُلُّ مُصَوِّرٍ فِي النَّارِ يُجْعَلُ لَهُ بِكُلِّ صُورَةٍ صَوَّرَهَا نَفْسٌ تُعَذِّبُهُ فِي جَهَنَّمَ ...

‘‘చిత్రాలు చేసేవారందరూ నరకానికి పోతారు. (అతను చిత్రీకరించిన) ప్రతి చిత్రానికి బదులు చిత్రకారుడిని (అల్లాహ్) సృష్టిస్తాడు. తరువాత (వారందరినీ) నరకంలో వేసి శిక్షిస్తాడు.....’’ (బుఖారీ,ముస్లిం)

## 9- దుర్మార్గుల వైపు మొగ్గేవారు.

﴿ وَلَا تَرْكَنُوٓاْ إِلَى ٱلَّذِينَ ظَلَمُواْ فَتَمَسَّكُمُ ٱلنَّارُ ﴾ هود: 113

‘‘ఆ దుర్మార్గుల వైపు ఎంత మాత్రం మొగ్గు చూపకండి అలా చేస్తే మీకు నరకాగ్ని చుట్టుకుంటుంది.’’ (11,సూరతుల్ హూద్: 113)

## 10– శరీరం కనపడే విధంగా దుస్తులు ధరించేవారు.

హ్రజత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

صِنْفَانِ مِنْ أَهْلِ النَّارِ لَمْ أَرَهُمَا قَوْمٌ مَعَهُمْ سِيَاطٌ كَأَذْنَابِ الْبَقَرِ يَضْرِبُونَ بِهَا النَّاسَ وَنِسَاءٌ كَاسِيَاتٌ عَارِيَاتٌ مُمِيلَاتٌ مَائِلَاتٌ رُءُوسُهُنَّ كَأَسْنِمَةِ الْبُخْتِ الْمَائِلَةِ لَا يَدْخُلْنَ الْجَنَّةَ وَلَا يَجِدْنَ رِيحَهَا وَإِنَّ رِيحَهَا لَيُوجَدُ مِنْ مَسِيرَةِ كَذَا وَكَذَا . (مسلم)

“నరకానికి పోయే రెండు విధాల వ్యక్తులను నేను ఇంతవరకు చూడలేదు. “కొంత మంది వద్ద ఆవుతోకల వంటి కొరడాలు ఉంటాయి” వాటితో ప్రజలను కొడతారు. మరియు కొందరు స్త్రీలు, దుస్తులు ధరించినా కూడా నగ్నంగా ఉంటారు. (పల్చటి, బిగువైన కురచ దుస్తులు ధరించడము వలన శరీర భాగాలన్ని కనపడుతుంటాయి)తమ చేష్టలతో వారి వైపుకు మరల్చుకునే విధంగా ఉంటారు.వారి తలలు ఒంటె మెడగోపురంలా ఎత్తుగా ఉంటాయి. అలాంటి స్త్రీలు స్వర్గంలోనికి ప్రవేశించరు. దాని సువాసన కూడా పొందరు. నిశ్చయంగా దాని సువాసనను అల్లంత దూరాన ఉండగానే పొందగలరు.”

(ముస్లిం)

## 11– జంతువులను పీడించేవారు.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: “నాకు నరకం చూపబడింది. అప్పుడు నేను దానిలో ఒక బనీ ఇస్రాయీల్ స్త్రీని చూసాను. ఆమె ఒక పిల్లి కారణంగా శిక్షించ బడుతున్నది. ఆమె (ఆ పిల్లిని) కట్టేసి తినుటకై ఏమి పెట్టేది కాదు. ఏమైనా తినుటకై విడిచి పెట్టిందా అంటే అదీ చేయలేదు. దాని కారణంగా ఆ (పిల్లి) చనిపోయింది.” (ముస్లిం)

https://teluguislam.net



## 12– చిత్తశుద్ధి లేకుండ ధర్మజ్ఞానాన్ని గ్రహించేవారు.

హజ్రత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు:

مَنْ تَعَلَّمَ عِلْمًا مِمَّا يُبْتَغَى بِهِ وَجْهُ اللَّهِ عَزَّ وَجَلَّ لَا يَتَعَلَّمُهُ إِلَّا لِيُصِيبَ بِهِ عَرَضًا مِنَ الدُّنْيَا لَمْ يَجِدْ عَرْفَ الْجَنَّةِ يَوْمَ الْقِيَامَةِ يَعْنِي رِيحَهَا. (ابن ماجة، وابن حبان)

“ఎవరైతే అల్లాహ్ ప్రేమను పొందుటకై నేర్చుకునే విద్యను కేవలం ఐహిక సంపదలను పొందాలనే ఉద్దేశంతో నేర్చుకుంటారో! వారు ప్రళయ దినాన స్వర్గం సువాసన కూడా పొందలేరు.” (ఇబ్ను మాజ,అబూదావూద్, హాకిమ్)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు:“మీరు ఇతర విద్వాంసులతో పోటిపడుటకై లేక అవివేకులతో తగాదాలు పడుటకై లేదా ప్రజా సభలలో హోదా పొందాలని విద్యను నేర్చుకోకండి. ఎవరైతే అలా చేస్తారో వారి నివాసం అగ్ని అవుతుంది.”

(ఇబ్ను మాజ, ఇబ్ను హిబ్బాన్)

## 13– బంగారం, వెండి పాత్రలలో తినేవారు.

హజ్రత్ ఉమ్మె సల్మా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు:

مَنْ شَرِبَ فِي إِنَاءٍ مِنْ ذَهَبٍ أَوْ فِضَّةٍ فَإِنَّمَا يُجَرْجِرُ فِي بَطْنِهِ نَارًا مِنْ جَهَنَّمَ. (بخاري و مسلم)

“ఎవరయితే వెండి లేక బంగారు గిన్నెతో (చెంబుతో) త్రాగుతారో! నిజానికి వారు తమ పొట్టలో నరకాగ్ని గుటకలు నింపినట్లే.”

(బుఖారీ, ముస్లిం)

హజ్రత్ హుజైఫా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ప్రకటిస్తుండగా నేను ఇలా విన్నాను: “మీరు (పురుషులు) పట్టును మరియు పట్టుతో చేసిన వస్త్రాలను ధరించకండి. బంగారం మరియు వెండి పాత్రలతో (స్త్రీ పురుషులు) త్రాగకండి. ఇంకా ఆ(బంగారు) పళ్లెములలో తినకండి. అవి

ఇహలోకంలో వారి (అవిశ్వాసుల) కొరకు ఉన్నాయి. అవి పరలోకంలో (స్వర్గంలో) మీ కొరకు ఉన్నాయి.'' (బుఖారీ, ముస్లిం)

### 14- నీడనిచ్చే రేగి చెట్టును నరికేవారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుబైష్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَنْ قَطَعَ سِدْرَةً صَوَّبَ اللَّهُ رَأْسَهُ فِي النَّار. (أبوداود)

''ఎవరైతే రేగి చెట్టును నరుకుతారో అల్లాహ్ వారి తలను వంచి నరకంలో వేస్తాడు.'' (అబూదావూద్, బైహఖి, సహీహ్ అల్ జామే: 6352)

### 15- ఆత్మహత్య చేసుకొనేవారు.

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: الَّذِي يَخْنُقُ نَفْسَهُ يَخْنُقُهَا فِي النَّارِ وَالَّذِي يَطْعُنُهَا يَطْعُنُهَا فِي النَّارِ. (بخاري)

''ఎవడైతే ఉరి వేసుకొని చనిపోతాడో అతను నరకంలో ఉరి వేసుకొనే శిక్షను అనుభవిస్తాడు. ఎవరైతే కత్తితో పొడుచుకొని చనిపోతాడో అతను నరకంలో కత్తితో పొడుచుకొనే శిక్షను అనుభవిస్తాడు.'' (బుఖారీ)

## 7-కొందరు నరకానికి పోతారనే విషయాన్ని బ్రతికుండగానే పొందారు.

అవిశ్వాసులందరూ మరణించిన తరువాత శిక్షలకు గురికాబడుతారు. మరియు నరకానికి పోతారు. కొన్ని జాతులపై అల్లాహ్ యొక్క శిక్షలు అనేక విధాలుగా వచ్చాయి. వారు బ్రతికుండగానే ఆ శిక్షలను అనుభవించారు. ఇంకా నరకంలో కూడా అనుభవిస్తారు. వారి గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

https://teluguislam.net



﴿ فَكُلًّا أَخَذْنَا بِذَنۢبِهِۦ ۖ فَمِنْهُم مَّنْ أَرْسَلْنَا عَلَيْهِ حَاصِبًا وَمِنْهُم مَّنْ أَخَذَتْهُ ٱلصَّيْحَةُ وَمِنْهُم مَّنْ خَسَفْنَا بِهِ ٱلْأَرْضَ وَمِنْهُم مَّنْ أَغْرَقْنَا ۚ وَمَا كَانَ ٱللَّهُ لِيَظْلِمَهُمْ وَلَٰكِن كَانُوٓا۟ أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿٤٠﴾ ﴾ العنكبوت:40

“చివరికి ప్రతివాణ్ణి మేము అతని పాపానికిగాను పట్టుకున్నాము. తరువాత వారిలోని కొందరిపైకి రాళ్ళు విసిరే పెనుగాలిని పంపాము, మరి కొందరిని ఒక భయంకరమైన ప్రేలుడు కబళించింది, ఇంకా కొందరిని మేము భూమిలో కూరుకు పోయేలా చేసాము. మరి కొందరిని ముంచివేశాము. అల్లాహ్ వారికి అన్యాయం చేయలేదు, వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు.” (29,సూరతుల్ అన్కబూత్: 40)

అవిశ్వాసులందరూ నరకానికి పోతారు. కాని కొంత మంది దౌర్భాగ్యులు ఈ భూలోకంలో బ్రతికుండగానే వారు నరకానికి ప్రవేశిస్తారనే దుఃఖమైన వార్తను పొందారు. వారు చనిపోయిన తరువాత అనేక నరక యాతనలకు గురికాబడుతున్నారు. వారి గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَقَٰرُونَ وَفِرْعَوْنَ وَهَٰمَٰنَ ۖ وَلَقَدْ جَآءَهُم مُّوسَىٰ بِٱلْبَيِّنَٰتِ فَٱسْتَكْبَرُوا۟ فِى ٱلْأَرْضِ وَمَا كَانُوا۟ سَٰبِقِينَ ﴿٣٩﴾ فَكُلًّا أَخَذْنَا بِذَنۢبِهِۦ ۖ فَمِنْهُم مَّنْ أَرْسَلْنَا عَلَيْهِ حَاصِبًا وَمِنْهُم مَّنْ أَخَذَتْهُ ٱلصَّيْحَةُ وَمِنْهُم مَّنْ خَسَفْنَا بِهِ ٱلْأَرْضَ وَمِنْهُم مَّنْ أَغْرَقْنَا ۚ وَمَا كَانَ ٱللَّهُ لِيَظْلِمَهُمْ وَلَٰكِن كَانُوٓا۟ أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿٤٠﴾ ﴾ العنكبوت:39-40

“ఖారూన్, ఫిరౌన్, హామాన్‌లను మేము నాశనం చేసాము. మూసా వారి వద్దకు స్పష్టమైన సూచనలతో వచ్చాడు. కాని వారు తమ పెద్దరికం గురించి భూమిలో విర్రవీగారు. యథార్థానికి వారు మా(పట్టు )నుండి తప్పించుకొని పోలేరు. చివరికి ప్రతివాణ్ణి మేము అతని పాపానికి గాను పట్టుకున్నాము. తరువాత వారిలో కొందరిపైకి రాళ్ళు విసిరే పెనుగాలిని పంపాము,

మరికొందరిని ఒక భయంకరమైన ప్రేలుడు కబళించింది, ఇంకా కొందరిని మేము భూమిలోకి కూరుకు పోయేలా చేశాము. మరికొందరిని ముంచివేశాము. అల్లాహ్ వారికి అన్యాయం చేయలేదు, వారే తాముకు తాము అన్యాయం చేసుకున్నారు.'' (29,సూరతుల్ అన్కబూత్: 39-40)

**అలా అవిశ్వాసులలో అనేకులు బ్రతికుండగానే ఇహలోకంలో శిక్షలు పొంది పరలోకంలో కూడా నరక యాతనలకు గురికాబోతారనే వాస్తవాన్ని తెలుసుకున్నారు. వారిలో కొందరి పేర్లు ఇలా ఉన్నాయి.**

1-సామరీ (ప్రవక్త మూసాعَلَيْهِ السَّلَامُ కాలంలో దూడ పూజను ప్రారంభించిన వాడు). 2-నమ్రూద్. 3-ఖుద్దాద్ బిన్ సాలిఫ్. 4-ఫిరౌన్. 5-హామాన్. 6-ఖారూన్. 7-సాహిబుల్ జన్నతైన్ (నత్రూస్). 8-ప్రవక్త స్వాలెహ్ عَلَيْهِ السَّلَامُ ఒంటెను చంపినవారు. 9-ఉఖ్బా బిన్ అబూ ముఈత్. 10-వలీద్ బిన్ ముగైరా. 11-అబూ జహల్ (అమ్ర్ బిన్ హిషామ్). 12-అమ్ర్ బిన్ లుహై అల్ ఖజాయి. 13-అల్ ఆస్ బిన్ వాయిల్. 14-ఉబైబిన్ ఖలఫ్. 15-ఉమైయ్య బిన్ ఖలఫ్. 16-నజర్ బిన్ హారిస్. 17-ఉతుబా బిన్ రబీఅ. 18-షైబా బిన్ రబీఅ. 19-కఅబ్ బిన్ అష్రఫ్. 20-హుయ్యీ బిన్ అఖ్తుబ్. 21-అబ్దుల్లాహ్ బిన్ అబూ సలూల్. 22-అమ్ర్ బిన్ అబ్దే ఉద్. 23-అబూ ఆమిర్ అల్ ఫాసిఖ్. 24-ముసైలిమా అల్ కజ్జాబ్ .

**★ ప్రవక్తల కుటుంబాలలో ఉన్న అవిశ్వాసులకు కూడా నరకమేననీ అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ తెలియజేసారు. కనుక వారిలో కొన్నిపేర్లు ఇలా ఉన్నాయి.**

1-ఖాబిల్(ఆదంعَلَيْهِ السَّلَامُ కొడుకు, అతను తన సోదరుడిని చంపాడు).

2-కన్ఆన్ (ప్రవక్త నూహ్عَلَيْهِ السَّلَامُ కొడుకు). తన తండ్రిని ప్రవక్తగా అంగీకరించలేదు.

3-వాలిగా (ప్రవక్త నూహ్عَلَيْهِ السَّلَامُ భార్య). తన భర్తను ప్రవక్తగా అంగీకరించలేదు.

https://teluguislam.net



4–వాలిహా (ప్రవక్త లూత్ﷺ భార్య). తన భర్తను ప్రవక్తగా అంగీకరించలేదు.

5–ఆజర్ (ప్రవక్త ఇబ్రాహీంﷺ తండ్రి). తన పుత్రుడును ప్రవక్తగా అంగీకరించలేదు.

6–అబ్దుల్లాహ్ మరియు ఆమినా (ప్రవక్త ముహమ్మద్ﷺ తల్లిదండ్రులు).[13] వారిద్దరు అజ్ఞాన కాలంలో చనిపోయారు. ప్రవక్త ముహమ్మద్ﷺ పుట్టక ముందు తండ్రి చనిపోయారు. మరియు ముహమ్మద్ﷺ ఆరవ సంవత్సరానికి చేరుకోగానే తల్లి చనిపోయింది. ఇలా వారిద్దరు అవిశ్వాస (కుఫ్ర్) కాలంలో చనిపోయారు.

7–అబూ లహబ్ (ప్రవక్త ముహమ్మద్ﷺ బాబాయి). విశ్వసించకుండా శత్రువుగా ప్రవర్తించాడు.

8–అబూ తాలిబ్ (ప్రవక్త ముహమ్మద్ﷺ బాబాయి). విశ్వసించలేదు కాని మిత్రునిగా ప్రవర్తించారు.

---

[13]**హజ్రత్ అనస్ؓ కథనం ప్రకారం– ఒక వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ﷺతో, ఓ అల్లాహ్ ప్రవక్తాﷺ! ''నా తండ్రి ఎక్కడ ఉన్నారు?'' అని అడిగాడు. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ ''నరకంలో'' అని సమాధానమిచ్చారు. తరువాత అతను తిరిగి వెళ్ళసాగాడు, అప్పుడు ప్రవక్తﷺ అతన్ని పిలిచి ''నా తండ్రి నీ తండ్రి నరకంలో ఉన్నారు'' అని చెప్పారు. (ముస్లిం, అబూదావూద్, అహ్మద్, ఇబ్ను హిబ్బాన్)**

**హజ్రత్ అబూ హురైరాؓ కథనం ప్రాకారం; ప్రవక్త ముహమ్మద్ﷺ తమ తల్లి సమాధిని సందర్శించారు. తరువాత ఏడ్చినారు, అక్కడ ఉన్నవారు కూడా ఏడ్చేసారు. తరువాత ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నేను నా ప్రభువుతో నా తల్లికి క్షమాపణ విజ్ఞాపనకు అనుమతి కోరాను, నాకు అనుమతి ప్రసాదించ బడలేదు. తరువాత ఆమె సమాధి సందర్శనకై నేను అనుమతి కోరాను, దానికి అనుమతి ప్రసాదించబడింది. ఇక నుంచి మీరు కూడా వాటిని సందర్శించండి, ఎందుకంటే? సమాధుల సందర్శనం పరలోకాన్ని జ్ఞప్తికి తెస్తుంది.''**

**(ముస్లిం, అహ్మద్, సహీహ్ ఇబ్ను మాజ: 1277)**

**ప్రవక్త ముహమ్మద్ﷺ తన తల్లిదండ్రుల గురించి స్వయాన ఇలా తెలియజేసారు. కనుక ప్రవక్త ముహమ్మద్ﷺ ఇచ్చిన సందేశం ప్రకారమే మన విశ్వాసం కూడా ఉండాలి. ఆయన సందేశానికి మించి పోయే అర్హత మనకు ఇవ్వబడలేదు.**

https://teluguislam.net



### కొందరి జన్మమే నరకం అనుభవించుటకై ఉంటుంది.

1–ఇబ్లీస్ (నరకవాసుల ఖతీబ్ (బోధకుడు)).

2–మసీహుద్ దజ్జాల్. (ప్రళయం సమీపమున బహిర్గతమవుతాడు)

3–యాజూజ్ మాజూజ్. (ప్రళయం సమీపమున బహిర్గతమవుతారు)

### నరకానికి పోతారనే విషయం గ్రహించిన కొందరు మహిళలు:

1–వాలిగా (ప్రవక్త నూహ్عليه السلام భార్య).

2–వాలిహా (ప్రవక్త లూత్عليه السلام భార్య).

3–ఉమ్మె జమీల్ (అబూ లహబ్ భార్య).

4–బనీ ఇస్రాయీల్ జాతికి చెందిన ఒక మహిళ (ఆమెఒక పిల్లి కారణంగా నరకంలో శిక్షింపబడుతున్నది. ఆమె (ఆ పిల్లిని) కట్టేసి తినుటకై ఏమి పెట్టేది కాదు. పోనీ ఏమైనా తినుటకై విడిచిపెటిందా అంటే అదీ చేయలేదు. దాని కారణంగానే ఆ (పిల్లి) చనిపోయింది.'' (ముస్లిం)

## 8– నరకం అంతా మనుషులతో నింపబడుతుంది

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: (గగన యాత్ర 'మేరాజ్' రాత్రి) ''నా ముందర సర్వ తెగల ప్రజలను రప్పించారు. అప్పుడు నేను ఒక ప్రవక్త వెంట కొంత మంది ప్రజలను, మరొక ప్రవక్త వెంట ఒకరో ఇద్దరో వ్యక్తులను చూసాను. ఇంకొక ప్రవక్త వెంట ఒక వ్యక్తి కూడా లేనట్టుగా చూసాను....''అని తెలిపారు.

(ముస్లిం).

హ్రజత్ అబూ సయీదుల్ ఖుద్రీرضي الله عنه కథనం–ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: (ప్రళయ దినాన)

https://teluguislam.net



అల్లాహ్: ‘‘ఓ ఆదం’’ అని పిలుస్తాడు.

ఆదం عليه السلام: ‘‘నేను హాజరయ్యాను ప్రభూ! మేళ్లన్నీ నీ చేతుల్లోనే ఉన్నాయి’’ అని అంటారు.

అల్లాహ్: ‘‘నరకానికి పంపవలసిన వారిని వేరు చెయ్యి’’ అని అంటాడు.

ఆదం عليه السلام: ‘‘ఎంత మందిని వేరు చెయ్యాలి ప్రభూ!’’ అని అడుగుతారు.

అల్లాహ్: ‘‘ప్రతి వెయ్యి మందిలో తొమ్మిది వందల తొంభై తొమ్మిది మందిని’’ అని అంటాడు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా అన్నారు: ‘‘ఆ సమయమేకదా! చంటివాడు వృద్ధుడైపోయేది, ప్రతి గర్భిణీ గర్భం పడిపోయేది, ప్రజలు మైకంలో లేకపోయినప్పటికీ మైకంలో ఉన్నట్లుగా ఉంటారు. కాని అల్లాహ్ శిక్ష అనేది చాలా కఠినంగా ఉంటుంది.’’

ప్రవక్త ముహమ్మద్ﷺ అనుచరులు ఆ (ఒక్క మనిషి) విషయాన్ని విని దుఃఖంలో పడిపోయారు. ‘‘ఓ ప్రవక్తా! మాలో ఆ ఒక్కరు ఎవరై ఉంటారు?’’ అని అడిగారు.

అప్పుడు ప్రవక్తﷺ: ‘‘(మీరు భయపడకండి) సంతోషించండి. (నరకంలో) మొత్తం వెయ్యి మంది ప్రజలలో తొమ్మిది వందల తొంభై తొమ్మిది మంది యాజూజ్ మాజూజ్ జాతులకు చెందినవారు ఉంటారు.’’

(వారు నరకంలో వెయ్యి మంది ఉంటే ఒక్కడు మాత్రమే మీ నుండి నరకంలో ఉంటాడు).

తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ‘‘ఎవరి ఆధీనంలో నా ప్రాణం ఉందో ఆ శక్తిమంతుని సాక్ష్యంగా! స్వర్గంలో ఉండే మొత్తం ప్రజలలో మూడింట వంతు మీరే ఉంటారనీ ఆశిస్తున్నాను’’ అని తెలిపారు.

హదీసు ఉల్లేఖించినవారు ఇలా అంటున్నారు: "ఈ మాట వినిన తరువాత మేమంతా అల్లాహ్ ఔన్నత్యాన్ని స్తుతిస్తూ "అల్లాహు అక్బర్" అని (సంతోషంతో) కేకలు పెట్టాము. మరలా ప్రవక్త ముహమ్మద్ﷺ "ఎవరి ఆధీనంలో నా ప్రాణం ఉందో ఆ శక్తిమంతుని సాక్ష్యంగా! స్వర్గంలో ఉండే మొత్తం ప్రజలలో సగభాగం మీరే ఉంటారనీ ఆశిస్తున్నాను" అని అన్నారు. నిశ్చయంగా ఇతర సమాజాలతో (మీ ఔన్నత్యాన్ని) పోల్చితే మీరు నల్లటి ఆవు చర్మములో ఒక తెల్లటి (మెరుస్తున్న) వెంట్రుక ఉన్నట్లు. లేదా గాడిద తొడలో (బాగా కనపడే) ఒక మచ్చ ఉన్నట్లు (ప్రళయ దినాన మీ ఘనత) ఉంటుంది." (బుఖారీ)

## 1-అతి ఎక్కువగా నరకానికి స్త్రీలు పోతారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: أُرِيتُ النَّارَ فَإِذَا أَكْثَرُ أَهْلِهَا النِّسَاءُ. (بخاري ومسلم)

"నాకు నరకాగ్ని చూపించబడింది. దానిలో స్త్రీలే అందరికంటే ఎక్కువగా ఉన్నారు." (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అబూ సయీదుల్ ఖుద్రీؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

يَا مَعْشَرَ النِّسَاءِ تَصَدَّقْنَ فَإِنِّي أُرِيتُكُنَّ أَكْثَرَ أَهْلِ النَّارِ فَقُلْنَ وَبِمَ يَا رَسُولَ اللَّهِ قَالَ تُكْثِرْنَ اللَّعْنَ وَتَكْفُرْنَ الْعَشِيرَ . (بخاري ومسلم)

"ఓ స్త్రీమణులారా! మీరు అధికంగా దాన ధర్మాలు చేయండి ఎందుకంటే ఎక్కువగా నరకంలో మిమ్ములనే నేను చూసాను. ఓ ప్రవక్తా! అలా (నరకంలో స్త్రీలు) ఎందుకు ఉంటారని మేము అడిగాము? దానికి

https://teluguislam.net



ప్రవక్తﷺ: “మీరు ఎక్కువగా శపిస్తారు. మరియు భర్తలకు కృతఘ్నులై ఉంటారు” అని అన్నారు. (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ ఇమ్రాన్ ఇబ్ను హుసైన్رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: إِنَّ أَقَلَّ سَاكِنِي الْجَنَّةِ النِّسَاءُ. (مسلم)

“అందరికంటే తక్కువగా స్వర్గంలో స్త్రీలు ఉంటారు.” (ముస్లిం)

# 9- నరకం యొక్క తిండి, నీరు మరియు దుస్తులు

అల్లాహ్ ఇలా తెలుపుతున్నాడు:

﴿ تُسْقَىٰ مِنْ عَيْنٍ ءَانِيَةٍ ۝٥ لَّيْسَ لَهُمْ طَعَامٌ إِلَّا مِن ضَرِيعٍ ۝٦ لَّا يُسْمِنُ وَلَا يُغْنِي مِن جُوعٍ ۝٧ ﴾

“త్రాగుటకై వారికి సలసల కాగే నీరు ఇవ్వబడుతుంది. తినడానికి ఎండిపోయిన ముండ్లు తప్ప ఏమి ఉండదు. దానిని (తినడం) వలన బలమూ రాదు, ఆకలి కూడా తీరదు.” (88,సూరతుల్ గాషియా 5-7)

﴿ طَعَامُ ٱلْأَثِيمِ ۝٤٤ كَٱلْمُهْلِ يَغْلِي فِي ٱلْبُطُونِ ۝٤٥ كَغَلْيِ ٱلْحَمِيمِ ۝٤٦ ﴾ الدخان:44-46

“నిశ్చయంగా జఖ్ఖూం చెట్టు ఉంది. దానిని పాపాత్ములు తింటారు. అది నూనె మడ్డిలాగ ఉంటుంది. వారి కడుపులలో నూనెలాగ సలసలా ఉడికి పోతుంటుంది.” (44,సూరతు దుఖ్ఖాన్:44-46).

﴿ ثُمَّ إِنَّكُمْ أَيُّهَا ٱلضَّآلُّونَ ٱلْمُكَذِّبُونَ ۝٥١ لَآكِلُونَ مِن شَجَرٍ مِّن زَقُّومٍ ۝٥٢ فَمَالِـُٔونَ مِنْهَا ٱلْبُطُونَ ۝٥٣ فَشَٰرِبُونَ عَلَيْهِ مِنَ ٱلْحَمِيمِ ۝٥٤ فَشَٰرِبُونَ شُرْبَ ٱلْهِيمِ ۝٥٥ هَٰذَا نُزُلُهُمْ يَوْمَ ٱلدِّينِ ۝٥٦ ﴾ الواقعة:51-56

“ఓ! మీరే కదా సత్యాన్ని తిరస్కరించిన మార్గభ్రష్టులు, కచ్చితంగా మీరు జఖ్ఖూం అనే వృక్షాన్ని (ఎండిపోయిన ముళ్ళను) తింటారు. వాటిని తిని మీరు కడుపులు నింపుకుంటారు. దానిపై సలసలా కాగే నీరు. దప్పిక గొన్న

https://teluguislam.net



ఒంటెలు త్రాగినట్ట మీరు త్రాగుతారు. ఇదే తీర్పు దినాన (నరకవాసులకు) ఆతిథ్యంగా ప్రసాదించబడుతుంది.'' (56,సూరతుల్ వాఖిఆ:51-56)

﴿ هَٰذَا فَلْيَذُوقُوهُ حَمِيمٌ وَغَسَّاقٌ ۝٥٧ وَءَاخَرُ مِن شَكْلِهِۦٓ أَزْوَٰجٌ ۝٥٨ ﴾ ص:57-58

''వారు సలసలా మరిగే నీటినీ, చీము నెత్తురు ఇంకా ఇటువంటి రకరకాల (తినలేక పోయే చేదు) పదార్థాల రుచి చూడాలి.''

(38,సూరతు సాద్: 57-58).

మరోకచోట అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَلَا طَعَامٌ إِلَّا مِنْ غِسْلِينٍ ۝٣٦ لَّا يَأْكُلُهُۥٓ إِلَّا ٱلْخَٰطِـُٔونَ ۝٣٧ ﴾ الحاقة:36-37

''చీము నెత్తురు తప్ప మరేమి వారికి అక్కడ లభించదు. దానిని పాపాత్ములు మాత్రమే త్రాగుతారు.'' (69,సూరతుల్ హాఖ్ఖ:36-37)

ఇంకా అల్లాహ్ ఇలా తెలిపాడు:

﴿ وَإِن يَسْتَغِيثُوا۟ يُغَاثُوا۟ بِمَآءٍ كَٱلْمُهْلِ يَشْوِى ٱلْوُجُوهَ ۚ بِئْسَ ٱلشَّرَابُ وَسَآءَتْ مُرْتَفَقًا ۝٢٩ ﴾

''నీళ్ళు కావాలనీ అడిగినప్పుడల్లా వారికి సలసలా కాగే నూనెమడ్డి ఇవ్వబడును. దాని వలన వారి ముఖాలు మాడి పోతాయి. అది పరమ చెడు త్రాగుడు. మరియు పరమ చెడ్డ నివాసము.''

(18,సూరతుల్ కహాఫ్:29)

﴿ مِّن وَرَآئِهِۦ جَهَنَّمُ وَيُسْقَىٰ مِن مَّآءٍ صَدِيدٍ ۝١٦ يَتَجَرَّعُهُۥ وَلَا يَكَادُ يُسِيغُهُۥ ﴾

''మున్ముందు అతడికి కొరకు నరకం ఉంది. అక్కడ అతడికి చీము నెత్తురు యొక్క నీరు త్రాగించబడుతుంది. దానిని అతడు అతి కష్టంగా గుటకలు గుటకలుగా త్రాగుతాడు. అది సులభముగా గొంతులోకి (కడుపులోకి) దిగదు.'' (14,సూరతు ఇబ్రాహీమ్: 16-17)

https://teluguislam.net



హ|జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

كُلُّ مُسْكِرٍ حَرَامٌ إِنَّ عَلَى اللَّهِ عَزَّ وَجَلَّ عَهْدًا لِمَنْ يَشْرَبُ الْمُسْكِرَ أَنْ يَسْقِيَهُ مِنْ طِينَةِ الْخَبَالِ.

“మత్తు పదార్థాలన్నీ నిషేధించబడ్డాయి. ఎవరైతే మత్తు పదార్థాలు సేవిస్తారో నరకంలో వారికి నరకవాసుల చీము నెత్తురు త్రాపిస్తాడనీ అల్లాహ్ వాగ్దానం చేసాడు......” (ముస్లిం)

## 1-అగ్నిని తినేవారు.

﴿ إِنَّ ٱلَّذِينَ يَكۡتُمُونَ مَآ أَنزَلَ ٱللَّهُ مِنَ ٱلۡكِتَٰبِ وَيَشۡتَرُونَ بِهِۦ ثَمَنًا قَلِيلًا أُوْلَٰٓئِكَ مَا يَأۡكُلُونَ فِي بُطُونِهِمۡ إِلَّا ٱلنَّارَ وَلَا يُكَلِّمُهُمُ ٱللَّهُ يَوۡمَ ٱلۡقِيَٰمَةِ وَلَا يُزَكِّيهِمۡ وَلَهُمۡ عَذَابٌ أَلِيمٌ ﴾ البقرة:174

“నిశ్చయముగా ఎవరయితే అల్లాహ్ తన గ్రంథంలో అవతరింపజేసిన ఆజ్ఞలను దాచుచు, వాటిని **అతిస్వల్ప ధరకు** అమ్మేస్తున్నారో, వారు తమ పొట్టలను అగ్నితో నింపుకుంటున్నారు. ప్రళయ దినాన అల్లాహ్ వారిని ఏమాత్రం పలుకరించడు, పవిత్రులుగా చేయడు. వారికి కఠినమైన శిక్ష కలదు.” (2,సూరతుల్ బఖరా: 174)

﴿ إِنَّ ٱلَّذِينَ يَأۡكُلُونَ أَمۡوَٰلَ ٱلۡيَتَٰمَىٰ ظُلۡمًا إِنَّمَا يَأۡكُلُونَ فِي بُطُونِهِمۡ نَارًاۖ وَسَيَصۡلَوۡنَ سَعِيرًا ﴾

“ఎవరయితే అనాథుల ధనాన్ని అన్యాయంగా తింటున్నారో, వాస్తవానికి వారు తమ పొట్టలను అగ్నితో నింపుకుంటున్నారు. తొందరలోనే వారు మండే నరకాగ్నిలో త్రోయబడుతారు.” (4,సూరతున్ నిసా: 10)

## 2-నరక వాసుల దుస్తులు.

నరకంలో వారి కోసం అగ్ని దుస్తులు ఉంటాయి. కనుక అల్లాహ్ ఇలా తెలిపాడు:

﴿ فَٱلَّذِينَ كَفَرُواْ قُطِّعَتۡ لَهُمۡ ثِيَابٌ مِّن نَّارٍ يُصَبُّ مِن فَوۡقِ رُءُوسِهِمُ ٱلۡحَمِيمُ ١٩ يُصۡهَرُ بِهِۦ مَا فِي بُطُونِهِمۡ وَٱلۡجُلُودُ ٢٠ ﴾ الحج: 19 – 20

https://teluguislam.net


“ఎవరయితే (అల్లాహ్‌ను) తిరస్కరించారో వారి కొరకు అగ్ని వస్త్రాలు కత్తిరించబడి ఉన్నాయి, వారి శిరస్సులపై మరిగే నీరు కుమ్మరించ బడుతుంది. దానివల్ల వారి చర్మాలేకాదు, కడుపులోపలి భాగాలు సైతం కరిగిపోతాయి.’’ (22,సూరతుల్ హజ్:19-20)

﴿ وَتَرَى ٱلْمُجْرِمِينَ يَوْمَئِذٍ مُّقَرَّنِينَ فِى ٱلْأَصْفَادِ ۝٤٩ سَرَابِيلُهُم مِّن قَطِرَانٍ وَتَغْشَىٰ وُجُوهَهُمُ ٱلنَّارُ ۝٥٠ ﴾ ابراهيم:49-50

“ఆ రోజు నేరస్తులను నీవు చూస్తావు వారు సంకెళ్ళతో బంధించబడి ఉంటారు. వారు ‘తారు’ (గంధకపు) దుస్తులు ధరించి ఉంటారు. వారి ముఖాలను అగ్ని జ్వాలలు (నలువైపుల నుండి) క్రమ్ముకుంటాయి.’’

(14,సూరతు ఇబ్రాహీమ్: 49-50).

### 3-ప్రపంచ అనుగ్రహాలను ఒక్క క్షణంలో మరిచిపోతారు.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

يُؤْتَى بِأَنْعَمِ أَهْلِ الدُّنْيَا مِنْ أَهْلِ النَّارِ يَوْمَ الْقِيَامَةِ فَيُصْبَغُ فِي النَّارِ صَبْغَةً ثُمَّ يُقَالُ يَا ابْنَ آدَمَ هَلْ رَأَيْتَ خَيْرًا قَطُّ هَلْ مَرَّ بِكَ نَعِيمٌ قَطُّ فَيَقُولُ لَا وَاللَّهِ يَا رَبِّ .(مسلم)

“ప్రపంచములో అతి భోగ భాగ్యాలు అనుభవించిన వారికి నరకానికి తీసుకువస్తారు. నరకంలో ఒకసారి అతన్ని ముంచి పైకి తీసి, తరువాత అతన్ని “ఓ ఆదం పుత్రుడా! నీవు ఇంత వరకు ఒక్క మేలునైనా చూసావా? ఇంతవరకు ఏదైనా సుఖాన్ని పొందావా?’’ అని ప్రశ్నిస్తారు. (ఆ కష్టాల దుఃఖాన్ని అనుభవించిన తరువాత) అతను లేదు, నిజంగా లేదు ప్రభూ!’’ అని అంటాడు. (ముస్లిం)

https://teluguislam.net



హజ్రత్ అనస్ బిన్ మాలిక్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘ప్రళయం రోజు నరకంలో అందరికంటే అతి తక్కువ శిక్ష పడేవాడికి అల్లాహ్ ‘‘నీ వద్ద ఈ శిక్షకు బదులు భూలోకంలో ఏమైనా ఉంటే దాన్ని ఇచ్చేవాడివా?’’ అని అడుగుతాడు. అప్పుడు అతను, ‘అవుననీ’ అంటాడు. తరువాత అల్లాహ్ ‘‘నీవు ఆదంؑ వెన్నెముకలో ఉన్నప్పుడు దానికంటే సులభమైన విషయాన్ని (అంటే) ‘‘నాతో ఎవరినీ సాటి కల్పించకు’’ అని నిన్ను నేను కోరాను. కాని నీవు దాన్ని తిరస్కరించావు, ఇంకా నాకు ఇతరులను (దైవేతరులను) సాటిగా నిలబెట్టావు.’’

(బుఖారీ, ముస్లిం)

﴿ يُبَصَّرُونَهُمْ ۚ يَوَدُّ ٱلْمُجْرِمُ لَوْ يَفْتَدِى مِنْ عَذَابِ يَوْمِئِذٍۭ بِبَنِيهِ ﴿١١﴾ وَصَٰحِبَتِهِۦ وَأَخِيهِ ﴿١٢﴾ وَفَصِيلَتِهِ ٱلَّتِى تُـْٔوِيهِ ﴿١٣﴾ وَمَن فِى ٱلْأَرْضِ جَمِيعًا ثُمَّ يُنجِيهِ ﴿١٤﴾ كَلَّآ ۖ إِنَّهَا لَظَىٰ ﴿١٥﴾ نَزَّاعَةً لِّلشَّوَىٰ ﴿١٦﴾ ﴾ المعارج:11-16

‘‘ఆ రోజు పాపాత్ముడు శిక్ష నుండి తప్పించుకోవటానికి తన సంతానాన్నీ, తన భార్యనూ, తన సోదరులనూ, తనకు ఆశ్రయమిచ్చిన దగ్గరి బంధువులనూ, భూమండలంలోని వారందరినీ పరిహారంగా ఇచ్చి విముక్తి పొందాలని కోరుకుంటాడు. అలా ఎంత మాత్రం కాదు. నిశ్చయంగా అది ఒక భగభగ మండే (నరకాగ్ని) జ్వాల, అది చర్మాన్ని మాడ్చి వేస్తుంది.’’

(70,సూరతుల్ మఆరిజ్:11-16)

## 10-నరకంలో అనుభవించే అనేక యాతనలు

అవిశ్వాసులైన వారికి మరియు ఘోరాలు, నేరాలు చేసిన పాపాత్ములను శిక్షించే విధానాలు చాలా కఠినంగా భయంకరంగా ఉంటాయి. మరియు అవిశ్వాసులుగా ఉండి నేరాలకు దూరంగా ఉంటూ జీవించిన వారికి శిక్షలు

వేరు ఉంటాయి. అలా వారు సదా నరకంలోనే ఉండిపోతారు. మరియు విశ్వాసులుగా ఉండి కూడా నేరాలు ఘోరాలు చేసి, పాపాత్ములుగా జీవించినందుకు, వారి కర్మల మేరకు అనేక విధమ్మైన శిక్షలు అనుభవించిన తరువాత అల్లాహ్ క్షమాపణ పొంది స్వర్గానికి చేరుకుంటారు.

అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ٱلَّذِينَ كَفَرُواْ وَصَدُّواْ عَن سَبِيلِ ٱللَّهِ زِدْنَٰهُمْ عَذَابًا فَوْقَ ٱلْعَذَابِ بِمَا كَانُواْ يُفْسِدُونَ﴾ النحل: 88

“ఎవరైతే (సత్య ధర్మాన్ని) తిరస్కరించారో, మరియు ఇతరులను అల్లాహ్ మార్గం నుండి నిరోధించారో, మేము వారికి శిక్షలపై శిక్షలు విధిస్తాము, వారు (లేనిపోని) కలహాలు రేకెత్తించినందుకు ఫలితంగా.”

(16,సూరతున్ నహ్ల్:88)

## 1-అవిశ్వాసులు నరకాగ్నిలో పొందే  అతి తక్కువ బాధ.

హ|జ్రత్ అబూ సయీదుల్ ఖుద్రీ రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

إِنَّ أَهْوَنَ أَهْلِ النَّارِ عَذَابًا مَنْ لَهُ نَعْلَانِ وَشِرَاكَانِ مِنْ نَارٍ يَغْلِي مِنْهُمَا دِمَاغُهُ كَمَا يَغْلِ الْمِرْجَلُ مَا يَرَى أَنَّ أَحَدًا أَشَدُّ مِنْهُ عَذَابًا وَإِنَّهُ لَأَهْوَنُهُمْ عَذَابًا .(مسلم)

“నిశ్చయంగా నరకంలో అతి తక్కువ శిక్ష ఏమిటంటే? ఒక వ్యక్తికి అగ్నితో (తయారు చేయబడిన) డవాలీ చెప్పులు తొడిగించబడితే! ఆ అగ్నివేడి వల్ల అతని మెదడు (సలసలా) ఉడుకుతుంటుంది. ఎలాగైతే కుండలో(నీరు) ఉడుకుతుంటుందో, దానివల్ల అతను నాకంటే అతి కష్టమ్మైన యాతన మరెవరికీ ఉండదేమోననీ అనుకుంటాడు. కాని అదే అన్నిటికంటే అతి సులభమ్మైన యాతన.” (ముస్లిం)

https://teluguislam.net



## 2-మనిషి నరకంలో కరిగిపోయే శిక్షలు పొందుతాడు.

﴿ هَٰذَانِ خَصْمَانِ ٱخْتَصَمُوا۟ فِى رَبِّهِمْ ۖ فَٱلَّذِينَ كَفَرُوا۟ قُطِّعَتْ لَهُمْ ثِيَابٌ مِّن نَّارٍ يُصَبُّ مِن فَوْقِ رُءُوسِهِمُ ٱلْحَمِيمُ ﴿١٩﴾ يُصْهَرُ بِهِۦ مَا فِى بُطُونِهِمْ وَٱلْجُلُودُ ﴿٢٠﴾ ﴾ الحج: 19-20

"(సత్య ధర్మాన్ని) తిరస్కరించిన వారి కొరకై అగ్ని వస్త్రాలు తయారు చేయబడ్డాయి. వారి తలలపై సలసలా కాగే నీరు కుమ్మరించబడును. దానివల్ల వారి కడుపులోని పేగులు, వారి చర్మాలు కాలి కరిగిపోతాయి."

(22,సూరతుల్ హజ్:19-20)

హజ్రత్ అబూ సయీదుల్ ఖుద్రీ(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా ప్రవచించారు: "నిశ్చయంగా (సత్య ధర్మాన్ని తిరస్కరించిన) వారి తలలపై సలసలా కాగే నీరు కుమ్మరించబడును. ఆ నీరు వారి కడుపుల వరకు పారుతుంది. దానివల్ల వారి కడుపులో ఉన్నవన్నీ (పేగులు) తెగిపోయి వెంటనే కాళ్ళ (మధ్య) నుండి బయటకి పారుతాయి. తరువాత అతనికి (మరలా ఆ కష్టాన్ని అనుభవించుటకై) రూపాన్ని తిరిగి ఇవ్వబడును."

(తిర్మిజీ)

## 3-ముఖాలను మాడ్చేసే శిక్షలు.

﴿ لَوْ يَعْلَمُ ٱلَّذِينَ كَفَرُوا۟ حِينَ لَا يَكُفُّونَ عَن وُجُوهِهِمُ ٱلنَّارَ وَلَا عَن ظُهُورِهِمْ وَلَا هُمْ يُنصَرُونَ ﴿٣٩﴾ ﴾ الأنبياء: 39

"ఎవరైతే (అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని) తిరస్కరించారో! వారు ఆ సమయం గురించి తెలుసుకున్నట్లయితే (ఎంత బాగుండేది). ఆ రోజు వీరంతా తమ ముఖాలను, వీపులను మాడిపోనివ్వకుండా రక్షించుకోలేరు. వారికి (అక్కడ) ఎలాంటి సహాయం కూడా అందదు."

(21,సూరతుల్ అంబియా: 39).

https://teluguislam.net


﴿ تَلْفَحُ وُجُوهَهُمُ ٱلنَّارُ وَهُمْ فِيهَا كَٰلِحُونَ ﴿١٠٤﴾ ﴾ المومنون:104

“నరకాగ్ని వారి ముఖాలను మాడ్చివేస్తుంది. దానివల్ల వారి ముఖాలు (ముడతలు)ముడుచుకుపోయి (అసహ్యంగా, భయంకరంగా) ఉంటాయి.” (23,సూరతుల్ మూమినూన్: 104)

## 4–బోర్లగించి నరకానికి ఈడ్చుకొనిపోయి పడేస్తారు.

నరకవాసులను ఈడ్చుకుపోయే విషయాన్ని అల్లాహ్ ఇలా తెలిపాడు:

﴿ إِنَّ ٱلْمُجْرِمِينَ فِى ضَلَٰلٍ وَسُعُرٍ ﴿٤٧﴾ يَوْمَ يُسْحَبُونَ فِى ٱلنَّارِ عَلَىٰ وُجُوهِهِمْ ذُوقُواْ مَسَّ سَقَرَ ﴿٤٨﴾ ﴾

“నిశ్చయంగా నేరస్తులు రుజుమార్గం నుండి తప్పిపోయారు. వారికి మతి పోయింది. ప్రళయ దినాన వారి ముఖాలను బోర్లాపడేసి ఈడ్చుకుంటూ తెచ్చి నరకాగ్నిలో పడవేయబడును. వారితో “ఇప్పుడు చవి చూడండి నరకం తాకిడిని.” అని చెప్పబడుతుంది. (54,సూరతుల్ ఖమర్: 47–48)

## 5–ముఖాలు నల్లబడిపోతాయి.

విశ్వాసుల మరియు అవిశ్వాసుల ముఖాల గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ﴿ يَوْمَ تَبْيَضُّ وُجُوهٌ وَتَسْوَدُّ وُجُوهٌ ۚ فَأَمَّا ٱلَّذِينَ ٱسْوَدَّتْ وُجُوهُهُمْ أَكَفَرْتُم
بَعْدَ إِيمَٰنِكُمْ فَذُوقُواْ ٱلْعَذَابَ بِمَا كُنتُمْ تَكْفُرُونَ ﴿١٠٦﴾ ﴾ آل عمران: 106

“ఆ రోజు కొన్ని ముఖాలు ప్రకాశిస్తూ ఉంటాయి. మరియు కొన్ని ముఖాలు నల్లబడిపోతాయి. ఎవరి ముఖాలు నల్లబడిపోయాయో (వారిని ఉద్దేశించి అల్లాహ్) ఏమిటి మీరు విశ్వసించిన తరువాత మళ్ళీ తిరస్కారులై పోయారా! అందుకనీ ఇప్పుడు మీరు మీ తిరస్కారం కారణంగా నరకాగ్ని రుచిని అనుభవించండి” అని అంటాడు. (3,సూరతు ఆలి ఇమ్రాన్: 106)

﴿ وُجُوهُهُمْ قِطَعًا مِّنَ ٱلَّيْلِ مُظْلِمًا ۚ أُوْلَٰٓئِكَ أَصْحَٰبُ ٱلنَّارِ ۖ هُمْ فِيهَا خَٰلِدُونَ ﴿٢٧﴾ ﴾ يوسف:27

https://teluguislam.net


"వారి ముఖాలు కారు చీకటిలా నల్లబడిపోయి ఉంటాయి. అలాంటివారే నరకానికి పోయేవారు. వారు నరకంలోనే ఎల్లకాలం పడిఉంటారు."

(10,సూరతు యూనుస్: 27)

## 6-నలువైపుల నుండి అగ్ని చుట్టుకుంటుంది .

﴿ يَوْمَ يَغْشَىٰهُمُ ٱلْعَذَابُ مِن فَوْقِهِمْ وَمِن تَحْتِ أَرْجُلِهِمْ ﴾ الزمر:16

"ఆ (ప్రళయం) రోజు (నరక) శిక్ష వారి పైనుండి, వారి కాళ్ళ క్రింద నుండి కమ్ముకుంటుంది." (29,సూరతు అన్కబూత్: 55)

వారి కోసం వారిపైనుండి, మరియు క్రిందినుండి, అగ్ని ఛాయలు కమ్ముకొని ఉంటాయి. ఇలాంటి యాతనలకు గురికావద్దనీ అల్లాహ్ తన దాసుల్ని హెచ్చరిస్తున్నాడు: يَٰعِبَادِ فَٱتَّقُونِ "ఓ నా దాసులారా! మీరు నాతోనే భయపడండి." (39,సూరతు జుమర్: 16)

﴿ وَإِنَّ جَهَنَّمَ لَمُحِيطَةٌ بِالْكَافِرِينَ ﴾ "నిశ్చయంగా అవిశ్వాసులకు నరకం చుట్టుముట్టి ఉంది." (9,సూరతు తౌబా: 49)

## 7-గుండెలను మాడ్చేసే అగ్ని.

﴿ كَلَّا لَيُنۢبَذَنَّ فِى ٱلْحُطَمَةِ ﴿٤﴾ وَمَآ أَدْرَىٰكَ مَا ٱلْحُطَمَةُ ﴿٥﴾ نَارُ ٱللَّهِ ٱلْمُوقَدَةُ ﴿٦﴾ ٱلَّتِى تَطَّلِعُ عَلَى ٱلْأَفْـِٔدَةِ ﴿٧﴾ ﴾ الهمزة:4-7

"ఎంతమాత్రం కాదు; అతడు **"హుతమా"లో** పడవేయబడుతాడు. **'హుతమా'** అంటే ఏమిటో నీకేమి తెలుసు? అది తీవ్రంగా ప్రజ్వరిల్ల జేయబడిన దైవాగ్ని. అది గుండెలదాక చొచ్చుకు పోతుంది."

(104,సూరతు హుమజా: 4-7)

﴿ سَأُصْلِيهِ سَقَرَ ﴿٢٦﴾ وَمَآ أَدْرَىٰكَ مَا سَقَرُ ﴿٢٧﴾ لَا تُبْقِى وَلَا تَذَرُ ﴿٢٨﴾ لَوَّاحَةٌ لِّلْبَشَرِ ﴿٢٩﴾ عَلَيْهَا تِسْعَةَ عَشَرَ ﴿٣٠﴾ ﴾

“త్వరలోనే నేను వారిని “సఖర్”లో పడవేస్తాను. “సఖర్” అంటే ఏమిటో నీకేమి తెలుసు? అది (మనిషిని) మిగలించదు, వదలి పెట్టదు. అది చర్మాన్ని మాడ్చివేసేది. పందొమ్మిది మంది (దూతలు) దానిపై నియమితులై ఉన్నారు.” (74,సూరతుల్ ముదస్సిర్: 26-30)

## 8-కడుపులోని పేగులు వెలికివచ్చి అగ్నిలో పడుతాయి.

హ(జత్ ఉసామ బిన్ జైద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: “ప్రళయ దినాన ఒక మనిషిని తీసుకురాబడుతాడు. అతడు నరకంలో పడవేయబడును. అతని (పొట్టపగలి) కడుపులోని పేగులు నరకాగ్నిలో పడిపోతాయి. తరువాత అతను గానుగకు కట్టిన గాడిదలా చుట్టూ తిరుగుతూ ఉంటాడు. నరకవాసులు అతని వద్దకు వచ్చి: “ఓ ఫలాన వ్యక్తి! అదేమిటి? నీకు గతి పట్టింది? నీవు మంచిని బోధించేవాడివి, చెడు నుండి నిరోధించేవాడివి కదా”? అని ప్రశ్నిస్తారు. అప్పుడు అతను: “నేను మంచిని బోధించేవాణ్ణి, అయినా దానికి (అనుగుణంగా) ఆచరించేవాణ్ణి కాను. చెడు నుండి నిరోధించేవాణ్ణి, అయినా దాన్నే నేను చేసేవాణ్ణి” అని అంటాడు. (బుఖారీ, ముస్లిం)

## 9-నరకంలో సంకెళ్ళు మరియు గుదిబండలు మెడలలో వేసి శిక్షించబడుతారు.

﴿ خُذُوهُ فَغُلُّوهُ ﴿٣٠﴾ ثُمَّ الْجَحِيمَ صَلُّوهُ ﴿٣١﴾ ثُمَّ فِي سِلْسِلَةٍ ذَرْعُهَا سَبْعُونَ ذِرَاعًا فَاسْلُكُوهُ ﴿٣٢﴾ ﴾

(ప్రళయ దినాన) “అతనిని పట్టుకోండి! అతని మెడకు గుదిబండ కట్టండి, ఆపై అతనిని నరకంలో విసరివేయండి. తరువాత అతనిని డెబ్భై మూరల సంకెళ్ళతో బంధించండి” అని ఆజ్ఞ ఇవ్వబడుతుంది.

(69,సూరతుల్ హాఖ్ఖ: 30-32)

https://teluguislam.net


﴿ إِذِ ٱلۡأَغۡلَٰلُ فِيٓ أَعۡنَٰقِهِمۡ وَٱلسَّلَٰسِلُ يُسۡحَبُونَ ٧١ فِي ٱلۡحَمِيمِ ثُمَّ فِي ٱلنَّارِ يُسۡجَرُونَ ٧٢ ﴾ غافر : 71 – 72

"వారి మెడలలో గుదిబండలు ఉంటాయి, మరియు వారిని సంకెళ్ళతో బంధించి కాగే నీటి వైపునకు ఈడ్వబడుతారు. తరువాత నరకాగ్నిలోకి నెట్టబడుతారు.'' (40,సూరతు గాఫిర్ (మూమిన్):71–72)

## 10–పశ్చాత్తాపంతో, అవమానంతో మొరలు పెట్టుకుంటారు.

﴿ وَلَوۡ تَرَىٰٓ إِذِ ٱلۡمُجۡرِمُونَ نَاكِسُواْ رُءُوسِهِمۡ عِندَ رَبِّهِمۡ رَبَّنَآ أَبۡصَرۡنَا وَسَمِعۡنَا فَٱرۡجِعۡنَا نَعۡمَلۡ صَٰلِحًا إِنَّا مُوقِنُونَ ١٢ وَلَوۡ شِئۡنَا لَأٓتَيۡنَا كُلَّ نَفۡسٍ هُدَىٰهَا وَلَٰكِنۡ حَقَّ ٱلۡقَوۡلُ مِنِّي لَأَمۡلَأَنَّ جَهَنَّمَ مِنَ ٱلۡجِنَّةِ وَٱلنَّاسِ أَجۡمَعِينَ ١٣ فَذُوقُواْ بِمَا نَسِيتُمۡ لِقَآءَ يَوۡمِكُمۡ هَٰذَآ إِنَّا نَسِينَٰكُمۡۖ وَذُوقُواْ عَذَابَ ٱلۡخُلۡدِ بِمَا كُنتُمۡ تَعۡمَلُونَ ١٤ ﴾ السجدة:12–14

ప్రళయ దినాన "పాపాత్ములను నీవు చూస్తే! తమ ప్రభువు ముందు తలలు వంచి (భయంతో) నిలబడి ఉంటారు. మా ప్రభూ! మేమంతా (పరలోక వాస్తవాలను) చూసుకున్నాం, విన్నాం, మమ్మల్ని తిరిగి (భూలోకానికి) పంపిస్తే (కచ్చితంగా) మేము పుణ్యకార్యాలు చేస్తాం. (ఎందుకంటే ఇప్పుడు) మాకు పూర్తిగా నమ్మకం కలిగింది (అని వేడుకుంటారు). మేము (అల్లాహ్) తలుచుకుంటే ప్రతి ఒక్కరికీ సన్మార్గాన్ని ప్రసాదించేవాళ్ళం. అయినా నేను చెప్పినట్టుగానే జరిగింది. (అదేమంటే) నిశ్చయంగా నేను నరకాన్ని మానవులతో జిన్నాతులతో నింపేస్తాను. ఈరోజు కలిసే విషయాన్ని మీరు మరిచిపోయినందుకు ఈ (నరకాగ్ని) రుచిని అనుభవించండి. మేము కూడా (ఇప్పుడు) మరిచిపోతున్నాం. మీరు చేసిన కర్మలకు (ఫలితంగా) శాశ్వత నరకాగ్ని రుచిని అనుభవించండి.''

(32,సూరతు సజ్దా: 12–14)

# 11-మనిషి నరకాగ్ని నుండి ఎలా కాపాడుకోవాలి?

అవిశ్వాసము మరియు ఘోరమ్మైన పాపాలు నరకానికి తీసుకుపోయే కార్యాలని స్పష్టమ్మైనది. అదే రకంగా స్వర్గానికి తీసుకుపోయే కార్యాలు విశ్వాసం మరియు పుణ్యాలనీ మనం తెలుసుకోవాలి. కనుక స్వర్గంలో పోయేవారి గుణాల గురించి అల్లాహ్ ఇలా తెలుపుతున్నాడు: వారు (ప్రజలు) ఇలా వేడుకుంటారు:

﴿ ٱلَّذِينَ يَقُولُونَ رَبَّنَآ إِنَّنَآ ءَامَنَّا فَٱغْفِرْ لَنَا ذُنُوبَنَا وَقِنَا عَذَابَ ٱلنَّارِ ﴿١٦﴾ ﴾ آل عمران:16

“మా ప్రభూ! మేము (నిన్ను మరియు నీ ప్రవక్తను వారు తెచ్చిన గ్రంథాన్ని) విశ్వసించాము. కనుక నీవు మా తప్పులను మన్నించు. నరకాగ్ని నుండి మమ్మల్ని రక్షించు.” (3,సూరతు ఆలి ఇమ్రాన్: 16)

﴿ رَبَّنَا مَا خَلَقْتَ هَٰذَا بَٰطِلًا سُبْحَٰنَكَ فَقِنَا عَذَابَ ٱلنَّارِ ﴿١٩١﴾ رَبَّنَآ إِنَّكَ مَن تُدْخِلِ ٱلنَّارَ فَقَدْ أَخْزَيْتَهُۥ ۖ وَمَا لِلظَّٰلِمِينَ مِنْ أَنصَارٍ ﴿١٩٢﴾ رَّبَّنَآ إِنَّنَا سَمِعْنَا مُنَادِيًا يُنَادِى لِلْإِيمَٰنِ أَنْ ءَامِنُوا۟ بِرَبِّكُمْ فَـَٔامَنَّا ۚ رَبَّنَا فَٱغْفِرْ لَنَا ذُنُوبَنَا وَكَفِّرْ عَنَّا سَيِّـَٔاتِنَا وَتَوَفَّنَا مَعَ ٱلْأَبْرَارِ ﴿١٩٣﴾ رَبَّنَا وَءَاتِنَا مَا وَعَدتَّنَا عَلَىٰ رُسُلِكَ وَلَا تُخْزِنَا يَوْمَ ٱلْقِيَٰمَةِ ۗ إِنَّكَ لَا تُخْلِفُ ٱلْمِيعَادَ ﴿١٩٤﴾ ﴾ آل عمران:191-194

“మా ప్రభూ! ఇదంతా (విశ్వాన్ని) నీవు వ్యర్థంగా (లక్ష్యరహితంగా) సృష్టించలేదు. నీవు పరమ పవిత్రుడవు. మమ్మల్ని నరక యాతనల నుండి కాపాడు. మా ప్రభూ! ఎవరినైతే నీవు నరకంలో పడవేస్తావో వాణ్ణి నీవు వాస్తవానికి అవమానపరిచినట్లే. దుర్మార్గులకు సహాయం చేసేవారు ఎవ్వరూ ఉండరు. మా ప్రభూ! మేము విశ్వాసం వైపు పిలిచేవారి పిలుపుని విన్నాం. మీ ప్రభువుని విశ్వసించండనీ అనగా మేమంతా విశ్వసించాం. కనుక మా ప్రభూ! మా తప్పుల్ని క్షమించు. మా నుండి దుష్కార్యాలను తొలగించు. పుణ్యాత్ములతో పాటు మాకు మరణాన్ని ప్రసాదించు. మా ప్రభూ!

https://teluguislam.net


నీ ప్రవక్తల ద్వారా మాకై చేసిన వాగ్దానాలను ప్రసాదించు. ప్రళయ దినాన మమ్మల్ని పరాభవానికి గురి చేయకు. నిశ్చయంగా నీవు' నీ వాగ్దానాల్లకు భిన్నంగా వ్యవహరించవు.'' (3,సూరతు ఆలి ఇమ్రాన్: 191-194)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: وَلاَءِ اللهِ عَزَّ وَجَلَّ لاَ يُلْقِـي حَبِيْبَـهُ فِـي النَّـارِ ''సత్యంగా అల్లాహ్ ఎవరినైతే ఇష్టపడుతాడో, వారిని నరకంలో వేయడు.''(హాకిమ్: 12037)

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: اَلـصَّوْمُ جُنَّـةٌ ''ఉపవాసం డాలు వంటిది.'' (అహ్మద్, ఇబ్ను మాజ).

హజ్రత్ అబూ సయీద్ అల్ ఖుద్రీؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَنْ صَامَ يَوْمًا فِي سَبِيلِ اللَّهِ بَعَّدَ اللَّهُ وَجْهَهُ عَنِ النَّارِ سَبْعِينَ خَرِيفًا ''అల్లాహ్ మార్గంలో ఒక రోజు ఉపవాసమున్న వ్యక్తిని అల్లాహ్ నరకానికి దూరంగా డెబ్బైయేళ్ళ (ప్రయాణం చేసే వ్యత్యాసం) మేరకు ఉంచుతాడు.''

(బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: لاَ يَلِجُ النَّارَ أَحَدٌ بَكَى مِنْ خَشْيَةِ اللهِ عَزَّ وَجَلَّ حَتَّى يَعُوْدَ اللَّبَنَ فِي الـضَّرَعِ. ''ఎవరైతే అల్లాహ్‌కు భయపడుతూ కన్నీరు కార్చారో, వారు నరకానికి ప్రవేశించరు. ఎప్పటివరకైతే పాలు పొదుగులోకి తిరిగి పోదో!''[14].....

(తిర్మిజీ, నసాయి, అహ్మద్: 10567)

---

[14] **పొదుగులోకి పాలు తిరిగి పోయే విషయం ఎంత అసంభవమో అలాగే చిత్తశుద్ధితో అల్లాహ్‌కు భయపడి పాపాలకు దూరమై కన్నీరు పెట్టుకున్న వ్యక్తి నరకంలో పోవడం కూడా అంతే అసంభవం.**

https://teluguislam.net



హజ్రత్ అనస్ బిన్ మాలిక్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

مَنْ سَأَلَ اللَّهَ الْجَنَّةَ ثَلاث مَرَّات قَالَت الْجَنَّةُ اللَّهُمَّ أَدْخِلْهُ الْجَنَّةَ وَمَنِ اسْتَجَارَ مِنَ النَّارِ ثَلاث مَرَّاتٍ قَالَتِ النَّارُ اللَّهُمَّ أَجِرْهُ مِنَ النَّارِ .(أحمد، وإبن ماجة)

"ఎవరైతే అల్లాహ్‌ను స్వర్గాన్ని ప్రసాదించమని మూడు సార్లు వేడుకుంటాడో అతనికోసం స్వర్గం ఇలా వేడుకుంటుంది: "ఓ అల్లాహ్ అతనికి స్వర్గాన్ని ప్రసాదించు" ఒక విశ్వాసిగా ఉన్న మనిషి అల్లాహ్‌ను నరకం నుండి కాపాడమని మూడుసార్లు వేడుకుంటే అతని కోసం నరకం ఇలా వేడుకుంటుంది: "ఓ అల్లాహ్ అతన్ని నరకం నుండి కాపాడు."

(అహ్మద్, ఇబ్ను మాజ,హాకిమ్, సహీహ్ అల్ జామే: 5506)

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "కొందరు అల్లాహ్ దూతలు అల్లాహ్ స్మరణ చేసే వారిని (దాసులను) అన్వేషిస్తూ ఉంటారు. అల్లాహ్ వారితో తనకు వారికంటే ఎక్కువగా తెలిసినప్పటికీ ఇలా అడుగుతాడు:

అల్లాహ్: "నా దాసులు ఏమంటున్నారు?"

అల్లాహ్ దూతలు: "వారు నరకం నుండి నీ శరణు కోరుతున్నారు."

అల్లాహ్: "మరి వారు నరకాన్ని ఎప్పుడైనా చూసారా?"

అల్లాహ్ దూతలు: "లేదు. ప్రభూ! వారు సత్యంగా నరకాన్ని చూడనేలేదు."

అల్లాహ్: "ఒక వేళ వారు నరకాన్ని చూసిఉంటే వారి పరిస్థితి ఎలా ఉంటుంది?"

అల్లాహ్ దూతలు: "వారు ఒకవేళ నరకాన్ని చూసిఉంటే దాని బారినుండి మరింత దూరం పరుగెత్తుతారు. దానికి మరింత ఎక్కువగా భయపడతారు."

https://teluguislam.net



అల్లాహ్: "సరే, మీరంతా సాక్ష్యం ఉండండి! నేను వారిని క్షమిస్తున్నాను" అని అంటాడు. (బుఖారీ, ముస్లిం)

1–హజ్రత్ వాసిలﷺ కథనం. ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

مَنْ دَفَنَ ثَلاَثَةً مِّنَ الْوَلَدِ حَرَّمَ اللهُ عَلَيْهِ النَّارَ .(طبراني)

"ఎవరైతే తమ ముగ్గురు పిల్లలను (బాల్యంలో చనిపోతే) కోల్పోతారో, వారిపై అల్లాహ్ నరకాగ్నిని నిషేధించాడు." (తబ్రాని, సహీహ్ అల్‌జామి: 6238)

2–హజ్రత్ ఆయిషాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

لَيْسَ أَحَدٌ مِنْ أُمَّتِيْ يَعُوْلُ ثَلاَثَ بَنَاتٍ أَوْ ثَلاَثَ أَخَوَاتٍ فَيُحْسِنُ إِلَيْهِنَّ إِلاَّ كُنَّ لَهُ سِتْرًا مِنَ النَّارِ.

"నా ఉమ్మత్‌కు చెందిన ఏ వ్యక్తియైనా ముగ్గురు కూతుర్లను, లేక అక్కా చెల్లెళ్లను పోషించి, వారికి మేలు చేసినట్లయితే! నరకాగ్నికి వారంతా అడ్డుగా నిలబడుతారు." [15] (బైహఖి, సహీహ్ అల్‌జామే: 5372)

3–హజ్రత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَنْ صَلَّى لِلَّهِ أَرْبَعِينَ يَوْمًا فِي جَمَاعَةٍ يُدْرِكُ التَّكْبِيرَةَ الْأُولَى كُتِبَتْ لَهُ بَرَاءَتَانِ بَرَاءَةٌ مِنَ النَّارِ وَبَرَاءَةٌ مِنَ النِّفَاقِ (ترمذي).

"ఎవరైతే నలభై రోజుల వరకు సామూహికంగా మొదటి తక్బీర్‌లో చేరి నమాజు పాటిస్తారో! వారికి రెండు విధాల విముక్తి ప్రాప్తమవుతుంది. ఒకటి, వారు నరకాగ్ని నుండి రక్షించబడుతారు. రెండు, కాపట్యం నుండి విముక్తి పొందుతారు." (తిర్మిజీ: 241, హదీస్ హసన్)

15 తమ ప్రాణాలను నరకానికి అడ్డుపెట్టి అల్లాహ్ వద్ద సిఫారసు కోరుతారు. వారి సిఫారసు స్వీకరించబడుతుంది.

4–హ॥జ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَـنْ كَـانَ سَـهْلاً هَيِّنًـا لَيِّنًـا حَرَّمَـهُ اللهُ عَلَـى النَّـارِ "ఎవరైతే సులభవంతులుగా, మెతకవైఖరిని అనుసరించే వారిగా ఉంటారో! అల్లాహ్ వారి కొరకు నరకాన్ని నిషేధించాడు." ( హాకిమ్, సహీహ్అల్‌జామె: 6484)

5–హ॥జ్రత్ అమ్మారత బిన్ రువైబతؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ఎవరైతే ఫజర్ నమాజును మరియు అసర్ నమాజును (నిరంతరాయంగా) నెరవేరుస్తారో, వారు నరకానికి వెళ్ళరు."

(ముస్లిం)

6–హ॥జ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَا خَالَطَ قَلْبَ امْرِئٍ مُسْلِمٍ رَهَجٌ فِي سَبِيلِ اللَّهِ إِلَّـا حَـرَّمَ اللَّـهُ عَلَيْـهِ النَّـارَ. "అల్లాహ్ మార్గంలో (ధర్మపోరాటంలో) ఉన్న ఏ ముస్లిం గుండెపై దుమ్ము పడుతుందో! ఆ వ్యక్తిపై అల్లాహ్ నరకాగ్నిని నిషేధించాడు."

(అహ్మద్, సహీహ్అల్‌జామె: 5616)

7–హ॥జ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అబ్బాస్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

عَيْنَانِ لاَ تَمَسُّهُمَا النَّارُ عَيْنٌ بَكَتْ مِنْ خَشْيَةِ اللهِ وَعَيْنٌ بَاتَتْ تَحْرُسُ فِيْ سَبِيْلِ اللهِ . (ترمذي)

"రెండు కారణాల వలన కండ్లకు అగ్ని కాల్చదు. ఒకటి, అల్లాహ్‌తో భయపడి కన్నీరు కార్చిన కన్నులకు. రెండు, అల్లాహ్ మార్గంలో (అనేక కారణాల వలన) రేయంతా కాపలా కాసిన కన్నులకు."

(తిర్మిజీ, ముస్నద్ అబీయాలా: 4346)

# పదవ అధ్యాయం

## 1-స్వర్గం ఒక అద్భుతమైన జీవితం

స్వర్గం అంటే అల్లాహ్ తయారు చేసిన సర్వసుఖాలు గల శాశ్వత స్థానం. అది సుఖ సంతోషాలకు అంతు లేని ఒక నిలయం. దానిలో ఉన్న అనుగ్రహాలకు అంతు లేదు. అవన్ని స్వర్గనివాసుల కోసమే ప్రత్యేకించబడి ఉన్నాయి. దానిలో పోయే అదృష్టవంతులు అల్లాహ్ యొక్క ప్రవక్తలు. మరియు ఆ ప్రవక్తలను ఆయా కాలాలలో విశ్వసించి విధేయతను పాటించిన ప్రజలు. ఇంకా ప్రవక్త ముహమ్మద్ﷺ వచ్చిన తరువాత ప్రపంచమంతటిలో ఉన్న ఏ జాతివారైనా, ఏ రంగులో ఉన్నవారైనా, స్త్రీలైనా, పురుషులైనా, అంటే ప్రళయం వరకు పుట్టబోయే మానవులంతా అల్లాహ్‌ను మరియు ప్రవక్త ముహమ్మద్ﷺను విశ్వసించి, వారి ఆదేశాలకు అనుగుణంగా విధేయతను పాటించిన విశ్వాసులందరూ స్వర్గానికి ప్రవేశిస్తారనీ ఖుర్‌ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రవచనాల ద్వారా మాకు స్పష్టంగా తెలుస్తుంది.

అల్లాహ్‌ను విశ్వసించిన సత్యమూర్తులు, అల్లాహ్ పేరు ప్రతిష్టల కోసం పోరాడిన షహీదులు (అమరులు) మరియు పుణ్యకార్యాలు చేస్తూ చనిపోయిన విశ్వాసులందరూ అల్లాహ్ చిత్తమైతే ఆయన కరుణించి నట్లయితే తప్పక స్వర్గంలో ప్రవేశిస్తారు.

ఇక్కడ మేము స్వర్గం యొక్క అనుగ్రహాల గురించి వివరిస్తాము. అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ దాని అనుగ్రహాల పట్ల తెలిపిన విషయాలను వివరంగా మీకు తెలియజేస్తాము. అయిన ఆ స్వర్గం ప్రత్యేకతల గురించి, దానిలో ఉన్న అనుగ్రహాల గురించి, పూర్తి వాస్తవాలను మనం గ్రహించలేము. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ హదీసే ఖుదిసి ద్వారా ఇలా తెలిపారు. అల్లాహ్ ఇలా ప్రకటించాడు: "దాన్ని (స్వర్గం) నా పుణ్య దాసుల కొరకు తయారు చేసాను. వాటిని ఏ కన్నూ కనలేదు. ఏ చెవీ వినలేదు. ఏ మానవుని మనస్సులో దాని ఊహ కూడా పుట్టలేదు." ఆ తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ: కావాలంటే మీరు అల్లాహ్ సూక్తిని చదవండని ఇలా వినపించారు:

﴿ فَلَا تَعْلَمُ نَفْسٌ مَّآ أُخْفِىَ لَهُم مِّن قُرَّةِ أَعْيُنٍ جَزَآءًۢ بِمَا كَانُوا۟ يَعْمَلُونَ ﴾ السجدة:17

"వారి కర్మలకు ప్రతి ఫలంగా కళ్ళకు చల్లబరిచే ఎటువంటి సామగ్రి (అనుగ్రహాలను) వారి కొరకు దాచి పెట్టబడిందో (ఆ సామగ్రి గురించి) ఏ ప్రాణికీ తెలియదు." (32,సూరతు సజ్దా:17, బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

لَبِنَةٌ مِنْ ذَهَبٍ وَلَبِنَةٌ مِنْ فِضَّة مِلَاطُهَا الْمِسْكُ الْأَذْفَرُ حَصْبَاؤُهَا الْيَاقُوتُ وَاللُّؤْلُؤُ وَتُرْبَتُهَا الْــوَرْسُ وَالزَّعْفَرَانُ مَنْ يَدْخُلُهَا يَخْلُدُ لَا يَمُوتُ وَيَنْعَمُ لَا يَبْأَسُ لَا يَبْلَى شَبَابُهُمْ وَلَا تُخَرَّقُ ثِيَابُهُمْ.(ترمذي)

"స్వర్గం (గోడలను) యొక్క ఒక ఇటుక బంగారం, మరొకటి వెండిది. దాని పూతలు సువాసన గల కస్తూరి, దాని కప్పు ముత్యాలు, మాణిక్యాలు. మరియు దాని మన్ను కుంకుమ పువ్వులతో తయారు చేయబడింది. ఎవరైతే దానిలో ప్రవేశిస్తారో శాశ్వతంగా ఉంటారు. వారికి మరణం లేదు.

https://teluguislam.net



వారు సుఖసంతోషాలతో ఉంటారు. నిరాశ చెందరు. వారి యవ్వనం తరగదు. దుస్తులు మాసిపోవు.'' (తిర్మిజి, అహ్మద్, దారిమి).

హజ్రత్ సహల్ ఇబ్ను సఅద్ అస్సాయిదీ ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: يَقُولُ مَوْضِعُ سَوْطٍ فِي الْجَنَّةِ خَيْرٌ مِنَ الدُّنْيَا وَمَا فِيهَا ...

''స్వర్గంలో కొరడా పెట్టుకునే స్థలం ఈ ప్రపంచం కంటే దీనిలో ఉన్నవాటన్నిటి (అనుగ్రహాలన్నిటి) కంటే ఎంతో మేలైనది....'' (బుఖారీ)

## 2-స్వర్గాన్ని పొందేవారి గుణాలు

ఏకేశ్వరోపాసన చేసే మూమిన్లు స్వర్గానికి పోయేందుకు అర్హులు. ఎవరైతే అల్లాహ్‌తో ఇతరులను సాటి చేసి ఆరాధించారో, లేక అల్లాహ్‌ను తిరస్కరించారో, లేక ఇస్లాం మరియు ఈమాన్ యొక్క ముఖ్యమైన భాగాలను (ప్రళయ దినాన్ని, లేక దైవదూతలను, లేక నమాజ్‌ను, లేక జకాత్ వంటి ఇతర విషయాలను) తిరస్కరించారో అలాంటి వారందరూ నరకంలో శాశ్వతంగా ఉంటారు.

﴿ يَٰعِبَادِ لَا خَوْفٌ عَلَيْكُمُ ٱلْيَوْمَ وَلَآ أَنتُمْ تَحْزَنُونَ ﴿٦٨﴾ ٱلَّذِينَ ءَامَنُوا۟ بِـَٔايَٰتِنَا وَكَانُوا۟ مُسْلِمِينَ ﴿٦٩﴾ ٱدْخُلُوا۟ ٱلْجَنَّةَ أَنتُمْ وَأَزْوَٰجُكُمْ تُحْبَرُونَ ﴿٧٠﴾ ﴾ الزخرف:68-70

''ఓ నా దాసులారా! ఈ రోజు మీకు ఎలాంటి భయం లేదు. ఎలాంటి దుఃఖం కూడా లేదు. మా వాక్యాలను విశ్వసించి, విధేయులుగా ఉండి జీవితం గడిపినందుకు. మీరూ, మీ భార్యలూ స్వర్గంలో సంతోషంగా ప్రవేశించండి.'' (43,సూరతుజ్ జుఖ్రుఫ్:68-70)

﴿ إِنَّ ٱلَّذِينَ قَالُوا۟ رَبُّنَا ٱللَّهُ ثُمَّ ٱسْتَقَٰمُوا۟ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿١٣﴾ أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلْجَنَّةِ خَٰلِدِينَ فِيهَا جَزَآءًۢ بِمَا كَانُوا۟ يَعْمَلُونَ ﴿١٤﴾ ﴾ الأحقاف:13-14

https://teluguislam.net



“నిశ్చయంగా అల్లాహ్‌యే తమ ప్రభువనీ ప్రకటించి, దాని (ఆ మాట) పైనే స్థిరంగా ఉండిపోయిన వారికి ఎలాంటి భయం లేక దుఃఖం అంటూ ఉండదు. అటువంటి వారే స్వర్గానికి పోయే వారు. అక్కడే వారు శాశ్వతంగా ఉంటారు. వారు (ప్రపంచంలో పుణ్యకార్యాలు)చేసిన పనులకు ప్రతిఫలంగా (స్వర్గం) ప్రసాదించబడింది.” (46,సూరతుల్ అహ్ఖాఫ్: 13-14)

﴿ إِنَّمَا يُؤْمِنُ بِـَٔايَـٰتِنَا ٱلَّذِينَ إِذَا ذُكِّرُوا۟ بِهَا خَرُّوا۟ سُجَّدًا وَسَبَّحُوا۟ بِحَمْدِ رَبِّهِمْ وَهُمْ لَا يَسْتَكْبِرُونَ ۩ ﴿١٥﴾ تَتَجَافَىٰ جُنُوبُهُمْ عَنِ ٱلْمَضَاجِعِ يَدْعُونَ رَبَّهُمْ خَوْفًا وَطَمَعًا وَمِمَّا رَزَقْنَـٰهُمْ يُنفِقُونَ ﴿١٦﴾ ﴾ السجدة:15-16

“నిశ్చయంగా మా వాక్యాలను విశ్వసించేవారి (గుణాలు ఎలా ఉంటాయంటే)! మేము వారి ముందు మా సూక్తులు వినిపించి, హితోపదేశం చేయగానే సజ్దాలో పడేవారు. తమ ప్రభువు పరిశుద్ధతను స్తుతిస్తూ స్మరిస్తూ ఉంటారు. మరియు వారు అహంకారానికి పాల్పడరు. (రాత్రి ఒక భాగంలో) వారు తమ పడకలను వదలీ తమ ప్రభువును భయంతోనూ, ఆశతోనూ (ఆరాధిస్తూ) వేడుకుంటూ ఉంటారు. మరియు వారికి ప్రసాదించిన ఉపాధి నుండి (కొంత భాగాన్ని అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెడతారు.” (32,సూరతు అస్ సజ్దా: 15-16)

﴿ إِنَّ ٱلَّذِينَ يُحَآدُّونَ ٱللَّهَ وَرَسُولَهُۥٓ أُو۟لَـٰٓئِكَ فِى ٱلْأَذَلِّينَ ﴿٢٠﴾ كَتَبَ ٱللَّهُ لَأَغْلِبَنَّ أَنَا۠ وَرُسُلِىٓ ۚ إِنَّ ٱللَّهَ قَوِىٌّ عَزِيزٌ ﴿٢١﴾ لَّا تَجِدُ قَوْمًا يُؤْمِنُونَ بِٱللَّهِ وَٱلْيَوْمِ ٱلْـَٔاخِرِ يُوَآدُّونَ مَنْ حَآدَّ ٱللَّهَ وَرَسُولَهُۥ وَلَوْ كَانُوٓا۟ ءَابَآءَهُمْ أَوْ أَبْنَآءَهُمْ أَوْ إِخْوَٰنَهُمْ أَوْ عَشِيرَتَهُمْ ۚ أُو۟لَـٰٓئِكَ كَتَبَ فِى قُلُوبِهِمُ ٱلْإِيمَـٰنَ وَأَيَّدَهُم بِرُوحٍ مِّنْهُ ۖ وَيُدْخِلُهُمْ جَنَّـٰتٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَـٰرُ خَـٰلِدِينَ فِيهَا ۚ رَضِىَ ٱللَّهُ عَنْهُمْ وَرَضُوا۟ عَنْهُ ۚ أُو۟لَـٰٓئِكَ حِزْبُ ٱللَّهِ ۚ أَلَآ إِنَّ حِزْبَ ٱللَّهِ هُمُ ٱلْمُفْلِحُونَ ﴿٢٢﴾ ﴾ المجادلة:20-22

https://teluguislam.net



“నిశ్చయంగా అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను వ్యతిరేకిస్తున్నవారే పరమ నీచులు. నిశ్చయంగా నేను మరియు నా ప్రవక్తలు మాత్రమే విజయాన్ని సాధించి తీరుతామనీ అల్లాహ్ (ఈ మాటను) రాసిపెట్టాడు. నిశ్చయంగా అల్లాహ్ మహాబలాఢ్యుడు, అసాధారణ శక్తి సంపన్నుడు. అల్లాహ్‌నూ, పరలోకాన్నీ విశ్వసించేవారు అల్లాహ్‌నూ ఆయన ప్రవక్తనూ వ్యతిరేకించే వారిని ప్రేమించటాన్ని నీవు ఎన్నటికీ చూడలేవు. వారి హృదయాలలో అల్లాహ్ విశ్వాసాన్ని స్థిరంగా నాటాడు. తన తరఫు నుండి ఒక ఆత్మను ప్రసాదించి వారికి బలాన్ని ప్రసాదించాడు. అలాగే వారిని సెలయేరులు ప్రవహించే స్వర్గవనాల్లో కూడా ప్రవేశింపజేస్తాడు. అక్కడే వారు కలకాలం ఉంటారు. అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు. వారు అల్లాహ్ పట్ల సంతుష్టులయ్యారు. వారందరూ అల్లాహ్ పక్షానికి చెందినవారు. జాగ్రత్త! అల్లాహ్ పక్షం వారే విజయాన్ని పొందేవారు.”

(58,సూరతుల్ ముజాదలా: 20–22)

﴿ قَدْ أَفْلَحَ ٱلْمُؤْمِنُونَ ۝١ ٱلَّذِينَ هُمْ فِى صَلَاتِهِمْ خَـٰشِعُونَ ۝٢ وَٱلَّذِينَ هُمْ عَنِ ٱللَّغْوِ مُعْرِضُونَ ۝٣
وَٱلَّذِينَ هُمْ لِلزَّكَوٰةِ فَـٰعِلُونَ ۝٤ وَٱلَّذِينَ هُمْ لِفُرُوجِهِمْ حَـٰفِظُونَ ۝٥ إِلَّا عَلَىٰٓ أَزْوَٰجِهِمْ أَوْ مَا مَلَكَتْ
أَيْمَـٰنُهُمْ فَإِنَّهُمْ غَيْرُ مَلُومِينَ ۝٦ فَمَنِ ٱبْتَغَىٰ وَرَآءَ ذَٰلِكَ فَأُو۟لَـٰٓئِكَ هُمُ ٱلْعَادُونَ ۝٧ وَٱلَّذِينَ هُمْ
لِأَمَـٰنَـٰتِهِمْ وَعَهْدِهِمْ رَٰعُونَ ۝٨ وَٱلَّذِينَ هُمْ عَلَىٰ صَلَوَٰتِهِمْ يُحَافِظُونَ ۝٩ أُو۟لَـٰٓئِكَ هُمُ ٱلْوَٰرِثُونَ ۝١٠
ٱلَّذِينَ يَرِثُونَ ٱلْفِرْدَوْسَ هُمْ فِيهَا خَـٰلِدُونَ ۝١١ ﴾ المومنون:1–11

“నిశ్చయంగా విశ్వాసులందరూ తప్పకుండా విజయాన్ని పొందుతారు. అలాంటి వారందరూ తమ నమాజులో వినయ నమ్రతలు పాటిస్తూ ఉంటారు. పనికిమాలిన విషయాలకు దూరంగా ఉంటారు. తమ సంపద నుండి జకాత్ చెల్లిస్తారు. తమ మర్మావయవాలు కాపాడుకుంటారు. కాని

తమ భార్యల మరియు తమ అధీనంలో ఉన్న (బానిసస్త్రీలు యుద్ధఖైదీలుగా తమ హక్కులో వచ్చినవారు) స్త్రీల విషయంలో తప్ప. వారిపై ఎలాంటి దోషం లేదు. వారిని తప్ప మరేదయినా కోరేవారే హద్దులను అతిక్రమించిన వారు. ఇంకా తమ అప్పగింతలకు, తమ ఒప్పందాలకు కట్టుబడి ఉంటారు. తమ నమాజులను క్రమం తప్పకుండా పాటిస్తూ ఉంటారు. అలాంటి వారంతా ఫిర్‌దౌస్ అనే స్వర్గానికి వారసులవుతారు. అందులోనే వారు శాశ్వతంగా ఉంటారు.'' (23, ,సూరతు మూమినూన్: 1-11)

## 1- స్వర్గం పొందుటకై మనం చేసే ఆరాధనలన్నీ వెల కట్టలేవు.

స్వర్గం చాలా ఘనమైనది. దాన్ని మనం పొందుటకై మన జీవితమంతా ఆరాధనలు చేసినా దాని విలువకు మనం చేరలేము. అయిన అల్లాహ్ తన కరుణ కటాక్షాలు వెదజల్లి విశ్వాసులుగా ఉన్న దాసులను క్షమించి కానుకగా ఆ స్వర్గాన్ని ప్రసాదిస్తాడు.

హజ్రత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: ''మీలో ఏ ఒక్కరు తమ ఆరాధనల కారణంగా స్వర్గంలో ప్రవేశంచలేరు. అప్పుడు కొందరు: ''మీరు కూడా ప్రవేశించలేరా?'' అని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను ప్రశ్నించారు. ''నేను కూడా ప్రవేశించలేను. కాని అల్లాహ్ తన దయతో, కరుణతో నన్ను కప్పుకుని కరుణిస్తే తప్ప'' అని సమాధానమిచ్చారు. (ముస్లిం)

https://teluguislam.net



# 3–స్వర్గానికి పోవుటకై సిఫారసు

## 1–స్వర్గానికి పోవుటకై అల్లాహ్ యందు సిఫారసు.

ప్రళయ దినాన ప్రజలంతా తమ తమ పాపాల పుణ్యాల మేరకు భయాందోళనలో, అశాంతికి గురికాబడి ఉంటారు. కఠినమ్మైన స్థితిలో, బిత్తరపోయిన జంతువుల్లా, అటూఇటూ పరుగులు పెడుతూ ఉంటారు. వారు తమ శాంతి సుఖాలకై సర్వ ప్రయత్నాలు చేస్తుంటారు. ఆ రోజు ఎవరికీ అల్లాహ్ ముందు నిలబడి మాట్లాడే శక్తి ఉండదు. అప్పుడు ప్రజలందరూ ప్రవక్తల వద్దకు వచ్చి అల్లాహ్ దగ్గర సిఫారసు చేయమని విన్నవించుకుంటారు.

ప్రజలంతా ఒక్కొక ప్రవక్త వద్దకు పోయి సిఫారసు చేయమని బతిమాలుతారు. ప్రతి ప్రవక్తా ‘‘నేను అల్లాహ్ ముందు సిఫారసు అడుగలేను. మీరు మరో ప్రవక్త వద్దకు వెళ్ళండనీ చెప్పి, ప్రతి ప్రవక్త గారు ఒక (సాకును) చెప్పి (సిఫారసు చేయకుండా) తప్పుకుంటారు. చివరకు ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు ప్రజలందరు వస్తారు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ సిఫారసు చేయుటకు అంగీకరిస్తారు.

ఎందుకంటే అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ وَكَم مِّن مَّلَكٍ فِي ٱلسَّمَٰوَٰتِ لَا تُغۡنِي شَفَٰعَتُهُمۡ شَيۡـًٔا إِلَّا مِنۢ بَعۡدِ أَن يَأۡذَنَ ٱللَّهُ لِمَن يَشَآءُ وَيَرۡضَىٰٓ ﴾

‘‘ఆకాశాలలో ఎంతో మంది అల్లాహ్ దూతలు ఉన్నారు. కాని వారి సిఫారసు ఏ మాత్రం ఉపయోగ పడదు. అల్లాహ్ ఎవరిని గురించైతే ఏదైనా విన్నపం వినదలుస్తాడో, ఎవడైతే ఆయనకు ఇష్టుడో, అటువంటి వ్యక్తి విషయంలో దానికి (సిఫారసుకు) అనుమతిని ఇస్తేనే తప్ప.’’(53,సూరతున్ నజ్మ్: 26)

https://teluguislam.net



మరోకచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: ﴿ مَا مِن شَفِيعٍ إِلَّا مِنۢ بَعۡدِ إِذۡنِهِۦ ﴾
“ఆయన అనుమతి ఇస్తే తప్ప ఎవడూ సిఫారసు చేయలేడు.”

(10,సూరతు యూనుస్:3)

హజ్రత్ హుజైఫా బిన్ యమాన్ﷺ. మరియు హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

“ప్రళయం రోజు అల్లాహ్ ప్రజలందరినీ సమీకరిస్తాడు. అప్పుడు విశ్వాసులందరూ (అల్లాహ్ వద్దకు) వస్తారు. వారి కోసం స్వర్గం దగ్గరకు చేర్చబడును.” తరువాత ప్రజలందరూ హజ్రత్ ఆదంعليه السلام వద్దకు వచ్చి ఇలా అంటారు:

ఓ మా తండ్రి! “మా కోసం స్వర్గాన్ని తెరవమని (అల్లాహ్‌ను) వేడుకోండి.”

అప్పుడు హజ్రత్ ఆదంعليه السلام: “మీ తండ్రి తప్పు చేసినందువలనే కదా! మీరంతా స్వర్గం నుండి బహిష్కరించబడింది. కనుక నాకు (సిఫారసు చేసే) అర్హత లేదనీ” సమాధానమిస్తారు. .....

ఇలా ప్రజలు ప్రతి ప్రవక్త వద్దకు పోతే ప్రతి ఒక్క ప్రవక్త ఒక (సాకును) చూపుతారు. చివరకి ముహమ్మద్ﷺ సిఫారసు చేస్తాననీ అంగీకరించి, అల్లాహ్ సమక్షంలో సాష్టాంగపడి, అల్లాహ్ పవిత్రతలను స్తుతించి, సిఫారసు కోరుతారు.” (ముస్లిం)

## 4–స్వర్గానికి పోయేవారు

### 1– విశ్వాసులు స్వర్గానికి పోతారు.

అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ وَعَدَ ٱللَّهُ ٱلۡمُؤۡمِنِينَ وَٱلۡمُؤۡمِنَٰتِ جَنَّٰتٍ تَجۡرِي مِن تَحۡتِهَا ٱلۡأَنۡهَٰرُ خَٰلِدِينَ فِيهَا وَمَسَٰكِنَ طَيِّبَةً فِي جَنَّٰتِ عَدۡنٍۚ وَرِضۡوَٰنٌ مِّنَ ٱللَّهِ أَكۡبَرُۚ ذَٰلِكَ هُوَ ٱلۡفَوۡزُ ٱلۡعَظِيمُ ﴾ التوبة:72

https://teluguislam.net



“విశ్వాసులైన పురుషులకూ, స్త్రీలకూ అల్లాహ్ వాగ్దానం చేసాడు. క్రింద పారే (జీవ) నదులను ప్రసాదిస్తాననీ. వారు దాని(స్వర్గం)లో శాశ్వతంగా ఉంటారు. నిత్యము కళకళలాడే ఆ ఉద్యాన వనాలలో వారి కొరకు పరిశుద్ధమైన నివాసాలు ఉంటాయి. మరియు అన్నిటికంటే మించిన (అక్కడ) అల్లాహ్ ప్రసన్నతను పొందుతారు. అదే (విశ్వాసులకు) గొప్ప విజయం.” (9,సూరతు తౌబా:72)

﴿ وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ يُدۡخِلۡهُ جَنَّٰتٖ تَجۡرِي مِن تَحۡتِهَا ٱلۡأَنۡهَٰرُ خَٰلِدِينَ فِيهَاۚ وَذَٰلِكَ ٱلۡفَوۡزُ ٱلۡعَظِيمُ ﴿١٣﴾ ﴾ النساء: 13

“ఎవరైతే అల్లాహ్‌కు ఆయన ప్రవక్తకు విధేయులై నడుచుకుంటారో, క్రింద సెలయేరులు ప్రవహించే ఉద్యాన వనాలలో ప్రవేశింప జేస్తాడు. ఆ వనాలలో అతడు కలకాలం ఉంటాడు. మరియు అది (విశ్వాసులకు) గొప్ప విజయమవుతుంది.” (4,సూరతున్ నిసా:13)

﴿ وَسِيقَ ٱلَّذِينَ ٱتَّقَوۡاْ رَبَّهُمۡ إِلَى ٱلۡجَنَّةِ زُمَرًاۖ حَتَّىٰٓ إِذَا جَآءُوهَا وَفُتِحَتۡ أَبۡوَٰبُهَا وَقَالَ لَهُمۡ خَزَنَتُهَا سَلَٰمٌ عَلَيۡكُمۡ طِبۡتُمۡ فَٱدۡخُلُوهَا خَٰلِدِينَ ﴿٧٣﴾ ﴾ الزمر:73

“మరియు ఎవరైతే తమ ప్రభువు పట్ల భయభీతి కలిగి ఉన్నారో వారిని బృందాలు బృందాలుగా స్వర్గం వైపునకు తీసుకుపోవటం జరుగుతుంది. చివరకు వారు అక్కడకు చేరినప్పుడు, దాని తలుపులు (ముందుగానే) తెరవబడి ఉంటాయి. దాని నిర్వహణాధికారులు వారితో ఇలా అంటారు: “మీకు శాంతి, సౌభాగ్యాలు కలుగుగాక! ప్రవేశించండి ఇందులోకి, శాశ్వతంగా ఉండండి.” (39,సూరతుజ్ జుమర్:73)

https://teluguislam.net



## 2-స్వర్గంలో విశ్వాసులైన స్త్రీలు.

అల్లాహ్ పట్ల భయభీతి కలిగిఉన్న ప్రతి ఒక్కరికీ వారు కోరిందల్లా ప్రసాదించ బడును. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ وَمَن يَعْمَلْ مِنَ ٱلصَّـٰلِحَـٰتِ مِن ذَكَرٍ أَوْ أُنثَىٰ وَهُوَ مُؤْمِنٌ فَأُو۟لَـٰٓئِكَ يَدْخُلُونَ ٱلْجَنَّةَ وَلَا يُظْلَمُونَ نَقِيرًا ﴿١٢٤﴾ ﴾ النساء:124

"పుణ్యకార్యాలు చేసేవారు పురుషులైనా స్త్రీలైనా- వారు గనక విశ్వాసులైతే స్వర్గంలో ప్రవేశిస్తారు. వారికి రవ్వంత అన్యాయం కూడా జరగదు."

(4,సూరతున్ నిసా: 124)

అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ وَمَنْ عَمِلَ صَـٰلِحًا مِّن ذَكَرٍ أَوْ أُنثَىٰ وَهُوَ مُؤْمِنٌ فَأُو۟لَـٰٓئِكَ يَدْخُلُونَ ٱلْجَنَّةَ يُرْزَقُونَ فِيهَا بِغَيْرِ حِسَابٍ ﴿٤٠﴾ ﴾ الغافر: 40

"పుణ్యకార్యాలు చేసిన వ్యక్తి పురుషుడైనా స్త్రీ అయినా విశ్వాసి అయితే, అటువంటి వారందరూ స్వర్గంలో ప్రవేశిస్తారు. అక్కడ వారికి అపరిమితమైన ఉపాధి ప్రసాదించబడుతుంది." (40,సూరతున్ గాఫిర్: 40)

## 3-అందరికంటే ముందు స్వర్గానికి పోయేవారు.

హ॥జత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "స్వర్గం తలుపును అందరికంటే ముందుగా నేనే (తెరవమనీ) తట్టుతాను" అని అన్నారు. (ముస్లిం)

హ॥జత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

آتِي بَابَ الْجَنَّةِ يَوْمَ الْقِيَامَةِ فَأَسْتَفْتِحُ فَيَقُولُ الْخَازِنُ مَنْ أَنْتَ فَأَقُولُ مُحَمَّدٌ فَيَقُولُ بِكَ أُمِرْتُ لَا أَفْتَحُ لِأَحَدٍ قَبْلَكَ. (مسلم)

https://teluguislam.net



“ ప్రళయ దినాన నేను స్వర్గం తలుపు దగ్గరకు వస్తాను. తలుపు తెరవమంటాను. నీవు ఎవరనీ? అక్కడ ఉండే నిర్వాహకుడు నన్ను ప్రశ్నిస్తాడు. నేను ముహమ్మద్‌ని అని అంటాను. తరువాత అతను: **“నీ కంటేముందు (స్వర్గం తలుపును) ఎవరికీ తెరవకూడదనీ నాకు ఆజ్ఞాపించ బడింది”** అని అంటాడు. (ముస్లిం)

## 4–విచారణ లేకుండానే కొందరు స్వర్గానికి ప్రవేశిస్తారు.

స్వర్గానికి పోయే మొట్టమొదటి వర్గం పూర్ణచంద్రునిలా ప్రకాశిస్తూ ఉంటారు. వారు అల్లాహ్ పట్ల పూర్తి విశ్వాసంతో భయభీతితో ఉన్నవారు. మంచి పనులు చేస్తూ వాటిపై స్థిరంగా నిలబడిన మహా పుణ్యాత్ములు. వారందరూ అందరికంటే ముందు ఒక్కసారిగా స్వర్గంలోనికి ప్రవేశిస్తారు.

హజ్రత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(సల్లం) ఇలా ప్రవచించారు:

إِنَّ أَوَّلَ زُمْرَةٍ يَدْخُلُوْنَ الْجَنَّةَ عَلَى صُوْرَةِ الْقَمَرِ لَيْلَةَ الْبَدْرِ وَالَّذِيْنَ يَلُوْنَهُمْ عَلَى أَشَدِّ كَوْكَبٍ دُرِّيٍّ فِيْ السَّمَاءِ إِضَاءَةً لاَ يَبُوْلُوْنَ وَلَا يَتَغَوَّطُونَ وَلَا يَمْتَخِطُونَ وَلَا يَتْفُلُوْنَ أَمْشَاطُهُمْ مِنَ الذَّهَبِ وَرَشْحُهُمُ الْمِسْكُ وَمَجَامِرُهُمُ الْأَلُوَّةُ وَأَزْوَاجُهُمُ الْحُوْرُ الْعِيْنِ أَخلاَقُهُمْ عَلَى خُلُقِ رَجُلٍ وَاحِدٍ عَلَى صُوْرَةِ أَبِيْهِمْ آدَمَ سِتُّوْنَ ذِرَاعًا فِيْ السَّمَاءِ . (بخاري و مسلم)

“స్వర్గంలో ప్రవేశించే మొట్ట మొదటి సమూహం వారి ముఖాలు పున్నమి రాత్రి చంద్రునిలా (ప్రకాశిస్తూ) ఉంటాయి. ఆ తరువాత స్వర్గంలో ప్రవేశించేవారు, ఆకాశంలో అందరికంటే ఎక్కువగా ప్రకాశించే నక్షత్రంలా వారు ఉంటారు. స్వర్గవాసులు మలమూత్రాలు చేయరు. అక్కడ వారు ఉమ్మరు. ముక్కులు చీదరు. వారికై బంగారు దువ్వెనలు ఉంటాయి. వారి చెమటలు కస్తూరి సుగందాలు. ఇంకా ఊద్(సుగంధాలు) నింపబడిన గిన్నెలు ఉంటాయి. (వాటిలో ఘుమఘుమా సువాసనలు పరిమళిస్తుంటాయి) వారి భార్యలు నల్లటి పెద్ద కళ్ళుగల స్త్రీలు(అప్సరసలు) ఉంటారు. అందరూ

https://teluguislam.net



ఒకే మనిషిలా పితామయుడైన హ్రజత్ ఆదంﷺ రూపంలో ఉంటారు. ఎత్తులో కూడా అరవై మూరలు పొడువు ఉంటారు.'' (బుఖారీ, ముస్లిం)

హ్రజత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

أَوَّلُ زُمْرَةٍ تَلِجُ الْجَنَّةَ صُورَتُهُمْ عَلَى صُورَةِ الْقَمَرِ لَيْلَةَ الْبَدْرِ لَا يَبْصُقُونَ فِيهَا وَلَا يَمْتَخِطُونَ وَلَا يَتَغَوَّطُونَ آنِيَتُهُمْ فِيهَا الذَّهَبُ أَمْشَاطُهُمْ مِنَ الذَّهَبِ وَالْفِضَّةِ وَمَجَامِرُهُمُ الْأُلُوَّةُ وَرَشْحُهُمُ الْمِسْكُ وَلِكُلِّ وَاحِدٍ مِنْهُمْ زَوْجَتَانِ يُرَى مُخُّ سُوقِهِمَا مِنْ وَرَاءِ اللَّحْمِ مِنَ الْحُسْنِ وَلَا اخْتِلَافَ بَيْنَهُمْ وَلَا تَبَاغُضَ قُلُوبُهُمْ قَلْبُ رَجُلٍ وَاحِدٍ يُسَبِّحُونَ اللهَ بُكْرَةً وَّعَشِيًّا . (بخاري و مسلم)

''స్వర్గంలో ప్రవేశించే మొట్ట మొదటి సమూహంవారి ముఖాలు పున్నమి రాత్రి చంద్రునిలా (ప్రకాశిస్తూ) ఉంటాయి. అక్కడ వారు ఉమ్మరు, ముక్కులు చీదరు, మలమూత్రాలు చేయరు. అక్కడ బంగారు, వెండి పాత్రలు మరియు దువ్వెనలు ఉంటాయి. ఇంకా ఊద్ (సుగంధాలు) నింపబడిన గిన్నెలు ఉంటాయి. వారి చెమటలు కస్తూరి సుగంధాలు. ప్రతి ఒక్కరికి అక్కడ ఇద్దరు భార్యలు ఉంటారు. వారి (రంగు తెల్లదనం వల్ల) కాళ్ళ పిక్కలను చూస్తే మాంసం అవతల(ఎముకలో) ఉన్న గుజ్జు కనపడేటట్టు అందంగా(అప్సరసలు) ఉంటారు. అక్కడ ఎవరి మధ్య వివాదాలు ఉండవు, ఒకరిని చూసి ఒకరు అసూయ చెందరు, వారందరి మనసులు ఒకే మనసులా ఉంటాయి. ఉదయం, సాయంత్రం అల్లాహ్ స్మరణ చేస్తుంటారు.'' (బుఖారీ, ముస్లిం)

హ్రజత్ అబూ ఉమామాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్తుండగా నేను ఇలా విన్నాను:

وَعَدَنِي رَبِّي أَنْ يُّدْخِلَ الْجَنَّةَ مِنْ أُمَّتِي سَبْعِينَ أَلْفًا بِلاَ حِسَابٍ عَلَيْهِمْ وَ لاَ عَذَابٍ مَعَ كُلِّ أَلْفٍ سَبْعُونَ أَلْفًا وَ ثَلَاثُ حَثَيَاتٍ مِنْ حَثَيَاتِ رَبِّي .(ترمذي، و أحمد)

https://teluguislam.net



“నా ప్రభువు; ప్రతి వెయ్యి మంది (ప్రజల)తో డెబ్బైవేల మందినీ, అలాగే నా ప్రభువు పిడికిలి(ముష్టి)తో మూడు పిడికిళ్ళ ప్రజలను, ఎలాంటి విచారణకు మరియు శిక్షకు గురి చెయ్యకుండా స్వర్గాన్ని ప్రసాదిస్తాననీ నాకు వాగ్దానం చేసాడు.” (తిర్మిజీ, అహ్మద్, ఇబ్నుమాజ, సహీహ్ అల్ జామి: 7111)

﴿ وَٱلسَّٰبِقُونَ ٱلسَّٰبِقُونَ ﴿١٠﴾ أُوْلَٰٓئِكَ ٱلْمُقَرَّبُونَ ﴿١١﴾ فِي جَنَّٰتِ ٱلنَّعِيمِ ﴿١٢﴾ ثُلَّةٞ مِّنَ ٱلْأَوَّلِينَ ﴿١٣﴾ وَقَلِيلٞ مِّنَ ٱلْأٓخِرِينَ ﴿١٤﴾ ﴾ الواقعة: 10-14

“ముందుండేవారు (ప్రతి సత్కార్యంలో) ముందుండేవారే. వారే (అల్లాహ్‌కు) సన్నిహితులు. సకల భోగభాగ్యాలతో (నిండి ఉన్న) స్వర్గ వనాలలో ఉంటారు. వారిలో ముందు తరాలవారు (అల్లాహ్‌కు సన్నిహి తులు) అత్యధికంగా ఉంటారు. తర్వాతి తరాలవారు తక్కువ మంది ఉంటారు.” [16]

(56,సూరతుల్ వాఖిఆ: 10-14)

## 5-విశ్వాసులుగా ఉన్న పాపాత్ములు నరకం నుండి వెలికితీసి స్వర్గానికి చేర్చబడుతారు.

హజ్రత్ ఇమ్రాన్ ఇబ్ను హుసైన్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

يَخْرُجُ قَوْمٌ مِنَ النَّارِ بِشَفَاعَةِ مُحَمَّدٍ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ فَيَدْخُلُونَ الْجَنَّةَ يُسَمَّوْنَ الْجَهَنَّمِيِّينَ.

---

[16] తఫ్సీర్ ఇబ్ను కసీర్ వ్యాఖ్యానం ప్రకారం: “ముందు తరాల వారు అంటే: “ఆయా ప్రవక్తల కాలాలకు, వారి సమీప కాలాలకు చెందిన ప్రజలన్నమాట. వీరిలో ‘అల్లాహ్ సన్నిహితులు’ ఎక్కువ మంది ఉంటారు. తరువాతి తరాలవారు అంటే ‘వారి తరువాత కాలాలకు చెందిన ప్రజలనీ అర్థం’ వీరిలో ‘అల్లాహ్ సన్నిహితులు’ తక్కువ మంది ఉంటారనీ తెలుస్తుంది.” (ఖుర్ఆన్ భావామృతం,పేజి: 593)

“ప్రవక్త ముహమ్మద్ﷺ సిఫారసు కారణంగా కొందరు నరకం నుండి బయటకి తీయబడుతారు. తరువాత స్వర్గంలో ప్రవేశింపబడుతారు. అక్కడ (స్వర్గంలో) వారిని **‘నరక వాసులు’** అని పేర్కొంటారు.” (బుఖారీ)

హజ్రత్ అబూ హురైరా‌రజిఅల్లాహుఅన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:..........“అల్లాహ్ ప్రజలందరికీ తీర్పు ఇచ్చిన తరువాత తన కారుణ్యంతో నరకవాసుల్ని (నరక యాతన నుండి) విముక్తిని ప్రసాదించాలను కుంటాడు! అప్పుడు అల్లాహ్ దూతలను ఇలా ఆజ్ఞాపిస్తాడు: “ఎవరైతే అల్లాహ్‌కు సాటి కల్పించలేదో, వారందరినీ నరకం నుండి బయటకి తీయండి” అని అంటాడు. ఇంకా (అల్లాహ్) “ఎవరినైతే కనికరించాలను కుంటాడో, మరియు ఎవరైతే **لَا إِلَهَ إِلَّا اللَّهُ “లా ఇలాహ ఇల్లల్లాహ్”** అని పలికి ఉంటారో, వారందరినీ అల్లాహ్ దూతలు తెలుసుకుంటారు. వారిని వారి సజ్దాల గుర్తు కారణంగా తెలుసుకుంటారు. సజ్దాల గుర్తును (శరీర భాగాలను) తప్ప మనిషి శరీరం మొత్తం అగ్ని తినేస్తుంది. ఎందుకంటే? **“సజ్దా గుర్తులుఉన్న భాగాలను అగ్ని తినటాన్ని (కాల్చటాన్ని) అల్లాహ్ నిషేధించాడు.”** అలా వారు (కొంత మంది) నరకం నుండి బయటపడుతారు. అప్పుడు వారి శరీరాలు కాలిపోయి ఉంటాయి. తరువాత వారిపై **ఆబె హయాత్ (జీవ జలం) చల్లుతారు.** దాని వలన వారు తడిగాఉన్న భూమి నుండి గింజ మొలకెత్తినట్లు మొలకెత్తుతారు.” (శరీరం మొత్తం తిరిగి ప్రాప్తమవుతుంది). (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్‌రజిఅల్లాహుఅన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺఇలా ప్రవచించారు:

https://teluguislam.net



يَخْرُجُ مِنَ النَّارِ مَنْ قَالَ لاَ إِلَهَ إِلاَّ اللَّهُ وَكَانَ فِي قَلْبِهِ مِنَ الْخَيْرِ مَا يَزِنُ شَعِيرَةً ثُمَّ يَخْرُجُ مِنَ النَّارِ مَنْ قَالَ لاَ إِلَهَ إِلاَّ اللَّهُ وَكَانَ فِي قَلْبِهِ مِنَ الخَيْرِ مَا يَزِنُ بُرَّةً ثُمَّ يَخْرُجُ مِنَ النَّارِ مَنْ قَالَ لاَ إِلَـــهَ إِلاَّ اللَّهُ وَكَانَ فِي قَلْبِهِ مِنَ الْخَيْرِ مَا يَزِنُ ذَرَّةً . (مسلم)

ఎవరయితే, **"లా ఇలాహ ఇల్లల్లాహ్"** చెప్పి, వారి మనసులో ఎర్రగోధుమ గింజకు సమానం మేలున్నా నరకం నుండి వెలికివస్తారు.

తరువాత ఎవరైతే **"లా ఇలాహ ఇల్లల్లాహ్ "** చెప్పి, వారి మనసులో తెల్లగోధుమ గింజకు సమానం మేలున్నా నరకం నుండి వెలికి వస్తారు.

ఆ తరువాత ఎవరైతే **"లా ఇలాహ ఇల్లల్లాహ్"** చెప్పి, వారి మనసులో రవ్వంత విలువ చేసే మేలున్నా నరకం నుండి వెలికి వస్తారు." (ముస్లిం)

## 6–అందరికంటే చివరిన స్వర్గానికి పోయే విశ్వాసులు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ: "నరకం నుండి చిట్టచివరిన బయటకు వచ్చి స్వర్గానికి పోయేవాడు (ఎలాంటి మనిషి అనేది) నాకు బాగా తెలుసనీ, ఇలా తెలిపారు:

**"ఒక వ్యక్తి తన పిరుదుల ఆధారంగా భూమిని రాసుకుంటూ నరకం నుండి బయటకు వస్తాడు."**

అతన్ని అల్లాహ్: "నీవు స్వర్గానికి వెళ్ళు" అని అంటాడు.

అతను: "స్వర్గం వద్దకు వస్తే అతనికి ఆ స్వర్గం నిండిపోయినట్లు అనిపిస్తుంది."

అప్పుడు అతను తిరిగి అల్లాహ్ వద్దకు వచ్చి: "ఓ నా ప్రభూ! ఆ స్వర్గం పూర్తిగా నిండిపోయిందనీ" అంటాడు.

మరలా అతన్ని అల్లాహ్: "నీవు స్వర్గానికి వెళ్ళు" అని అంటాడు.

అతను: "స్వర్గం వద్దకువస్తే అతనికి ఆ స్వర్గం నిండిపోయినట్లు అనిపిస్తుంది."

అప్పుడు అతను తిరిగి అల్లాహ్ వద్దకు వచ్చి: "ఓ నా ప్రభూ! ఆ స్వర్గం పూర్తిగా నిండిపోయిందనీ" అంటాడు.

https://teluguislam.net



మూడవసారి అతన్ని అల్లాహ్: "నీవు స్వర్గానికి వెళ్ళు"అని అంటాడు. "నిశ్చయంగా నీకు (స్వర్గం) భూలోకమంతటి మరియు దాని పదిరెట్లుగా లేక భూలోకం వంటి పదిరెట్లుగల స్వర్గాన్ని ప్రసాదించాననీ" అంటాడు. అతను (మానవుడు ఆ మాటకు విశ్వాసం కలగక అల్లాహ్‌తో ఇలా అంటాడు): "నీవు నాతో ఎగతాళి చేస్తున్నావా? లేక నన్ను నవ్వులపాలు చేస్తున్నావా? నీవు సర్వాధిపతివి కదా!"

తరువాత అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ﷺ ఇలా తెలిపారు: "ముహమ్మద్ﷺ తమ దవడలు కనిపించేటట్లు నవ్వుతుండగా నేను చూసాను."

తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ: "ఇది (ఎంతో విశాలమైన) స్వర్గానికి చెందిన అతి స్వల్ప స్థానం" అని అన్నారు. (బుఖారీ, ముస్లిం)

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "స్వర్గానికి (అందరికంటే) చిట్ట చివరిగా ప్రవేశించువాడు నరకం నుండి (బయటకు) వస్తుండగా ఒక సారి నడవగలుగుతాడు. మరోసారి బొర్లా పడిపోతాడు. ఒకొక్కసారి అగ్ని కూడా కాల్చేస్తుంటుంది. చివరకు నరకం నుండి బయటకు వచ్చి వెనక్కు తిరిగి దానిని (నరకాన్ని) చూస్తాడు.

తరువాత ఇలా అంటాడు: "నీ (నరకం) నుండి నన్ను రక్షించినవాడు (అల్లాహ్) ఎంతో శుభకరుడైనవాడు. అల్లాహ్ నాకు ప్రసాదించినటువంటి (అనుగ్రహాన్ని) విషయాన్ని నాకంటే ముందువారికి, నా తరువాతవారికి ప్రసాదించలేదు" (అని అనుకుంటాడు).

తరువాత అతనికై ఒక వృక్షం వెలికి తీయబడును. అప్పుడు అతను (దాన్నిచూసి): ‘‘ఓ అల్లాహ్ నన్ను దాని దగ్గరకు చేర్చు, దాని క్రింద నీడను పొందుతాను, అక్కడ ఉండే నీళ్ళను త్రాగుతాననీ’’ అంటాడు.

తరువాత అల్లాహ్ అతన్ని: ‘‘ఓ ఆదం పుత్రుడా! నేను నీకు దాన్ని ప్రసాదించిన పిమ్మట మరలా ఏమియూ అడగవు కదా?’’ అని అంటాడు.

తరువాత అతను: ‘‘లేదు ప్రభూ! ఇది తప్ప ఏమియు అడగననీ అల్లాహ్‌తో వాగ్దానం చేస్తాడు.’’

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలిపారు: ‘‘ప్రభువు అతని విన్నపాన్ని (తిరిగి) అంగీకరిస్తాడు. ఎందుకంటే అతనికి చూపబడే (అనుగ్రహాలను) చూసి (అతను) ఓపిక పట్టలేడు.’’

తరువాత అతన్ని దాని (వృక్షం) దగ్గరకు చేరనిస్తారు. ఆ తరువాత అతను నీడను పొందుతాడు. అక్కడ ఉండే నీళ్ళను కూడా త్రాగుతాడు.

ఆ తరువాత ముందు వృక్షంకంటే ఇంకా మేలైన వృక్షం వెలికి తీయబడును. అప్పుడతను: ‘‘ఓ అల్లాహ్! నన్ను దాని దగ్గరకు చేర్చు దాని క్రింద నీడను పొందుతాను. అక్కడ ఉండే నీళ్ళను త్రాగుతాను. ఇది తప్ప నేను నీతో మరేమీ అడగననీ’’ అంటాడు.

తరువాత అల్లాహ్ అతన్ని: ‘‘ఓ ఆదం పుత్రుడా! నీవు నాకు వాగ్దానం చేసావు కదా! దాన్ని తప్ప ఏమి అడగననీ?’’ అంటాడు.

ఆ పిమ్మట అల్లాహ్: ‘‘నేను నిన్ను దాని దగ్గరకు చేర్చిన పిమ్మట మరలా నీవు ఏమైన అడిగేటట్టుగా ఉన్నావే?’’ అని అంటాడు.

అతను ‘‘ఇది తప్ప ఏమియు అడగననీ’’ అల్లాహ్‌తో వాగ్దానం చేస్తాడు.

https://teluguislam.net



(ప్రవక్తﷺ అన్నారు) ప్రభువు అతని విన్నపాన్ని అంగీకరిస్తాడు. ఎందుకంటే అతనికి చూపబడే (అనుగ్రహాలను) చూసి ఓపిక పట్టలేడు.''

తరువాత అతనిని దాని (వృక్షం)దగ్గరకు చేరనిస్తారు. తరువాత అతను నీడను పొందుతాడు, అక్కడ ఉండే నీళ్ళను కూడా త్రాగుతాడు.

తరువాత స్వర్గం తలుపు దగ్గర ఒక వృక్షం వెలికి తీయబడును. అది ముందు రెండు వృక్షాలకంటే ఎంతో మేలైనదిగా ఉంటుంది.

అప్పుడతను: ''ఓ అల్లాహ్ నన్ను దాని దగ్గరకు చేర్చు దాని క్రింద నీడను పొందుతాను. అక్కడ ఉండే నీళ్ళను త్రాగుతాను. ఇది తప్ప నేను నీతో మరేదీ అడగనంటే అడగననీ'' అంటాడు.

తరువాత అల్లాహ్ అతన్ని: ''ఓ ఆదం పుత్రుడా! నీవు నాకు వాగ్దానం చేసావు కదా! దాన్ని తప్ప ఏమి అడగననీ?'' అంటాడు.

అతను: ''అవును నా ప్రభూ! ఇది తప్ప నేను ఇంకేమీ అడగను.'' (ప్రవక్తﷺ అన్నారు) ప్రభువు అతని విన్నపాన్ని (తిరిగి) అంగీకరిస్తాడు. ఎందుకంటే అతనికి చూపబడే (అనుగ్రహాలను) చూసి ఓపిక పట్టలేడు.

తరువాత అతనిని దాని (వృక్షం) దగ్గరకు కూడా చేరనిస్తారు. అక్కడకు చేరుకున్న తరువాత అక్కడ (ఆ స్వర్గంలో) నుండి స్వర్గ నివాసుల శబ్దాలను వింటాడు.

తరువాత అతను:''ఓ ప్రభూ! దానిలోకి(స్వర్గంలోకి)నన్ను ప్రవేశింపజేయి'' అని అంటాడు.

తరువాత అల్లాహ్: ''ఓ ఆదం పుత్రుడా! నీకేమిస్తే నీవు తృప్తి చెందుతావు, నీకు (స్వర్గం) భూలోకమంతా, ఇంకా అటువంటిది మరొకటి ఇస్తే నీకిష్టమేనా?'' అని అడుగుతాడు.

అతను: ఓ ప్రభూ! "నీవు సర్వలోకాలకూ ప్రభువు! నాతో ఎగతాళి చేస్తున్నావా?" అని అంటాడు.

ఈ విషయాన్ని (హదీసును) వినిన తరువాత ఇబ్ను మస్వూద్ رضي الله عنه నవ్వినారు. (అక్కడ ఉన్నవారిని) నేను ఎందుకు నవ్వుతున్నాననీ మీరు నన్ను ప్రశ్నించరా? అని అడిగారు.

అప్పుడు, మీరు ఎందుకు నవ్వారనీ కొందరు ప్రశ్నించారు? ఇలాగే అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ నవ్వినారనీ ఆయన సమాధానమిచ్చారు.

తరువాత వారు (ప్రజలు) ప్రవక్త ముహమ్మద్ﷺ ఎందుకు నవ్వారనీ ప్రశ్నించారు?

అల్లాహ్ నవ్వినందుకు, అని ప్రవక్త ముహమ్మద్ﷺ అన్నారు. ఎప్పుడైతే ఆ వ్యక్తి (ఆశ్చర్యంతో) ఇలా అన్నాడో: "ఓ ప్రభూ! నీవు సర్వలోకాలకు ప్రభువు నాతో ఎగతాళి చేస్తున్నావా! తరువాత అల్లాహ్: "నేను నీతో ఎగతాళి చేయడం లేదు. కాని నేను అనుకున్నదంతా చేసే శక్తివంతుడినీ" అంటాడు. (ముస్లిం, అహ్మద్)

## 5–స్వర్గం శాశ్వతమైనది

స్వర్గం మరియు నరకం శాశ్వతమైనవి. వాటికి అంతం లేదు. వాటిలో ఉన్న కష్టాలు, దుఃఖాలు అంతంకానివి. అలాగే స్వర్గం యొక్క సుఖాలు, అనుగ్రహాలు, శాశ్వతంగా అనుభవించేటివి. ఏకదైవారాధకులు **(మువహ్హిదీన్)** అనేక పాపాలు చేసినందుకు నరక శిక్షలు అనుభవించిన తరువాత స్వర్గంలో ప్రవేశిస్తారు. కాని బహుదైవారాధకులు (ముష్రికీన్‌లు) మరియు తిరస్కారులు (కాఫిర్లు) శాశ్వతంగా నరకంలోనే ఉంటారు. ఈ యదార్థాన్ని

https://teluguislam.net


ఎలాంటి అనుమానం లేకుండా విశ్వసించాలనీ **"అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్"** ఏకగ్రీవంగా తీర్మానించారు.

(షర్హ్ అఖీదతుత్ తహావీ, అల్ మిలల్ వన్ నిహల్, లి ఇబ్నే హజమ్).

ఇంకా అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ كَانَتْ لَهُمْ جَنَّٰتُ ٱلْفِرْدَوْسِ نُزُلًا ﴿١٠٧﴾ خَٰلِدِينَ فِيهَا لَا يَبْغُونَ عَنْهَا حِوَلًا ﴾

"నిశ్చయంగా విశ్వసించి సత్కార్యాలు చేసిన వారికి ఫిర్‌దౌసు (స్వర్గపు) ఉద్యానవనాలు ఉంటాయి. వాటిలో వారు కలకాలం ఉంటారు. దాన్ని (ఆ స్థలాన్ని) వదలి మరెక్కడైనా పోవాలని వారి మనస్సు ఎన్నడూ కోరదు."

(18,సూరతుల్ కహ్ఫ్:107-108)

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

يَدْخُلُ أَهْلُ الْجَنَّةِ الْجَنَّةَ وَأَهْلُ النَّارِ النَّارَ ثُمَّ يَقُومُ مُؤَذِّنٌ بَيْنَهُمْ يَا أَهْلَ النَّارِ لَا مَوْتَ وَيَا أَهْلَ الْجَنَّةِ لَا مَوْتَ خُلُودٌ. (بخاري)

"స్వర్గానికి చేరుకునేవారు స్వర్గానికి, నరకానికి చేరుకునేవారు నరకానికి చేరుకుంటారు. తరువాత వారి మధ్యన ఒక వ్యక్తి నిలబడి ఇలా కేక పెట్టి వినిపిస్తాడు: "ఓ నరక వాసులారా! ఇక మీకు చావు లేదు. ఓ స్వర్గ వాసులారా! ఇక మీకు చావు లేదు. శాశ్వతంగా (జీవించి) ఉండండి." (బుఖారీ)

## 6-కొందరు స్వర్గానికి పోతారనే సువార్తను బ్రతికుండగానే పొందారు.

ప్రవక్తలందరూ స్వర్గానికి పోతారు, అలాగే ప్రవక్తల అనుచరులు కూడా స్వర్గానికి పోతారు. కొంత మందికి బ్రతికుండగానే స్వర్గానికి పోతారనీ

https://teluguislam.net



అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ శుభవార్తను తెలిపారు. వారిలో కొంత మంది పేర్లతో సహా పేర్కొనబడ్డారు. మరియు కొందరు సామూహికంగా స్వర్గానికి పోతారనీ కూడా తెలియజేసారు. కనుక అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా తెలియజేసాడు:

﴿ وَٱلسَّٰبِقُونَ ٱلْأَوَّلُونَ مِنَ ٱلْمُهَٰجِرِينَ وَٱلْأَنصَارِ وَٱلَّذِينَ ٱتَّبَعُوهُم بِإِحْسَٰنٍ رَّضِىَ ٱللَّهُ عَنْهُمْ وَرَضُوا۟ عَنْهُ وَأَعَدَّ لَهُمْ جَنَّٰتٍ تَجْرِى تَحْتَهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ذَٰلِكَ ٱلْفَوْزُ ٱلْعَظِيمُ ﴿١٠٠﴾ ﴾ التوبة:100

“అందరికంటే ముందు విశ్వాస సందేశాన్ని స్వీకరించటానికి ముందంజ వేసిన ముహాజిరుల (వలస వచ్చినవారి) పట్లా, అన్సారుల (ఆశ్రయ మిచ్చినవారి) పట్లా, తరువాత నిజాయితీతో వారి వెనుకవచ్చిన వారిపట్లా అల్లాహ్ తృప్తి చెందాడు. వారు కూడా అల్లాహ్ పట్ల తృప్తి చెందారు. అల్లాహ్ వారి కొరకు క్రింద సెలయేళ్ళు ప్రవహించే ఉద్యానవనాలను సిద్ధపరచి ఉంచాడు. వారు వాటిలో సదా ఉంటారు. ఇదే మహత్తరమైన సాఫల్యం.” (9,సూరతుత్ తౌబా: 100)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

طُوْبَى لِمَنْ رَآنِي وَآمَنَ بِي وَطُوْبَى لِمَنْ رَأَى مَنْ رَآنِي وَلِمَنْ رَأَى مَنْ رَأَى مَنْ رَآنِي وَآمَنَ بِي طُوْبَى لَهُمْ وَحُسْنُ مَآبٍ. (طبراني،وحاكم)

“ఎవరైతే నన్ను చూసి విశ్వసించారో, వారు సౌభాగ్యవంతులు. మరియు ఎవరైతే నన్ను చూసినవారిని చూసారో, వారు సౌభాగ్యవంతులు. ఇంకా నన్ను చూసినవారిని, వారిని చూసిన వారిని చూసి విశ్వసించారో, వారందరూ సౌభాగ్యవంతులు. (పరలోకంలో) ఎంతో శ్రేష్ఠమైన ప్రతిఫలం లభిస్తుంది.” (తబ్రానీ,హాకిమ్,సహీహ అల్ జామె అస్సగీర్:3926)

https://teluguislam.net


## 1–వృక్షం క్రింద ప్రమాణం చేసినవారు:

అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ لَّقَدْ رَضِىَ ٱللَّهُ عَنِ ٱلْمُؤْمِنِينَ إِذْ يُبَايِعُونَكَ تَحْتَ ٱلشَّجَرَةِ فَعَلِمَ مَا فِى قُلُوبِهِمْ فَأَنزَلَ ٱلسَّكِينَةَ عَلَيْهِمْ وَأَثَٰبَهُمْ فَتْحًا قَرِيبًا ﴿١٨﴾ ﴾ الفتح:18

“విశ్వాసులు వృక్షం క్రింద నీతో విధేయతా ప్రమాణం చేస్తున్నప్పుడు, అల్లాహ్ వారిపట్ల ప్రసన్నుడయ్యాడు. వారి హృదయాల స్థితి ఆయనకు తెలుసు. కనుక ఆయన వారిపై సకీనత్‌ను(శాంతిని) అవతరింపజేసాడు.”

(48,సూరతుల్ ఫత్‌హ్:18)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: “వృక్షం క్రింద (బైఅతుర్ రిజ్వాన్) ప్రమాణం చేసినవారిలో నుండి ఒక్కడు కూడా నరకానికి ప్రవేశించడు.” (సహీహ్ తిర్మిజీ :3033)

**బైఅతుర్ రిజ్వాన్ చేసిన వారిలో ఒక వెయ్యి నాలుగు వందల మంది వరకు ప్రవక్త ముహమ్మద్ﷺ గారి అనుచరులు ఉన్నారు. (తఫ్సీర్ ఇబ్ను కసీర్)**

## 2–బదర్ యుద్ధ వీరులు.

ప్రవక్త ముహమ్మద్ﷺ గారు బదర్ యుద్ధంలో పాల్గొన్న వీరుల గురించి అల్లాహ్ యొక్క శుభవార్తను ఇలా తెలియజేసారు: “మీకు తోచింది చెయ్యండీ, నిశ్చయంగా మీ కొరకు స్వర్గం ప్రసాదించబడింది.” మరొక ఉల్లేఖన ప్రకారం– “మీకు తోచింది చెయ్యండీ, నిశ్చయంగా నేను (అల్లాహ్) మిమ్మల్ని క్షమించాను.” (బుఖారీ, ముస్లిం)

**ఈ యుద్ధంలో మూడు వందల పదమూడు మంది వీరులు పాల్గొన్నారు.**

## 3–షహీద్ కాబడిన కుటుంబం.

హజ్రత్ యాసిర్ﷺ కుటుంబాన్ని బ్రతికుండగానే స్వర్గం యొక్క శుభవార్తను ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు: ‘‘యాసిర్ కుటింబీకులారా ఓపిక పట్టండీ. స్వర్గం మీకొరకై వాగ్దానం చేయబడింది.’’

(ముస్తద్రిక్, సహీహ్ సీరతున్ నబీ: 154)

## 4–స్వర్గం నాయకులు:

హజ్రత్ హసన్ﷺ మరియు హజ్రత్ హుసైన్ﷺ స్వర్గంలో యుక్తులకు నాయకులుగా ఉంటారు. (తిర్మిజీ, ఇబ్ను మాజా)

## 5–మహా అదృష్టవంతులు:

ప్రవక్త ముహమ్మద్ﷺ అనేక మంది అనుచరులను స్వర్గానికి ప్రవేశిస్తారనే శుభవార్తను వినిపించారు. వారిలో పది మంది మహా భాగ్యవంతులు కూడా ఉన్నారు, వీరిని ‘‘అషరే ముబష్షరా’’ అని అంటారు..

1–హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ ﷺ 2–హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ﷺ

3–హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ﷺ4–హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ﷺ

5–హజ్రత్ జుబైర్ బిన్ అవ్వామ్ﷺ 6–హజ్రత్ సయీద్ బిన్ జైద్ﷺ

7–హజ్రత్ అబూఉబైదా బిన్ జర్రాహ్ﷺ 8–హజ్రత్ సఅద్ బిన్ మాలిక్ﷺ

9–హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ అవ్ఫ్ﷺ

10–హజ్రత్ సఅద్ బిన్ అబూ వఖాస్ﷺ (ఇబ్ను మాజ, అబూ దావూద్).

★వివిధ సందర్భాలలో ఇంకా కొంత మంది గురించి కూడా స్వర్గంలో ప్రవేశిస్తారనే శుభవార్తను ప్రవక్త ముహమ్మద్ﷺ తెలియజేసారు. వాటి ఆధారాలు అనేక హదీసు గ్రంథాలలో కూడా ఉన్నాయి. వారిలో కొన్ని పేర్లు ఇలా ఉన్నాయి:

https://teluguislam.net



1–హజ్రత్ అస్అద్ బిన్ జరారా رضي الله عنه 2–హజ్రత్ ముఅజ్ బిన్ జబల్ رضي الله عنه

3–హజ్రత్ అనస్ బిన్ మాలిక్ رضي الله عنه 4–హజ్రత్ అబూ దర్దా అన్సారీ رضي الله عنه

5–హజ్రత్ అబూ హురైరా رضي الله عنه 6–హజ్రత్ అబూజర్ గిఫారీ رضي الله عنه

7–హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ رضي الله عنه 8–హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ رضي الله عنه

9–హజ్రత్ జైద్ బిన్ హారిసా رضي الله عنه 10–హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ رضي الله عنه

11–హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ رضي الله عنه 12–హజ్రత్ సల్మాన్ ఫార్సీ رضي الله عنه

13–హజ్రత్ సుహైల్ బిన్ అమర్ رضي الله عنه 14–హజ్రత్ ఉబాద బిన్ సామిత్ رضي الله عنه

15–హజ్రత్ బరా బిన్ మాలిక్ رضي الله عنه 16–హజ్రత్ బిలాల్ బిన్ రిబాహ్ رضي الله عنه

17–హజ్రత్ జాఫర్ బిన్ అబూ తాలిబ్ رضي الله عنه 18–హజ్రత్ సాబిత్ బిన్ దహ్దాహ్ رضي الله عنه

19–హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ رضي الله عنه 20–హజ్రత్ జులైబీబ్ رضي الله عنه

21–హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హరామ్ رضي الله عنه 22–హజ్రత్ మిగ్దాద్ బిన్ అమ్ర్ رضي الله عنه

23–హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ رضي الله عنه 24–హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ رضي الله عنه

25–హజ్రత్ అబూ మూసా అష్అరీ رضي الله عنه

26–హజ్రత్ ఉసామా బిన్ జైద్ బిన్ హారిస్ رضي الله عنه

27–హజ్రత్ వలీద్ బిన్ వలీద్ బిన్ ముగైరా رضي الله عنه

28–హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ رضي الله عنه

29–హజ్రత్ హమ్జా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ رضي الله عنه

30–హజ్రత్ అర్ఖమ్ బిన్ అబీ అల్ అర్ఖమ్ رضي الله عنه

31–హజ్రత్ ఉసామా బిన్ అఖ్దరీ అత్తమీమీ رضي الله عنه

32–హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ رضي الله عنه

https://teluguislam.net



**హజ్రత్ ఉకాషా:** హజ్రత్ ఉకాషా బిన్ ముహ్సిన్ అసదిرضي الله عنه అల్లాహ్ వద్ద ఎలాంటి విచారణకు గురికాకుండా స్వర్గానికి ప్రవేశిస్తారు. (బుఖారీ, ముస్లిం)

## 6–సౌభాగ్యవంతులైన మహిళలు:

ప్రవక్తల సందేశాలను స్వీకరించిన మహిళలందరూ స్వర్గంలో ప్రవేశిస్తారు. అలాగే ప్రవక్త ముహమ్మద్ﷺ గారిని విశ్వసించిన మహిళలందరు కూడా స్వర్గానికి ప్రవేశిస్తారు. ప్రవక్త ముహమ్మద్ﷺ భార్యలందరూ స్వర్గానికి ప్రవేశించే శుభవార్తను పొందారు.

(సూరతుల్ అహ్జాబ్ 18వ ఆయతు నుండి చదవండి)

## సౌభాగ్యవంతులైన మహిళలలో కొన్ని పేర్లు:

1–హజ్రత్ మర్యమ్ బిన్తె ఇమ్రాన్ (ప్రవక్త ఈసాعليه السلام తల్లి).

2–హజ్రత్ ఆసియా బిన్తె ముజాహిమ్ (ఫిరౌన్ భార్య).

3–హజ్రత్ ఖదీజ బిన్తె ఖువైలీద్ (ప్రవక్త ముహమ్మద్ﷺ భార్య).

4–హజ్రత్ ఫాతిమా బిన్తె ముహమ్మద్ ﷺ (హజ్రత్ అలీرضي الله عنه భార్య).

5–హజ్రత్ సుమయ్య బిన్తె ముస్లిం బిన్ లఖమ్ (హజ్రత్ యాసిర్رضي الله عنهభార్య).

6–బనీ ఇస్రాయీల్ జాతికి చెందిన ఒక వేశ్య. (దాహంతో అల్లాడి పోతున్న ఒక కుక్కకు నీరు త్రాపించినందువల్ల ఆమెను అల్లాహ్ క్షమించాడు).

(బుఖారీ,ముస్లిం)

ఇలా అనేక మంది గురించి అనేక చోట్ల ప్రవక్త ముహమ్మద్ﷺ గారు తెలియజేసారు, వాటిలో నుండి కొంత మంది స్వర్గవాసుల గురించి మాత్రమే మేము మీకు తెలియజేసాము. ఇంకా వివరాలకు మీరు ఖుర్ఆన్ మరియు హదీసు గ్రంథాలను అధ్యయనం చెయ్యండి.

https://teluguislam.net



# 7–స్వర్గం యొక్క సౌందర్యం

## 1–స్వర్గం తలుపులు.

స్వర్గానికి తలుపులు ఉన్నాయి. వాటిద్వారానే విశ్వాసులందరు మరియు అల్లాహ్ దూతలు ప్రవేశిస్తారు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ هَٰذَا ذِكْرٌ ۚ وَإِنَّ لِلْمُتَّقِينَ لَحُسْنَ مَـَٔابٍ ﴿٤٩﴾ جَنَّٰتِ عَدْنٍ مُّفَتَّحَةً لَّهُمُ ٱلْأَبْوَٰبُ ﴿٥٠﴾ ﴾ ص:49–50

“ఇది ఒక జ్ఞాపిక! మరియు భయభక్తులు కలవారి కొరకు నిశ్చయంగా ఒక ఉత్తమ నివాసం ఉన్నది. (దానిలో) శాశ్వతమైన స్వర్గవనాలు ఉన్నాయి. వాటి ద్వారాలు వారి కొరకు (ఎల్లప్పుడు) తెరవబడి ఉంటాయి.”

(38,సూరతుస్ సాద్: 49–50)

﴿ وَٱلْمَلَـٰٓئِكَةُ يَدْخُلُونَ عَلَيْهِم مِّن كُلِّ بَابٍ ﴿٢٣﴾ سَلَـٰمٌ عَلَيْكُم بِمَا صَبَرْتُمْ ۚ فَنِعْمَ عُقْبَى ٱلدَّارِ ﴿٢٤﴾ ﴾ الرعد:23–24

“అల్లాహ్ దూతలు ప్రతి ద్వారం నుండి వారి వద్దకు (స్వాగతం పలుకుతూ) వస్తారు. మీపై శాంతి వర్షించుగాక! ప్రపంచంలో మీరు సహనంతో వ్యవహరించటం వల్ల ఈ రోజు మీరు దీనికి అర్హులయ్యారు.”

(13,సూరతుర్ రాద్: 23–24)

﴿ وَسِيقَ ٱلَّذِينَ ٱتَّقَوْا۟ رَبَّهُمْ إِلَى ٱلْجَنَّةِ زُمَرًا ۖ حَتَّىٰٓ إِذَا جَآءُوهَا وَفُتِحَتْ أَبْوَٰبُهَا وَقَالَ لَهُمْ خَزَنَتُهَا سَلَـٰمٌ عَلَيْكُمْ طِبْتُمْ فَٱدْخُلُوهَا خَـٰلِدِينَ ﴿٧٣﴾ ﴾ الزمر:73

“మరియు ఎవరైతే తమ ప్రభువు పట్ల భయభీతి కలిగి ఉన్నారో! వారిని బృందాలు బృందాలుగా స్వర్గం వైపునకు తీసుకుపోవటం జరుగుతుంది. చివరకు వారు అక్కడకు చేరినప్పుడు, దాని తలుపులు (ముందుగానే) తెరవబడి ఉంటాయి. దాని నిర్వహణాధికారులు వారితో ఇలా అంటారు:

“మీకు శాంతి, సౌభాగ్యాలు కలుగుగాక! ప్రవేశించండి ఇందులోకి, శాశ్వతంగా ఉండండి.” (39,సూరతుజ్ జుమర్:73)

హ్జ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: “ఎవరైతే రెండేసి(వస్తువులను) తన సంపద నుండి అల్లాహ్ మార్గంలో దానం చేస్తాడో, అతనిని స్వర్గం యొక్క మొత్తం ద్వారాల నుండి పిలువబడును. స్వర్గానికి ఎనిమిది ద్వారాలున్నాయి. అతను (ఏకాగ్రతతో) నమాజు చేసేవాడైతే నమాజు ద్వారం నుండి పిలువబడుతాడు. అతను దానాలు చేసేవాడైతే దానాల ద్వారం నుండి పిలువబడుతాడు. అతను జిహాద్ (ధర్మపోరాటం) చేసేవాడైతే జిహాద్ ద్వారం నుండి పిలువబడుతాడు. అతను ఉపవాసాలు పాటించేవాడైతే రయ్యాన్ ద్వారం నుండి పిలువ బడుతాడు.” (బుఖారీ, ముస్లిం)

హ్జ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: إِذَا دَخَلَ شَهْرُ رَمَضَانَ فُتِحَتْ أَبْوَابُ الْجَنَّةِ وَغُلِّقَتْ أَبْـوَابُ جَهَـنَّمَ.......
“రమజాన్ నెల వచ్చిందంటే స్వర్గం తలుపులు తెరవబడుతాయి. మరియు నరకం తలుపులు మూసివేయబడుతాయి”....(బుఖారీ, ముస్లిం)

1-హ్జ్రత్ అబూబకర్ؓ గారికి ఆ ఎనిమిది ద్వారాల గుండా స్వర్గంలోనికి పోయే అనుమతిని అల్లాహ్ ప్రసాదించాడు. (బుఖారీ)

https://teluguislam.net



2-వుజూ చేసిన తరువాత దుఆ[17] పఠించేవారికి స్వర్గం యొక్క ఎనిమిది ద్వారాల గుండా పోయే అనుమతి ప్రసాదించబడుతుంది. (ముస్లిం)

3-ఎవరైతే రెండేసి (వస్తువులను) తన సంపద నుండి అల్లాహ్ మార్గంలో దానం చేస్తారో! వారు కూడా స్వర్గం యొక్క మొత్తం ద్వారాల నుండి ఆహ్వానించబడుతారు. (బుఖారీ, ముస్లిం)

## 2-స్వర్గం అంతస్తులు.

ప్రజల విశ్వాసాన్ని బట్టి స్వర్గంలో అనేక అంతస్తులు ఉంటాయి. ప్రజలు ఏ మేరకు చిత్తశుద్ధితో ఆచరించారో, వాటికి అనుగుణంగా స్వర్గంలో అంతస్తులు లభిస్తాయి. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ وَمَن يَأْتِهِۦ مُؤْمِنًا قَدْ عَمِلَ ٱلصَّٰلِحَٰتِ فَأُو۟لَٰٓئِكَ لَهُمُ ٱلدَّرَجَٰتُ ٱلْعُلَىٰ ﴿٧٥﴾ ﴾طه:75

“ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేసి ఆయన వద్దకు వస్తారో, వారందరి కోసం ఉన్నత స్థానాలు ఉన్నాయి.” (20,సూరతు తాహా:75)

﴿ ٱنظُرْ كَيْفَ فَضَّلْنَا بَعْضَهُمْ عَلَىٰ بَعْضٍ ۚ وَلَلْءَاخِرَةُ أَكْبَرُ دَرَجَٰتٍ وَأَكْبَرُ تَفْضِيلًا ﴿٢١﴾ ﴾

“మీరు చూడండీ, మేము (ప్రపంచంలో) ఒకరిపై (వర్గంపై) మరొకరికి (వర్గానికి)ఎలా ఔన్నత్యాన్ని ప్రసాదించామో. పరలోకంలో (ఆ వర్గం) స్థానాలు మరింత గొప్పగా ఉంటాయి. వారి ఆధిక్యం మరింత పెరుగుతుంది.”

(17,బనీ ఇస్రాయీల్: 21)

---

[17] **అష్హదు అల్లాహ్ ఇలాహ ఇల్లల్లాహు, వహ్దహు, లాషరీక లహు, వఅష్హదుఅన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు, అల్లాహుమ్మజ్ అల్నీ మినత్ తవ్వాబీన వజ్అల్నీ మినల్ ముతతహ్హిరీన్. (ముస్లిం, తిర్మిజీ)**

**أَشْهَدُ أَنْ لاَّ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ اَللَّهُمَّ اجْعَلْنِيْ مِنَ التَّوَّابِيْنَ وَاجْعَلْنِيْ مِنَ الْمُتَطَهِّرِيْنَ**

ప్రపంచ హోదాలకంటే పరలోకంలో మరింత ఎక్కువగా హోదాలు, అంతస్తులు ఉంటాయి. విశ్వాసులుగా ఉన్న ప్రజల మధ్య అనేక అంతస్తులు ఉన్నట్లూ, ప్రవక్తల మధ్యలో కూడా అనేక అంతస్తులు ఉంటాయి. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ تِلْكَ ٱلرُّسُلُ فَضَّلْنَا بَعْضَهُمْ عَلَىٰ بَعْضٍ مِّنْهُم مَّن كَلَّمَ ٱللَّهُ وَرَفَعَ بَعْضَهُمْ دَرَجَٰتٍ وَءَاتَيْنَا عِيسَى ٱبْنَ مَرْيَمَ ٱلْبَيِّنَٰتِ وَأَيَّدْنَٰهُ بِرُوحِ ٱلْقُدُسِ ﴿٢٥٣﴾ ﴾ البقرة: 253

“మేము ప్రవక్తలలో కొందరికి, ఇంకా కొందరి ప్రవక్తలకంటే ఉన్నత స్థానాలు ప్రసాదించాము. వారిలో కొంత మంది (ప్రవక్తలతో) అల్లాహ్ స్వయంగా మాట్లాడాడు. ఇంకా కొంత మందికి (ప్రవక్తల్ని) ఔన్నత్యాన్ని ఇచ్చి ఆదరించాడు. అలాగే మర్యం కుమారుడు **ఈసాకు** మేము స్పష్టమైన మహిమలు ప్రసాదించాము. పరిశుద్ధాత్మ (జిబ్రయీల్)ను పంపి అతనికి సహాయం చేసాము.” (2,సూరతుల్ బఖరా: 253)

﴿ وَلَقَدْ فَضَّلْنَا بَعْضَ ٱلنَّبِيِّـۧنَ عَلَىٰ بَعْضٍ وَءَاتَيْنَا دَاوُۥدَ زَبُورًا ﴿٥٥﴾ ﴾ الإسراء:55

“మేము కొందరు ప్రవక్తలకు మరికొందరు ప్రవక్తలకంటే ఉన్నత స్థానాలను ప్రసాదించాము. మేము **దావూదుకు** జబూర్ గ్రంథాన్ని ప్రసాదించాము.”

(17,సూరతు బనీ ఇస్రాయీల్: 55)

హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ప్రవచించారు:

الْمُؤْمِنُ الْقَوِيُّ خَيْرٌ وَأَحَبُّ إِلَى اللَّهِ مِنَ الْمُؤْمِنِ الضَّعِيفِ وَفِي كُلٍّ خَيْرٌ احْرِصْ عَلَى مَا يَنْفَعُكَ وَاسْتَعِنْ بِاللَّهِ وَلَا تَعْجَزْ وَإِنْ أَصَابَكَ شَيْءٌ فَلَا تَقُلْ لَوْ أَنِّي فَعَلْتُ كَانَ كَذَا وَكَذَا وَلَكِنْ قُلْ قَدَرُ اللَّهِ وَمَا شَاءَ فَعَلَ فَإِنَّ لَوْ تَفْتَحُ عَمَلَ الشَّيْطَانِ .(مسلم)

“బలవంతుడైన విశ్వాసి బలహీనుడైన విశ్వాసికంటే మేలైనవాడు. మరియు అల్లాహ్‌కు ఎంతో ఇష్టమైనవాడు. ప్రతి ఒక్కరిలోను మేలు ఉన్నది. మీకు

లాభం అనిపించే (ధర్మమైన) పనిని చెయ్యండి. మరియు అల్లాహ్ నుండే సహాయం కోరండి! బలహీనులు కాకండి. ఒక వేళ నష్టం జరిగితే **''ఒక వేళ నేను ఇలా చేస్తే బాగుండేదేమోననీ''** అనకండి. కాని నీవు **'ఖద్దరల్లాహు మాషాఅ ఫఅల'** (విధి నిర్ణయం ఇదేననీ, అల్లాహ్ తలుచుకున్నదే! తను చేసాడనీ) చెప్పండి. **''అయితే గీతే''** అనే పదం షైతాన్ పోకడకు నాంది పలుకుతుంది.'' (ముస్లిం)

హజ్రత్ అబూ హురైరా﷽ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నాయకుడు అన్వేషించి (పరిశీలించి నిర్ణయం తీసుకొని) తీర్పు సక్రమంగా ఇచ్చాడంటే అతనికి రెండింతల పుణ్యం లభిస్తుంది. ఒక వేళ తప్పు జరిగిందంటే ఒక పుణ్యం లభిస్తుంది. (బుఖారీ, ముస్లిం).

అలాగే అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿لَا يَسْتَوِى مِنكُم مَّنْ أَنفَقَ مِن قَبْلِ ٱلْفَتْحِ وَقَـٰتَلَ ۚ أُو۟لَـٰٓئِكَ أَعْظَمُ دَرَجَةً مِّنَ ٱلَّذِينَ أَنفَقُوا۟ مِنۢ بَعْدُ وَقَـٰتَلُوا۟ ۚ وَكُلًّا وَعَدَ ٱللَّهُ ٱلْحُسْنَىٰ ۚ وَٱللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿١٠﴾﴾ الحديد:10

''మీలో విజయం తరువాత ఖర్చు పెట్టినవారు, జిహాద్ చేసినవారు, విజయానికి పూర్వం ఖర్చుపెట్టిన వారితో, జిహాద్ చేసిన వారితో ఎన్నటికి సమానులు కాలేరు. వారి అంతస్తు, తరువాత ఖర్చుపెట్టిన వారికంటే, జిహాద్ చేసిన వారికంటే గొప్పది. అయినా అల్లాహ్ ఉభయులకూ మంచి (రుణాలను) ఇచ్చే వాగ్దానాలు చేసి ఉన్నాడు.''(57,సూరతు హదీద్: 10)

﴿لَّا يَسْتَوِى ٱلْقَـٰعِدُونَ مِنَ ٱلْمُؤْمِنِينَ غَيْرُ أُو۟لِى ٱلضَّرَرِ وَٱلْمُجَـٰهِدُونَ فِى سَبِيلِ ٱللَّهِ بِأَمْوَٰلِهِمْ وَأَنفُسِهِمْ ۚ فَضَّلَ ٱللَّهُ ٱلْمُجَـٰهِدِينَ بِأَمْوَٰلِهِمْ وَأَنفُسِهِمْ عَلَى ٱلْقَـٰعِدِينَ دَرَجَةً ۚ وَكُلًّا وَعَدَ ٱللَّهُ ٱلْحُسْنَىٰ ۚ وَفَضَّلَ ٱللَّهُ ٱلْمُجَـٰهِدِينَ عَلَى ٱلْقَـٰعِدِينَ أَجْرًا عَظِيمًا ﴿٩٥﴾﴾ النساء:95

“ఎలాంటి కారణం లేకుండా (జిహాద్‌లో పాల్గొనకుండా) ఇంటివద్ద కూర్చుండి పోయిన ముస్లిములు, మరియు అల్లాహ్ మార్గంలో తమ ధన ప్రాణాలతో **“జిహాద్”** చేసే ముస్లిములు ఉభయుల స్థానం సమానం కాదు. కూర్చుండిపోయేవారి స్థానంకంటే ధన ప్రాణాలతో **“జిహాద్”** చేసేవారి స్థానాన్ని అల్లాహ్ సమున్నతం చేసాడు. ప్రతి ఒక్కరికీ అల్లాహ్ మేలునే వాగ్దానం చేసినమాట వాస్తవమే. అయినా ఆయన వద్ద ముజాహిద్‌ల సేవలకు లభించే ప్రతిఫలం, కూర్చుండిపోయే వారికి లభించే ప్రతిఫలం కంటే ఎంతో ఎక్కువ.” (4,సూరతున్ నిసా:95)

﴿ أَمَّنْ هُوَ قَٰنِتٌ ءَانَآءَ ٱلَّيْلِ سَاجِدًا وَقَآئِمًا يَحْذَرُ ٱلْءَاخِرَةَ وَيَرْجُوا۟ رَحْمَةَ رَبِّهِۦ ۗ قُلْ هَلْ يَسْتَوِى ٱلَّذِينَ يَعْلَمُونَ وَٱلَّذِينَ لَا يَعْلَمُونَ ۗ إِنَّمَا يَتَذَكَّرُ أُو۟لُوا۟ ٱلْأَلْبَٰبِ ﴿٩﴾ ﴾ الزمر:9

“ఎవడైతే విధేయుడో, రాత్రి గడియలలో (నమాజు చేస్తూ) నిలబడుతాడో, సజ్‌దాలు చేస్తాడో, పరలోకానికి భయపడుతాడో, తన ప్రభువు కారుణ్యాన్ని ఆశిస్తాడో (ఓ ప్రవక్తా!) వీరిని అడుగు; జ్ఞానవంతులు మరియు అజ్ఞానులు సమానులు కాగలరా? నిశ్చయంగా బుద్ధి మంతులు మాత్రమే హితబోధను స్వీకరిస్తారు.” (39,సూరతు జుమర్: 9)

﴿ يَرْفَعِ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُوا۟ مِنكُمْ وَٱلَّذِينَ أُوتُوا۟ ٱلْعِلْمَ دَرَجَٰتٍ ۚ وَٱللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿١١﴾ ﴾

“మీలో (సత్యాన్ని) విశ్వసించి (ధర్మ) జ్ఞానం ప్రసాదించబడిన వారికి అల్లాహ్ ఉన్నత స్థానాలు ప్రసాదిస్తాడు. మీరు చేస్తున్నదంతా అల్లాహ్‌కు తెలుసు.”

(58,సూరతుల్ ముజాదిలా: 11)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు:

https://teluguislam.net



إِنَّ أَهْلَ الْجَنَّة يَتَرَآءَوْنَ أَهْلَ الْغُرَف مِنْ فَوْقِهِمْ كَمَا تَتَرَآءَوْنَ الْكَوْكَبَ الدُّرِّيَّ الْغَابِرَ فِيْ الأُفُــق مِنَ الْمَشْرِق أَوِالْمَغْرِب لِتَفَاضُلِ مَابَيْنَهُمْ " قَالُوْا يَا رَسُوْلَ الله تِلْكَ مَنَازِلُ الأَنْبِيَاءِ لاَيَبْلُغُهَا غَيْــرُهُمْ قَالَ: " بَلَى وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ رِجَالٌ آمَنُوْا بِاللهِ وَصَدَّقُوْا الْمُرْسَلِيْنَ "(بخاري و مسلم)

“నిశ్చయంగా స్వర్గవాసులు తమపై నుండే మేడలలో ఉన్నవారిని మీరు ప్రాక్పశ్చిమ దిగ్మండలాలపై దేదీప్యమానంగా మెరిసే నక్షత్రాలను చూస్తున్నట్లు చూస్తారు. దీనికి కారణం స్వర్గవాసుల్లో కూడా అంతస్తులు ఉంటాయి” అని అన్నారు. ఈ విషయం విన్న అనుచరులు: “ఓ అల్లాహ్ ప్రవక్తా! ఈ మేడలు ప్రవక్తల గృహాలయి ఉంటాయా? వారు తప్ప అక్కడకు మరెవరూ పోలేరా”? అని ప్రశ్నించారు. అప్పుడు ముహమ్మద్ﷺ: “ఎందుకు చేరుకోలేరు! నా ప్రాణం ఎవరిచేతిలో ఉందో అతని సాక్షిగా! వీరసలు అల్లాహ్‌ను విశ్వసించి ఆయన ప్రవక్తలను సమర్థించినవారయి ఉంటారు” అని అన్నారు. (బుఖారీ,ముస్లిం)

హ|జ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

إِنَّ فِي الْجَنَّة مِائَةَ دَرَجَة أَعَدَّهَا اللَّهُ لِلْمُجَاهِدِينَ فِي سَبِيلِ اللَّه مَا بَيْنَ الدَّرَجَتَيْنِ كَمَا بَيْنَ السَّمَاءِ وَالْأَرْضِ فَإِذَا سَأَلْتُمُ اللَّهَ فَسَلُوهُ الْفِرْدَوْسَ فَإِنَّهُ أَوْسَطُ الْجَنَّةِ وَأَعْلَى الْجَنَّةِ وَفَوْقَهُ عَرْشُ الــرَّحْمَنِ وَمِنْهُ تَفَجَّرُ أَنْهَارُ الْجَنَّةِ . (البخاري)

“స్వర్గంలో వంద అంతస్తులు ఉన్నాయి. వాటిని అల్లాహ్ మార్గంలో పోరాడే వీరుల కొరకు సిద్ధం చేసాడు. ప్రతి అంతస్తుకు మధ్య వ్యత్యాసం, ఆకాశానికి భూమికి మధ్య ఉన్నంత వ్యత్యాసం ఉంది. **మీరు అల్లాహ్‌ను వేడుకున్నప్పుడు ఫిర్‌దౌస్ (అనే స్వర్గ అంతస్తును)ను వేడుకోండి.** ఎందుకంటే అది స్వర్గంలో మధ్యస్థ (శ్రేష్ఠమైన) అంతస్తు మరియు అన్నిటి కంటే పైఅంతస్తు కూడా ఇదే. దానిపైనే అల్లాహ్ సింహాసనం ఉంది. అక్కడి నుండే స్వర్గం నదులు పారుతాయి.” (బుఖారీ, తిర్మిజీ, అహ్మద్)

## 3–చివరి స్వర్గవాసికి ప్రపంచంకంటే విశాలమైన స్వర్గం ప్రసాదించబడును.

హ్రజత్ ముగ్గైర బిన్ షుఅబా(రదిఅల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: హ్రజత్ మూసా(అలైహిస్సలాం) ప్రభువుతో: ''స్వర్గం యొక్క అతిచిన్న స్థానం ఎలా ఉంటుంది? అని అడిగారు.

అప్పుడు అల్లాహ్:''స్వర్గవాసులకు స్వర్గం ప్రసాదించిన తరువాత ఒక వ్యక్తి నా వద్దకు వస్తాడు. అప్పుడు అతనికి స్వర్గానికి వెళ్ళు అని చెప్పబడుతుంది.

అతను: ''ఓ నా ప్రభూ నేను ఎలా పోయేది? అక్కడ ప్రజలు తమతమ స్థానాలకు చేరుకొని తీసుకోవలసినదంతా తీసేసుకున్నారు. (ఇప్పుడు నాకేం ముందనీ)? అంటాడు.

తరువాత అల్లాహ్ అతనితో: ''ప్రపంచ రాజులకు ప్రసాదించినంత లోకాన్ని ప్రసాదిస్తే నీకు సంతోషమేనా''? అని అడుగుతాడు.

అప్పుడు అతను: ''నాకు సంతోషమే ప్రభూ!'' అని అంటాడు.

తరువాత అల్లాహ్: ''నీకు అది (ప్రపంచమంతటిస్వర్గం) మరియు అలాంటిదే, మరియు అలాంటిదే, మరియు అలాంటిదే, మరియు అలాంటిదే, (ప్రపంచంవంటి ఐదురెట్లు) ప్రసాదించాను'' అని అనగా:

ఐదవసారి అతను: ''ఓ ప్రభూ! నేను సంతోషించానని'' అంటాడు.

మరలా అల్లాహ్ అతన్ని: ''నీకు అలాంటిదే పదిరెట్లు ప్రసాదించాను. మరియు నీ మనస్సుకు తోచినటువంటిదంతా, నీ కళ్ళకు రుచిగా ఉన్నటువంటిదంతా ప్రసాదించాను'' అని అంటాడు.

ఆ తరువాత అతను: ''ఓ ప్రభూ! నేను సంతోషించాను'' అని అంటాడు.

(ముస్లిం)

## 4-స్వర్గంలో ఉన్న మన్ను.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: دَخَلْتُ الْجَنَّةَ فَإِذَا فِيهَا حَبَائِلُ اللُّؤْلُؤِ وَإِذَا تُرَابُهَا الْمِسْكُ "నేను స్వర్గానికి పోయాను. అక్కడ ముత్యాల హారాలు ఉన్నాయి. మరియు అక్కడ ఉండే మన్ను మిస్క్" (సుగంధాలు) అని తెలిపారు. (బుఖారీ).

## 5-స్వర్గం నదులు.

﴿ وَبَشِّرِ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ أَنَّ لَهُمْ جَنَّٰتٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ ﴾

"ఎవరైతే సత్యాన్ని విశ్వసించి,మంచి కర్మలు చేస్తారో, వారి కొరకు ప్రవహించే నదులు స్వర్గవనాలు ఉన్నాయనీ శుభవార్తను వినిపించండి."

(2,సూరతుల్ బఖరా:25)

హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "సైహాన్, జీహాన్, ఫురాత్ మరియు నీల్ అనే నదులన్నీ స్వర్గం నదులు." (ముస్లిం)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "రేగి చెట్టు(సిద్‌రతుల్ మున్‌తహా) వద్దకు నన్ను తీసుకు పోయారు. అక్కడ నేను నాలుగు నదులను చూసాను. రెండు నదులేమో బహిర్గతమై ఉన్నాయి. రెండు నదులేమో దాగి ఉన్నాయి. బహిర్గతమై ఉండే నదులు నైలు మరియు ఫురాత్. దాగి ఉన్న మరో రెండు నదులేమో, స్వర్గంలో ఉన్నాయి." (బుఖారీ)

﴿ إِنَّآ أَعْطَيْنَٰكَ ٱلْكَوْثَرَ ۝١ ﴾ "(ముహమ్మద్) మేము నీకు కౌసర్ (సరోవరం) ప్రసాదించాము." (108,సూరతుల్ కౌసర్:1)

https://teluguislam.net



﴿ مَّثَلُ ٱلْجَنَّةِ ٱلَّتِى وُعِدَ ٱلْمُتَّقُونَ ۖ فِيهَآ أَنْهَٰرٌ مِّن مَّآءٍ غَيْرِ ءَاسِنٍ وَأَنْهَٰرٌ مِّن لَّبَنٍ لَّمْ يَتَغَيَّرْ طَعْمُهُۥ وَأَنْهَٰرٌ مِّنْ خَمْرٍ لَّذَّةٍ لِّلشَّٰرِبِينَ وَأَنْهَٰرٌ مِّنْ عَسَلٍ مُّصَفًّى ﴾ محمد:15

“భయభక్తులు కలవారికి వాగ్దానం చేయబడిన స్వర్గం ఎలా ఉంటుందంటే? దానిలో ఎన్నటికి కలుషితంకాని నీటి సెలయేరులు ఉంటాయి. మరియు ఎన్నటికి రుచి మారని పాల నదులు ఉంటాయి. మరియు త్రాగుటకై అమిత రుచిగల మద్యం నదులు ఉంటాయి. స్వచ్ఛమైన తేనె నదులు ఉంటాయి.” (47,సూరతు ముహమ్మద్: 15)

స్వర్గం మట్టి కస్తూరి సువాసనకన్నా ఎంతో మేలైనదిగా ఉంటుంది. అందులో ఉన్న నీరు, పాలు తెల్లదనముకన్నా అతి తెల్లగా ఉంటుంది. ఆ పాలు తేనెకంటే ఎంతో తియ్యగా ఉంటుంది. ఆ స్వర్గంలో కంకర్రాళ్ళకు బదులు వజ్రాలు మాణిక్యాలు ఉంటాయి. అలా పలు విధాలుగా వీటి ఔనత్యం గురించి నిజమైన హదీసులున్నాయి.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: “నేను స్వర్గంలో నడుస్తూ పోతుండగా ఒక చోట నదిని చూసాను. దాని ఇరుప్రక్కల గోపురాలుగాఉన్న ముత్యాల గుడారాలున్నాయి (వాటిని చూసి) ఇదేమిటీ? “ఓ! జిబ్రయీల్” అని అడిగాను. ఆయన (జిబ్రయీల్): “ఇది కౌసర్ నీరు మీ ప్రభువు మీకు ప్రసాదించాడు. దాని (హౌజె కౌసర్) మట్టి లేక దాని సుగంధం కస్తూరి (వంటిది)” అని తెలిపారు. (బుఖారీ, ముస్లిం)

## 6–స్వర్గం చెలమలు.

స్వర్గంలో ఎన్నో జీవ సెలయేరులున్నాయి. మరియు వాటి రుచులు కూడా (అనేకం) ఉన్నాయి. ﴿ إِنَّ ٱلْمُتَّقِينَ فِى جَنَّٰتٍ وَعُيُونٍ ﴿٤٥﴾ ﴾ الحجر:45

https://teluguislam.net


‘‘భయభక్తులు కలవారు (స్వర్గం) తోటలలో చెలమల మధ్య ఉంటారు.’’ (15,సూరతుల్ హిజ్ర్:45)

﴿ إِنَّ ٱلْمُتَّقِينَ فِى ظِلَٰلٍ وَعُيُونٍ ۝٤١ ﴾ المرسلات: 41

‘‘భయభక్తులు కలవారు (చల్లటి) నీడల క్రింద మరియు సెలయేళ్ళ మధ్య ఉంటారు.’’ (77,సూరతుల్ ముర్సలాత్: 41)

## 7–స్వర్గంలో అందమైన మేడలు మరియు గుడారాలు.

స్వర్గంలో ఉన్న మేడల గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ لَٰكِنِ ٱلَّذِينَ ٱتَّقَوْا۟ رَبَّهُمْ لَهُمْ غُرَفٌ مِّن فَوْقِهَا غُرَفٌ مَّبْنِيَّةٌ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ ۖ وَعْدَ ٱللَّهِ ۖ لَا يُخْلِفُ ٱللَّهُ ٱلْمِيعَادَ ۝٢٠ ﴾ الزمر:20

‘‘అయితే, (మీలో) తమ ప్రభువునకు భయపడుతూ ఉండే వారికి (స్వర్గంలో) అంతస్తులపై అంతస్తులు కట్టబడిన ఎత్తైన భవనాలు ఉన్నాయి. వాటి క్రింద నదులు ప్రవహిస్తూ ఉంటాయి. ఇది అల్లాహ్ వాగ్దానం. అల్లాహ్ ఎన్నడూ తన వాగ్దానాన్ని భంగపరచడు.’’ (39,సూరతు జుమర్: 20)

ఇంకా ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా ఉంది: ‘‘గుడారాలలో సురక్షితంగా ఉంచబడిన సుందరీమణులు ఉంటారు.’’ (55,సూరతు రహ్మాన్: 72) అంటే నల్లటి మరియు అతి తెల్లటి అందమైన కళ్ళుగల హూర్లు (అప్సరసలు) స్వర్గంలో నివాసులై ఉంటారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఖైస్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

فِي الْجَنَّةِ خَيْمَةٌ مِنْ لُؤْلُؤَةٍ مُجَوَّفَةٍ عَرْضُهَا سِتُّونَ مِيلًا فِي كُلِّ زَاوِيَةٍ مِنْهَا أَهْلٌ مَا يَرَوْنَ الْآخَرِينَ يَطُوفُ عَلَيْهِمِ الْمُؤْمِنُ. (مسلم)

“విశ్వాసి కొరకై స్వర్గంలో ఒక గోపురంలా ఉన్న ముత్యం గుడారము ఉన్నది. అది అరవై మైళ్ల పొడువు ఉంటుంది. విశ్వాసి కొరకు దానిలో భార్యలు ఉంటారు. వారు ప్రతి భార్య దగ్గరకు వస్తూపోతూ ఉంటారు. కాని ఒకరి (స్త్రీ) వద్దకు పోతే మరొకరు (స్త్రీ) చూడజాలరు.” (ముస్లిం).

హజ్రత్ అబూ హురైరా‎ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రవచించారు:

أَتَى جِبْرِيلُ النَّبِيَّ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ يَا رَسُولَ اللَّهِ هَذِهِ خَدِيجَةُ قَدْ أَتَتْ مَعَهَا إِنَاءٌ فِيهِ إِدَامٌ أَوْ طَعَامٌ أَوْ شَرَابٌ فَإِذَا هِيَ أَتَتْكَ فَاقْرَأْ عَلَيْهَا السَّلَامَ مِنْ رَبِّهَا وَمِنِّي وَبَشِّرْهَا بِبَيْتٍ فِي الْجَنَّةِ مِنْ قَصَبٍ لَا صَخَبَ فِيهِ وَلَا نَصَبَ .(بخاري ومسلم)

“జిబ్రయీల్ عليه السلام ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు వచ్చి ఇలా ప్రవచించారు: “ఓ అల్లాహ్ ప్రవక్తా! ఇదిగో **ఖదీజా** వస్తున్నారు. ఆమె చేతిలో ఒక గిన్నె ఉంది, దానిలో కూర మరియు అన్నం ఉంది. ఆమె మీ వద్దకు వచ్చిన తరువాత **అల్లాహ్ మరియు నేను సలామ్ చెప్పుతున్నామనీ** తెలుపండి. మరియు స్వర్గంలో ఆమె కొరకై **ముత్యం కుటీరం ఉందనీ** సువార్తనివ్వండి. అక్కడ ఎలాంటి అరుపులు కేకలు ఉండవు. మరియు ఎలాంటి అలసట కలుగదు.” (బుఖారీ ముస్లిం)

హజ్రత్ ఉస్మాన్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రవచించారు: مَنْ بَنَى مَسْجِدًا لِلَّهِ عَزَّ وَجَلَّ بَنَى اللَّهُ لَهُ مِثْلَهُ فِي الْجَنَّةِ “అల్లాహ్ యొక్క ప్రసన్నత పొందాలనే కోరికతో ఎవరైనా మస్జిదు నిర్మిస్తే, అతని కోసం అల్లాహ్ అలాంటిదే ఒక ఇల్లు స్వర్గంలో నిర్మిస్తాడు.” (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ ఉమ్మె హబీబాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రభోదించగా నేను ఇలా విన్నాను: مَنْ صَلَّى اثْنَتَيْ عَشْرَةَ رَكْعَةً بَنَى اللَّهُ لَهُ بَيْتًا فِي الْجَنَّةِ.(مسلم)

“ఏ వ్యక్తి అయితే రేయింబవళ్ళలో (ప్రతి రోజు) పన్నెండు రకాతుల నఫిల్

https://teluguislam.net


నమాజు చేస్తాడో, అతని కొరకు స్వర్గంలో ఒక ఇల్లు నిర్మించబడును.''

(ముస్లిం)

## 8–స్వర్గంలో ఉదయం సాయంత్రం.

ఇమామ్ ఇబ్ను తైమియా (رحمة الله عليه) ఉదయం, సాయంత్రం గురించి ఇలా తెలిపారు: ''స్వర్గంలో సూర్యుడు లేక చంద్రుడు లేడు. రాత్రి లేక పగలు లేదు. కాని రాత్రి లేక పగలు అనే విషయం అల్లాహ్ సింహాసనం వద్ద నుండి ప్రకాశించే కాంతిని బట్టి ఉంటుంది.''

అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَلَهُمْ رِزْقُهُمْ فِيهَا بُكْرَةً وَعَشِيًّا ﴿٦٢﴾ تِلْكَ الْجَنَّةُ الَّتِي نُورِثُ مِنْ عِبَادِنَا مَن كَانَ تَقِيًّا ﴿٦٣﴾ ﴾

''వారికి (స్వర్గంలో ప్రతి రోజు) వారి ఆహారం ఉదయం సాయంత్రం (నియమం తప్పకుండా) లభిస్తూ ఉంటుంది. మేము మా దాసులలో భయభక్తుల జీవితం గడిపేవాణ్ణి వారసుడుగా చేసే స్వర్గం ఇదే.''

(19,సూరతు మర్యం: 62-63)

## 9–స్వర్గం సువాసన.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమ్ర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

مَنْ قَتَلَ رَجُلًا مِنْ أَهْلِ الذِّمَّةِ لَمْ يَجِدْ رِيحَ الْجَنَّةِ وَإِنَّ رِيحَهَا لَيُوجَدُ مِنْ مَسِيرَةِ سَبْعِينَ عَامًا.(النسائي)

''ఎవరైతే జిమ్మిగా (ముస్లిం రాజ్యంలో ఒడంబడిక చేసిఉన్న అవిశ్వాసులు) ఉన్న వ్యక్తిని హత్య చేస్తాడో! అతను స్వర్గం సువాసనను కూడా పొందడు. నిశ్చయంగా దాని సువాసనను డెబ్బై సంవత్సరాల (వరకు నడిచినంత) దూరము నుండే పొందగలుతాం.''

(నసాయి, ఇబ్ను మాజ, సహీహ్ అల్ జామే సగీర్: 6324)

https://teluguislam.net



## 10-స్వర్గం వృక్షాలు పండ్లు ఫలహారాలు.

పండ్లు ఫలహారాల గురించి ఖుర్ఆన్ గ్రంథంలో అనేక చోట్ల అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ﴿ فِيهِمَا فَٰكِهَةٌ وَنَخْلٌ وَرُمَّانٌ ﴾ "ఆ ఉద్యాన వనాలలో పండ్లూ ఫలాలు, ఖర్జూరాలు మరియు దానిమ్మపండ్లు (పుష్కలంగా) ఉంటాయి." (55,సూరతుర్ రహ్మాన్: 68)

﴿ فِى سِدْرٍ مَّخْضُودٍ ۝ وَطَلْحٍ مَّنضُودٍ ۝ وَظِلٍّ مَّمْدُودٍ ۝ وَمَآءٍ مَّسْكُوبٍ ۝ وَفَٰكِهَةٍ كَثِيرَةٍ ۝ لَّا مَقْطُوعَةٍ وَلَا مَمْنُوعَةٍ ﴾ الواقعة:28-33

"వారు ముళ్ళు లేని రేగి చెట్లు, అరటి పండ్ల గెలలు విశాలంగా వ్యాపించి ఉండే నీడలు, ఎల్లప్పుడు ప్రవహించే నీరు, ఎన్నటికీ అంతంకాని, నిరాటంకంగా లభించే అసంఖ్యాకమైన పండ్లు వాటి మధ్య ఉంటాయి." (56,సూరతుల్ వాఖియ: 28-33)

﴿ وَفَٰكِهَةٍ مِّمَّا يَتَخَيَّرُونَ ۝ وَلَحْمِ طَيْرٍ مِّمَّا يَشْتَهُونَ ﴾ الواقعة:20-21

"వారు కోరిన పండ్లు ఫలాలు ఉన్నాయి. అలాగే వారు అతి ఇష్టంగా తినే పక్షుల మాంసమూ ఉన్నది." (56,సూరతుల్ వాఖియ: 20-21)

﴿ كُلَّمَا رُزِقُوا۟ مِنْهَا مِن ثَمَرَةٍ رِّزْقًا ۙ قَالُوا۟ هَٰذَا ٱلَّذِى رُزِقْنَا مِن قَبْلُ ۖ وَأُتُوا۟ بِهِۦ مُتَشَٰبِهًا ﴾

"ఆ వనాలలోని ఉండే పండ్లను తినుటకై ఇవ్వబడినప్పుడెల్లా వారు ఇలా అంటారు: 'అరే! ఇలాంటి పండ్లే కదా పూర్వం తిన్నది. వారికి (వివిధ రుచి గల) అలాంటి పండ్లే ప్రసాదించబడుతాయి. అవి ఒకదానికి ఒకటి పోలి ఉంటాయి." (2,సూరతుల్ బఖరా: 25)

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: إِنَّ فِي الْجَنَّةِ لَشَجَرَةً يَسِيرُ الرَّاكِبُ فِي ظِلِّهَا مِائَةَ عَامٍ لَا يَقْطَعُهَا.

https://teluguislam.net


“స్వర్గంలో ఒక మహా వృక్షం ఉంది. దాని నీడలో ఒక రౌతు వందేళ్ళు నడిచినా! దాని చివరి నీడ వరకు చేరుకోలేడు.” (బుఖారీ, ముస్లిం)

## 11–సిద్‌రతుల్ మున్తహా వద్ద ఉన్న రేగి చెట్టు.

ప్రవక్త ముహమ్మద్ﷺ (ఓ విశిష్ట) రేగి చెట్టు సమీపానికి చేరి ఆగిపోయారు. ఆ రేగి పండ్లు **హజర్** అనే పట్టాణానికి చెందిన కడవల్లా (పెద్దవిగా) ఉన్నాయి. దాని ఆకులు ఏనుగు చెవుల్లా (పెద్దవిగా) ఉన్నాయి. ఆ ఆకు (విశాలం) ఈ ఉమ్మత్‌ను (పూర్తిగా) కప్పుకునేటట్టు ఉంది. ఆ చెట్టు అనేక (అద్భుతమైన) రంగులతో చుట్టుముట్టి ఉంది. అవి ఎలాంటి రంగులో నాకు (సరిగ్గా) తెలియవు. తరువాత నన్ను స్వర్గానికి తీసుకుపోయారు. అక్కడ నేను ముత్యాల గుడారాలను చూసాను. ఆ గుడారం మన్ను ‘మిస్క్’ (అనే విశిష్ట సుగంధం).”

(అల్ జామే సగీర్ వజియాదహ్: 7648, సహీహ్ అల్ జామే: 4199)

## 12–తూబా వృక్షం.

హ్రజత్ అబూ సయీద్ ఖుద్రీ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: شَجَرَةٌ فِي الْجَنَّةِ مَسِيرَةُ مِائَةِ عَامٍ ثِيَابُ أَهْلِ الْجَنَّةِ تَخْرُجُ مِنْ أَكْمَامِهَا .

“తూబా అనే వృక్షం స్వర్గంలో ఉంది. ఆ వృక్షం వందేళ్ళు నడిచినంత (పెద్దదిగా) ఉంది. ఆ వృక్షం కొమ్మల నుండి స్వర్గవాసుల కొరకు దుస్తులు వెలువడుతాయి. (సిల్‌సిలతుస్ సహీహ్: 1985)

## 13–స్వర్గంలో అతి మృదువైన సువాసన.

హ్రజత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమర్ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: الحِنَّاءُ سَيِّدُ رَيْحَانِ الْجَنَّةِ “హిన్నా (అనే సుగంధం) స్వర్గంలో అతి గొప్పది.” (సిల్‌సిలతుస్ సహీహ్: 1420)

https://teluguislam.net


## 14-స్వర్గంలో బంగారం వృక్షాలు.

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: مَا فِي الْجَنَّةِ شَجَرَةٌ إِلَّا وَسَاقُهَا مِنْ ذَهَبٍ "స్వర్గంలో ప్రతి వృక్షానికి బంగారపు కొమ్మలు ఉన్నాయి." (సహీహ్ తర్‌గీబ్ వత్ తర్‌హీబ్: 3732)

# 8-స్వర్గంలో అనుభవించే అనుగ్రహాలు

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: خَلَقَ اللهُ آدَمَ عَلَى صُورَتِهِ طُولُهُ سِتُّونَ ذِرَاعًا "అల్లాహ్ ఆదంؑను అతని (ఆదం)రూపంలోనే సృష్టించాడు. ఆయన ఎత్తు అరవై మూరలు....
فَكُلُّ مَنْ يَدْخُلُ الْجَنَّةَ عَلَى صُورَةِ آدَمَ طُولُهُ سِتُّونَ ذِرَاعًا فَلَمْ يَزَلِ الْخَلْقُ يَنْقُصُ حَتَّى الآنَ
స్వర్గంలో ప్రవేశించే ప్రతి ఒక్కరి రూపం ఆదంؑ రూపంలా ఉంటుంది. ఆయన ఎత్తు అరవై మూరలు ఉండేది. (ఆదాము) తరువాత ప్రజల ఎత్తు నిరంతరాయంగా తగ్గుతూనే వస్తున్నది."

(ముస్లిం, సహీహ్ ఇబ్ను హిబ్బాన్: 6162)

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: أَخْلَاقُهُمْ عَلَى خُلُقِ رَجُلٍ وَاحِدٍ عَلَى صُورَةِ أَبِيهِمْ آدَمَ سِتُّونَ ذِرَاعًا فِي السَّمَاءِ "(స్వర్గంలో) ప్రతి మనిషి గుణాలు ఒకే వ్యక్తి గుణాలులా ఉంటాయి. అందరూ తండ్రి ఆదంؑ రూపంలోనే ఉంటారు. వారి ఎత్తు కూడా అరవై మూరలు ఉంటుంది." (ముస్లిం)

హజ్రత్ మఆజ్ బిన్ జబల్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: قَالَ يَدْخُلُ أَهْلُ الْجَنَّةِ الْجَنَّةَ جُرْدًا مُرْدًا مُكَحَّلِينَ أَبْنَاءَ ثَلَاثِينَ أَوْ ثَلَاثٍ وَثَلَاثِينَ سَنَةً "స్వర్గంలో ప్రవేశించేవారి శరీరాలలో వెంట్రుకలు ఉండవు. గడ్డము,

https://teluguislam.net



మీసాలు ఉండవు. వారు (కళ్ళలో) సుర్మా పెట్టుకున్నట్టుగా ఉంటారు. స్వర్గవాసులు ముప్ఫైమూడు సంవత్సరాలు గల యుక్త వయస్సులో ఉంటారు.'' (తిర్మిజీ, సహీహ్ అల్‌జామే: 8072)

హజ్రత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''అందరికంటే ముందు స్వర్గంలో పోయేవారి ముఖాలు పూర్ణ చంద్రునిలా మెరుస్తూ ఉంటాయి. వారి తరువాత ప్రవేశించేవారి ముఖాలు ఆకాశంలో ఆణిముత్యాల్లా మరియు మెరిసే నక్షత్రంల్లా ఉంటాయి. వారందరి మనసులు ఒకే వ్యక్తి మనసులా ఉంటాయి. వారి మధ్య విభేదాలు ఉండవు. పరోక్షంగా నిందించరు. ప్రతి వ్యక్తికి పెద్ద కళ్ళుగల 'హూర్' (అప్సరసలు) ఉంటారు. వారి అద్భుత అందం కారణంగా సాఖ్ (పిక్కలి) ఎముక గుజ్జును మాంసముపై నుండే చూడగలుగుతారు. ఉదయం, సాయంత్రం అల్లాహ్‌ను స్మరిస్తూ ఉంటారు. మల మూత్రాలు చెయ్యరు. మరియు అక్కడ ఉమ్మరు, చీదరు. బంగారం మరియు వెండి పాత్రలు, బంగారం దువ్వేనలు ఉంటాయి. **అలువ** అనే సుగంధాలు కాల్చబడుతాయి. వారిపై 'మిస్క్' సుగంధాన్ని వెదజల్లుతారు. ..(ముస్లిం)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబీ ఔఫా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''నిద్ర మృత్యువుకు సోదరి వంటిది. కనుక స్వర్గవాసులు అక్కడ నిద్రపోరు.'' (బైహఖి, సిల్‌సిలతుస్ సహీహ్: 1087)

(స్వర్గంలో మృత్యువు లేదు. అందుకనీ నిద్ర కూడా రాదు).

## 1-స్వర్గం అనుగ్రహాలు ఇహలోక అనుగ్రహాల కంటే గొప్పవి.

భయభక్తులతో తమ ప్రభువుని విశ్వసించినందుకు అనేక అనుగ్రహాలను ప్రసాదిస్తాననీ ఖుర్‌ఆన్ గ్రంథంలో అనేక చోట్ల అల్లాహ్ తెలియజేసాడు:

https://teluguislam.net



﴿ زُيِّنَ لِلنَّاسِ حُبُّ ٱلشَّهَوَٰتِ مِنَ ٱلنِّسَآءِ وَٱلْبَنِينَ وَٱلْقَنَٰطِيرِ ٱلْمُقَنطَرَةِ مِنَ ٱلذَّهَبِ وَٱلْفِضَّةِ وَٱلْخَيْلِ ٱلْمُسَوَّمَةِ وَٱلْأَنْعَٰمِ وَٱلْحَرْثِ ۗ ذَٰلِكَ مَتَٰعُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ۖ وَٱللَّهُ عِندَهُۥ حُسْنُ ٱلْمَـَٔابِ ﴿١٤﴾ ۞ قُلْ أَؤُنَبِّئُكُم بِخَيْرٍ مِّن ذَٰلِكُمْ ۚ لِلَّذِينَ ٱتَّقَوْا۟ عِندَ رَبِّهِمْ جَنَّٰتٌ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَا وَأَزْوَٰجٌ مُّطَهَّرَةٌ وَرِضْوَٰنٌ مِّنَ ٱللَّهِ ۗ وَٱللَّهُ بَصِيرٌۢ بِٱلْعِبَادِ ﴿١٥﴾ ﴾ آل عمران:14-15

‘‘స్త్రీలూ, సంతానమూ, వెండి, బంగారం రాశులూ, మేలు జాతి గుర్రాలూ, పశువులూ, సేద్య భూములూ, వ్యామోహ వస్తువులూ (వగైరా) మానవులకు మనోహరమైనవిగా చేయబడ్డాయి. ఇదంతా ఇహలోకంలో ఇవ్వబడిన జీవన సంపదలు మాత్రమే. కాని శ్రేష్ఠమైన నివాసం అల్లాహ్ దగ్గరే లభిస్తుంది. (ముహమ్మద్ﷺ) వారికి ఇలా చెప్పు: వీటికంటే ఎంతో శ్రేష్ఠమైన వస్తువులేమిటో చెప్పనా? భయభక్తులు కలవారికోసం సెలయేరులు, వాటి క్రిందుగా ప్రవహించే కాలువలు ఉంటాయి. దానిలో వారు శాశ్వతంగా (జీవించి) ఉంటారు. పరిశుద్ధ సతీమణులు లభిస్తారు. అల్లాహ్ ప్రసన్నత ప్రాప్తమవుతుంది. అల్లాహ్ తన దాసుల (నడవడికను) చూస్తూనే ఉన్నాడు.’’ (3,ఆలి ఇమ్రాన్: 14-15)

﴿ قُلْ مَتَٰعُ ٱلدُّنْيَا قَلِيلٌ وَٱلْءَاخِرَةُ خَيْرٌ لِّمَنِ ٱتَّقَىٰ ﴾ ‘‘వారికి చెప్పు! ఐహిక జీవిత భోగాలు అల్పమైనవి, దైవభక్తి కలవారికి పరలోకమే శ్రేష్ఠమైనది.’’ (4,అన్ నిసా: 77)

హజ్రత్ ముస్తౌరద్ బిన్ షద్దాద్ؓ ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్తుండగా ఇలా విన్నాననీ తెలియజేసారు: ‘‘నిశ్చయంగా పరలోక జీవితం ముందర ఇహలోక జీవితం విలువ ఎంతంటే ఒక వ్యక్తి తన చూపుడు వ్రేలును

https://teluguislam.net



సముద్రంలో ముంచి బయటకి తీసిచూస్తే ఆ వ్రేలుకు అంటినంత నీళ్ళకు సమానమ్మైనది.''[18] (ముస్లిం)

﴿ يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ مَا لَكُمْ إِذَا قِيلَ لَكُمُ ٱنفِرُوا۟ فِى سَبِيلِ ٱللَّهِ ٱثَّاقَلْتُمْ إِلَى ٱلْأَرْضِ ۚ أَرَضِيتُم بِٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا مِنَ ٱلْـَٔاخِرَةِ ۚ فَمَا مَتَـٰعُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا فِى ٱلْـَٔاخِرَةِ إِلَّا قَلِيلٌ ﴾ التوبة: 38

''ఓ విశ్వాసులారా! మీకు ఏమ్మైనది? మీతో అల్లాహ్ మార్గంలో బయలు దేరమంటే నేలకు అతుక్కు పోయారు? మీరు పరలోకానికి బదులు ప్రాపంచిక జీవితాన్ని ఇష్టపడుతున్నారా? (అయితే మీరు తెలుసుకోండి!) పరలోక జీవితం ముందు ఈ ప్రాపంచిక జీవిత సౌఖ్యాలన్నీ అతి స్వల్పమ్మైనవి.'' (9,సూరతుత్ తౌబా: 38)

హ్రజత్ సహల్ ఇబ్ను సఅద్ అస్సాయిదీ రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: مَوْضِعُ سَوْطٍ فِيْ الْجَنَّةِ خَيْرٌ مِّنَ الدُّنْيَا وَمَا فِيْهَا.

''స్వర్గంలో కొరడా పెట్టుకునే స్థలం ఈ ప్రపంచం కంటే దానిలో ఉన్నవాటన్నిటి (అనుగ్రహాలన్నిటి) కంటే ఎంతో మేలైనది.'' (బుఖారీ)

హ్రజత్ అనస్ రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

---

[18] సముద్రం ఎంతో పెద్దది. ప్రపంచంలో ఉన్నవారందరూ దాని నీళ్ళను వాడుకున్నట్లయితే అది ఎంత మాత్రం తరగనిది. అదే విధంగా ప్రపంచ అనుగ్రహాలన్ని పరలోక అనుగ్రహాలలో నుండి ఒక చూపుడు వ్రేలుకు అంటుకున్న నీళ్ళతో సమానం కూడా విలువలేనిది. మనమంతా ఈ ప్రపంచ అనుగ్రహాలలో నుండి ఒక అతి చిన్న భాగాన్ని కూడా అనుభవించక ముందే మాకు మృత్యువు వస్తుంది. కాబట్టి మనం ఇక్కడ అనుభవించేది అతి స్వల్పమ్మైన అనుగ్రహాలు మాత్రమే. సర్వ సుఖాలు, సర్వ అనుగ్రహాలు, శాశ్వతమ్మైన జీవితం, విశాలమ్మైన స్వర్గం విశ్వాసులుగా ఉన్న దాసుల కొరకు అల్లాహ్ తయారుచేసి ఉంచాడు.

وَلَوْ أَنَّ امْرَأَةً مِنْ نِسَاءِ أَهْلِ الْجَنَّةِ اطَّلَعَتْ إِلَى الْأَرْضِ لَأَضَاءَتْ مَا بَيْنَهُمَا وَلَمَلَأَتْ مَا بَيْنَهُمَا رِيحًا وَلَنَصِيفُهَا عَلَى رَأْسِهَا خَيْرٌ مِنَ الدُّنْيَا وَمَا فِيهَا. (البخاري)

"స్వర్గంలో ఉన్న స్త్రీలలో (అప్సరసలు) నుండి ఒక స్త్రీ భూలోకానికి వచ్చిందంటే భూమ్యాకాశాల మధ్య ఉన్నవన్నీ ప్రకాశిస్తాయి. మరియు భూమ్యాకాశాల మధ్య ఉన్నవన్నీ సుగంధమై పోతాయి. ఆమె తన తలపై కప్పుకున్న ఒక పైట విలువ ఈ భూమ్యాకాశాలలో ఉన్నవాటన్నిటికంటే ఎంతో విలువైనది."

(బుఖారీ)

﴿ كُلُّ نَفْسٍ ذَآئِقَةُ ٱلْمَوْتِۗ وَإِنَّمَا تُوَفَّوْنَ أُجُورَكُمْ يَوْمَ ٱلْقِيَٰمَةِۖ فَمَن زُحْزِحَ عَنِ ٱلنَّارِ وَأُدْخِلَ ٱلْجَنَّةَ فَقَدْ فَازَۗ وَمَا ٱلْحَيَوٰةُ ٱلدُّنْيَآ إِلَّا مَتَٰعُ ٱلْغُرُورِ ١٨٥ ﴾ آل عمران:185

"ప్రతి ప్రాణి ఓ రోజు మరణించాల్సిందే! మీరంతా (మీ కర్మలకు) ప్రళయ దినాన పూర్తి ప్రతిఫలాన్ని పొందుతారు. అక్కడ నరకాగ్ని నుండి కాపాడబడి స్వర్గానికి ప్రవేశపెట్టబడేవాడు మాత్రమే యదార్థానికి సాఫల్యమయ్యాడు. ఇక ఈ ఐహిక జీవితం సౌఖ్యాలు వట్టి మోసపూరిత మైనవి మాత్రమే."

(3,ఆలి ఇమ్రాన్: 185)

## 2-స్వర్గవాసుల ఆహారం, పానీయం.

ఖుర్ఆన్ గ్రంథంలో అనేక చోట్ల ఎంతో వివరంగా స్వర్గ అనుగ్రహాల గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:﴿ وَفَٰكِهَةٍ مِّمَّا يَتَخَيَّرُونَ ٢٠ وَلَحْمِ طَيْرٍ مِّمَّا يَشْتَهُونَ ٢١ ﴾

"వారు కోరిన పండ్లు ఫలాలు ఉన్నాయి. అలాగే వారు అతి ఇష్టంగా తినే పక్షుల మాంసమూ ఉన్నది." (56,సూరతుల్ వాఖిఆ: 20-21)

﴿ كُلُوا۟ وَٱشْرَبُوا۟ هَنِيٓـًٔۢا بِمَآ أَسْلَفْتُمْ فِى ٱلْأَيَّامِ ٱلْخَالِيَةِ ٢٤ ﴾ الحاقة:24

"హాయిగా తినండి, త్రాగండి గత జీవితంలో మీరు చేసుకున్న(సత్కర్మల)కు ప్రతిఫలంగా అనుభవించండి."(69,సూరతుల్ హాఖ్ఖ: 24)

https://teluguislam.net



﴿ إِنَّ ٱلۡأَبۡرَارَ يَشۡرَبُونَ مِن كَأۡسٖ كَانَ مِزَاجُهَا كَافُورًا ۝٥ عَيۡنٗا يَشۡرَبُ بِهَا عِبَادُ ٱللَّهِ يُفَجِّرُونَهَا تَفۡجِيرٗا ۝٦ ﴾ الدهر: 5-6

"నిశ్చయంగా సజ్జనులు (స్వర్గంలో) కర్పూర జలం కలిపిన మధు పాత్రలను సేవిస్తారు. ఇది ప్రవహించే ఒక సెలయేరు. అల్లాహ్ దాసులు దాని నీటితో పాటు మద్యం సేవిస్తారు. వారు దాని పాయలను (ఆ సెల యేర్లను తమ అనుకూలంగా కావలసిన చోటుకు) శాఖలుగా తీసుకుంటారు."

(76,సూరతుత్ దహర్: 5-6)

﴿ إِنَّ لَكَ أَلَّا تَجُوعَ فِيهَا وَلَا تَعۡرَىٰ ۝١١٨ وَأَنَّكَ لَا تَظۡمَؤُاْ فِيهَا وَلَا تَضۡحَىٰ ۝١١٩ ﴾ طه: 118-119

"నిశ్చయంగా అక్కడ మీకు ఎలాంటి ఆకలి ఉండదు. దిగంబరులుగానూ ఉండరు. అలాగే అక్కడ దప్పికగాని ఎండ బాధగాని ఉండదు."[19]

(20,సూరతు తాహా: 118-119)

## 3-స్వర్గవాసులు తినే, త్రాగే పాత్రలు.

﴿ يُطَافُ عَلَيۡهِم بِصِحَافٖ مِّن ذَهَبٖ وَأَكۡوَابٖۖ وَفِيهَا مَا تَشۡتَهِيهِ ٱلۡأَنفُسُ وَتَلَذُّ ٱلۡأَعۡيُنُۖ وَأَنتُمۡ فِيهَا خَٰلِدُونَ ۝٧١ ﴾ الزخرف: 71

---

19 స్వర్గంలో ఆకలి లేక దప్పిక లేనప్పుడు, ఎండలు లేనప్పుడు, తినడం, త్రాగడం అంటు ఎందుకు? ఎండ లేనప్పుడు నీడనిచ్చే పెద్దపెద్ద వృక్షాలెందుకు? అని కొందరికి అలోచన రావచ్చు అందుకని 'ఇమామ్ ఖుర్తబీ' (رحمة الله عليه) ఇలా వివరించారు: "స్వర్గంలో ప్రసాదించబడే అనుగ్రహాలు దాహంతో ఉన్న వ్యక్తికీ దప్పిక తీర్చడానికో, లేక ఆకలితో ఉన్న వ్యక్తికీ ఆకలి తీర్చడానికో, లేదా నగ్నంగా ఉన్న వ్యక్తికీ దుస్తులు ధరించడానికో కాదు. కాని అవి అల్లాహ్ అనుగ్రహాలు వాటిద్వారా స్వర్గవాసులు అనేక విధంగా, అనేక రకాలుగా రుచులు అనుభవించుటకై ప్రసాదించబడే విశిష్ట అనుగ్రహాలుగా లభ్యమవుతాయి.

https://teluguislam.net



“వారి ముందు బంగారు పళ్లాలూ, గిన్నెలూ త్రిప్పబడుతాయి. వారి మనస్సు ఇష్టపడే, కళ్లకు ఇంపుగా ఉండే ప్రతి వస్తువూ అక్కడ ఉంటుంది. (వారితో ఇలా అనబడుతుంది) “ఇక మీరు ఇక్కడే శాశ్వతంగా ఉంటారు.”

(43,సూరతు జుఖ్రుఫ్: 71)

﴿ وَيُطَافُ عَلَيْهِم بِآنِيَةٍ مِّن فِضَّةٍ وَأَكْوَابٍ كَانَتْ قَوَارِيرَا ۝١٥ قَوَارِيرَا مِن فِضَّةٍ قَدَّرُوهَا تَقْدِيرًا ۝١٦ وَيُسْقَوْنَ فِيهَا كَأْسًا كَانَ مِزَاجُهَا زَنجَبِيلًا ۝١٧ ﴾ الإنسان15-17

“వారి ముందు వెండి పాత్రలు గాజు గ్లాసులు త్రిప్పబడుతాయి. ఆ గాజు గ్లాసులు కూడా వెండిలా ఉంటాయి. అవన్ని సరైన లెక్క ప్రకారం నింపబడి ఉంటాయి. అక్కడ వారికి సొంటి కలిపిన మధుపాత్రలు ఇవ్వబడుతాయి.”

(76,సూరతుత్ దహర్: 15-17)

﴿ يَطُوفُ عَلَيْهِمْ وِلْدَانٌ مُّخَلَّدُونَ ۝١٧ بِأَكْوَابٍ وَأَبَارِيقَ وَكَأْسٍ مِّن مَّعِينٍ ۝١٨ لَّا يُصَدَّعُونَ عَنْهَا وَلَا يُنزِفُونَ ۝١٩ ﴾ الواقعة:17-19

“వారి సమావేశాలలో నిత్యం బాల్యంకల బాలురు, మధువు ప్రవహించే చెలమనుండి నింపిన మధుపాత్రలు, గిన్నెలు, గాజు పాత్రలు, కూజాలు తీసుకొని అటూ ఇటూ తిరుగుతూ ఉంటారు. ఆ మధువు సేవిస్తే వారికి ఏ మాత్రం మైకం కమ్మడం గాని, బుద్ధి మందగించడం గాని జరగదు.”

(56,అల్ వాఖిఅ: 17-19)

హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: مَنْ يَدْخُلُ الْجَنَّةَ يَنْعَمُ لَا يَبْأَسُ لَا تَبْلَى ثِيَابُهُ وَلَا يَفْنَى شَبَابُهُ. (مسلم)

“స్వర్గంలోకి పోయినవారికి అనుగ్రహించబడుతాయి. దరిద్రానికి గురికారు, దుస్తులు మాసిపోవు, యవ్వనం అంతం కానేకాదు.” (ముస్లిం)

## 4-స్వర్గవాసులకు పుణ్యవతులైన భార్యలు.

ఒక ముస్లిం స్వర్గంలో చేరుకున్న తరువాత అతని భార్య పుణ్యస్త్రీగా ఉన్నట్లయితే స్వర్గంలో కూడా అతనికి భార్యగా ఉంటుంది. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ﴿ جَنَّٰتُ عَدۡنٖ يَدۡخُلُونَهَا وَمَن صَلَحَ مِنۡ ءَابَآئِهِمۡ وَأَزۡوَٰجِهِمۡ وَذُرِّيَّٰتِهِمۡۖ ﴾ "సజ్జనులైన తాత ముత్తాతలు, వారి తల్లిదండ్రులు, భార్యా పిల్లలు శాశ్వత స్వర్గవనాలలోకి పోతారు." (13,సూరతు రఅద్: 23)

﴿ هُمۡ وَأَزۡوَٰجُهُمۡ فِي ظِلَٰلٍ عَلَى ٱلۡأَرَآئِكِ مُتَّكِـُٔونَ ٥٦ ﴾ يس: 56

"వారు వారి భార్యలు దట్టమైన నీడల క్రింద ఆసనాలపై దిండ్లకు ఆనుకొని కూర్చుని ఉంటారు." (36,సూరతు యాసీన్: 56)

**ఒక స్త్రీకి తన చివరి జీవితంలో ఎవరైతే భర్తగా ఉంటారో! ఆ వ్యక్తికే ఆమె భార్యగా స్వర్గంలో ప్రసాదించబడుతుంది.** అంటే విడాకుల వలనో, లేక భర్త చనిపోయిన కారణంగానో, ఆ స్త్రీ మరో వివాహం చేసుకోవడం వలన మొదటి భర్తకు భార్యగా ఉండదు. అందరికంటే చివరిగా ఉన్న భర్తకు మాత్రమే ఆ పుణ్య స్త్రీ భార్యగా లభిస్తుంది.

హజ్రత్ హుజైఫా ﷺ తన సతీమణికి ఇలా తెలియజేసారు: "నీవు నాతో స్వర్గంలో కూడా భార్యగా ఉండాలనుకుంటే, నేను చనిపోయిన తరువాత వివాహం చేసుకోకూ. ఎందుకంటే ఒక స్త్రీ స్వర్గంలో తన చివరి భర్తకు మాత్రమే లభిస్తుంది....... (బైహఖీ, సిల్సిలతుస్ సహీహా: 1281)

## 5-స్వర్గ స్త్రీలకు పుణ్యభర్త మరియు గొప్ప సౌందర్యం అనుగ్రహించబడును.

ప్రతి స్త్రీ అందంగా ఉండాలనీ, వృద్ధ్యాప్యానికి దగ్గర కాకూడదనీ, యుక్త వయస్సుగల స్త్రీలుగానే ఉండాలనీ ఆశిస్తారు. వారి ఈ ఆశలన్నీ స్వర్గంలో

https://teluguislam.net



నెరవేరబోతాయి. వారి గుణాలు ధర్మపరంగా ఉంటే కన్యలుగా స్వర్గానికి ప్రవేశిస్తారు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ إِنَّآ أَنشَأۡنَٰهُنَّ إِنشَآءٗ ٣٥ فَجَعَلۡنَٰهُنَّ أَبۡكَارًا ٣٦ عُرُبًا أَتۡرَابٗا ٣٧ ﴾ "వారిని (స్త్రీలను) మేము ప్రత్యేక పంథాలో సరికొత్తగా సృజిస్తాము. వారిని మేము నిత్య నూతన కన్యలుగా రూపొందిస్తాము." (56,సూరతుల్ వాఖిఆ: 35-37)

أَتَتْ عَجُوْزٌ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَتْ يَا رَسُوْلَ اللهِ اُدْعُ لِيْ أَنْ يُّدْخِلَنِي اللهُ الْجَنَّةَ قَالَ يَا أُمَّ فُلاَن إِنَّ الْجَنَّةَ لاَ تَدْخُلُهَا عَجُوْزٌ فَوَلَّت الْعَجُوْزُ تَبْكِيْ فَقَالَ أَخْبِرُوْهَا أَنَّهَا لاَ تَدْخُلُهَا وَهِيَ عَجُوْزٌ فَانِّ اللهَ تَعَالَى يَقُوْلُ: إِنَّا أَنْشَأْنَاهُنَّ إِنْشَاءً فَجَعَلْنَاهُنَّ أَبْكَاراً (مختصرصحيح شمائل ترمذي 205)

హజ్రత్ హసన్ బస్రీ رضي الله عنه కథనం; ఒక వృద్ధురాలు ముహమ్మద్ ﷺ వద్దకు వచ్చి "ఓ ప్రవక్తా! నేను స్వర్గానికి ప్రవేశించాలనీ మీరు అల్లాహ్‌ను వేడుకోండి." దానికి ప్రవక్త ముహమ్మద్ ﷺ "నిశ్చయంగా వృద్ధులు స్వర్గానికి పోరు" అని సమాధానమిచ్చారు. తరువాత ఆమె ఏడ్చుకుంటూ తిరిగి వెళ్లిపోయింది. తరువాత ప్రవక్త ముహమ్మద్ ﷺ "వృద్ధురాలిగా ఆమె స్వర్గంలోకి పోదు. అంటూ అల్లాహ్ ఈ ఆయతు: "వారిని (స్త్రీలను) మేము ప్రత్యేక పంథాలో సరికొత్తగా సృజిస్తాము. వారిని మేము నిత్య నూతన కన్యలుగా రూపొందిస్తాము" అనే శుభవార్తను ఆమెకూ ఇవ్వండనీ అనుచరులకు ఆదేశించారు. (షమాయిల్ తిర్మిజీ, లిల్ అల్‌బానీ: 205)

ఇహలోక స్త్రీలు స్వర్గంలో ప్రవేశిస్తే 'హూరున్ ఐన్'(అప్సరసల) కంటే ఎక్కువ అందంగా ఉంటారు. తమ తమ భర్తలతో మహారాణులుగా ఉంటారు. పెళ్ళిళ్ళు చేసుకోకుండా ఉండిపోయినవారు, పెళ్ళిళ్ళు చేసుకోక ముందే చనిపోయిన వారు, లేక విడాకులకు గురికాబడి భర్తలు లేని స్త్రీలందరికీ స్వర్గంలో వివాహం చేయబడును. ఎందుకంటే ముహమ్మద్ ﷺ ఇలా

https://teluguislam.net


ప్రవచించారు: “స్వర్గంలో ఎవ్వరు కూడా ఒంటరిగా (పెళ్ళికాకుండా) ఉండరు.” (బుఖారీ, ముస్లిం)

## 6–పెద్ద కళ్ళుగల హూర్లు.

స్వర్గవాసులకై అందమైన (అప్సరస)కన్యలు భార్యలుగా ప్రసాదించబడుతారు. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ﴿ كَذَٰلِكَ وَزَوَّجْنَاهُم بِحُورٍ عِينٍ ﴾ ٥٤ “అలాగే మేము పెద్ద కళ్ళుగల హూర్లను వివాహం చేస్తాము.”

(44,సూరతు దుఖ్ఖాన్: 54)

﴿ وَكَوَاعِبَ أَتْرَابًا ﴾ ٣٣ “మరియు (స్వర్గంలో) సమవయస్కులైన సుకన్యలు ఉన్నారు.” (78,సూరతున్ నబా: 33)

﴿ وَحُورٌ عِينٌ ٢٢ كَأَمْثَالِ اللُّؤْلُؤِ الْمَكْنُونِ ٢٣ ﴾ “వారి కోసం అక్కడ అందమైన కళ్ళుగల హూర్‌లు ఉంటారు. వారు దాచిపెట్టిన ఆణిముత్యాల మాదిరిగా (ఎంతో అందంగా) ఉంటారు.” (56,సూరతుల్ వాఖిఆ: 22-23)

﴿ فِيهِنَّ قَاصِرَاتُ الطَّرْفِ لَمْ يَطْمِثْهُنَّ إِنسٌ قَبْلَهُمْ وَلَا جَانٌّ ٥٦ ﴾ الرحمن: 56

“దానిలో సిగ్గు లొలికించే స్వర్గ కన్యలు ఉంటారు. వారిని ఈ స్వర్గవాసులకు పూర్వం ఏ మానవుడుగాని జిన్‌గాని తాకనైన తాకి ఉండడు.”

(55,సూరతుర్ రహ్మాన్: 56)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

إِنَّ أَزْوَاجَ أَهْلِ الْجَنَّةِ لَيُغَنِّيْنَ أَزْوَاجَهُنَّ بِأَحْسَنِ أَصْوَاتٍ ماسَمِعَهَا أَحَدٌ قَطُّ إِنَّ مِمَّا يُغَنِّيْنَ بِه نَحْنُ الْخَيْرَاتُ الْحِسَانُ أَزْوَاجُ قَوْمٍ كِرَامٍ يَنْظُرْنَ بِقُرَّةِ أَعْيَانٍ وَإِنَّ مِمَّا يُغَنِّيْنَ بِهِ نَحْنُ الْخَالِدَاتُ فَلاَ نَمُتْنَهُ نَحْنُ الآمِنَاتُ فَلاَ نَخَفْنَهُ نَحْنُ الْمُقِيْمَاتُ فَلاَ نَظْعَنَّهُ. (طبراني صحيح الجامع:1561)

https://teluguislam.net


"స్వర్గంలో ఉన్న సతీమణులు (అప్సరసలు) వారి భర్తల కొరకై పాటలు పాడుతారు. ఎవ్వరు కూడా అలాంటి (అద్భుతమైన సంగీతం) రాగం ఇంతవరకు విని ఉండరు. అక్కడ వారు పాడే కొన్ని పదాలు ఇలా ఉంటాయి. "మేము సద్గుణసంపత్తితో కూడిన సౌందర్యవంతులైన సతీమణులం. మర్యాదలు గల ప్రజలకు మేము భార్యలం. వారు చల్లటి కళ్ళతో చూస్తుంటారు." ఇంకా ఇలా పాడుతారు. "మేము ఎల్లకాలం ఉంటాం మాకు మృత్యువు లేదు. మేము శాంతితో ఉన్నాము. మాకు ఎలాంటి భయం లేదు. మేము (ఇక్కడ) కలకాలం ఉంటాము. తిరిగి వెళ్ళిపోయే వారిమి కాము." (తబ్రానీ, సహీహ్ అల్ జామే: 1561)

హజ్రత్ మఆజ్ బిన్ జబల్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ఇహలోకంలో భర్తను వేధించే స్త్రీలకు స్వర్గంలో ఉన్న హూరుల్‌ఐన్ ఇలా అంటుంటారు. "అల్లాహ్ నిన్ను నాశనము చేయుగాక! అతన్ని వేధించకే. అతను నీ వద్ద ఒక పరిమిత కాలం వరకే ఉండేది. అతిత్వరలోనే అతను నీ నుండి దూరమై మా వద్దకు వచ్చేస్తాడు" అని అంటుంటారు. (సహీహ్ ఇబ్ను మాజ: 1637)

## 7–స్వర్గవాసులకు ప్రాప్తమయ్యే శక్తి .

హజ్రత్ జైద్ బిన్ అర్ఖమ్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: وَالَّذِيْ نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ إِنَّ أَحَدَهُمْ لَيُعْطَى قُوَّةَ مِائَةِ رَجُلٍ فِيْ الْمَطْعَمِ وَالْمَشْرَبِ وَالشَّهْوَةِ وَالْجِمَاعِ "నా ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆ శక్తిమంతుని సాక్షిగా! (స్వర్గంలో)ఉన్న ప్రతి ఒక్కరికి తినుటకై,త్రాగుటకై, కోరికలు తీర్చుకొనుటకై, సంభోగించుటకై వంద మందికి (సమానమైన) శక్తి ప్రసాదించబడుతుంది.

(అహ్మద్, నసాయి, సహీహ్ తర్‌గీబ్ వత్ తర్‌హీబ్: 3739)

https://teluguislam.net


## 8-స్వర్గవాసుల కొరకు సేవకులు.

﴿ يَطُوفُ عَلَيْهِمْ وِلْدَانٌ مُّخَلَّدُونَ ﴿١٧﴾ بِأَكْوَابٍ وَأَبَارِيقَ وَكَأْسٍ مِّن مَّعِينٍ ﴿١٨﴾ لَّا يُصَدَّعُونَ عَنْهَا وَلَا يُنزِفُونَ ﴿١٩﴾ ﴾ الواقعة:17-19

“వారి సమావేశాలలో నిత్యం బాల్యంకల బాలురు, మధువు ప్రవహించే చెలమనుండి నింపిన మధుపాత్రలు, గిన్నెలు, గాజు పాత్రలు, కూజాలు తీసుకొని అటూ ఇటూ తిరుగుతూ ఉంటారు. ఆ మధువు సేవిస్తే వారికి ఏ మాత్రం మైకం కమ్మడం గాని, బుద్ధి మందగించడం గాని జరగదు.”

(56అల్ వాఖిఅ: 17-19)

﴿ وَيَطُوفُ عَلَيْهِمْ وِلْدَانٌ مُّخَلَّدُونَ إِذَا رَأَيْتَهُمْ حَسِبْتَهُمْ لُؤْلُؤًا مَّنثُورًا ﴿١٩﴾ ﴾ الدهر:19

“వారి (స్వర్గవాసుల)సేవకోసం నిత్యం బాలురు అటూ ఇటూ తిరుగుతూ ఉంటారు. మీరు వారిని (పిల్లల్ని) చూస్తే వెదజల్లబడిన ఆణిముత్యాల్లా కనిపిస్తారు.” (76,సూరతుత్ దహర్: 19)

## 9-స్వర్గవాసులకు అతి ఘనమైన అనుగ్రహం.

﴿ وُجُوهٌ يَوْمَئِذٍ نَّاضِرَةٌ ﴿٢٢﴾ إِلَىٰ رَبِّهَا نَاظِرَةٌ ﴿٢٣﴾ ﴾ القيامة:22-23

“ఆ రోజు కొందరి ముఖాలు కళకళలాడుతూ మెరసిపోతుంటాయి. వారు తమ ప్రభువును ప్రత్యక్షంగా చూస్తుంటారు.”

(75,సూరతుల్ ఖియామా: 22-23)

హజ్రత్ అబూ సయీద్ అల్ ఖుద్రీ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు:

إِنَّ اللهَ يَقُولُ لأَهْلِ الْجَنَّةِ يَا أَهْلَ الْجَنَّةِ فَيَقُوْلُوْنَ لَبَّيْكَ وَسَعْدَيْكَ وَالْخَيْرُ فِي يَدَيْكَ فَيَقُـولُ هَـلْ رَضِيْتُمْ ؟ فَيَقُوْلُوْنَ وَمَا لَنَا لاَ نَرْضَى يَا رَبِّ وَقَدْ أَعْطَيْتَنَا مَا لَمْ تُعْطِ أَحَدًا مِنْ خَلْقِكَ فَيَقُـولُ أَلاَ

https://teluguislam.net


أُعْطِيْكُمْ أَفْضَلَ مِنْ ذَلِكَ ؟ فَيَقُوْلُوْنَ يَا رَبِّ وَأَيُّ شَيْءٍ أَفْضَلُ مِنْ ذَلِكَ فَيَقُوْلُ أُحِلُّ عَلَيْكُمْ رِضْوَانِي فَلاَ أَسْخَطُ عَلَيْكُمْ بَعْدَهُ أَبَدًا. (بخاري و مسلم)

"అల్లాహ్ స్వర్గవాసుల్ని "స్వర్గవాసులారా!" అని పిలుస్తాడు.

దానికి స్వర్గవాసులు: "మేము నీ సమక్షంలో హాజరయ్యాము ప్రభూ" అని అంటారు.

"మీరు సంతోషంగా ఉన్నారా?" అని అల్లాహ్ అడుగుతాడు.

మేము సంతోషంగా ఎందుకు ఉండము? "నీవు నీ సృష్టిరాసుల్లో ఎవరికీ ప్రసాదించని మహాభాగ్యాలు మాకు ప్రసాదించావనీ" అంటారు.

"నేను మీకు ఇంతకన్నా శ్రేష్ఠమైన మహాభాగ్యం ప్రసాదిస్తాన"నీ అల్లాహ్ అంటాడు.

ప్రభూ! "ఇంతకన్నా శ్రేష్ఠమైన మహా భాగ్యం ఇంకేముంటుంది!" అని స్వర్గవాసులు అంటారు.

అప్పుడు అల్లాహ్: "నేను మీకు నా ప్రసన్నతా మహాభాగ్యం ప్రసాదిస్తాను. ఇక నుండి నేను ఎన్నడూ మీ మీద ఆగ్రహించను" అని అంటాడు.

(బుఖారీ, ముస్లిం)

హజ్రత్ సుహైబ్ రూమిؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

إِذَا دَخَلَ أَهْلُ الْجَنَّةِ الْجَنَّةَ قَالَ يَقُوْلُ اللهُ تَبَارَكَ وَتَعَالَى تُرِيْدُوْنَ شَيْئًا أَزِيْدُكُمْ ؟ فَيَقُوْلُوْنَ أَلَمْ تُبَيِّضْ وُجُوْهَنَا ؟ أَلَمْ تُدْخِلْنَا الْجَنَّةَ وَتُنَجِّنَامِنَ النَّارِ قَالَ فَيَكْشِفُ الْحِجَابَ فَمَا أُعْطُوْا شَيْئًا أَحَبَّ إِلَيْهِمْ مِنَ النَّظَرِ إِلَى رَبِّهِمْ عَزَّ وَجَلَّ .(مسلم)

స్వర్గవాసులు స్వర్గంలో ప్రవేశించిన తరువాత వారిని అల్లాహ్ అడుగుతాడు.

"మీరు ఏమైన కోరుకుంటారా! మరింత ఎక్కువగా ప్రసాదిస్తాను."

వారు: "ఓ అల్లాహ్! నీవు మా ముఖాలను ప్రకాశింప జేయలేదా, మమ్మల్నీ

https://teluguislam.net



స్వర్గంలో ప్రవేశింపజేయలేదా, మమ్మల్నీ నరకాగ్ని నుండి రక్షించలేదా (సర్వసుఖాలను ప్రసాదించావనీ)'' అని అంటారు.

తరువాత (అల్లాహ్‌కు స్వర్గవాసులకు మధ్య ఉన్న) అడ్డు తొలగించబడును. ''అప్పుడు వారి కనులకు అల్లాహ్ దర్శనంకంటే అతిప్రియమ్మైన అనుగ్రహం ఏది ఉండదు.'' (ముస్లిం)

## 10–తస్‌బీహ్, తక్బీర్ స్వర్గ అనుగ్రహాలు.

హజ్రత్ అబూ హురైరా కథనం; ప్రవక్త ముహమ్మద్ ఇలా ప్రవచించారు: يُلْهَمُوْنَ التَّسْبِيْحَ وَالتَّحْمِيْدَ كَمَا يُلْهَمُوْنَ النَّفَسَ ''ప్రతి (స్వర్గవాసి మనసులో) తస్‌బీహ్ మరియు తక్బీర్ పదాలు పలికేటట్లు నింపేయ బడును. ఎలాగైతే శ్వాసను (మనసులో) నింపేయబడిందో.'' (ముస్లిం)

స్వర్గంలో ఎలాంటి ఆరాధనలు చేయుటకై నిబంధన లేనప్పటికీ తస్‌బీహ్ మరియు తక్బీర్ పదాలు స్మరిస్తూనే ఉంటారు. అక్కడ వారు తీసుకొనే శ్వాసయే తస్‌బీహ్ మరియు తక్బీర్ పదాలుగా ఉంటాయి. ఎందుకంటే వారు అల్లాహ్‌ను చూసిన తరువాత వారి మనసులు కాంతితో మరియు ప్రేమతో నిండిపోతాయి. ఏ వ్యక్తినైతే ఎంత ఎక్కువగా ప్రేమిస్తారో, వారిని అంత ఎక్కువగా తలుచుకుంటూ ఉంటారు. ఒక స్వర్గవాసి అల్లాహ్ కంటే ఎక్కువగా మరెవరిని తలుచుకుంటాడు?

అందుకనీ **''లా ఇలాహ ఇల్లల్లాహ్, సుబ్‌హానల్లాహ్, అల్లాహు అక్బర్''** అనే పదాలు నిరంతరం, అనుక్షణం ప్రతి ఊపిరితో వెలువడుతుంటాయి.

**وآخر دعوانا عن الحمد لله رب العالمين**

మేము మా ప్రార్థనలను: ''సర్వస్తోత్రాలకు అర్హుడు, సమస్తలోకాల పోషకుడైన అల్లాహ్ మాత్రమే!'' అని ముగించుకుంటున్నాము.